సమీక్ష
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
22-10-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 260 పేజీలు: 16 వెల: 6.50

## ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి: పిఎం

## జపాన్ తొలి మహిళా ప్రధానిగా సనాయ్ తకైచి

5లో

# పోలీసుల గౌరవం పెంచుతాం



మంగళవారం తిరుమలలో భారీ వర్షం కురుస్తున్న దృశ్యం

# మళ్లీ కుండపోత

- అల్పపీడనంతో మరో నాలుగు రోజులు భారీవర్షాలకు అవకాశం
- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- చెరువుల్లా మారిన విజయవాడ రహదారులు

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయువ్యంగా కదిలి 36 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలుపుతున్నారు. ఈ కారణంగా ఏపీ వ్యాప్తంగా వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇవాళ ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, కడప జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రానున్న నాలుగు రోజుల తర్వాత దక్షిణ మధ్య, పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో వాయుగుండం ఏర్పడే అవ >>2

## తిరుమలలో భారీ వర్షం

**తిరుమల,అక్టోబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావం, ఈశాన్యరుతుపవనాలురాకతో తిరుపతి జిల్లాలో తిరుమల, తిరుపతి,చంద్రగిరి, శ్రీకాళహస్తి, గూడూరు ప్రాంతాల్లో రెండురోజులగా ఎడతెరపిలేని వర్షం కురుస్తోంది. దీపావళి పర్వదినాన భారీగా వర్షం కురవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. తిరుమలలోనూ ఆదివారం నుండి భారీగా వర్షం కురుస్తోంది. >>2

## వారి కుటుంబ సంక్షేమ బాధ్యత మాదే..

### సోషల్ మీడియా నేరాలు పోలీసు శాఖకు ఓ సవాలు

### పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు నాయుడు

### రాజకీయ ముసుగులో చేసే నేరాలు కట్టడి చేయండి: సిఎం

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నెలకొన్న శాంతిభద్రతలపై విశ్వాసంతోనే గూగుల్ లాంటి దిగ్గజ ఐటి సంస్థ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. వాటిని సంరక్షించటంలో పోలీసు శాఖ కీలకపాత్ర పోషించాలని సూచించారు. పోలీస్ అమర వీరుల సంస్మరణదినం సందర్భంగా మంగళగిరిలోని ఎపిఎస్పీ 6వ బెటాలియన్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి సిఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రతా దళాల గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి నివాళులర్పించారు.'అమరులు వారు' అనే శీర్షికతో పోలీసు అమరవీరుల చరిత్ర ఆధారంగా లిఖితమైన చిరుపుస్తకాన్ని సిఎం చంద్రబాబు ఆవిష్కరించారు. పోలీసు సంస్మరణ దినం ఫ్లాగ్ ధరించి.. ఫ్లాగ్ ఫండ్‌కు విరాళం ఇచ్చారు. పోలీసుల గౌరవం పెంచటంతోపాటు వారి కుటుంబాల సంక్షేమం చూసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఎపి పోలీస్ అంటే ఓ బ్రాండ్ అని.. దానికి మరింత వన్నెతెచ్చేలా పనిచేయాలని సిఎం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీసులను ఉద్దేశించి ప్రసంగించిన సీఎం "దేశంలో శాంతిభద్రతల కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పిస్తున్నాను. వారి ఆత్మకు శాంతికలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను. 1959 అక్టోబర్ 21న చైనాపై వీరోచిత పోరాటంలో సిఆర్పీఎఫ్‌కు చెందిన 10 మంది జవాన్లు అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ ప్రతీ ఏటా అక్టోబర్ 21న, పోలీస్ అమర వీరుల దినాన్ని నిర్వహించుకుంటున్నాం. వారి త్యాగాలను, బలి దానాన్ని గుర్తు చేసుకుంటూ స్ఫూర్తి పొందుతున్నాం. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. వీరికి నివాళులు అర్పిస్తున్నాను. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెడుతున్న పోలీసులు అంటే నాకెప్పుడూ గౌరవం. పోలీసులు చేసేది ఉద్యోగం కాదు..నిస్వార్థ సేవ." అని అన్నారు. సంస్మరణ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పిస్తున్నానన్నారు. వారి ఆత్మకు శాంతికలగాలని భగవంతుణ్ని కోరుకుంటున్నానన్నారు.ఈ సంవత్సరం విధినిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారన్నారు. వీరికి నివాళులు అర్పిస్తున్నాను అన్నారు. పెట్టుబడులు పెట్టే వారు తమ పెట్టుబడులకు రక్షణ కోరుకుంటారన్నారు. పెట్టుబడులు పెడితే ఇబ్బంది ఉండదన్న నమ్మకం ఉంది కాబట్టే గూగుల్ సంస్థ వచ్చిందన్నారు. 15 బిలియన్ డాలర్ల అతి పెద్ద పెట్టుబడివచ్చింది. ఎఐ డేటా విశాఖకు వచ్చిందన్నారు.ఎపి పోలీసులు అంటే ఒకబ్రాండ్. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజంను అణిచివేయడంలో మీరు ఎంతో పేరుతెచ్చుకున్నా రన్నారు. విధులకోసం కుటుంబాలు వదిలి >>2



మంగళవారం 'అమరులు వారు' చిరుపొత్తాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో హోంమంత్రి అనిత, సిఎస్ విజయానంద్, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఉన్నారు

## స్టార్‌బక్స్ తరహాలో అరకు కాఫీ మిల్లెట్ల అవుట్‌లెట్లు

### డ్వాక్రా, మెప్మా విభాగాలు ఒకే గొడుగు కిందకు తెస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 21, ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా సాధికారత కోసం ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఎన్ని రంగాల్లో అవకాశాలు ఉంటే.. అన్ని రంగాలను ఉపయోగించుకోవాలని సిఎం సూచించారు. రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు అన్ని రకాల చేయూత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సెర్ప్, మెప్మా విభాగాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేసే అంశంపైనా సిఎం చర్చించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ..'రాష్ట్రంలోని మహిళలను శక్తిని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలి. డ్వాక్రా సంఘాల ఏర్పాటు తర్వాత వాళ్లల్లో చాలా చైతన్యం వచ్చిందని.. వారిలో ఉన్న ప్రతిభ వెలికి తీసేలా అధికారులు కసరత్తు చేయాలని సూచించారు. ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తే... ప్రస్తుతం ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం సాధిస్తున్న వర్గంగా తెలుగువారు ఉన్నారు. డ్వాక్రా, మెప్మా మహిళల్లో ఉన్న టాలెంట్ గుర్తించాలి. డ్వాక్రా సంఘాలు పొదుపు చేసే మొత్తాలను..వాళ్ల బ్యాంకులోన్ల ద్వారా తీసుకునే రుణాలను ఏ విధంగా వినియోగించుకోవచ్చు... వాటిని మరింత సద్వినియోగం ఎలా చేయవచ్చనే అంశంపై గైడ్ చేయడానికి అవసరమైతే ఫండ్ మేనేజర్‌ను ఏర్పాటు చేసుకునే అంశాన్ని కూడా పరిశీలించాలి." అని సీఎం చంద్రబాబు చెప్పారు.



మెప్మా లబ్ధిదారునికి రూ.1.25కోట్ల చెక్కును అందిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

**స్టార్ బక్స్ తరహాలో అరకు కాఫీమిల్లెట్ల అవుట్ లెట్లు..**

అరకు కాఫీమిల్లెట్లు ఈ రెండింటి కాంబినేషన్లో అవుట్ లెట్లు ఏర్పాటుచేసే ఆలోచన చేయండి. స్టార్ బక్స్ తరహాలో ఈ అవుట్ లెట్ల డిజైనింగ్ ఉండాలి.మహారాష్ట్ర బ్యాంబూ మిషన్ పాలసీ తెచ్చింది. దీనిపై అధ్యయనం చేయండి.. డ్వాక్రా మహిళలతో ఈ ఉత్పత్తులు చేయిద్దాం. ఆక్వా రంగంలో రాష్ట్రానికి ఎక్కువ అవకాశాలుఉన్నాయి. గుర్రపు డెక్కతో ఉత్పత్తులు చేయవచ్చు. డ్వాక్రా సంఘాల్లో కూడా పీహెచ్డీ చేసిన మహిళలు ఉన్నారు. వారి సేవలను కూడా ఉపయోగించుకోవచ్చు. వీటిల్లో డ్వాక్రా సంఘాలు వచ్చేలా చూడండి." అని సిఎం చెప్పారు.

## ఒక్క దీపమైనా వెలిగించారా?

### మాట తప్పిన కూటమి ప్రభుత్వం: జగన్

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటింటా దీపాలు వెలిగిస్తాం అన్న కూటమి ప్రభుత్వం ఈ 18 నెలల కాలంలో ఒక్క దీపం అయినా వెలిగిందా? అని వైఎస్ జగన్ విమర్శించారు. ఈ మేరకు చంద్రబాబును ఉద్దేశిస్తూ సోషల్ మీడియా "ఎక్స్" వేదికగా పోస్టు చేశారు. 'మీరూ,మీ కూటమి ఇంటింటా వెలిగిస్తాం అన్న దీపాల్లో ఏ ఒక్క దీపం అయినా, మీ ఈ 18 నెలల కాలంలో వెలిగిందా? ఆ సంతృప్తి ఎవరికైనా ఉందా? నిరుద్యోగులందరికీ నెలకు రూ.3వేల చొప్పున భృతి, ప్రతి అక్కా చెల్లెమ్మకూ నెల నెలా రూ.1500, సంవత్సరానికి రూ.18,000, 50 యేళ్లకే పెన్షన్, నెల నెలా రూ.4వేలు. ప్రతి రైతుకూ ఏడాదికి రూ.20,000, పిఎం కిసాన్ కాకుండా ఇస్తానంటూ మీరు ఇచ్చిన మాట ఎంతమంది పిల్లలు ఉన్నా, ఆ పిల్లలందరికీ, ప్రతి ఒక్కరికీ యేటా రూ.15,000, ప్రతి ఇంటికీ యేటా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఈ రెండేళ్లలో 6 >>2

# ఆక్వా ఎగుమతుల్లో ఎపి టాప్



మంగళవారం సిడ్నీలో 'సీ ఫుడ్ ఇండస్ట్రీ' ప్రతినిధులతో చర్చలు జరుపుతున్న మంత్రి లోకేష్

### సిడ్నీలో 'సీ ఫుడ్ ఇండస్ట్రీ' ప్రతినిధులతో చర్చలు జరిపిన మంత్రి లోకేష్

### ఆస్ట్రేలియా, ప్రపంచ వ్యాప్త కొనుగోలుదారులతో ఎపిని అనుసంధానించే యత్నం

### న్యూ సౌత్ వేల్స్ పరిశ్రమలు ఎపిలో పెట్టుబడులకు చర్చలు

**విజయవాడ,అక్టోబరు 21.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి భారీగా పెట్టుబడుల సాధనే లక్ష్యంగా మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన బిజిబిజీగా సాగుతోంది. ప్రముఖ పెట్టుబడిదారి కంపెనీలు, ఇతర వ్యాపార,వాణిజ్యసంస్థల ప్రతినిధులతో ఆయన సమావేశమవుతున్నారు. రాష్ట్రంలో పెట్టు బడులకు ఉన్న అవకాశాలను వివరించి.వారి నుంచి సానుకూల స్పందన సాధిస్తున్నారు. సిడ్నీలోని సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా ప్రతినిధులు, ఆ సంస్థ సిఇఒ వెరోనికా పాపకోస్టా, ఎస్ఐఎ ఎంగేజ్ మెంట్ మేనేజర్ జాస్మిన్ కెల్లేలతో భేటీ అయ్యారు. సముద్ర ఉత్పత్తుల ఎగుమతిలో ఆంధ్రప్రదేశ్ భారత్‌లో అగ్రగామిగా ఉందని లోకేష్ వారికి వివరించారు. దేశం మొత్తం మీద ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఎపి 60 శాతానికి పైగా వాటా కలిగి ఉందని 2024-25లో 7.4 బిలియన్ డాలర్ల (రూ.66 వేల కోట్లు) విలువైన 16.98 మిలియన్ టన్నుల ఆక్వా ఉత్పత్తులు ఎపి నుంచి విదేశాలకు ఎగుమతి అయ్యాయని అన్నారు. ఆస్ట్రేలియా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కొనుగోలుదారులతో ఎపి సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులను అనుసంధానించేందుకు ట్రేడ్ మిషన్లు, నెట్‌వర్కింగ్ కార్యక్రమా లను చేపట్టాలని మంత్రి లోకేశ్ కోరారు.

భారత సముద్ర ఉత్పత్తుల మార్కెట్ విస్తరణ కోసం ఆంధ్రప్రదేశ్ ఆక్వా పరిశ్రమదారులు, ఆస్ట్రేలియా దిగుమతి దారుల మధ్య భాగస్వామ్యాలను సులభతరం చేయాలని అన్నారు. ఆక్వా ఉత్పత్తుల నాణ్యత, నిల్వ కాలాన్ని పెంచేందుకు ప్రాసెసింగ్, కోల్డ్ చైన్ మేనేజ్‌మెంట్, ప్యాకేజింగ్ రంగాల్లో ఆధునాతన సాంకేతిక >>2

## నేటి నుంచి సిఎం యుఎఇ పర్యటన

### పలువురు పారిశ్రామిక వేత్తలతో 3 రోజులు భేటీలు

**విజయవాడ, అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం యుఎఇలో ముఖ్యమంత్రి బృందం ఈ నెల22 నుంచి పర్యటించనున్నది. విశాఖలో వచ్చే నెల 14, 15వ తేదీల్లో జరగనున్న పార్టనర్షిప్ సమ్మిట్‌కు వివిధ సంస్థల ప్రతినిధులను ఆహ్వానించనున్నారు. మూడు రోజుల పర్యటన కోసం బుధవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి దుబాయ్ సిఎం చంద్రబాబు వెళ్లనున్నారు. 3 రోజుల్లో వివిధ అంతర్జాతీయ సంస్థల యాజమాన్యాలు, ప్రతినిధులతో వన్ టూ వన్ మీటింగులకు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు.

పారిశ్రామికవేత్తలతో పాటు యుఎఇకి చెందిన ప్రభుత్వ ప్రతినిధులతోను భేటీలు జరుపుతారు. రేపు దుబాయ్‌లో సిఐఐ రోడ్ షో కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొననున్నారు. దుబాయ్‌లో మూడవ రోజు ఎపి ఎన్ఆర్‌టి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొననున్న సిఎం చంద్రబాబు >>2

## లక్ష్మీ నాయుడు కుటుంబానికి పరిహారం ప్రకటించిన ప్రభుత్వం -హోంమంత్రి అనిత

**సచివాలయం, అక్టోబరు 21,ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం దార్కానిపాడు గ్రామంలో హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ప్రకటించినట్లు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మంగళశారం సచివాలయం ప్రచార విభాగంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణతో కలిసి ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తు సమగ్ర దర్యాప్తుకు ఆదేశించడం జరిగిందన్నారు.

ఈ ఘటనలో మరణించిన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు భార్యకు 2ఎకరాల భూమి, రూ.5లక్షల నగదు పరిహారాన్ని ప్రకటించారన్నారు. వారిద్దరు పిల్లలకు 2ఎకరాల చొప్పున భూమి,రూ.5లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఆ ఇద్దరు పిల్లలను చదివించే >>2



## భీమవరం డీఎస్పీపై నివేదిక ఇవ్వండి

### ఎస్పీని ఆదేశించిన డి.సిఎం పవన్

### డిఎస్పీ సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకొంటున్నారని ఆరోపణ

**విజయవాడ.అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డిఎస్పీ జయసూర్య వ్యవహారాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి అనేక ఫిర్యాదులు వచ్చాయి. దీంతో భీమవరం డిఎస్పీ పరిధిలో పేకాట శిబిరాలు పెరిగిపోయినట్లు,సివిల్ వివాదాలలో సదరు అధికారి జోక్యం చేసుకుంటున్నారని, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేరు వాడుతున్నారనే తరహా ఫిర్యాదులు డిప్యూటీ సిఎం పవన్ దృష్టికి వచ్చాయి. ఇక ఈ విషయంపై పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో ఈ అంశంపై ఫోన్‌లో పవన్‌కల్యాణ్ మాట్లాడారు. తన దృష్టికి వచ్చిన ఫిర్యాదులు ప్రస్తావించి డిఎస్పీ వ్యవహార శైలిపై నివేదిక పంపించాలని ఆదేశాలు జారీచేశారు. ఇక, అసాంఘిక వ్యవహారాలకు డిఎస్పీ స్థాయి అధికారి అండగా ఉండటాన్ని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ తీవ్రంగా ఖండించారు. పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలన్నారు. ఈ తరహా వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియచేయాలన్నారు. ప్రజలందరినీ సమదృష్టితో చూసి శాంతి భద్రతలను పరిరక్షించాలని దిశా నిర్దేశం చేశారు. అలాగే,భీమవరం డిఎస్పీపై వచ్చిన ఆరోపణలను రాష్ట్ర హోంమంత్రి అనితకు,రాష్ట్ర డిజిపికీ తెలియచేయాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జూదం ఆడటం, జూద కేంద్రాలు నిర్వహించడం, ప్రోత్సహించడం నేరం. ఆన్‌లైన్ లేదా ఆఫ్ లైన్‌లో వీటిని నిర్వహించినా, ఆడినా ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ 1974 ప్రకారం శిక్షార్హులు అవుతారు అని చట్టం చెబుతోంది. రాష్ట్రంలో చట్ట విరుద్ధంగా జూద కేంద్రాలు సాగుతున్నాయని >>2

### డి.సిఎం ఆదేశిస్తే తప్పేంటి: హోంమంత్రి అనిత 2లో

# విశాఖలో అభివృద్ధి పరుగులు



### గ్రీన్ హైడ్రోజన్ కంపెనీతో మొదటి అడుగు

### సెమీ కండక్టర్ హబ్‌గా రాష్ట్రం: రాష్ట్ర బిజెపి చీఫ్ మాధవ్

**విశాఖపట్నం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** విశాఖ విస్తృతంగా అభివృద్ధి చెందుతుందని అందులో భాగంగాగ్రీన్ హైడ్రోజన్ కంపెనీతో మొదటి అడుగు పడిందని సెమీ కండక్టర్‌కి హబ్ గా ఎపి అవుతుందనిపి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు వివిఎన్ మాధవ్ తెలిపారు. మంగళవారం నగరంలో హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ముందుగా గూగుల్ ఎఐ డేటా సెంటర్‌పై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివి ఎన్ మాధవ్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైజాగ్ అనేది ప్రపంచంలోనే ఒక గుర్తింపు నగరంగా వెలబడుతుందని చెప్పారు. 8665 కిలో మీటర్ల నేషనల్ హైవే తోపాటు 8 పోర్టులు 21821 కోట్లతో గ్రీన్ కారిడార్ ఉందని అన్నారు. 50 మిలియన్ డోలో ఇన్వెస్ట్ మెంట్ గూగుల్ చరిత్రలో అమెరికా వెలుపల పెట్టుబడిమన విశాఖలో పెట్టడం అంటే ఒక నమ్మకం అని చెప్పారు. సి కేబుల్, సబ్ సి కేబుల్ సిఫీ సంస్థ విశాఖ రావడం కర్ణాటకను వదిలి విశాఖ, ఎపి వైపు చూస్తున్నారు అని తెలిపారు. కేవలం కూటమిపై ఉన్న నమ్మకంతోనే కంపెనీలు వస్తున్నాయని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు వస్తుంటే ..జగన్మోహన్ రెడ్డి ఓర్వలేక పోతున్నారు అని గూగుల్ కంపెనీకి స్వాగతిస్తున్నట్లు ఒక ట్వీట్ కూడా చేయలేదని ఆయన దుయ్యబట్టారు. గూగుల్ ఎఐ హబ్ విశాఖకు రావడం గొప్ప పరిణామం. అని అన్నారు. గూగుల్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తుంటే వైఎస్సార్సీ ఎందుకు స్వాగతించడం లేదో సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు.

ప్రపంచంలో దిగ్గజ సంస్థలకు 40 శాతం సర్వీస్ ప్రొవైడర్లుగా తెలుగు వారు ఉన్నారు అని విశాఖ కేంద్రంగా యువతకు మంచి అవకాశాలు రాబోతున్నాయి అని ఆయన పేర్కొన్నారు. సెమి కండక్టర్స్‌కు ఎపి కేపిటల్‌గా మారబోతుంది అనిగూగుల్ అమెరికా వెలుపల పెద్ద మొత్తంలో విశాఖలో పెట్టుబడులు పెడుతుంది. ఎన్ డి ఎ ప్రభుత్వం అభివృద్ధి నినాదంతో చేయడం వల్లే యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మాధవ్ ఈసందర్భంగా పేర్కొన్నారు.

## చాయ్‌వాలా ఇంట్లో కోటి నగదు

### భారీగా బంగారం, వెండి స్వాధీనం

5లో

22-10pg2exHMNWJQE.qxd:22-10pg2exHMNWJQE.qxd 1/1/02 6:46 AM Page 1





దీపావళి సందర్భంగా చిచ్చుబుడ్డులు కాలుస్తున్న సిఎం చంద్రబాబు, భువనేశ్వరి

# మిన్నుముట్టిన దీపావళి సంబరాలు

## ఉండవల్లిలో వేడుకల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు దంపతులు

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోనూ దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి. మహిళలు లక్ష్మీ దేవికి పూజలు నిర్వహించారు. యువతులు, చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో తళుక్కుమన్నారు. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా బాణసంచా కాల్చారు. పలుచోట్ల నరకాసురుడిని దహనం చేశారు. ఏపిలో దీపావళి సంబరాలు ఘనంగా జరిగాయి. ఉండవల్లిలో సిఎం చంద్రబాబు నివాసంలో దీపావళి సంబరాలు నిర్వహించారు. సతీమణి భువనేశ్వరితో కలిసి చంద్రబాబు దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఇంట్లో పూజ నిర్వహించిన చంద్రబాబు దంపతులు బాణసంచా కాల్చారు. కర్నూలులోని స్వగృహంలో మంత్రి టిజి భరత్ కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి టీజీ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి నిమ్మల రామానాయుడు దీపావళి వేడుకలను పాలకొల్లులోని మానసిక దివ్యాంగ పాఠశాలలో నిర్వహించారు. కుటుంబ సమేతంగా దీపావళి పండుగను చేసుకున్నారు. తెనాలిలోని జనసేన కార్యాలయంలో నిర్వహించిన దీపావళి వేడుకల్లో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి మనోహర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై మహాలక్ష్మీ పూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం బాణసంచా కాల్చారు. రంగురంగుల బాణసంచా వెలుగుల మధ్య అమ్మవారి ఆలయం మెరిసిపోయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి గుంటూరు జిల్లా ఉండవల్లి గ్రామంలోని చిగురు చిల్డ్రన్ హోమ్‌లో నిర్వహించిన దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా అక్కడ ఉన్న పిల్లలకు స్వీట్లు, టపాసులు పంచారు. అనంతరం వారితో కలిసి బాణసంచాకాల్చారు. ఆ తర్వాత పిల్లలకు భోజనాలు వడ్డించారు. పిల్లలతో కాసేపు ముచ్చటించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. సింహాచలంలోని శ్రీలక్ష్మీ నారసింహస్వామి దేవాలయంలో నరకాసురవధ కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలం ప్రభుత్వ బాలికల వసతిగృహంలో విద్యార్థులతో కలిసి ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు పండుగ జరుపు కొన్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం జంగాల కండ్రిగ, బ్రహ్మదేవం గ్రామంలోని గిరిజనులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్నారు. విశాఖలో దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి. అపార్ట్‌మెంట్లలో నివసించేవారు ఒకే కుటుంబంలా మారి వేడుకలు జరుపు కొన్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తుమ్మలకుంట గ్రామంలో 20అడుగుల పొడవైన నరకాసురుడి ప్రతిమను దహనంచేశారు. తిరుపతిలోని బాలాజీ దివ్యాంగుల పునరావాస, పరిశోధన కేంద్రంలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



తాడేపల్లి నివాసంలో దీపావళి వేడుకల్లో పాల్గొన్న మాజీ సిఎం వైఎస్ జగన్ దంపతులు

# ఐఎన్ఎస్ విక్రాంత్ పేరు వింటేనే పాక్‌కు నిద్రకరవు

## గోవాలో నౌకాదళ సిబ్బందితో మోడీ దీపావళి వేడుకలు

**పనాజి, అక్టోబరు 21:** ఐఎన్ఎస్ విక్రాంత్ పేరు వింటే శత్రువులకు (పాకిస్థాన్) నిద్రపట్టదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. గోవా తీరంలోని ఐఎన్ఎస్ విక్రాంత్‌పై నౌకాదళ సిబ్బందితో ప్రధాని మోదీ దీపావళి వేడుకలు జరుపుకున్నారు. సిబ్బంది అందరితోనూ కరచాలనంచేసిన ప్రధాని అందరికీ మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ నౌకాదళ సిబ్బందితో కలిసి దీపావళి పర్వదినాన్ని జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ దృశ్యం తన జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. తనకు ఒకవైపు మహాసముద్రం మరోవైపు భారత సైన్యం నిల్చోవడం గర్వంగా అనిపిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. సముద్ర జలాలపై మెరుస్తున్న సూర్యకిరణాలు.. సైనికుల చేత వెలిగిన దీపాల కాంతి వలె దివ్యంగా కనిపిస్తున్నాయని కొనియాడారు. ఐఎన్ఎస్ విక్రాంత్ భారత సైనిక సామర్థ్యాలకు సాక్ష్యమని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా కొన్ని రోజుల్లోనే పాకిస్థాన్‌ను మన మోకాళ్లమీద పడేలా చేసిందని గుర్తుచేశారు. ఐఎన్ఎస్ విక్రాంత్ కేవలం యుద్ధ నౌక మాత్రమే కాదని ఇది 21వ శతాబ్దపు భారత కృషికి, ప్రతిభకు, నిబద్ధతకు ప్రతీక అని వెల్లడించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిగా మే 7వ తేదీన భారత దళాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్‌లో భారత త్రివిధ దళాలు సమన్వయంగా పనిచేసి పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని అనేక ఉగ్ర స్థావరాలను విజయవంతంగా దెబ్బతీశాయని మోదీ గుర్తుచేశారు. త్రివిధ దళాల సమన్వయం పాక్‌ను ఓటమి ఒప్పుకునేలా చేసిందని అన్నారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రధాని మోడీ ఏటా సరిహద్దుల్లోని సైనికులతో దీపావళి వేడుకలు జరుపుకుంటున్నారు. సైనికదుస్తులుధరించి, దళాలతో సరదాగాగడిపి వారిలో స్ఫూర్తిని నింపుతున్నారు. 2014లో తొలిసారిగా సియాచిన్ సైనికులతో కలిసి మోడీ దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.

# తిరుమలలో భారీ వర్షం

>> సోమవారం ఉదయం నుండి మంగళవారం సాయంత్రం కూడా ఎడ తెరపిలేని వానకురుస్తోంది. తిరుమల కొండను వరుణదేవుడు ముంచెత్తుతున్నాడు. ఓ వైపు వర్షం మరోవైపు విపరీతమైన చలితో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరుసగా మూడురోజులు సెలవులు రావడం, వారాంతం కావడంతో తిరుమలలో భక్తులసంఖ్య విపరీతంగా ఉంది. గోవిందనామస్మరణ చేస్తూ వర్షాలకు భక్తులు షెడ్లలోనే తలదాచుకున్నారు. భారీగా కురుస్తున్న వానలతో వాతావరణం మారి చలితీవ్రత పెరిగింది. దీంతో చిన్నపిల్లలు, వృద్ధులు చలికి వణుకుతున్నారు. మంగళవారం ఉదయం కూడా భారీ వర్షం కురవడంతో భక్తులు ఆలయంలోపలకు శ్రీవారి దర్శనానంతరం ఆలయం వెలుపలకు వర్షంలో తడిసి లడ్డూవితరణశాలకు చేరుకోవాల్సి వస్తోంది. భారీ వర్షాల కారణంగా తిరుమల ఘాట్‌రోడ్లలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం వుందని, వాహనదారులు ,భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి విజిలెన్స్ హెచ్చరిస్తున్నారు. భారీ వర్షాలు పడుతుండటంతో ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు తలదాచుకునేందుకు షెడ్లవద్దకు పరుగులు తీస్తున్నారు. భారీ వర్షాలకు భక్తులు జాగ్రత్తలు పాటించాలని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది. వర్షం తగ్గుముఖం పట్టేవరకు భక్తులు తిరుమలలో సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరుతున్నారు. తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే,తిరుగుప్రయాణమయ్యే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు కొండల్లోంచి జలపాతాలు జోరున పరవళ్ళుతొక్కుతూ ప్రవహిస్తున్నాయి. తిరుమలకొండలను తెల్లటిపొగమంచు కమ్మేసి ఆహ్లాదకరంగా ఊటీని తలపింపజేస్తోంది. కాగా బంగళాఖాతంలో మంగళవారం మరో అల్పపీడనం ఏర్పడటంతో తిరుపతి జిల్లాలో ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమ జిల్లాలతోబాటు తిరుపతి చిత్తూరుజిల్లాలకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆరంజ్ అలర్ట్ చేశారు.

# మళ్లీ కుండపోత

>> కాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, ఇది మంగళవారం నాటికి అల్పపీడనంగా బలపడి, అ తర్వాత వాయుగుండంగా మారే అవకాశం ఉందనిచెప్పింది. ఈప్రభావంతో నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు పడొచ్చని వాతావరణ విభాగం పేర్కొంది. ఈనెల 21న పశ్చిమ గోదావరి,ఏలూరు,కృష్ణా,ప్రకాశం,శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు,చిత్తూరు,తిరుపతి, 22న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి.పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు, శ్రీకాకుళం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు, గుంటూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య,చిత్తూరు,జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వానలు కురుస్తాయని తెలిపింది.ఇక ఇప్పటికి అందుబాటులో ఉన్న సమాచారాన్ని అనుసరించి గత 48గంటల్లో వర్షానికి మచిలీపట్నం, పెడనలో రహదారులతో పాటు పల్లపు ప్రాంతాలు కూడా జలమయమయ్యాయి. జనజీవనం అస్తవ్యస్తంగా మారిపోయింది. రోడ్లపై ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. వాహనాలు ఆగిపోయి అవస్థలు పడ్డారు. కొన్ని ఇళ్లల్లోకి నీరు చేరడంతో నివాసితులు అవస్థలకు గురయ్యారు. విజయవాడలో నగరంలోని వర్షం తెరిపిస్తూ కురుస్తుంది.వర్షం తగ్గిందనుకునే లోపే మళ్ళీ వాన ముసురుకుంటుంది.గత రాత్రి బెంజిసర్కిల్, నిర్మలాకాన్వెంట్ రోడ్డు, పాలిక్లినిక్ రోడ్డు, రామవరప్పాడు కూడలి నుంచి ఎనికేపాడు వరకు రహదారులు చెరువులను తలపించాయి.

**నెల్లూరు జిల్లాలో అన్నదాతకు గుండెకోత**

గత నాలుగురోజుల నుండి కురుస్తున్న వర్షాలకు తోడుగా బంగాళాఖాతంలో అల్పపీడనం పుణ్యమా అని కుండపోత వర్షంతో అన్నదాతకు గుండె కోత మిగిల్చింది. చేజర్ల మండలంలో భారీగా కురుస్తున్న వర్షాలకు వరి పంట పొలాలు పూర్తిగా నీట మునిగి సముద్రం ను తలపిస్తున్నాయి. దీంతో చేతికి వచ్చిన పంట నీట మునిగడంతో అన్నదాతలు కన్నీటి పర్యంతం అయ్యారు. అన్నదాతల వివరాలు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చేజర్ల మండలంలోని కాకివాయి గ్రామంలో సుమారు 100 ఎకరాలు వరి పంట పూర్తిగా నీట మునిగింది. సన్న చిన్న కారు రైతులు ఎకరానికి 30 వేలకు పైగా పెట్టుబడి పెట్టారు. తీరా పంట చేతికి వస్తుందన్న సమయానికి ఆకాల వర్షాంతో అన్నదాతలకు కన్నీరు మిగిల్చింది. ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయిన పంట పొలాలను పరిగణలోకి తీసుకోని ఉదారంగా ఆర్దికంగా సాయం అందిస్తే తప్ప ఇబ్బందులునుండి కోలుకోలేమని, అన్నదాతలు ప్రభుత్వం సాయం కోసం నిరీక్షిస్తున్నారు.

# పోలీసుల త్యాగాలు తరతరాలకు స్ఫూర్తి

## డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసుల త్యాగాలు మరువలేనివని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.వారి సేవలను ఎన్నటికి మరువరాదన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు వీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తన సందేశాన్ని పంచుకున్నారు."విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన వీర పోలీసు సైనికులకు హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను" అని పవన్ పేర్కొన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న పోలీసు సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. పోలీసుల సేవలు, వారి త్యాగాలు రాబోయే తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. ప్రజా భద్రత, శాంతి పరిరక్షణ విషయంలో పోలీసులు అలుపెరగకుండా పనిచేస్తున్నారని పవన్ ప్రశంసించారు. నేరాల రేటును తగ్గించేందుకు పోలీసులు అనుసరిస్తున్న వ్యూహాలు, ప్రణాళికలు అభినందనీయమని ఆయన అన్నారు. విధి పట్ల అంకితభావంతో పనిచేసే పోలీసుల త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

# భీమవరం డిఎస్పీపై నివేదిక ఇవ్వండి

>> ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. పేకాట క్లబ్బుల నిర్వహణపై ఆ ఫిర్యాదుల్లో తెలిపారు. కొందరు పెద్దలు పేకాట కేంద్రాలను నిర్వహిస్తూ, నెలవారి మామూళ్లను అధికారులకు అందజేస్తున్నారనే ఆరోపణలు అధికంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై నిజానిజాలు తెలుసుకునేందుకు, పోలీసు అధికారులకు దీనిపై ఉన్న సమాచారం తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దీనిపై ఆరా తీశారు. ఒకవేళ పోలీసు అధికారుల దృష్టికి వచ్చిన వివరాలు, దానిపై తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో తెలియజేయాలని ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర డిజిపికి స్పష్టం చేశారు.

# ఆదేశిస్తే తప్పేంటి: హోంమంత్రి అనిత

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** భీమవరం డిఎస్పీ జయసూర్య వ్యవహారంపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జోక్యం చేసుకోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. డిఎస్పీపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో పవన్ కల్యాణ్ జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి నివేదిక కోరారు. దీనిపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందిస్తూ 'డిప్యూటీ సిఎం ఆదేశిస్తే తప్పేంటి?' అంటూ స్పష్టం చేశారు. శాంతిభద్రతలను కాపాడడం, చట్టం అమలు చేయడం పోలీసుల బాధ్యత. సివిల్ వివాదాల్లో తలదూర్చడం సరికాదని పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

అదే విధంగా భీమవరం డీఎస్పీపై వచ్చిన ఆరోపణలను హోంమంత్రికీ, డిజిపికి తెలియచేయాలని తన కార్యాలయ అధికారుల్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు.ఈ అంశంపై హోంమంత్రి వంగలపూడి అనితను విలేకరులు ప్రశ్నించారు. ఆమె స్పందిస్తూ, "డిప్యూటీ సిఎం పవన్ ఆదేశాలు ఇస్తే అందులో తప్పేముంది?" అని ప్రశ్నించారు. 'మంత్రుల మధ్య సమన్వయం ఉంటే ఓ వర్గం మీడియాకు బాధ ఎందుకు అవుతోంది?' అని ప్రశ్నించారు. 'మాకు లేని ఇబ్బందులు కొంతమంది మీడియా వర్గాలకు ఎందుకు?' అని అనిత నిలదీశారు.

# పోలీసుల గౌరవం పెంచుతాం

>> వస్తున్న మీకు, సంతోషాలను త్యాగంచేస్తున్న మీ కుటుంబాలకు నమస్కారాలు చెపుతున్నా అన్నారు. నేరాల తీరుమారుతోంది క్రిమినల్స్ అప్ డేట్ అవుతున్నారన్నారు. వారిఆటకట్టించాలంటే మీరు మరింతఅప్‌డేటెడ్ వెర్షన్‌తో ఉండాలన్నారు. అందుకే సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నామన్నారు.

**రాజకీయ ముసుగు వేసుకుని వస్తున్నారు..**

"సమాజంలో అశాంతి సృష్టించి...లబ్ది పొందడం కోసం రాజకీయ ముసుగులో కొత్త నేరగాళ్లు తయారయ్యారు . వీళ్లు అసలు క్రిమినల్స్ కంటే ప్రమాదం. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. సమాజంలో అశాంతిని సృష్టించడానికి రాజకీయ కుట్రలు చేస్తున్నారు. ఫేక్ ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ఇలాంటి వాటి విషయంలో పోలీసులు మరింత అలెర్ట్‌గా ఉండాలి. పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని మతాల మధ్య చిచ్చు రేపే ప్రయత్నం చేశారు. దీనికి రాజకీయాన్ని జోడించే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో సిసి కెమెరాలతో వాస్తవాలు బయట పెట్టగలిగాం. జిడి నెల్లూరు మండలంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి వేరే వారిపై నెపం నెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూశారు. సిసి టీవీలు ఉండటంతో నేరస్తులు దొరికారు. లేదంటే జాతీయ స్థాయిలో ఈ అంశాన్ని రచ్చ చేసేవారు. కల్తీ మద్యంపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దోషులు ఏ పార్టీ వారైనా చర్యలు తీసుకోవాలని చెప్పాం. రాష్ట్రంలో ఎవరు చనిపోయినా మద్యంతోనే అని భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న దుష్ప్రచారం, నేరాలు పోలీసులకు అతి పెద్ద ఛాలెంజ్. ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి.. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో పెట్టే అసభ్యకర పోస్టుల విషయంలో చాలా మంది కుమిలిపోతున్నారు. శాంతి భద్రతలకంటే నాకు ఏదీ ముఖ్యం కాదు. ఆడబిడ్డలపై అరాచకం చేస్తే.. అదే చివరి రోజు అనిపించేలా పోలీసులు కఠినంగా ఉండాలి. ప్రజలకు పోలీసులు అండగా ఉండాలి.. ప్రభుత్వం పోలీసులకు అండగా ఉంటుంది." అని సీఎం స్పష్టం చేశారు. "శాంతిభద్రతలు ఉంటేనే అభివృద్ధి సాధ్యం. అప్పుడే సంక్షేమం అందరికీ అందుతుంది. ఉపాధి ఉద్యోగావకాశాలులభిస్తాయి. అప్పుడే కుటుం బంలో, సమాజంలో సుఖ శాంతులు ఉంటాయి. ఇవన్నీ ఒక దానితో ఒకటి ముడిపడి ఉన్న అంశాలు. సమాజంలో అలజడి ఉంటే పెట్టుబడులు రావు. అందుకే నేను ఎప్పుడూ లా అండ్ ఆర్డర్‌పై ఖచ్చితంగా ఉంటాను. తమ పెట్టు బడులు సురక్షి తంగా ఉంటాయనే నమ్మకంతో పరిశ్రమలు, కంపెనీలు వస్తాయి. అదే నమ్మకంతో విశాఖలో గూగుల్ పెట్టుబడులు పెట్టింది. విశాఖలో గూగుల్ పెడుతున్న పెట్టుబడులు దేశంలోనే అతిపెద్ద పెట్టుబడి. 15 బిలియన్ డాలర్లతో ఏఐ డేటా హబ్ విశాఖలో ఏర్పాటు చేస్తున్నారు. పెట్టుబడులు వచ్చినప్పుడే అభివృద్ధి జరుగుతుంది. అప్పుడే ఎపి అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందన్నారు.

శాంతి భద్రతల విషయంలో నేను ఏనాడూ రాజీపడలేదు. అందుకే నాపై నక్సలైట్లు క్లైమోర్ మైన్లతో దాడి చేశారు. మనం చేసే పనులే శాశ్వతం. మంచి పనులు చేస్తున్న పోలీస్ శాఖను అభినందిస్తున్నా. పోలీసుల వైద్య సేవలకు 16 నెలల్లో రూ.33 కోట్లు విడుదల చేశాం. మరణించిన 171 మంది పోలీసులకు బీమా కింద రూ.23 కోట్లుఅందించాం. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉన్నాం. ఒక డిఎ ఇవ్వాలని నిర్ణయించాం. పోలీస్ సోదరులకు ఒక సరెండర్ లీవ్ రెండు విడతల్లో చెల్లిస్తాం. 6,100 కానిస్టేబుల్ నియామకాలను పూర్తి చేశాం. శాఖాపరమైన పదోన్నతులు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకుం టున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఎపి లక్ష్యం కావాలి. దీనికి శాంతి భద్రతలు చాలా ముఖ్యం. విపత్తులు, కరోనాలాంటి మహమ్మారి వంటివి వచ్చినా... ముందుండి ప్రజల కోసం పోలీసులు మొదటి అడుగులు వేశారు. పోలీసులు తమ విధుల కోసం కుటుంబాన్ని సుఖ సంతోషాలను త్యాగం చేస్తున్న పోలీస్ కుటుంబాలకు నమస్కారాలు."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని సిఎం సందర్శించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, సిఎస్ విజయానంద్, డిజిపి హరీష్ కుమార్ గుప్తా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

22-10-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
శు.పాడ్యమి రా.8.18
స్వాతి రా.1.52
వర్జ్యం : ఉ.8.09-9.57
దు.ఉ.11.29-12.16
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** నూతన పెట్టుబడులు సమకూర్చుకుంటారు. వస్తువులు కొనుగోలు.

**వృషభం:** బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వాహనయోగం.

**మిథునం:**ముఖ్యమైన వ్యవహారాలు విజయవంతంగా పూర్తి చేస్తారు.

**కర్కాటకం :**ఎదుటి వారికి మీ సహాయాన్ని అందిస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**సింహం:** మీలో దాగివున్న నైపుణ్యం వెలుగులోనికి వస్తుంది.

**కన్య :** కుటుంబ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**తుల :**స్థిరాస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక రంగం వారికి పదువులు, హోదాలు లభిస్తాయి.

**ధనుస్సు:** ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు తొలుగుతాయి.

**కుంభం:** సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుసుకుంటారు.

**మీనం :** అంతర్గత రాజకీయాలు కొంత బాధిస్తాయి. సభలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నేటి నుంచి సిఎం యుఎఇ పర్యటన

>> తొలి రోజు పర్యటనలో భాగంగా 22వ తేదీ ఐదు కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలతో సిఎం భేటీ అవుతారు. శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లూథా గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థలకు చెందిన ప్రతినిధులతో బుధవారం సిఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. ఇండస్ట్రియల్, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్, వేర్ హౌసింగ్ సదుపాయాలు, పోర్టులుషిప్ మేనేజ్మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడులపై ఆయా సంస్థల ప్రతినిధులతో చర్చించనున్నారు.

పర్యటనలో పలు ప్రాంతాలను సందర్శించనున్న సిఎం చంద్రబాబు బృందం చంద్రబాబుతో పాటు దుబాయ్ పర్యటనలో పాల్గొననున్న మంత్రులు టిజి భరత్, బిసి జనార్థన్ రెడ్డి, సిఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, ఇండస్ట్రీస్ సెక్రటరీ యువరాజ్, ఎపి ఇడిబి సిఇఒ సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సిఇఒ ధాత్రి రెడ్డి ఉన్నారు.

# ఒక్క దీపమైనా వెలిగించారా?

>> సిలిండర్లు.అక్క చెల్లెమ్మలందరికీ ఎక్కడికైనా, ఏ బస్సులో అయినా ఉచిత ప్రయాణం.. ఉద్యోగులకు ఇచ్చిన వాగ్దానాలు, ఇవన్నీ వెలగని దీపాలో.. లేక చేశాం అంటే చేశాం అన్నట్టుగా వెలిగించిన అరకొర దీపాలా..? లేక మీరు రాకముందు వరకూ దేదీప్యమానంగా వెలుగుతున్న దీపాలను ఆర్పడమా? వీటితోపాటు స్కూళ్లు, ఆస్పత్రులు, విద్యా, వైద్యం, వ్యవసాయం, లా అండ్ ఆర్డర్, పారదర్శకత ఇవన్నీకూడా వెలగని దీపాలే కదా. మా ప్రభుత్వ పాలనలో 2019- 24 మధ్యఇంటింటికీ అందిన డిబిటి అనే ఇంధనం ద్వారా దేదీప్యమానంగా వెలిగిన దాదాపు 30 పథకాలు అనే దీపాలను మొత్తం ఆర్పేసిన మీరు, ఇంటింటా నెలకొన్న చీకటికి ప్రతినిధులు." అంటూ పేర్కొన్నారు.

# లక్ష్మీ నాయుడు కుటుంబానికి పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

>> బాధ్యతను కూడా ఈ హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని,విచారణ వేగవంతంగా జరిగేందుకై ప్రత్యేక పిపిని నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆమె తెలిపారు.ఈ హత్యకు కారణమైన నిందితునికి ఎట్టి పరిస్థితుల్లోనూ బెయిల్ రాకుండా చూడాలని,కఠినంగా శిక్షించేందుకు సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. ఈ సంఘటనను ముఖ్యమంత్రి తీవ్రంగా పరిగణిస్తూ వెంటనే రాష్ట్ర స్థాయి కమిటిని ఏర్పాటు చేయడం జరిగిందని,అందులో తాను,రాష్ట్ర పట్టణాభివృద్ధి కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సభ్యులుగా ఉన్నట్లు ఆమె తెలిపారు.ఈ కమిటీ సభ్యులు హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి,ప్రభుత్వ పక్షాన పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఘటనకు కారణమైన నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరుగుతుందని భరోసా ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు.

పోలీసులు కథనం ప్రకారం నిందితుడు కాకర్ల హరిశ్చంద్ర ప్రసాద్ తన వాహనంతో తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు,పవన్,భార్గవ్‌లు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్‌ను రాళ్లపాడు సమీపంలో ఢీకొట్టడం జరిగిందన్నారు.ఈ ఘటనలో లక్ష్మీనాయుడు అక్కడికక్కడే మృతి చెందగా, పవన్, భార్గవ్‌లు తీవ్రమైన గాయాలు పాలవ్వడం జరిగిందన్నారు.బాధితుని సొంత తమ్ముడైన పవన్ వెన్నుపూస పూర్తిగా దెబ్బతిందని,నడవలేని స్థితిలో ఉన్నాడని ఆమె తెలిపారు.హరిశ్చంద్ర ప్రసాద్,లక్ష్మీనాయుడు మధ్య ఆర్థిక లావాదేవీల్లో వచ్చిన తేడాల నేపధ్యంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ప్రాధమిక దర్యాప్తులో తేలిందన్నారు.సమావేశంలో రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ,కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఆక్వా ఎగుమతుల్లో ఎపి టాప్

>> పరిజ్ఞానాలను పరిచయం చేయాలని అన్నారు.

పర్యావరణ ప్రభావాన్ని తగ్గిస్తూ ఉత్పాదకతను పెంచేందుకు ఆంధ్రప్రదేశ్‌లో స్థిరమైన ఆక్వా కల్చర్, మత్స్య సంపద నిర్వహణకు ఎపి ఆక్వా పరిశ్రమ దారులతో కలిసి నైపుణ్యాన్ని పంచుకోవాలని లోకేష్ కోరారు. ఆంధ్రప్రదేశ్ సీఫుడ్ వంటకాలను ప్రోత్సహించి, కలినరీ టూరిజంను ఆకర్షించేందుకు సంయుక్త కార్యక్రమాలు చేపట్టాలని అలానే సముద్ర మట్టాల పెరుగుదల, తీవ్రమైన వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొనేలా ఎపి సీఫుడ్ పరిశ్రమలో నిరోధకశక్తిని పెంచే ప్రాజెక్టులపై కలిసి పనిచేయాలని మంత్రి లోకేష్ కోరారు. అనంతరం సిడ్నీలోనే పారమట్టా లార్డ్ మేయర్ మార్టిన్ జైటర్‌తో మంత్రి లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. పారమట్టాలో స్థానిక వ్యాపారాలను పెంచడం, పెట్టుబడులను ఆకర్షించి గ్లోబల్ సిటీగా మార్చడంలో జైటర్ కృషిని లోకేశ్ ప్రశంసించారు. ప్రజారవాణా, గ్రీన్ స్పేసెస్ ను అభివృద్ధి చేయడంలో చొరవ చూపిన జైటర్, పారమట్టా స్క్వేర్ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. గత 20 ఏళ్లుగా లోకల్ గవర్నెన్స్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. స్టార్టప్ స్టేట్‌గా ఉన్న ఎపిలో ప్రధాన నగరాల అభివృద్ధికి సహకారం అందించాల్సిందిగా కోరారు. అనంతరం హారిస్ పార్కులో లిటిల్ ఇండియా పేరుతో ఏర్పాటు చేసిన రివర్ సైడ్ ఫుడ్‌కోర్టును మంత్రి లోకేష్ సందర్శించారు.ఇక సిడ్నీలో హెచ్ఎస్‌బిసి బ్యాంక్ సిఇఒ ఆంటోనీ షా నేతృత్వంలోని బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌ల బృందంతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. 'ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అత్యంత అనుకూల వాతావరణం నెలకొంది.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ పాలసీలతో రాష్ట్రం వేగంగా ఎదుగుతోంది,' అని ఆయన చెప్పారు. 'కేవలం 16నెలల్లోనే రాష్ట్రంలో రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. ఒకసారి ఎంవోయూ కుదిరితే, ఆ పరిశ్రమను మాది అని భావించి అవసరమైన అన్ని అనుమతులు అందిస్తాం.' అని పేర్కొన్నారు.

**న్యూసౌత్ వేల్స్ పరిశ్రమలు ఎపిలో పెట్టుబడులు పెట్టాలి**

ఎపిలో అడ్వాన్స్‌డ్ మ్యాన్యుఫాక్చరింగ్,స్టార్టప్‌లు,గ్రీన్ టెక్నాలజీలో సహకారాన్ని ప్రోత్సహించేందుకు ఎపి న్యూ సౌత్ వేల్స్ ఇన్నోవేషన్,ఇండస్ట్రీ భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేష్ కోరారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా న్యూసౌత్ వేల్స్ ప్రీమియర్ క్రిస్ మిన్స్‌తో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఇన్నోవేషన్,వాణిజ్యం,నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ఎపి, న్యూ సౌత్ వేల్స్ ప్రభుత్వాల మధ్య ఒప్పందాన్ని సులభతరం చేయాలని కోరారు. న్యూసౌత్ వేల్స్ ఇన్నోవేషన్ క్లస్టర్లను ఎపిలో రాబోయే ఇన్నోవేషన్,స్టార్టప్ హబ్‌లతో అనుసంధానించే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రెన్యూవబుల్ ఎనర్జీ, మెడిటెక్, అగ్రిటెక్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పనిచేస్తున్న న్యూ సౌత్ వేల్స్ కంపెనీలు ఎపి పరిశ్రమ కారిడార్లలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని మంత్రి కోరారు. క్లీన్‌టెక్,కృత్రిమ మేధస్సు,(ఎఐ),సస్టైనబుల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో పరిశోధన,అభివృద్ధి కోసం న్యూసౌత్ వేల్స్ విశ్వవిద్యాలయాలు, ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల మధ్య సహకారానికి ప్రోత్సాహం అందించాలని కోరారు.

22-10Pg3exHMNWJQEKR.qxdo/p:22-10Pg3exHMNWJQEKR.qxd 1/1/02 7:19 AM Page 1



# తిరుమల సమాచారం

## 25న నాగులచవితి - రాత్రికి పెద్దశేషవాహనసేవ



**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** దీపావళిపర్వదినం తరువాత నాల్గవరోజు శనివారం నాగులచవితి పర్వదినం జరుగుతుంది. శనివారం రాత్రి 7గంటలకు నాగులచవితి పర్వదినాన మలయప్పస్వామి ఏడుతలల పెద్దశేషుని వాహనంగా చేసుకుని ఊరేగనున్నారు. పెద్దశేషునిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగడం ప్రత్యేకత.

## రూపాయి హారతితో నూతన వస్త్రాల్లో మెరిసిన తిరుమలేశుడు

### - వేడుకగా దీపావళి ఆస్థానం



**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమంప్రకారం పూజలందుకునే ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి దీపావళి ఆస్థానం ఆలయ అర్చకులు, అధికారులు వేడుకగా నిర్వహించారు. శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి విశ్వక్సే నుల ఉత్సవమూర్తులను ఆనంద ్నిలయంలో గరుడాళ్వార్ సన్నిధిలోఉంచి ఆస్థానం చేపట్టారు. ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపించి కర్పూర మంగళహారతులతో ప్రసాద నివేదనలు చేశారు. మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలు ధరింపజేసి రూపాయి హారతితో ప్రత్యేక హారతులు నివేదించడంతో ఆస్థానం ముగిసింది. అనంతరం తీర్థం.శఠారితో అర్చకులు అధికారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయంగారు, చిన్నజీయంగారు, ఆలయ డిప్యూటీ ఇఒ ఎం.లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, బొక్కసం ఇన్‌ఛార్జి గురురాజరావు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## టిటిడిలో ప్రత్యేక విపత్తుల స్పందన కేంద్రం

### - ఫోన్‌నంబర్ కేటాయింపునకు అదనపు ఇఒ వెంకయ్య ఆదేశం



**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, ఈశాన్యరుతుపవనాలు ప్రభావంతో ఎడతెరపిలేకుండా కురుస్తున్న జోరువానలకు ప్రత్యేక విపత్తుల స్పందన కేంద్రం ఏర్పాటుతోబాటు ఫోన్‌నంబరన్‌ను కేటాయించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులను ఆదేశించారు. దాన్ని తిరుమల టిటిడి సిబ్బందికి ,భక్తులకు చేరే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. ఇటువంటి విపత్తు సమయాల్లో వాట్సాప్ సేవలను విభాగాల వారీగా విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. దిగువఘాట్(మొదటిఘాట్)రోడ్డులో అక్కగార్లగుడి, మాల్వాడిగుండం పక్కన జలపాతాల వద్ద భక్తులు గుమికూడి సెల్ఫీలు తీసుకోకుండా భద్రత సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. వర్షాలతో తిరుమలలో తలెత్తే సమస్యలు, భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు,చర్యలపై అదనపు ఇఒ వెంకయ్యచౌదరి మంగళవారం సాయంత్రం వర్చువల్‌గా టిటిడి జెఈఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, సిఇ సత్యనారాయణ ఇతర అధికారులతో కలసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు ఇఒ పలు సూచనలు, ఆదేశాలిచ్చారు. తిరుమలలో భారీ వర్షాలకు భక్తుల క్యూలైన్లు వెలుపలకు రాకుండా చూడాలని, వేడివేడిగా అన్నప్రసాదాలు పంపిణీ చేయాలన్నారు. టైమ్‌స్లాట్ దర్శనం(ఎస్ఎస్‌డి)టోకెన్లు జారీని తగ్గింపు చేయాలని, తద్వారా సర్వదర్శనం భక్తులు నారాయణగిరి షెడ్లకు త్వరగా చేరుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. భారీ వర్షాలకు కొండ చరియలు ,చెట్లు విరిగిపడితే అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు జెసిబి వాహనాలతో తొలగించాలన్నారు. ఘాట్‌రోడ్లులో నిరంతరాయంగా పెట్రోలింగ్ వాహనాలు పహరాకాయాలన్నారు. అధికారులు సమన్వయం చేసుకుని సమస్యలు ఎదురైనపుడు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్‌విభాగం, ఐటి విభాగం సమన్వయంతో భక్తులకు నిర్ధేశించిన ఆన్‌లైన్‌సేవల్లో ఎక్కడ ఇబ్బంది కలగకుండా చూడాలని ,జంక్షన్‌ల వద్ద సరైన కంచె, సూచికబోర్డులు ఏర్పాటుచేయాలని ఆదేశించారు.

## వెంకన్న దర్శనంతో ఆనందం



**తిరుమల,అక్టోబర్ 21ప్రభాత వార్తప్రతినిధి:** కలి యుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడంతో మనసు ఆనందంగా ఉంటుందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.సుజాత, హాస్య నటుడు రఘు తెలిపారు. మంగళవారం ఉదయం కుటుంబంతో కలసి వీరు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకులమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో మానవాళి సుభిక్షం

### - కంచిపీఠాధిపతి విజయేంద్రసరస్వతి



**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో మానవాళి సుభిక్షంగా ఉంటుందని, భగవన్నామస్మరణతోనే ముక్తికలుగుతుందని కంచికామకోటిమఠం పీఠాధిపతి విజయేంద్రసరస్వతిస్వామి అనుగ్రహభాషణం చేశారు. దీపావళి పర్వదినం సందర్భంగా మంగళవారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా మహద్వారం వద్ద స్వాగతం పలికారు. జోరువానలోనూ స్వామివారు ఆలయంలోపలకు చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకులమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## హోం మంత్రి పేరుతో మోసం

### - లక్షల రూపాయలు వసూలు చేసిన మోసగాడు అరెస్టు



**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ఈవెంట్ నిర్వాహకుడుగా నటిస్తూ శ్రీవారి దర్శనాలు, ఆర్జితసేవలు ,గదులు బుకింగ్ పేరుతో ,హోంమంత్రి పేరుతో భక్తులను మోసగించిన దళారీని తిరుమల పోలీసులు అరెస్టుచేశారు. తిరుపతి చంద్రగిరి పాతపేటకు చెందిన మోసగాడు బురిగాల అశోక్ అనే అశోక్‌కుమార్‌రెడ్డి(30)ని మంగళవారం అరెస్టుచేసినట్లు తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్ తెలిపారు. చంద్రగిరికి చెందిన ఇతను తిరుమలలో దర్శనాలు, గదులు పేరుతో భక్తులను నమ్మించి లక్షలరూపాయలు వసూలుచేశాడు. హైదరాబాద్‌కు చెందిన అమన్‌గోయల్, రాదికా అగర్వాల్, గోపాల్‌నత్మల్‌అగర్వాల్, బాలకృష్ణ తదితరులను 4.10లక్షలు రూపాయలు డబ్బులు తీసుకుని ఆర్జితసేవలు ఇవ్వకపోగా పరారయ్యాడు. బాధితులు టిటిడి విజిలెన్స్ వింగ్‌కు ఇచ్చిన ఫిర్యాదుతో తిరుమల వన్‌టౌన్ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. ఏడాదిలోపు కోటిరూపాయలు కొంతవక్కువ డబ్బులు వసూలుచేసినట్లు తెలిపారు. ఇతనిని అరెస్టుచేసి అతని నుండి మొబైల్‌ఫోన్, ద్విచక్రవాహనం, నాలుగు బ్యాంకు పాసు పుస్తకాలు, స్వాధీనం చేసుకున్నారు.



# యూజర్ ఫ్రెండ్లీగా పౌర సేవలు

### - ఆర్టీజిఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయివాడ అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం అందించే పౌర సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలు సమర్ధంగా ప్రజల్లోకి వెళ్లేలా చూడాలని సీఎం సూచించారు. మంగళవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలు, సంక్షేమ పథకాలపై సీఎం చర్చించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు సేవలు అందాలని, దీనికోసం టెక్నాలజీ సాయాన్ని తీసుకోవాలని సూచించారు. సమర్ధంగా పౌర సేవలు అందినప్పుడే ప్రజల్లో సంతృప్తి వ్యక్తం అవుతుందని సీఎం అన్నారు. ప్రజల నుంచి సేకరిస్తున్న సమాచారాన్ని డేటా అనలటిక్స్ తో విశ్లేషించుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రజలకు అందిస్తున్న సేవల విషయంలో టెక్నాలజీ ఆడిటింగ్ కూడా నిర్వహించాలని సీఎం పేర్కొన్నారు. వీటితో పాటు మంత్రులు, అధికారులు ఫైళ్ల క్లియరెన్సుకు ఎంత సమయం తీసుకుంటున్నారన్న అంశాన్ని కూడా బేరీజు వేస్తామని సీఎం తెలిపారు. తద్వారా ఏ స్థాయిలో ఎక్కువ ఫైళ్ల ఉండిపోతున్నాయన్న వివరాలను తెలుసుకుంటామని స్పష్టం చేశారు. ఉచిత ఇసుక సహా వివిధ సేవలు అందిస్తున్న వెబ్ సైట్లు, యాప్ లు ప్రజలకు సులభంగా సేవలందించేలా తీర్చిదిద్దాలని అన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని డేటా లేక్ ద్వారా త్వరలోనే అనుసంధానిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైద్యారోగ్యం, భూగర్భ జలాలు ఇలా వేర్వేరు రకాలుగా సేకరిస్తున్న సమాచారాన్ని సమర్ధంగా వినియోగించుకోవటం ద్వారా ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని తగ్గించాల్సి ఉందని ముఖ్యమంత్రి సూచించారు. టెక్నాలజీ వల్ల వచ్చే ప్రయోజనంతో పాటు డేటా విశ్లేషణ ద్వారా ఫలితాలను అంచనా వేయాలని సీఎం సూచించారు. ఏపీలో ఇప్పటి వరకూ 2.10 లక్షల గంటల మేర డ్రోన్ల వినియోగం జరిగిందని... 77 శాతం మేర వ్యవసాయ అవసరాలకు వినియోగించిన రీత్యా రైతులకు ఎంతమేర వ్యయం తగ్గింది.. అధిక పురుగుమందుల వినియోగం ఏమేరకు తగ్గించారన్న విషయాన్ని కూడా అంచనా వేయాలన్నారు. నేరాల నియంత్రణ, విచారణల్లో సీసీ కెమెరాల వినియోగం ఎంతమేర జరుగుతుందన్న అంశంపైనా సీఎం ఆరా తీశారు. అవేర్ వంటి సాంకేతికత వ్యవస్థ ద్వారా ప్రకృతి విపత్తులతో పాటు వివిధ అంశాల్లో సేకరిస్తున్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే అంశంపై కూడా సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏపీ ప్రభుత్వంలోని ఏ శాఖ సమాచారం అయినా ప్రజలు తెలుసుకునేందుకు ఏపీ సెర్చ్ బార్ అందుబాటులోకి తీసుకువచ్చినట్టు సీఎంకు అధికారులు వివరించారు.

## 11నెలల్లో రికార్డుస్థాయి విరాళాలు నమోదు

### -టిటిడి ట్రస్ట్‌లకు రూ.918.60కోట్లు రాక

**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం అనేక ధార్మిక,విద్య,వైద్యసేవల కోసం పలు ట్రస్ట్‌లను నిర్వహిస్తోంది. ఈ ట్రస్ట్‌లను పూర్తిగా దాతల సహకారంతోనే టిటిడి నడుపుతూ ఇతోధికంగా పేదలకు సేవలందిస్తోంది. గడచిన 11నెలలకాలంలో రికార్డు సాయిలో తిరుమలతిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లకు 918.60కోట్లు రూపాయలు విరాళాలు అందాయి. 2024 నవంబర్ 1వతేదీ నుండి 2025 అక్టోబర్ 16వతేదీ వరకు ఈ విరాళాలు పలు రకాలుగా ఆఫ్‌లైన్‌లోనూ, ఆన్‌లైన్‌లో దాతలు టిటిడికి అందజేశారు. ఆన్‌లైన్‌లోనే 11నెలల్లో 579.38కోట్లు రూపాయలు, ఆఫ్‌లైన్‌లో 339.20కోట్లు విరాళాలు అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత టిటిడికి విరాళాలు వెల్లువెత్తాయి. టిటిడి ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా బిఆర్‌నాయుడు నేతృత్వంలో టిటిడి పూర్వ ఇఒ జె.శ్యామలరావు, ప్రస్తుత ఇఒఅనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దాతలను మరింతగా ప్రోత్సహిస్తూ భారీగా విరాళాలు రాబడుతున్నారు. టిటిడి ట్రస్ట్‌లకు విరాళాలతోబాటు పలు నిర్మాణాలు, యంత్రాలు కొనుగోలు, సాంకేతిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం దాతలు అందిస్తున్నారు. అన్ని ట్రస్ట్‌లకంటే టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాతలు భారీగా విరాళాలివ్వడం విశేషం. ఇప్పటికే 2,500కోట్ల రూపాయలు మేరకు అన్నప్రసాదాల ట్రస్ట్‌కు నిధులు చేరాయి. దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియనీయకుండా ఉండేలా రుచిగా, శుచిగా నాణ్యతతో ఇప్పుడు అన్నప్రసాదాలు ఉచితంగా రోజుకు లక్షమందికిపైగా భక్తులు స్వీకరిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న నిరుపేదలకు అవసరమైన మేరకు ఉచిత వైద్యం, శస్త్రచికిత్సలు అందించడానికి శ్రీవేంకటేశ్వర ప్రాణదానట్రస్ట్, పేదవిద్యార్థులకు టిటిడి విద్యాసంస్థలు, కళాశాలలల్లో ఉచిత విద్య అందించడానికి ఎస్వీ విద్యాదానట్రస్ట్, భారత దేశం మొత్తం ఆలయాల నిర్మాణం, నిర్వహణ, ధూపదీపనైవేద్యాలకు శ్రీవాణిట్రస్ట్‌ను. దివ్యాంగులకు ఉచిత వైద్యచికిత్సలందించడానికి బర్డ్ ట్రస్ట్‌ను, గోమాతల సంరక్షణకుగాను వాటి బాగోగులు చూసేందుకు, గోశాలల్లో గోవులను సంరక్షణకు ఎస్వీ గోసంరక్షణట్రస్ట్, ధార్మిక కార్యక్రమాల్లో వేదాల సంరక్షణ, ప్రచారం కోసం ఎస్వీ వేదపరిరక్షణట్రస్ట్, వివిధ సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకుగాను ఎస్వీ సర్వశ్రేయస్‌ట్రస్ట్, సాంస్కృతిక వారసత్వ సంరక్షణ పేరుతో ఎస్వీ హెరిటేజ్ ప్రిజర్వేషన్ ట్రస్ట్‌ను(ఈ ట్రస్ట్‌కు నిధులుపెద్దగాలేదు), ఉచిత వైద్య సేవలం దించడానికి స్విమ్స్ బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని పతకం, అనాధ పిల్లల పోషణ, విద్యకోసం ఎస్వీబాలమందిర్‌ట్రస్ట్, భక్తిప్రచార కార్యక్రమాలకు ఎస్వీబిసి ట్రస్ట్, స్విమ్స్‌ట్రస్ట్‌ను వైద్యవిద్య పరిశోధనలకోసం ఇలా అనేక ట్రస్ట్‌లను నిర్వహిస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రస్తుత ధర్మకర్తలమండలి దాతల నుండి పలు పథకాలకు విరాళాలు సేకరించడంపై ప్రత్యేక దృష్టి సారించింది. గత ఏడాది నవంబర్ నుండి ఈ ఏడాది అక్టోబర్ వరకు 918.60కోట్లు రూపాయలు విరాళాలు పలు ట్రస్ట్‌లకు చేకూరడం రికార్డుస్థాయిగా టిటిడి పేర్కొంది. అత్యధికంగా అన్నప్రసాదం ట్రస్ట్‌కు 338.80కోట్లు విరాళాలు అందాయి. శ్రీవాణి ట్రస్ట్‌కు 252.83కోట్లు, బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని ట్రస్ట్‌కు 97.97కోట్లు విరాళాలు, ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు 66.53కోట్లు, ఎస్వీ గోసంరక్షణట్రస్ట్‌కు 56.77కోట్లు, ఎస్వీవిద్యా దానట్రస్ట్‌కు 33.47కోట్లు, బర్డ్ ట్రస్ట్‌కు 30.02కోట్లు, ఎస్వీసర్వశ్రేయాస్‌ట్రస్ట్‌కు 20.46 కోట్లు, ఎస్వీవేదపరిరక్షణట్రస్ట్‌కు 13.87కోట్లు విరాళాలు అందాయి. ఎస్వీబిసి ట్రస్ట్‌కు 6.29కోట్లు, స్విమ్స్‌కు 1.52కోట్లు, ఇలా విరాళాలను దాతలు విరివిగా అందించారు. దాతలకు తగిన గౌరవం, సదుపాయాలు కల్పించడంలో ఎక్కడా లోపం తలెత్తకుండా చూడాలని టిటిడి అధికారులకు ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఇటీవల స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

## దీపావళి వేడుకల్లో జగన్ దంపతులు

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ బెంగళూరులోని యలహంకలో ఉన్న నివాసంలో ఈ ఏడాది దీపావళి వేడుకలు జరుపుకున్నారు. సరిగ్గా పండుగ రోజు ఉదయమే లండన్ నుంచి బెంగళూరుకు తిరిగి జగన్ వచ్చారు. దీపావళి వేడుకల్లో భార్య వైఎస్ భారతితో కలిసి పాల్గొన్నారు. దీపావళి సందర్భంగా భారీగా అలంకరించిన యలహంక నివాసంలో వైఎస్ జగన్, భారతి మాత్రమే విడిగా దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు. బాణాసంచా కాలుస్తూ దట్టంగా అలుముకున్న పొగ మధ్యలో జగన్, భారతి కనిపిస్తున్న ఛాయా చిత్రాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ అభిమానులు సామాజిక మాధ్యమంలో ట్రెండ్ చేసారు.

## తిరుపతి ఎస్వీజూలో వృద్ధాప్యంతో తెల్లపులి మృతి

**తిరుపతి,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి శ్రీవేంకటేశ్వరజంతు ప్రదర్శనశాలలో వృద్ధాప్యంతో తెల్లపులి "సమీర్"మృతి చెందింది. సుమారు 19 సంవత్సరాలు వయస్సున్న తెల్లపులి వృద్ధాప్యం ,అనారోగ్యంతో ప్రాణాలు విడచినట్లు జూ అధికారులు తెలిపారు. 2011లో ఐదేళ్ళవయస్సులో హైదరాబాద్ నెహ్రూజూలాజికల్ పార్కునుండి తిరుపతి జంతుప్రదర్శనశాలకు తీసుకువచ్చారు. 14 సంవత్సరాలు తిరుపతి జూలోనే సంరక్షకులతో సన్నిహితంగా ఉండేది. గత మూడునెలలుగా సమీర్ ఆరోగ్యపరిస్థితి మార్పుతో ద్రవ ఆహారంపైనే ఆధారపడింది. సమీర్‌కు ఎస్వీ వెటర్నరీ వైద్యకళాశాల పాథాలాజికల్ వైద్యులు పరీక్షలు నిర్వహించి పోస్టుమార్టమ్ చేశారు.



## పోలీసుల త్యాగం మరువలేనిది

### - తిరుపతి కలెక్టర్, ఎస్పీ

**తిరుపతి,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** పోలీస్ సిబ్బంది సమాజ భద్రతకు రక్షణ కవచంలాంటివారని, వారి కుటుంబం, వారి వ్యక్తిగత జీవితం పక్కనపెట్టి ప్రజల రక్షణకు నిరంతరం కృషి చేస్తున్నారని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ తెలిపారు. దేశ సేవలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగం చిరస్మరణీయమన్నారు. ఏడాది కాలంలో తిరుపతి జిల్లాలో విధి నిర్వహణలో 25మంది పోలీసు సిబ్బంది అమరవీరులయ్యారన్నారు. అమరవీరుల కుటుంబాలకు సమాజం ఎల్లప్పుడూ అండగా నిలవాలన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం తిరుపతి జిల్లా పోలీసుశాఖ ఏఆర్ మైదానంలో ప్రత్యేక స్థూపం వద్ద తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి, అదనపు ఎస్పీలు రవిమనోహరచారి, వెంకట్రావు, నాగభూషణరావు, విమల కుమారి(ఏసిబి), డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, విశ్రాంత పోలీసు అధికారులు పాల్గొని అమరవీరులకు జోహార్లు జైహింద్ నినాదాలతో నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల కుటుంబాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు,పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సోమనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్‌రెడ్డి, మెమెంటోలతో సన్మానించారు. ఆర్థిక సాయం అందజేశారు.

## గోవుల మృతిపై ఆధారాలతో రండి

### - వైసిపి నేత భూమనకు పోలీసులు నోటీసులు



**తిరుపతి,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని టిటిడి ఎస్వీగోశాలలో గోవుల మృతిపై చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలతో (రేపు) గురువారం 23వతేదీ ఉదయం హాజరుకావాలని వైసిపి జిల్లా అధ్యక్షుడు ,టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డికి పోలీసులు నోటీసులిచ్చారు.తిరుపతి యూనివర్సిటీ పోలీసుస్టేషన్‌కు రేపు ఉదయం 11గంటలకు విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీచేశారు. గోవుల మృతిపై ఆధారాలు చూపాలన్నారు.

టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఈయనపై గతంలో పలు కేసులు నమోదైన నేపథ్యంలో రేపు ఏం జరగనుందనేది వైసిపి శ్రేణుల్లో ఆందోళన నెలకొంది.

## విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివి : విజయవాడ సిపి రాజశేఖరబాబు

### - వ్యాస్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్న వైనం



వ్యాస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిపి రాజశేఖరబాబు

**విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 21,ప్రభాతవార్త** విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేమని,సీనియర్ పోలీస్ కమీషనర్‌గా విధులు నిర్వహించి అమరులైన కెస్ వ్యాస్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని విజయవాడ సిపి రాజశేఖర బాబు పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వ్యాస్ విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం 6వ ఏపిఎస్‌పి బెటాలియన్ గ్రౌండ్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు ఆయన ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన డిసిపిలు కెజి.వి సరిత,ఎస్‌విడిప్రసాద్,ఇతర పోలీసు అధికారులతో కలిసి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఎదురుగా ఉన్న వ్యాస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టులను అణచివేయడంలో వ్యాస్ కీలక పాత్ర పోషించారన్నారు. మన ఇళ్ళ ముందు నిత్యం ఏ కష్టం కలిగినా ముందుగా గుర్తొచ్చేది పోలీసు.నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు,వీరోచిత సాహస చర్యలను చేస్తుంటారు. వీరందరూ తమ కుటుంబాన్ని వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశం లోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో వారి జీవితాలను అంకితం చేసి అమరులైన ప్రతి ఒక్కరికీ నివాళు లర్పించడం జరిగిందన్నారు. పోలీసు విధి నిర్వహణలో అమరులైన ప్రతి ఒక్కరినీ స్మరించుకోవడం ఒక భాధ్యత అని తెలియచేశారు.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్య ఏకగ్రీవ ఎన్నిక



**విజయవాడ, అక్టోబరు 21,ప్రభాత వార్తప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర నూతన రథ సారథిగా గుజ్జుల ఈశ్వరయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ రోజు విజయవాడ దాసరి భవన్ లో జరిగిన సమితి సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.సిపిఐ జాతీయ ప్రధాన కార్య దర్శి డి. రాజా జాతీయ కార్యదర్శి రామ కృష్ణ పాండా సమక్షంలో మొదట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 33 మంది నీ వ్యక్తిగతంగా అభిప్రాయ సేకరణ నిర్వహించి మెజార్టీ నిర్ణయానికి అనుగుణంగా రాష్ట్ర సమితి సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ నూతన కార్యదర్శి గా గుజ్జుల ఈశ్వరయ్య ను ప్రతిపాదన చేయగా సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వర రావు ప్రతిపాదనను బలపరచగా 102 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.

## అంబరాన్ని అంటిన దీపావళి సంబరాలు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** భారతీయ సంప్రదాయాలను పునర్జీవింపజేస్తూ, దుర్మార్గంపై మంచి సాధించిన విజయంగా ప్రమిదలు వెలిగించి దీపోత్సవాలను

కన్నుల పండువ చేస్తుండగా ఇళ్ళ వాకిళ్ళముందు బాణాసంచా కాలుస్తూ ప్రజలు దీపావళి వేడుకలను జగ్గయ్యపేట ప్రాంతంలో వైభవంగా నిర్వహించారు.

## పోలీసులు ధైర్యానికి ప్రతీకలు : హోంమంత్రి అనిత



**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీస్ ధైర్యానికి ప్రతీక.విధి నిర్వహణలో అమరలైన వారి కోసం కేవలం ఒక రోజు సంస్మరణ దినం కాదు నిరంతరం వారి త్యాగాలను గుర్తు చేసుకోవాలని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. పోలీసు సంస్మరణ దినోత్సవం అనేది దేశ భద్రతకు,ప్రజా రక్షణకు పోలీస్ వ్యవస్థ చేసిన అపూర్వ త్యాగానికి చిహ్నమైన పవిత్రమైన రోజన్నారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని అత్యంత క్లిష్ట వాతావరణంలో మంచు పర్వతాల మధ్య చైనా దురాక్రమణదారులను ఎదుర్కొని వీరమరణం పొందిన ఆ 10 మంది కేంద్ర సాయుధ పోలీసు అమరవీరుల స్ఫూర్తిని ఈ రోజు మనం గుర్తు చేసుకుంటున్నాం. మన పోలీస్ సోదరసోదరీమణులు ప్రతిజ్ఞ చేసిన రోజునే తమ జీవితాలను దేశానికి అంకితం చేశారు. ప్రతి పౌరుడు నిశ్చింతగా నిద్రపోవడానికి, ప్రతి కుటుంబం సురక్షితంగా జీవించడానికి గల ఏకైక కారణం 'పోలీస్ ఉన్నార్లు' అనే ఆ భరోసా! ఆ నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యతలో భాగంగానే, మీరు కుటుంబ బంధాలకు అతీతంగా, సమాజ శ్రేయస్సునే ప్రథమ కర్తవ్యంగా భావించి నిరంతరం పోరాడుతున్నారు. మీ త్యాగాలు వెలకట్టలేనివి. ఈ సందర్భంగా విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా అమరులైన మరియు రాష్ట్రంలో ఈ ఏడాది నేలకొరిగిన వీరులకు మనమంతా శ్రద్ధాంజలి ఘటిద్దాం. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని హామీ ఇస్తున్నాను.


**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

**E PROCUREMENT SHORT TENDER NOTICE**

| | |
|---|---|
| NIT No. 93/MAU61-USI0HB(BG)/16/2025-HB, Dt.21.10.2025. | APCRDA- H&B (Housing)- "RFP for selection of Service Provider for House Keeping services and Security services for APCRDA project office building at Rayapudi, Amaravati capital city"-Tender Notice-Reg. |
| NIT No. 94/MAU61-USI0HB(BG)/17/2025-HB, Dt.21.10.2025. | APCRDA- H&B (Housing)- "RFP for selection of Service Provider for technical facility management services and IT operations & maintenance services for APCRDA project office building at Rayapudi, Amaravati Capital City."-Tender Notice-Reg. |

The bid can be downloaded on AP e-procurement portal from **22.10.2025 to 29.10.2025** up to **14.00 Hrs.** Pre-Bid Meeting Date **24.10.2025** Due date for submission of Bid **29.10.2025** up to **15.00 Hrs**, Technical bid opening **29.10.2025 @16.00 Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**

NIT No. 95/MAU61-USI0US(OTH)/32/2025-IFR, Dt.18.10.2025

**E PROCUREMENT TENDER NOTICE**

**NAME OF WORK:** APCRDA - "RFP for Engagement of Consultant for the Preparation of a Comprehensive Disaster Risk Management & Resilience Plan for **Amaravati Capital City Area, Andhra Pradesh**".
The bid can be downloaded on AP e-procurement portal from **22.10.2025 to 12.11.2025** up to **14.00 Hrs.** Due date for submission of Bid is **12.11.2025** up to **15.00 Hrs**, Technical bid opening **12.11.2025 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in.**
Sd/- Commissioner, APCRDA, Vijayawada

22-10 pg4.qxd:22-10 pg4.qxd 1/1/02 5:47 AM Page 1



వార్త

మంచి పనులు చేసి అపకారం పెంచుకున్న వాడికంటే పాపం చేసి పశ్చాత్తాపపడ్డ వాడు ముందుగా తరిస్తాడు.

-సిసిరో

# కాలుష్యం కరాళనృత్యం!


టపాసులకు ఢిల్లీ వాతావరణానికీ అసలే పడదని తేలిపోయింది. అంతకుముందు అందరూ అనుకున్నట్లు పంట వ్యర్థాలు కాల్చిన పొగ కాలుష్యానికి తాజాగా టపాసుల కాలుష్యం వచ్చి చేరింది. గత యేడాది దీపావళి నాటి కన్నా ఈసారి ఢిల్లీలో కాలుష్యం కరాళనృత్యం చేసింది. న్యూఢిల్లీలో దీపావళి వేడుకల సందర్భంగా వాయుకాలుష్యం పెరిగిపోయింది. బాణసంచా పేలుళ్లతో వాయు నాణ్యత బాగా తగ్గిపోయింది. దీపావళి మరుసటి రోజున అంటే మంగళవారం ఉదయం గాలి నాణ్యత సూచి ఐక్యూఐ 979గా నమోదైంది. ఈసారి ఢిల్లీ కాలుష్యస్థాయిపై గత అనుభవాల రీత్యా 'గ్రీన్ క్రాకర్స్'కు మాత్రమే సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. అయినా కాలుష్య స్థాయిని స్థిరీకరించడం లేదా తగ్గించడం సాధ్యపడలేదు. గత యేడాది పండగ జరిగిన మరునాడు ఈ రీడింగ్ 296 క్యూఐతో పోల్చి చూసుకున్నప్పుడు తాజాగా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అతి ప్రమాదకరస్థాయిని చేరుకుందని కేంద్ర, కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. సోమవారం సాయంత్రానికి ఢిల్లీలో ఏక్యూఐ 345 వద్ద నిలబడి ఉందని సిస్టమ్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్ కాస్టింగ్ అండ్ రిసెర్చ్(సఫర్) వివరించింది. కాగా ఇలాంటి కాలుష్యం వల్ల ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు సోకే ప్రమాదముందని హెచ్చరించింది కూడా. ఈ గాలిని ఏ మాత్రం పీల్చినా తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులకుగురయ్యే అవకాశముంది. గత యేడాది ఇంతకన్నా తక్కువ రీడింగ్‌కే ప్రాణాపాయమున్నట్లు ప్రభుత్వాలు, కాలుష్య నియంత్రణ సంస్థలు హెచ్చరించాయి. అయినా అనారోగ్యాల సంఖ్య తక్కువ స్థాయి నమోదై అప్పట్లో ప్రభుత్వాలు ఊపిరి పీల్చుకున్నాయి. కానీ ఈసారి అలా కాదు. టపాసుల వేడుక ఎలాంటి ప్రమాదం తెచ్చిపడుతుందోననే భయంతో సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా జోక్యం చేసుకొంది. గ్రీన్ దీపావళి కోసం చేయదగిన అన్ని సలహాలను, సూచనలనూ ఇచ్చింది. అయినా కాలుష్యం ఏ మాత్రమూ తగ్గలేదు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో సుప్రీంకోర్టు తీర్పు విషయంలో పర్యావరణ ప్రేమికులు కాస్త తత్తర పడ్డారు. కారణం ఢిల్లీవాసులకు టపాసులు కాల్చుకోడానికి మాత్రమే అనుమతినిచ్చింది. పెరిగే వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు అందుబాటులో ఉన్న ఏ ప్రక్షాళన ప్రక్రియ ఢిల్లీ వాసులకు ఊరట కలిగించలేకపోయింది. దీపావళిని కేవలం బాణసంచా కాల్చుకోడానికే పరిమితం చేయరాదని అక్కడి ప్రభుత్వాలు ఎవరున్నా ఘోషిస్తుంటాయి. టపాసుల మీద గత ప్రభుత్వం విధించిన నిషేధాన్ని సుప్రీంకోర్టు సడలించి గ్రీన్ కాకర్స్‌ను అనుమతించింది. గతంలోనూ ఇలాంటి సూచనలు సలహాలు ఉన్నప్పటికి ప్రజలు వాటిని పాటించలేకపోయారు. ప్రభుత్వం చతికిలపడిపోయింది. గాలి నాణ్యతను తగ్గించి, వాయుకాలుష్యం పెరిగే విషయంలో గతంలో ఎన్నడూ ప్రభుత్వ ప్రతిపాదిత పథకాలు కానీ కార్య క్రమాలు కానీ పూర్తిగా అమల్లోకి రాలేదు. దాంతో ఢిల్లీకి కాలుష్య బాధలు పెరిగిపోయాయి. దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. కోర్టులు కూడా ఆరోగ్యంగా జీవించే హక్కు మాటున టపాసులకు అనుమతినివ్వడం మంచిదే. అయి నప్పటికీ ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడమే అయింది. తమ అనుభవంలోకి వచ్చేసరికి న్యాయ కోవిదులకు సైతం కళ్లు తేలవేసే ప్రమాదం ఏర్పడింది. పర్యావరణ పరిరక్షణ, ప్రజా రోగ్యం ఈ రెండూ ఏ సమాజానికైనా ముఖ్యమే. ఈ నేపథ్యంలోనే ఈయేడాది అక్టోబరు 15న సుప్రీంకోర్టు తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే 'గ్రీన్ క్రాకర్స్'ను కాల్చుకో వచ్చని ఆదేశించింది. సాధారణ టపాసులతో పోలిస్తే గ్రీన్ క్రాకర్స్ 30 శాతం నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీ రింగ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అభివృద్ధి చేసింది. వీటిలో అల్యూమినియం, బేరియం వంటి హానికర రసాయనాలు అతి తక్కువగా ఉంటాయి. కనుక ఢిల్లీ కాలుష్యానికి అడ్డుకట్ట వేయగలవని అందరూ భావించారు. ఇదే నమ్మకం తో అధికారుల అంచనాలతో ధర్మాసనం 'గ్రీన్ క్రాకర్స్'ను అనుమతించింది. హానికర రసాయనాలు తక్కువగా ఉండే గ్రీన్ క్రాకర్స్‌ను సుప్రీంకోర్టు అనుమతించి ఉండకపోతే సోమవారం నాటి రాత్రి బాణాసంచా పేలుళ్ల ప్రభావంతో ఎంతమంది ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యే వారో తలచుకుంటేనే ఆందోళన వ్యక్తమవుతోంది. టపాసుల కాల్చేందుకు నిర్దిష్ట సమయాలను కూడా సుప్రీంకోర్టు నిర్దేశించింది. సాధారణ అపాయకర క్రాకర్స్ స్థానే తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే 'గ్రీన్ క్రాకర్స్'నే వాడాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు అమలయ్యే విషయంలో ప్రభుత్వ శాఖల వైఫ ల్యం ఉండటం వల్లనే పూర్తిస్థాయి ఫలితం దక్కలేదన్నది విమర్శ. తమ చుట్టూ ముంచుకొచ్చే కాలుష్య పొగలను తట్టుకునేందుకైనా ఢిల్లీ ప్రజలు గ్రీన్ క్రాకర్స్‌ను వినియోగించి ఉండాల్సింది. వారే సహకరించకపోతే ఏ రీతిన ఢిల్లీ వాసులు కాలుష్య రహిత జీవనం సాగించగలరో ఆలోచించుకోవాలి. ఢిల్లీకి దరిదాపుల్లో ఉన్న పొరుగు రాష్ట్రాలలో పంట వ్యర్థాలను తగులబెట్టే అలవాటే ఆ ప్రాంతాన్ని కాలుష్యంతో ముంచెత్తుతోంది. ప్రస్తుతం పంట వ్యర్థాలను తగులబెట్టే సమయం కూడా కాదు. దీపావళి బాణసంచాపై నిషేధాలున్నా లేకున్నా ఢిల్లీలో కాలుష్యం బాగా పెరిగిపోయింది. పట్టపగలు కూడా ఇల్లు విడిచి బయటకు రాలేని పరిస్థితికి గాలి నాణ్యత దిగజారిపోయింది. తాజాగా ఢిల్లీలో కాలుష్యస్థాయి ఎక్యూఐ 979ఉంది. కోల్‌కత్తాలో కూడా కాలుష్య సూచిక ఎక్యూఐ 350 ఉంది. కాలుష్యం తగ్గించడానికి ఎన్ని చర్యలు తీసుకున్నా ఉపశమనం లభించలేదంటే ఏం చేయాలో అంతర్జాతీయ నిపుణుల సహాయం తీసుకోవాల్సిందే.

పుస్తకం విలువ దాని ఖరీదుతో వెలకట్టకండి. ఆ పుస్తకం ఇచ్చే అపార విజ్ఞానంతో వెలకట్టండి.



ఆస్కార్‌వైల్డ్

ప్రపంచాన్ని జయించిన వాడి కంటే తన మనస్సును జయించినవాడు వీరుడు, ధైర్యవంతుడు.



థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



## మావోయిస్టు అగ్రనేతల కొత్త మార్గం

ఇటీవలి కాలంలో మావోయిస్టు అగ్రనేతలు అడవులను వీడి సాధారణ జనజీవన స్రవంతిలోకి అడుగుపెడుతున్నారు. ఏళ్లతరబడి ఆయుధ పోరాటం, రహస్య జీవనం, పోలీసు ఎదుర్కొళ్లతో గడిపినవారు ఇప్పుడు శాంతియుత మార్గంలో ప్రజలతో కలిసిపోవాలని నిర్ణయించుకోవడం ఒక సానుకూల పరిణామం. ఇది ప్రభుత్వం చేపడుతున్న పునరావాస విధానాలు, సంభాషణ ప్రయత్నాల ఫలితమని చెప్పవచ్చు. గతంలో ఆలోచనా వాదాల కోసం అడవుల్లోకి వెళ్లిన వీరు, ఇప్పుడు ఆ ఆలోచనలను ప్రజా ప్రగతికిఉపయోగించాలనే దిశగా మారుతున్నారు. విద్య, ఉపాధి, కుటుంబ జీవితం పట్ల ఆకర్షితులవడం, తమ పిల్లల భవిష్యత్తు కోసం శాంతి మార్గం ఎంచుకోవడం కూడా ప్రధాన కారణాలు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## శిథిలావస్థకు చేరువలో విద్యా కేంద్రాలు

రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలోని మండలాలలో మండల విద్యా వనరుల కేంద్రాలు శిథిలావస్థకు చేరువలో ఉన్నాయి. అనేక మండల విద్యావనుల కేంద్రంలలో పై భాగములు పెచ్చులుఊడి సలాకులు సైతంబహిర్గతం కావడం వల్ల నిత్యం మండల విద్యావనాల కేంద్రానికి వచ్చే ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురవుతున్నారు. విద్యా వనరుల కేంద్రాలు ఎప్పుడు కూలిపోతుందో అనేటువంటి ఆందోళనల మధ్య మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పని చేస్తున్నారు. వివిధ మండలంలో అనేక ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలు అధిక సంఖ్యలో ఉన్నాయి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## కాలుష్యానికి కారణాలు వెతకాలి

దేశంలో జరుగుతున్న వాయు, ధ్వని, జల కాలుష్యానికి కారణాలు వెతకాలి. అందుకు ప్రభుత్వం నివారణా చర్యలు తీసుకోవాలి. దేశ రాజధాని ఢిల్లీలో వాయు శబ్ద కాలుష్యాలు అధికంగా నమోదు అవుతుండడం విచారకరం. ఢిల్లీతో పాటు దేశంలో అతిపెద్ద నగరాల్లో కూడా వాయు శబ్ద, జల, కాలుష్యాలు జరుగుతున్నాయి. కాలుష్యం ముఖ్యంగా మోటారు వాహనాల ద్వారా పరిశ్రమల ద్వారా వంట చెరుకు కాల్చడం వల్ల జరుగుతుంది.

- డి. చాంద్ బాషా, కర్నూలు

## సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త

ఇప్పుడు మన జీవితంలో ప్రతి పని ఆన్‌లైన్ ద్వారా జరుగుతోంది. డబ్బుబదిలీ, షాపింగ్, బిల్లులచెల్లింపు, సామాజిక మాధ్యమాల వాడకం. ఈఅవకాశాన్ని సైబర్ నేరగాళ్లు దుర్వినియోగం చేస్తున్నారు. సైబర్ నేరగాళ్లు మన వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ సమాచారం, పాస్‌వర్డ్, ఓటీపీలు తెలుసుకొని మోసాలు చేస్తారు. వీరు ఫిషింగ్ లింకులు, ఫేక్ కాల్స్, సోషల్ మీడియా ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు వంటి మార్గాల ద్వారా మనల్ని మోసం చేస్తారు. ప్రజలు జాగ్రత్తగా ఉండడం అత్యవసరం. ఎవరైనా బ్యాంక్ నుండి కాల్ చేశామని చెప్పి ఓటీపీ అడిగితే ఇవ్వకూడదు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదు. పాస్‌వర్డ్‌లు తరచూ మార్చడం, భద్రమైన వెబ్‌సైట్లు మాత్రమే వాడడం మంచిది. ప్రభుత్వం, పోలీసులు కూడా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజలందరూ సైబర్ భద్రతపై చైతన్యంగా ఉండాలి.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## భద్రతా వ్యవస్థల వైఫల్యం

ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా బస్సుల్లో సంభవిస్తున్న అగ్ని ప్రమాదాలు ప్రజలను తీవ్రఆందోళనకు గురిచేస్తున్నాయి. రోడ్డు ప్రయాణాల్లో అత్యంత సురక్షి తంగా భావించిన బస్సు ప్రయా ణం, క్షణాల్లోనే మృత్యుశాలగా మారిపోవడం మన భద్రతా వ్య వస్థల వైఫల్యాన్ని బట్టబయలు చేస్తోంది. సాంకేతిక లోపాలు, నిర్లక్ష్యం, లాభదాహంతో చేసిన అనధికార మార్పులు, ఇవన్నీ కలిసి ప్రాణాంతక దుర్ఘటనలకు దారితీస్తున్నాయి. రాజస్థాన్ లోని జైసల్మేర్‌లో జరిగిన ఘోరఅగ్నిప్రమాదం దేశాన్ని దిగ్భ్రాం తికి గురిచేసింది. అక్టోబర్ 2025లో జరిగిన ఈ దుర్ఘటనలో 21మంది సజీవదహనమయ్యారు. దర్యాప్తులో తేలిన వివరాలు మరింత భయానకంగా ఉన్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పరీక్ష విధానాల్లో లోపాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో అత్యంత విప్లవాత్మకమైన మార్పు, తరతరాలుగా ఉన్న నల్లబల్లశుద్ధ ముక్కకు బదులుగా అండ్ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్‌ను ఏర్పాటు చేయడం, వాటికి ఇరువైపులా గ్రీన్‌బోర్డులు ప్రొవైడ్ చేయడం, ఇంటర్నెట్‌తో కనెక్ట్ చేస్తూ అవసరమైన విద్యార్థులకు ట్యాబ్స్ డిక్షనరీస్ ప్రొవైడ్ చేస్తూ పాఠాలు చెప్పించడం. అయితే పాఠ్య పుస్తకాలు పరీక్ష విధానాల్లో ఇంకా లోపాలున్నాయి.

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# భారత్, చైనాల మైత్రి ప్రపంచాభివృద్ధి కోసమే

***25వ యస్.సి.ఓ (సింఘై కోపరేషన్ ఆర్గనైజేషన్) టిన్‌జిన్‌లో జిన్‌పింగ్ మోడీ సమావేశం గ్లోబల్ శాంతిస్థాపనకు, బహుముఖాభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ సమ్మిట్‌లో గ్లోబల్ గవర్నన్స్ ఇనీషియేటివ్ (జిజిఐ) ప్రత్యేకస్థానం వహిస్తుంది. జిన్‌పింగ్ ప్రతిపాదించిన అయిదు సూత్రాలు మార్గదర్శకంగా ఉన్నాయి. సార్వభౌమాధికార సమానత్వం, ఇంటర్నేషనల్ రూల్ ఆఫ్ లా పాటించడం, బహుళపక్ష వాదం, ప్రజలను కేంద్రీకరించే ఏ విధానమైనా, నిజమైన ఫలితాలు రాబట్టాలి. జిజిఐ ప్రజల బాగుకోసం జిన్‌పింగ్ ప్రతిపాదించడం హర్షణీయం. మోడీ బలపర్చటం ఈ ప్రతిపాదనలకు మరింత ఊతానిచ్చింది. యస్.సి.ఓ, బ్రిక్స్ కీలక సభ్యులుగా చైనా, భారత్ గ్లోబల్ గవర్నెన్స్ కోసం శ్రమించాలి. అంతేగాదు అన్ని ప్రతిపాదనలు దేశాల స్థాయిలో ఆలోచించేలా చేయగలుగుతే భారత్, చైనా ఇతర దేశాల అభివృద్ధితోపాటు శాంతి స్థాపనకు కృషి చేసినవారవుతారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇతోధిక ప్రోత్సాహం అందించాలి. ప్రపంచపాలన సరైన దిశలో నడిచే విధంగా ఈ రెండు దేశాలు మరింత కృషి చేస్తే ప్రపంచశాంతికి అభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుంది.***



రావులపాటి సీతారాం రావు

భారత్, చైనాల మైత్రి మీద ప్రపంచ శాంతి ఆధారపడి ఉందని ఒక విజ్ఞుడు అన్న మాటల్లోని నిజం తరచి తరచి చూడాల్సిన అవసరం లేదు. కొన్ని దశాబ్దాల కిందట రష్యా, అమెరికాల వైఖరిని అనుసరించే దేశాల్లో శాంతి, సుస్థిరత భాసిల్లుతుందని అనేవారు. ఆ చైనా, భారత్‌లు ఆ స్థాయిలో ఇప్పుడు నాయకత్వ దశకు చేరుకున్నాయన్న ఆలోచనను కొట్టిపడేయొద్దు. ఇప్పటికి చైనా భారత్‌ల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి డెబ్బైఐదేళ్లు నిండాయి. 1950 సంవత్సరం నుంచి ఏర్పడిన ఈ సంబంధం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది. భాయీ–భాయీగా మెలగాలనుకున్న ఈ దేశాల నాయకులు విడిపోతూ, కలుస్తూనే ఉన్నారు. ఘర్షణలు పడ్డారు. అభివృద్ధిలో పోటీపడ్డారు. దౌత్య సంబంధాలు పూర్తిగా సత్సంబంధాల దిశగా అడుగులు వేయకపోయినా తొందరపడి తెగ తెంపులు చేసుకోలేదు. అవసరాన్ని బట్టి ఒకరు కోపాన్ని ప్రదర్శిస్తే మరొకరు తగ్గే విధంగా ప్రవర్తించారు. కుటుంబంలోని సోదరుల మాదిరే నడుచుకున్నారు. అంతమాత్రాన చైనా, భారత్ అక్కరకు వస్తుందని గట్టిగా ఎవరూ చెప్పలేరు. చైనా కోసం భారత్ ఇతర దేశాలతో స్నేహం తెంపుకోదు. చైనాను కాదని ఇతర దేశాలను దగ్గరకు తీయదు. దౌత్య సంబంధాలు నిర్వచించటం కష్టం. ఒక త్రాసులో దేశాల విలువలను తూచేందుకు తూనిక రాళ్లను ఎవరూ కనిపెట్టలేదు. 'వరల్డ్ ఈజ్ స్మాల్' అన్న నానుడి ఊరికనే ప్రాచుర్యం పొందలేదు. చిన్న దేశాన్ని పెద్ద దేశం పక్కన పడేసి పెద్ద దేశానికే పెద్దపీట వేసే స్థితిలో అంతర్జాతీయ వ్యవహారాలు లేవు. ఎవరి దారి వారిదే కానీ అంత మాత్రాన వారి దారులు కలవవని ఎవరూ బల్లగుద్ది చెప్పలేదు. ఈ మధ్య కాలంలో చైనా ప్రసిడెంట్ జిన్‌పింగ్, భారత ప్రధాని నరేంద్ర మోడీ ( 2014–2024) 18 సార్లు కలిశారు. 2014 సంవత్సరాన్ని చైనా, ఇండియా ఫ్రెండ్‌షిప్ సంవత్సరంగా ప్రకటించారు. అందుకనే జిన్‌పింగ్ అధికారికంగా భారత్‌లోని అహమ్మదాబాద్‌ను అంటే ప్రధాని స్వంత రాష్ట్రాన్ని సందర్శించి మరింత దగ్గరగా స్నేహసంబంధాలను పెంపొందించుకుంటామని ప్రకటించారు. మోడీ కూడా 2015లో చైనాను మొదటి సారిగా జిన్‌పింగ్ సొంత రాష్ట్రంలోనే చైనా పర్యటన మొదలు పెట్టారు. ఇన్నిసార్లు కలిసినా, ఇద్దరు నాయకులు 2024లో 16వ బ్రిక్స్ సమ్మిట్ సందర్భంగా కజాన్‌లో ప్రత్యేకంగా విడిగా కలుసుకొని ఇరు దేశాల స్నేహసంబంధాలను మరింత దృఢతరం చేసుకోవాలని మాట్లాడుకున్నారు. ఇన్నిసార్లు కలుసుకొని మాట్లాడుకున్నంత మాత్రాన, విభేదాలు తొలిగిపోతాయని, విద్వేషాలు రగులుకోవని భావించటం పొరపాటే. కానీ ఇలా కలుసుకోవటం ఒకరినొకరు అర్థం చేసుకొనే ప్రయత్నం చేయడం సంబంధాలను మెరుగుపర్చుకొనేందుకు విద్వేషాలను తొలగించుకొనేందుకే! ఇది తెలుసుకోవాల్సిన అవసరం పాకిస్థాన్, అమెరికా లాంటి దేశాలకు ఉన్నది. జాగ్రత్తపడే



దేశాలు ఈ దేశాల వైఖరిని చూసి వాస్తవికతను దౌత్యపరంగా అర్థం చేసుకొని మార్పులూ, చేర్పులకు చోటిచ్చే ప్రయత్నం చేయొచ్చు. ఈ సందర్భంగా యు.ఎన్.ఓ పాత్ర గమనార్హం. యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ ఏర్పడి 80 సంవత్సరాలయింది. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలతో యావత్తు ప్రపంచానికి సంభవించిన నష్టాలను అధిగమించి, ఫాసిస్ట్ చర్యలకు చరమగీతం పాడేందుకు ఏర్పడ్డ వ్యవస్థ ముఖ్యోద్దేశం ప్రపంచ శాంతితోపాటు అభివృద్ధిని సాధించడం. ఆ లక్ష్యంతో ఏర్పడ్డ ఈ సంస్థ మీద ఎన్నో ఆశలున్నాయి. కొన్నిసార్లు ఆ ఆశలు అడియాసలైనా దేశాల మధ్య ఏర్పడ ఘర్షణలను యుద్ధాలను నివారించడానికి, నిర్మూలించడానికి మధ్యవర్తిత్వం వహించే దిశగా చాలాసార్లు విజయాన్ని తాత్కాలికంగా అయినా సాధించగలిగింది. ఈ మధ్యకాలంలో అమెరికా ఐ.ఎమ్.ఎఫ్ లాంటి అనుబంధ వ్యవస్థలు బలహీనపడ్తున్న వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. సెక్యూరిటీ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం కలిగిన దేశాలు వీటో ఆయుధాన్ని అడ్డగోలుగా వాడుతూ అసలుకేమోసాన్ని తలపెట్టడం యు.ఎన్.ఓను దెబ్బతీస్తున్నది. అగ్రదేశాలు యు.యన్.ఓను బలహీనపర్చటాన్ని వ్యతిరేకించి గట్టి చర్యలు తలపెట్టకపోతే ప్రపంచ శాంతి అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితమవుతాయి. ఏకపక్షవాదం (యూనిలేటరలిజం) నుంచి (మల్టీ లేటరలిజం) బహుపక్షవాదం దిశగా అందుకే అడుగులు పడుతున్నాయి. కొందరు సభ్యులకు విటో పవర్, మారిన పరిస్థితుల్లో ధారాదత్తం చేయడం ఎంత మాత్రం సమంజసంగా లేదు. సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యత్వం విషయంలో సమగ్ర మార్పులు అవసరమనిపిస్తుంది. అన్ని దేశాలు సమానం అన్న సిద్ధాంత ప్రాతిపదిక మీద సెక్యూరిటీ కౌన్సిల్ విధానపర నిర్ణయాలను దృష్టిలో ఉంచుకొని శాంతి అభివృద్ధి కోసం నిర్ణయాలు తీసుకోవాలి. అగ్రదేశాల నాయకత్వం, యు.ఎన్.ఓ వ్యవస్థను బలోపేతం చేయాలి. నిర్వీర్యం చేయకూడదు. ప్రస్తుతం కొన్ని దేశాల మధ్య ఘర్షణలూ, యుద్ధాల విషయాలలో నిర్ణయాలు పక్షపాతరహితంగా ఉండటం లేదన్న విమర్శ వినపడుతున్నది. కంటితుడుపు చర్యలతో యుయన్ఓ లక్ష్యాలు నెరవేరవు. రష్యా–ఉక్రెయిన్, ఇజ్రాయెల్– పాలస్తీనా, పాకిస్థాన్– అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్– ఇండియాల మధ్య సరిహద్దు తగాదాలతో ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న కాశ్మీర్ సమస్య పరిష్కార దిశగా అడుగులు వేయలేకపోతున్నది. పహల్గాం సంఘటన తర్వాత తీసుకున్నచర్యలు తీవ్రంగాలేవు. ముఖ్యంగా టెర్రరిజం అణచివేత విధానంలో స్పష్టతను దేశాలకు ఇవ్వలేకపోతున్నది. చైనా, భారత్ దేశాలు ప్రస్తుత పరిస్థితులలో బహుళపక్ష వాదంతో శాంతి, అభివృద్ధి సాధించడం కోసం ముందడుగు వేయాలి. 25వ యస్.సి.ఓ (సింఘై కోపరేషన్ ఆర్గనైజేషన్) టిన్‌జిన్‌లో జిన్‌పింగ్ మోడీ సమావేశం గ్లోబల్ శాంతిస్థాపనకు, బహుముఖాభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ సమ్మిట్‌లో గ్లోబల్ గవర్నన్స్ ఇనీషియేటివ్ (జిజిఐ) ప్రత్యేకస్థానం వహిస్తుంది. జిన్‌పింగ్ ప్రతిపాదించిన అయిదు సూత్రాలు మార్గదర్శకంగా ఉన్నాయి. సార్వభౌమాధికార సమానత్వం, ఇంటర్నేషనల్ రూల్ ఆఫ్ లా పాటించడం, బహుళపక్ష వాదం, ప్రజలను కేంద్రీ కరించే ఏ విధానమైనా, నిజమైన ఫలితాలు రాబట్టాలి. జిజిఐ ప్రజల బాగుకోసం జిన్‌పింగ్ ప్రతిపాదించడం హర్షణీయం. మోడీ బలపర్చటం ఈ ప్రతిపాదనలకు మరింత ఊతానిచ్చింది. యస్.సి.ఓ, బ్రిక్స్ కీలక సభ్యులుగా చైనా, భారత్ గ్లోబల్ గవర్నెన్స్ కోసం శ్రమించాలి. అంతేగాదు అన్ని ప్రతిపాదనలు దేశాల స్థాయిలో ఆలోచించేలా చేయగలుగుతే భారత్, చైనా ఇతర దేశాల అభివృద్ధితోపాటుశాంతి స్థాపనకు కృషి చేసినవారవుతారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇతోధిక ప్రోత్సాహం అందించాలి. ప్రపంచపాలన సరైన దిశలో నడిచే విధంగా ఈ రెండు దేశాలు మరింత కృషి చేస్తే ప్రపంచశాంతికి అభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుంది.

# ప్రశ్నార్థకంగా మారిన మహిళల భద్రత!

ఈ మధ్య కాలంలో కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా నిలుస్తున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దుర్ఘటనలు, లైంగిక వేధింపులు చూస్తూవుంటే కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రత ఇక ప్రశ్నార్థకమేనా అనే అనుమానం పెనుభూతమై మన హృదయాల్ని తీవ్రంగా కలిచి వేయకమానదు. ఎందుకంటే ఈ రోజుల్లో ఏ పేపర్ తిరిగేసిన ఏదో ఒక మూలన మహిళలపై, అభం, శుభం తెలియని చిన్నారులపై జరుగుతున్న దారుణాలకు సంబంధించిన వార్తలే మనకు తరచుగా కళ్లకు కడుతూ ఉంటాయి. దర్శనం ఇస్తూ ఉంటాయి. మన జాతిపిత, అహింసవాది గాంధీ మహాత్ముడు సెలవిచ్చినట్లుగా అర్ధరాత్రి మహిళలు ఒంటరిగా స్వేచ్ఛగా తిరుగాడినప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్యంలభించినట్లు. అయితే ఎందరో మన స్వాతంత్ర్య సమరయోధులు తమ తమ ప్రాణత్యాగాలతో, ఎనలేని దేశభక్తితో మనకు బ్రిటిష్ వారి దాస్య శృంఖలాల నుంచి బంధవిముక్తులు గావించి స్వేచ్ఛ స్వాంతంత్ర్యాలు లభించేటట్లు చేసి నేటికి దాదాపు 78 వసంతాలు కావస్తున్నప్పటికీ ముఖ్యంగా ఇంకను మహిళలకు భద్రత అనేది గగన కుసుమంగా పరిణమించడం అత్యంత దిగ్భ్రాంతికరం, ఆందోళనకరమైన విషయం. కేంద్ర ప్రభుత్వం వారు మహిళల భద్రత కోసమని ఎన్ని కఠిన, దిశ చట్టాల వంటివి తీసుకువచ్చినా మహిళలపై జరుగుతున్న అత్యాచారాల పరంపర నిరంతరం కొనసాగుతుండటం ముఖ్యంగా

బుగ్గన మధుసూదనరెడ్డి

ఆడపిల్లలు గల ప్రతి ఒక్క తల్లిదండ్రులలో అత్యంత తీవ్రస్థాయిలో భయాందోళన రేకెత్తించే విషయం అనే మాట సత్యదూరం కాదు. పోలీస్, న్యాయవ్యవస్థ వారు మహిళలపై జరుగుతున్న ఇలాంటి అరాచకాలు, దౌర్జన్యలకు అడ్డుకట్ట వేసేందుకు తమ శక్తి వంచన లేకుండా అవిరళ కృషి చేస్తున్నప్పటికీ, మహిళల జీవితాలతో ఆటలాడుకుంటున్న




మానవ మృగాలను చాలా తీవ్రస్థాయిలో కఠినంగా శిక్షి స్తున్నప్పటికీ అవి బూడిదలో పోసిన పన్నీరుగా మిగిలిపో తుండటం అత్యంత దురదృష్టకరం. ఏది ఏమైన కేవలం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు, పోలీసుశాఖ, న్యాయవ్యవస్థ వారే కాకుండా ప్రతి ఒక్క మానవతావాదులు, మానవహక్కుల సంఘాల వారు, మహిళల భద్రతను కోరుకునే ప్రతిఒక్కరూ కూడా మహిళలపై జరుగుతున్న ఇలాంటి అమానుష అత్యాచారాలు, లైంగిక దాడులను నియంత్రించే విషయంలోతమ వంతుగా భాగస్వాములై మహిళల మాన, ప్రాణాలకు ఒక రక్షణ కవచంలా నిలబడి తీరాలి. అంతేగాకుండా గ్రామ, గ్రామాన, నగరాలలోని వీధి వీధిన మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై చాలా తీవ్రస్థాయిలో ఉద్యమించేలా మహిళ అభ్యున్నతి కోరే సంఘాలు ఏర్పడితే మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, దౌర్జన్యాలకు, అరాచకాలకు కొంతలో కొంతైన అడ్డుకట్ట వేయవచ్చు. ఏమైనా రానున్న రోజుల్లోనైనా కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు పూర్తి స్థాయిలో రక్షణ చేకూరి, వారిలో నెలకొన్న అభద్రతాభావం తెరమరుగై వారి జీవితాలు సుఖ, శాంతి, సంతోషాలతో వర్ధిల్లాలని యావత్తు భారత దేశ ప్రజానీకం మనసా, వాచ కర్మణా కోరుకుందాం. అలాగే యావత్తు మహిళలోకం ఐకమత్యమే మహాబలం అనే మన పెద్దల నీతి సామెతకు లోబడి అత్యంత ధైర్య సాహసాలతో ఆనాటి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సాహస నారిమణి, వీరనారి అయిన ఝన్సీలక్ష్మీ ్మ బాయ్‌లా ముందుకు దూసుకెళ్లి ఈ సమాజంలో తమపై జరుగుతున్న దారుణ అకృత్యాలను పూర్తి స్థాయిలో నియంత్రించేలా, రక్షణ చేకూరేలా చేయమని ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై, పోలీసు, న్యాయ వ్యవస్థపై రాష్ట్ర మహిళా లోకం యావత్తు ఒకే త్రాటిపై నిలిచి చాలా తీవ్రస్థాయిలో వారిపై ఒత్తిడి తీసుకువచ్చి తమ హక్కులను కాపాడుకోవాలి. వాటి అమలుకు అత్యంత చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలి. జయ జయహో మహిళాలోకం, వారి

# ఉద్యోగ కల్పనతోనే ఆర్థిక వృద్ధి సాధ్యం!



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

అధికారం చేపట్టక ముందు ఎన్నికల ప్రచారంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని ప్రధానిగా మోడీ గద్దెనెక్కినారు. ఇప్పుడు 11 ఏళ్ల తర్వాత నిరుద్యోగ సమస్యపై దృష్టి పెట్టి జాతీయ కార్మిక ఉద్యోగ విధానం శ్రమశక్తి నీతి 2025 పథకం ముసాయిదాయను రూపొందించడానికి నిర్ణయించాలంటే అధికారంలో ఉన్న ఈ 11 సంవత్సరాలు నిరుద్యోగం గురించి పట్టించుకోలేదా ?నేపాల్‌లో యువత తిరుగుబాటును చూసి నిరుద్యోగ సమస్య గుర్తొచ్చిందా? 2014లో నిరుద్యోగ రేటు 4.7 శాతంకాగా నేడు 6.1 శాతానికి పెరిగింది. 2014లో 89 మంది మాత్రమే ఉన్న డాలర్ బిలియనీయర్లు 2025 నాటికి 358 మంది మనదేశంలో పెరిగారు. ఈ బడా కార్పొరేట్లు ఉద్యోగాలు కల్పించలేదా? ఉద్యోగాలు కల్పించకనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశం ఎలామారింది. జిడిపి పరంగానా ? ఈ సంపద బిలియనీర్ల చేతుల్లో మాత్రమే ఉన్నదా? అంటే సంపద కేంద్రీకరణ జరిగిందా? పేద మధ్యతరగతి ప్రజలకు ఈ పెరిగిన జీడీపీ అందక ఉద్యోగాలు లేక కడు పేదరికంలో ఉన్నారు. బడా పారిశ్రామిక సంస్థలకు కారు చౌకగా ప్రకృతి వనరులను ధారదత్తం చేస్తున్నది ఎందుకు? వారికి రుణమాఫీలు, రాయితీలు ఇచ్చి ఆర్థిక వ్యవస్థను బలహీనపరిచి పేదరికం నిరుద్యోగం పెరిగే విధంగా చేస్తున్న మన పాలకులకు అప్పుడప్పుడు నిరుద్యోగం గుర్తొస్తుంది. నూతన ఆర్థిక విధానాలు చేపట్టిన తర్వాత అభివృద్ధి పేరు తో మన ప్రభుత్వాలు అధికారికంగా ప్రజల భూములను కార్పొరేట్లకు అప్పగించడం జరుగుతున్నది. పరిశ్రమలు పెడితే స్థానికులకు పెద్దసంఖ్యలో ఉద్యోగాలు వస్తాయని ప్రజలను మభ్య పెడుతూ వేలకువేల ఎకరాలు కార్పొరేట్లకు అప్పగించడం పరిపాటిగా మారింది. మన ప్రధానమంత్రులు ముఖ్యమంత్రులు పేర్లకన్నా మన కార్పొరేట్ల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఈ కార్పొరేట్ల వల్ల ఎన్నిఉద్యోగాలు వచ్చాయోగాని ఎన్ని లక్షల ఎకరాల భూములను తీరాలను సముద్రాలను చివరకు ఆకాశాన్ని కూడా వారికి ఏ మేరకు అప్పగించారు ప్రజలకు తెలుసు. పరిశ్రమల పేరిటకార్పొరేట్లకు అప్పగించిన భూములతోనే ఉపాధి కల్పన జరిగిఉంటే ఈ దేశంలో నిరుద్యోగం సమస్య ఉండేది కాదు. మనదేశంలో జిడిపి పెరుగుతున్నది బిలియనీర్లు పెరుగుతున్నారు. బిలియనీర్ల పెరుగుదలకు జిడిపి పెరుగుదలకు సంబంధం ఉంటుందే గాని నిరుద్యోగ నిర్మూలనకు సంబంధంలేదని మన పాలకులకు తెలియదా? మనదేశంలో స్థూల జాతీయోత్పత్తి( జిడిపి)



పెరుగుదల అందరినీ కలుపుకొని పోయేవిధంగా సమ్మిళిత వృద్ధిగా జరగక నేడు దేశంలో 50 శాతం జనాభా ఈ జిడిపి పెరుగుదలకు దూరంగా ఉన్నారని అందరికీ తెలిసిన మన పాలకులు దీనిని పట్టించుకోక ఎంతసేపు జిడిపి పెరుగుదలనే కొలమానంగా భావించి దేశ ఆర్థిక అభివృద్ధి జరిగిపోతున్నదని భావిస్తున్నారు. జిడిపి పెరుగుదలతో ఉద్యోగ కల్పన గాని ప్రజల ఆదాయాలు పెరగడంగాని ప్రజా శ్రేయస్సు పెంపొందించడంగాని నామ మాత్రంగా ఉన్నాయని అందరికీ తెలిసిన విషయమే. 1980–1990 మధ్యకాలంలో పెరుగుతున్న జీడీపీ రేట్లు ప్రతి ఒక్క పాయింట్ పెరిగిన శాతానికి రెండు లక్షల ఉద్యోగాలు సంఘటిత రంగంలో పెరిగాయని ఆనాడు భారత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలియజేసింది. సంఘటిత రంగంలో అనగా ప్రభుత్వప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు లెక్కలు అంచనా వేసింది 1980లో 14 శాతం జీడీపీ పెరిగితే తద్వారా 28 లక్షల ఉద్యోగాలు రాగా తర్వాత 1990–2000 మధ్యకాలంలో ఉద్యోగాల పెరుగుదల రేటు జీడీపీ పెరుగుదల రేటుకు సగానికి పడిపోయింది. 2000–2010 మధ్యకాలంలో ఒక శాతం జీడీపీ పెరుగుదల రేటుకు 52,000 కొత్త ఉద్యోగాలు మాత్రమే వచ్చినాయి. ఇలా వరుసగా సగానికి సగం ఉద్యోగాలు పెరుగుదల రేటు తగ్గిపోతున్నది. కాబట్టిపెరుగుదల రేటు ప్రజాశ్రేయస్సు సూచిక కాదు. ఆ తర్వాత ఎందుకో ఆర్బిఐ ఉద్యోగ పెరుగుదల రేటు అంచనా వేయడం మానేసింది. భారత్‌ను బహిరంగ ఆర్థిక వ్యవస్థగా ఓపెన్ ఎకానమీగా విదేశీ పెట్టుబడిదారులకు తలుపులు తెరిచారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ సి రంగరాజన్ దేశంలో జరుగుతున్న జీడీపీ వృద్ధి రేటును లోతుగా విస్తృతంగా తర్కించి ఏడాదికి 6.5 శాతంగా ఉన్నదని నిర్ణయానికి వచ్చినారు. ఈ వృద్ధిరేటు సహితికంగా అధిక స్థాయిలో ఉన్నదని రంగరాజన్ చెప్తుతూనే ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు ఈవృద్ధి రేటు సరిపోదని ఇంకా వృద్ధిరేటు అధికంగా జరగాలని భావించినారు. ఈ వృద్ధిరేటు వలన మన దేశం దిగువ మధ్యతరగతి ఆదాయ ఆర్థిక వ్యవస్థగానే ఉందనే తెలుస్తున్నది. ఇలా ఆర్థిక శాస్త్రవేత్తలు పాలకులు నిరుద్యోగ పెరుగుదల రేటును పరిగణలోకి తీసుకోకుండా వృద్ధి రేటును మాత్రమే దేశాభివృద్ధి సూచికగా పరిగణిస్తున్నారు. సెంటర్ ఫర్ ఇండియన్ ఎకానమీ ప్రకారం 2024సంవత్సరాల వయసు వారిలో 63శాతం నిరుద్యోగులు ఉన్నారు. యువతలో ప్రతి పదిమందిలోఆరుగురు నిరుద్యోగులు. సెప్టెంబర్ 2021లో 15–19 వయసు వాళ్లలో 67.21 శాతం 20–24 సంవత్సరాల వారిలో 46.28 శాతం 25–29 వయసు వాళ్లలో 13.24 నిరుద్యోగులు ఉన్నారు. దేశ భవిష్యత్తు యువశక్తిపై ఆధారపడి ఉంటుంది అనేది తెలిసిందే. జనాభాలో యువత శాతం పెరగడంయువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని ముందుకు నడిపించేదివారే. అటువంటిది వారే నిరాశనిస్పృహలతో పనిపాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? 2010–2020 మధ్యకాలంలో ఉద్యోగావకాశాలు ఇంకా తగ్గిపోయాయి. మూలధన సాంద్రత పద్ధతుల ద్వారా ఉత్పత్తులు గణనీయంగా పెరిగి తద్వారా జీడీపీ గణనీయంగా పెరుగుతుంది. ఉపాధిఅవకాశాలుమాత్రం పెరగడంలేదనేది అక్షరసత్యం. యువతను ఉత్పత్తి కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసుకొని తద్వారావారికి ఉపాధి కల్పించి మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారాలి. ఆదిశగా జాతీయ కార్మిక ఉద్యోగవిధానం పథకం రూపొందించుకోవాలి.

22-10Pg5.qxd:22-10Pg5.qxd 1/1/02 5:48 AM Page 1



# ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి ..

## దేశప్రజలకు ప్రధాని మోడీ లేఖ!



**న్యూఢిల్లీ, అక్టోబర్ 21:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలను ఉద్దేశిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుందన్నారు. అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని శ్రీరాముడు మనకు బోధించాడు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాడు. కొన్ని నెలల క్రితం మనం చేపట్టిన ఆపరేషన్ సిందూరే ఇందుకు ఉదాహరణ. మనం భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం. ఈ దీపావళికి మరో ముఖ్యమైన ప్రత్యేకత ఉంది. మావోయిస్టుల నుంచి విముక్తి పొందిన అనేక జిల్లాలతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు నిండాయి.మన దేశ రాజ్యాంగంపై విశ్వాసంతో అనేకమంది హింసా మార్గాన్ని విడిచిపెట్టి జన జీవన స్రవంతిలోకి వచ్చిన అనేకమందిని మనం ఇటీవల చూశాం. దేశానికి ఇది ఒక గొప్ప విజయం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల జిఎస్టీ రేట్లను తగ్గించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఈ జిఎస్టీ రేట్ల తగ్గింపు కారణంగా ప్రజలకు పెద్ద మొత్తంలో లబ్ధి చేకూరుతుందన్నారు. ఇక, పౌరులు స్థానిక ఉత్పత్తులను ప్రోత్స హించాలని ప్రధాని పిలుపునిచ్చారు. అన్ని భాషలను గౌరవించాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. మనం తీసుకునే ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించి యోగాను ఆచరిద్దామన్నారు. ఈ ప్రయత్నాలన్నీ మనల్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తాయన్నారు.



# వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు

## - బీహార్ సిఎం నితీశ్‌కుమార్ హామీ

**పాట్నా, అక్టోబరు 21:** బీహార్‌లో మళ్లీ ఎన్‌డియే విజయం సాధిస్తుందని ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలపైనే ప్రధానంగా దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. మంగళవారం ముజఫర్‌పూర్ జిల్లాలోని మినాపూర్‌లో ఎన్నికల బహిరంగ సభలో నితీశ్ కుమార్ మాట్లాడుతూ, రానున్న ఐదేళ్లలో యువతకు కోటి ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారు. 50 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మొత్తంగా వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాల కల్పిస్తామని నితీశ్ కుమార్ పునరుద్ఘాటించారు. ఇరవై ఏళ్లుగా తమ ప్రభుత్వం నిరంతరం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశాం. విద్య నుంచి శాంతిభద్రతల వరకు ఎంతో చేశాం. తాము అందరికోసం పనిచేశాం. ఇప్పుడు ఆ ఆటవిక పాలన నుంచి పూర్తిగా స్వేచ్ఛగా బయటపడ్డాం. రాష్ట్రంలో ప్రేమ, సోదరభావం, శాంతి వాతావరణం నెలకొంది. ఇది తమ ప్రభుత్వం ఘనత అని చెప్పుకొచ్చారు. లాలూప్రసాద్ అధికారంలో ఉన్నప్పుడు మహిళల కోసం ఏమీ చేయలేదని, దాణా కుంభకోణంలో చార్జిషీట్ ఆయన పదవి నుంచి తప్పుకునేలా చేసినప్పుడు భార్య రబ్రీదేవిని ముఖ్యమంత్రిని చేశారని విమర్శలు గుపినపంచారు. మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని, ఇందులో భాగంగా పెద్ద ఎత్తున స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పథకాన్ని ప్రారంభించి ఇటీవల ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున కోటి మందికి పైగా లబ్ధిదారుల ఖాతాల్లోకి బదిలీ చేశామని వివరించారు.

### మహాకూటమిలో కుదరని సీట్ల సర్దుబాటు

#### - స్నేహపూర్వక పోటీ పేరుతో బరిలోకి

బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మహాఘట్ బంధన్‌లో సీట్ల సర్దుబాటు కుదరలేదు. ఎవరికి వారు అన్నట్లు ఆయా పార్టీలు తమ అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. నామినేషన్లు వేయించారు. దీంతో కూటమిలోని పార్టీల మధ్యే పోటీ నెలకొంది. దాదాపు 20 స్థానాల్లో స్నేహపూర్వక పోటీ చేస్తున్నట్లు ఇటు ఆర్‌జెడి, అటు కాంగ్రెస్ ప్రకటించాయి. ఇక సీట్ల సర్దుబాటుకు సంబంధించి అధికారిక ప్రకటన ప్రకారం, ఆర్‌జెడి 143 స్థానాల్లో పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ 61, సిపిఐఎంఎల్ 20, విఐపి 15, సిపిఐ 6, సిపిఐ(ఎం) 4 స్థానాల్లో బరిలో నిలిచాయి. ఐదు స్థానాల్లో ఆర్‌జెడి స్నేహ పూర్వక పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ 12 సీట్లలో, వామపక్ష పార్టీలు కూడా ఫ్రెండ్లీ కాంటెస్ట్ చేస్తు న్నాయి. విఐపి కూడా ఏడు నియోజక వర్గాలలో కాంగ్రెస్, ఆర్‌జెడి అభ్యర్థులతో స్నేహపూర్వక పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్‌ల మధ్య భేదాభిప్రాయాలతోనే ఈ సమస్య నెలకొందని ఆయా పార్టీల నేతలు పెదవి విరుస్తున్నారు. స్నేహపూర్వక పోటీతో ప్రత్యర్థి ఎన్‌డియే కూటమికి లబ్ధి చేకూరుతుందని కూటమి నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

#### బరిలో నుంచి జెఎంఎం నిష్క్రమణ

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయట్లేదని జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) ప్రకటించింది. మహాఘట్ బంధన్ మిత్రపక్షాలు ఆర్‌జెడి, కాంగ్రెస్ పార్టీలు సంకీర్ణ ధర్మాన్ని నిలబెట్టడంలో విఫలమయ్యాయని జెఎంఎం సీనియర్ నాయకుడు సుదీప్ కుమార్ సోను ఆరోపించారు. కూటమిలోని పార్టీలను సంప్రదించ కుండా సీట్ల సర్దుబాటు చేశారని దుయ్యబట్టారు. అందుకే పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు వివరించారు. అయితే, ఏ కూటమికి జెఎంఎం మద్దతు ఇవ్వ దని స్పష్టం చేశారు. కాంగ్రెస్, ఆర్‌జెడిలతో కూడిన బీహార్‌లోని మహాఘట్ బంధన్ నుండి విడిపోయి, ఆరు స్థానాల్లో పోటీ చేస్తుందని జెఎంఎం ప్రధాన కార్యదర్శి సుప్రియో భట్టా చార్య శనివారం ప్రకటన చేసిన రెండు రోజులకే ఆ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది.

#### అలా నామినేషన్.. ఇలా అరెస్ట్

రోహ్‌తాస్ జిల్లా ససారాం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆర్‌జెడి అభ్యర్థి సతేంద్ర సాహ్ నామినేషన్ దాఖలు చేశాడు. ఇలా ఇవో కార్యాలయం నుంచి బయటికి రాగానే పోలీసులు అరెస్టు చేశారు. సాహ్‌పై నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ పెండింగ్‌లో ఉన్నందున జార్ఖండ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రోహ్‌తాస్ జిల్లా ఎస్పీ కథనం ప్రకారం...

"ససారాం స్థానం నుండి నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి సోమవారం సంబంధిత సర్కిల్ అధికారి కార్యాలయానికి సతేంద్ర సాహ్ చేరుకున్నాడు. అతనిపై పెండింగ్‌లో ఉన్న ఒక ఎన్‌బిడబ్ల్యూను అమలు చేయడానికి జార్ఖండ్ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అతను తన నామినేషన్ పత్రాలను దాఖలు చేయడానికి అనుమతించారు. తదనంతరం అతడిని అరెస్టు చేసి జార్ఖండ్‌కు తీసుకెళ్లారు" అని వివరించారు.

# హద్దుమీరితే హమాస్‌కు తీవ్రపరిణామాలు తప్పవు

## కాల్పుల విరమణపై ట్రంప్ మరోసారి హెచ్చరిక



**వాషింగ్టన్, అక్టోబరు 21:** గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం విషయంలో హద్దులు దాటితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హమాస్‌ను తీవ్రంగా హెచ్చరించారు. ఒప్పం దాన్ని ఉల్లంఘిస్తే హమాస్‌ను తుడిచిపెట్టేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో వైట్‌హౌస్‌లో సమావేశమైన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు రెండు వారాల క్రితం అమెరికా మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం పలుమార్లు ప్రమాదంలో పడింది. మృతదేహాల అప్పగింతలో హమాస్ జాప్యం చేస్తోందని, దాడులకు పాల్పడుతోందని ఇజ్రాయెల్ ఆరోపి స్తున్న నేపథ్యంలో ట్రంప్ స్పందించారు. హమాస్‌తో మేం ఒక ఒప్పందం చేసుకున్నాం. వారు మంచిగా, ప్రశాంతంగా ఉంటారని అను కుంటున్నాం. అలా జరగకపోతే, అవసరమైతే వారిని తుడిచిపెట్టేస్తాం. ఈ విషయం వాళ్లకూ తెలుసని ట్రంప్ తెలిపారు. ప్రత్యర్థులను బహిరంగంగా ఉరితీయడం వంటి చర్యలను వెంటనే ఆపాలని కూడా ఆయన హమాస్‌ను హెచ్చరించారు. అయితే, ఈ విషయంలో అమెరికా సైన్యం నేరుగా జోక్యం చేసుకోదని ట్రంప్ స్పష్టం చేశారు. ఒకవేళ అవసరమైతే గాజాలో శాంతి స్థాపన కోసం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ దళాలు రంగంలోకి దిగుతాయని ఆయన తెలిపారు. నేను కోరితే ఇజ్రాయెల్ రెండు నిమిషాల్లో రంగంలోకి దిగుతుంది. కానీ ప్రస్తుతానికి మేం వారికి ఒక అవకాశం ఇస్తున్నాం. వారు హింసను ఆపకపోతే త్వర లోనే కఠిన చర్యలు తప్పవని ఆయన వ్యాఖ్యా నించారు. మరోవైపు తాము ఒప్పందానికి కట్టుబడి ఉన్నామని హమాస్ చర్చల ప్రతినిధి ఖలీల్ అల్‌హయా తెలిపారు. మృతదేహాలను వెలికితీయడం చాలా కష్టంగా మారిందని, అయినప్పటికీ తాము తీవ్రంగా ప్రయత్నిస్తు న్నామని ఆయన ఈజిప్టు మీడియాకు వివరించారు. ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో అమె రికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇజ్రాయెల్ పర్యటనకు బయలుదేరారు. ఆయన ప్రధాని నెతన్యాహుతో సమావేశం కానున్నారు. అంతకుముందే ట్రంప్ ప్రత్యేక దూత స్టీవ్ విట్‌కాఫ్, సలహాదారు జారెడ్ కుష్నర్ కూడా నెతన్యాహుతో భేటీ అయి, తాజా పరిణా మాలపై చర్చించారు.

# జపాన్ తొలి మహిళా ప్రధానిగా సనాయే తకైచి

## - శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ



**టోక్యో, అక్టోబరు 21:** జపాన్ రాజకీయ చరిత్రలో ఒక కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ దేశ ప్రధానమంత్రిగా ఓ మహిళ బాధ్యతలు చేపట్టారు. జపాన్ ఐరన్ లేడీగా పేరుగాంచిన సనాయే తకైచిని దేశ ప్రధానిగా పార్లమెంట్ దిగువ సభ మంగళవారం ఎన్నుకుంది. 64 ఏళ్ల సంప్రదాయవాద నాయకు రాలు, చైనాపై బహిరంగ విమర్శలకు ప్రసిద్ధి. 465 స్థానాలున్న దిగువ సభలో తకైచికి 237 ఓట్లు లభించాయని, తద్వారా ఆమె మెజారిటీ మార్కును సునాయాసంగా దాటారని దిగువ సభ సిబ్బంది తెలిపారు. ఎగువ సభ ఈ నిర్ణయాన్ని ఆమోదించింది. జపాన్ ప్రధానమంత్రిగా సనాయే తకైచి ఎన్నికై నట్లు అధికారికంగా ప్రకటించారు. ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాజీనామా చేసిన షిగెరు ఇషిబా స్థానంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తకైచికి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జమ్మూకాశ్మీర్‌లో సిఎం వదులుకున్న సీటుకు ముగ్గురు 'ఆగా'ల పోటీ!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 21:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలతోపాటు దేశవ్యాప్తంగా ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో జమ్మూకశ్మీర్‌లోని బద్గాం నియోజకవర్గం ప్రముఖంగా వార్తల్లో నిలుస్తోంది. జమ్మూకశ్మీర్ ప్రస్తుత ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఈ స్థానాన్ని ఖాళీచేయడం ఒక కారణమైతే ఇక్కడి నుంచి మూడు ప్రధాన పార్టీల తరఫున ముగ్గురు 'ఆగా'లు పోటీపడుతుండటం మరొకటి. ఈ ముగ్గురూ రాజకీయంగా శక్తిమంతమైన షియా వర్గానికి చెందినవారే కావడంతో పోటీ రసవత్తరంగా మారింది. జమ్మూకశ్మీర్‌లో గత ఏడాది నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా గాందర్‌బల్, బద్గాం స్థానాల నుంచి పోటీ చేశారు. రెండు చోట్ల విజయం సాధించారు. ఈ క్రమంలోనే సిఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఆయన బద్గాం సీటును వదులుకున్నారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ప్రస్తుతం ఈ పార్టీ నుంచి మాజీ మంత్రి ఆగా సయ్యద్ మహమూద్ బరిలో దిగారు. ఎన్సీ ప్రభుత్వంపై వస్తున్న విమర్శలను ఆయన తిప్పికొడుతున్నారు. అయితే ఈ పార్టీ నుంచి బద్గాం స్థానంలో గతంలో వరుసగా మూడు సార్లు విజయం సాధించి, ఇప్పుడు ఎంపిగా ఉన్న ఆగా సయ్యద్ రుహుల్లా మెహదీ మాత్రం తమ పార్టీ ప్రచారానికి నిరాకరించడం గమనార్హం. జమ్మూకశ్మీర్ మాజీ సిఎం మెహబూబా ముఫ్తీకి చెందిన పిడిపి నుంచి యువనేత ఆగా సయ్యద్ ముంతజీర్ మెహదీ పోటీ చేస్తున్నారు. ఆయన తన ప్రచారంలో సిఎం ఒమర్ అబ్దుల్లాను లక్ష్యంగా చేసుకుంటున్నారు. భారీ మెజారిటీతో గెలిస్తే ఇక్కడే ఉంటానని చెప్పి బద్గాం ప్రజలను ఆయన మోసం చేశారని ఆరోపిస్తున్నారు. కలుషిత జలాలు, ఆరోగ్యం, రోడ్ల సమస్యలను లేవనెత్తుతున్నారు. మహమూద్, ముంతజీర్‌లు వరు సకు తాతామనవళ్లు కావడం గమనార్హం. అయితే రాజకీయాలు రాజకీయాలేనని, తాము వేర్వేరు పార్టీలకు చెందిన నేతల మని మహమూద్ స్పష్టం చేశారు. బిజెపి తరఫున ఆగా సయ్యద్ మొహ్సిన్ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ప్రభుత్వ వ్యతిరేకతపై ఆశలు పెట్టుకున్నారు. ఎన్సీ, పిడిపిలు బద్గాం అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయని విమర్శిస్తున్నారు.

# బంగీజంప్‌కోసం బ్రిటన్‌నుంచి వచ్చిన మహిళ సాహసం



**రిషీకేశ్, అక్టోబరు 21:** ఎనభైమూడేళ్ల వృద్ధురాలు చేసిన సాహసం ఇప్పుడు సోషల్ మీడియాలో అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఎలాంటి భయం లేకుండా, ఎంతో ఉత్సాహంగా ఆమె ఇండియాలోనే అత్యంత ఎత్తైన బంగీ జంప్ చేయడం అందరిలో స్ఫూర్తిని నింపుతోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన 83 ఏళ్ల మహిళ రిషికేశ్‌లోని శివపురిలో ఉన్న భారతదేశపు అత్యంత ఎత్తైన బంగీ జంప్ చేయడానికి ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చారు. ఈ సాహసానికి సంబంధించిన వీడియోను హిమాలయన్ బంగీ అనే సంస్థ తమ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకుంది. బంగీ జంప్ థ్రిల్ అనుభవించడం కోసమే 83 ఏళ్ల మహిళ యూకే నుంచి ఇక్కడికి వచ్చారు. ఇది ఆమె జీవితంలో తీసుకున్న ఉత్తమ నిర్ణయం కావచ్చని వారు ఆ పోస్టుకు వ్యాఖ్యను జోడించారు. వైరల్ అయిన వీడియోలో, ఈ వృద్ధురాలు జంప్ చేయడానికి ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ కనిపించారు. ప్లాట్‌ఫామ్ పై నుంచి దూకే సమయంలో ఆమెలో ఏమాత్రం భయం కనపడలేదు. పక్షిలా గాల్లో తేలుతూ, స్వేచ్ఛగా చేతులు కదిలిస్తూ ఆమె ఈ సాహసాన్ని పూర్తి చేశారు. నెటిజన్లు ఆమె ధైర్యాన్నిప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

# దళిత యువకుడిపై అమానుషం

## బూట్లు నాకమని బలవంతం చేసిన అగ్రవర్ణాలవారు

**హామీర్‌పూర్(యూపి), అక్టోబరు 21:** కుల వివక్షకు సంబంధించిన అమానవీయ ఘటన ఒకటిఉత్తరప్రదేశ్‌లో వెలుగులోకి వచ్చింది. హమీర్‌పూర్ జిల్లాలో ఒక దళిత యువకుడిపై అగ్రవర్ణాలకు చెందిన కొందరు వ్యక్తులు అత్యంత పాశవికంగా దాడి చేసి, అతడితో బూట్లు నాకమని బలవంతం చేశారు. ఈ దాడిలో బాధితుడి చెయ్యి విరిగింది. అయితే, ఘటన జరిగి 12 రోజులైనా స్థానిక పోలీసులు కేసు నమోదు చేయకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. చివరికి జిల్లా ఎస్పీ జోక్యం చేసుకోవడంతో ఎట్టకేలకు ఎఫ్ఐఆర్ నమోదైంది. సిమ్నౌడి గ్రామానికి చెందిన దళిత యువకుడు ఉమేష్ బాబు వర్మ అక్టోబర్ 5న మార్కెట్‌కు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. మార్గమధ్యలో అభయ్ సింగ్ అనే వ్యక్తి మరో ఇద్దరితో కలిసి ఉమేష్‌ను అడ్డగించాడు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫొటోను చించివేయడంపై ఉన్న పాత గొడవను మనసులో పెట్టుకుని వారు కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడ్డారు. నన్ను కులం పేరుతో తిడుతూ, వాళ్ల బూట్లు నాకమని బలవంతం చేశారు. ఆ తర్వాత నాపై దాడి చేసి చేయి విరగ్గొట్టారని బాధితుడు ఉమేష్ స్థానిక మీడియాకు తన ఆవేదనను వివరించాడు. దాడి తర్వాత న్యాయం కోసం స్థానిక పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగినా అధికారులు పట్టించుకోలేదని వాపోయాడు. చాలాసార్లు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాను, కానీ నా ఫిర్యాదును ఎవరూ స్వీకరించలేదని తెలిపాడు. స్థానిక పోలీసుల నుంచి స్పందన లేకపోవడంతో ఉమేష్ నేరుగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) డాక్టర్ దీక్షా శర్మను కలిసి జరిగిన అన్యాయాన్ని వివరించాడు. ఆమె ఆదేశాలతో పోలీసులు 12 రోజుల ఆలస్యంగా అభయ్ సింగ్, మరో ఇద్దరిపై దాడి, దళితులపై అకృత్యాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై స్థానికంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, ఫిర్యాదును నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# సంక్షిప్తంగా..

## అమెరికాలో ఆస్ట్రేలియా రాయబారిపై ట్రంప్ అసహనం



**వాషింగ్టన్, అక్టోబరు 21:** అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ సమక్షంలోనే, అమెరికాలో ఆ దేశ రాయబారిగా ఉన్న కెవిన్ రడ్‌పై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన అసహనాన్ని తీవ్రస్థాయిలో వ్యక్తం చేశారు. నేను నిన్ను ఇష్టపడను. బహుశా ఎప్పటికీ ఇష్టపడకపోవచ్చని ఆయన ముఖం మీదే చెప్పడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వైట్‌హౌస్‌లో జలాంతర్గాముల ఒప్పందంపై చర్చించేందుకు ట్రంప్, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ సమావేశమయ్యారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరుగుతున్న సమయంలో, ఒక విలేకరి కెవిన్ రడ్‌ను ఉద్దేశించి ఒక ప్రశ్న అడిగారు. గతంలో రడ్ చేసిన విమర్శలపై మీరెలా భావిస్తున్నారని ట్రంప్‌ను ప్రశ్నించారు. ట్రంప్ స్పందిస్తూ, "ఆయనెక్కడ? ఇంకా మీ దగ్గరే పనిచేస్తున్నారా?" అని అల్బనీస్‌ను అడిగారు. ప్రధాని అల్బనీస్ ఇబ్బందిగా నవ్వుతూ ఎదురుగా కూర్చున్న రడ్‌ను చూపించారు. వెంటనే రడ్ వివరణ ఇచ్చేందుకు ప్రయత్నిస్తూ, అధ్యక్షా, నేను ఈ పదవి చేపట్టక ముందు చేసిన వ్యాఖ్యలవి అని చెప్పబోయారు. అయితే, అడ్డు తగిలిన ట్రంప్, నువ్వంటే నాకు ఇష్టం లేదు అని ఘాటుగా బదులిచ్చారు.

## కోటలోపల ముస్లిం నమాజ్.. గోమూత్రంతో శుద్ధిచేసిన బిజెపి కేడర్



**శనివార్‌వాడ(మహారాష్ట్ర), అక్టోబరు 21:** మహారాష్ట్రలోని పుణెలో ఉన్న చారిత్రక శనివార్‌వాడ కోటలో చోటుచేసుకున్న పరిణా మాలు తీవ్ర రాజకీయ దుమారానికి దారి తీశాయి. కొందరు ముస్లిం మహిళలు కోట లో పల నమాజ్ చేసిన ప్రదేశాన్ని బీజేపీ ఎంపీ మేధా కులకర్ణి నేతృత్వం లోని బృందం గో మూత్రంతో శుద్ధి చేయడం పెద్ద వివాదంగా మారింది. శనివారం నాడు కొందరు ముస్లిం మహిళలు శనివార్‌వాడ ప్రాంగణంలో నమాజ్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో హిందూ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. దీనిపై భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) అధికారి ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, నమాజ్ చేసిన గుర్తుతెలియని మహిళలపై కేసు నమోదు చేశారు.

# బాలీవుడ్ సీనియర్ కమెడియన్ అస్రానీ కన్నుమూత



ముంబయి, అక్టోబరు 21: బాలీవుడ్ సీనియర్ నటుడు, దర్శకుడు గోవర్ధన్ అస్రాని కన్నుమూశారు. ఆయన వయసు 84 సంవత్స రాలు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న అస్రానిని నాలుగు రోజుల క్రితం కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆయన నిన్న సాయంత్రం తుదిశ్వాస విడిచారు. అస్రాని మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు, సహచరులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 1941లో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో జన్మించిన అస్రాని ప్రారంభంలో ఆల్ ఇండియా రేడియోలో వాయిస్ ఆర్టిస్ట్‌గా పనిచేశారు. అదే సమయంలో తన విద్యను పూర్తి చేశారు. నటనపై ఉన్న ఆసక్తితో 1962లో ముంబయికి వెళ్లారు. అక్కడ దర్శకులు కిశోర్ సాహు, హృషికేశ్ ముఖర్జీ సలహా మేరకు పుణెలోని ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరారు. 1966లో విడుదలైన "హమ్ కహా జా రహే హై సినిమాతో వెండితెరపై తొలి అడుగుపెట్టిన ఆయన, 1967లో వచ్చిన "హరే కాంచ్ కీ చూడియాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే షోలే" సినిమాలో ఆయన పోషించిన జైలర్ పాత్ర ఆయనకు విశేషమైన పేరు తెచ్చిపెట్టింది. సుదీర్ఘ సినీ ప్రస్థానంలో అస్రాని 350కిపైగా సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు. హీరో హిందూస్థానీ,డ్రీమ్ గర్ల్ 2 వంటి చిత్రాల్లో కూడా ఆయన గుర్తుండిపోయే పాత్రలు పోషించారు.

# హెచ్ 1బి వీసా ఫీజులో ఊరట

## దేశంలో ఇప్పటికే చదువుతున్న విదేశీ విద్యార్థులకు మినహాయింపు!

**న్యూఢిల్లీ, అక్టోబర్:** అమెరికా ఉద్యోగం కోసం కలలు కనే వారికి ఊరట. హెచ్ 1 బి వీసా ఫీజు విషయంపై ఆ దేశంలో ఇప్పటికే చదువుతున్న విదేశీ విద్యార్థులకు భారీ ఊరట లభించింది. ఈ ఫీజు చెల్లింపుల విషయంపై అమెరికా పౌరసత్వం, వలస సేవల సర్వీస్ కీలక ప్రకటన చేసింది. హెచ్1 బి వీసా కోసం పెంచిన లక్ష డాలర్ల ఫీజు దేశం బయటనుంచి వచ్చే దరఖాస్తులకు మాత్రమే వరిస్తుందని స్పష్టం చేసింది. యుఎస్‌సిఐఎస్ ప్రకటన ప్రకారం అమెరికాలో చదువుకుని, ఉద్యోగాల కోసం హెచ్1బి వీసాకు దరఖాస్తు చేసుకునే విదేశీ విద్యార్థులు లక్ష డాలర్లు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపింది. అయితే బయట దేశాల నుంచి వచ్చే దరఖాస్తుదారులు మాత్రం ఈ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. దీని ప్రకారం అమెరికాలో ఉద్యోగం చేయాల నుకునే విదేశీయులు ముందుగా కొన్నేళ్లు అక్కడ చద వాల్సి ఉంటుంది. ఇక, సెప్టెంబర్ 21న హెచ్1బి వీసాపై ప్రకటన వెలువడిన తర్వాత దాఖలైన దఖాస్తులకు మాత్రమే ఇది వరిస్తుందని తెలిపింది. ఈ ఫీజు చెల్లింపులకు ఆన్‌లైన్ ప్రారంభించినట్లు వెల్లడించింది.

# చాయ్‌వాలా ఇంట్లో కోటి నగదు

## - భారీగా బంగారం, వెండి స్వాధీనం
## - 85 ఎటిఎం కార్డులు, 75 పాస్‌బుక్‌లు సీజ్
## - ఇద్దరు అరెస్టు: సైబర్ క్రైమ్ డిఎస్పీ



**పాట్నా, అక్టోబరు 21:** బీహార్‌లోని గోపాల్‌గంజ్‌లో ఓ చాయ్‌వాలా ఇంట్లో పోలీసులు సోదాలు చేయగా, రూ.కోటికి పైగా నగదు, భారీగా బంగారు, వెండి ఆభరణాలు, డజన్ల కొద్దీ ఎటిఎం కార్డులు, పాస్‌బుక్‌లు బయటపడ్డాయి. సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్లుగా గుర్తించి అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ డిఎస్పీ అవంతిక దిలీప్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం... గోపాల్‌గంజ్‌లోని టీ విక్రేత ఆన్‌లైన్ మోసాల నెట్‌వర్క్ నడుపుతున్నాడు. అంతర్రాష్ట్ర సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌లో ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే పక్కా సమాచారంతో సైబర్ క్రైమ్ పోలీసులు చాయ్‌వాలా ఇంట్లో తనిఖీలు చేశారు. ఈ సోదాల్లో రూ.1,05,49,850 నగదు, 344 గ్రాముల బంగారం, 1.75 కేజీల వెండి ఆభరణాలతోపాటు 85 ఎటిఎం కార్డులు, 75 బ్యాంక్ పాస్‌బుక్‌లు, 28 చెక్‌బుక్‌లు, ఆధార్ కార్డులు, రెండు ల్యాప్ టాప్‌లు, మూడు మొబైల్ ఫోన్లు, ఒక లగ్జరీ కారు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు అభిషేక్ కుమార్ ఒకప్పుడు ఓ చిన్న టీ స్టాల్ నడిపేవాడు. తర్వాత సైబర్ క్రైమ్ రాకెట్‌లో చేరాడు. దుబాయ్‌కెళ్లి సైబర్ క్రైమ్‌కు సంబంధించి సమన్వయం చేస్తుండగా, సోదరుడు ఆదిత్యకుమార్‌ను ఇండియాలో లావాదేవీలు నిర్వహిస్తున్నాడు. ప్రాథమిక దర్యాప్తులో ముఠా మోసపూరితంగా సంపాదించిన డబ్బును వివిధ బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసి, తర్వాత దాన్ని నగదుగా మార్చిందని డిఎస్పీ అవంతిక దిలీప్‌కుమార్ వివరించారు. నెట్‌వర్క్ బీహార్ దాటి విస్త రించి ఉన్నట్లు గుర్తించామని, ఈ ముఠాలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే అంశంపై దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇద్దరినీ అదుపులోకితీసుకుని విచారిస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు.

## జర్నలిస్టుపై నోరుపారేసుకున్న వైట్‌హౌస్ సెక్రటరీ



**వాషింగ్టన్, అక్టోబరు 21:** అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్, ఓ జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు అత్యంత వివాదాస్పద రీతిలో సమాధానమిచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరగబోయే భేటీ వేదిక గురించి ప్రశ్నించగా, మీ అమ్మే నిర్ణయించారు అంటూ ఆమె బదులివ్వడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఉక్రెయిన్ యు ద్ధాన్ని ముగించేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో త్వరలో సమావేశం కానున్నట్లు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ భేటీకి వేదికను ఎవరు ఎంపిక చేశారని హాఫింగ్‌టన్ పోస్ట్ రిపోర్టర్ ఎస్‌వీ డేట్ టెక్స్ట్ మెసేజ్‌లో ప్రశ్నించగా, లెవిట్ పైవిధంగా స్పందించారు. అనంతరం, జర్నలిస్టుతో జరిగిన సంభాషణ స్క్రీన్‌షాట్‌ను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ ఘటనపై కరోలిన్ లెవిట్ వివరణ ఇస్తూ, సదరు రిపోర్టర్‌పై తీవ్ర విమర్శలు చేశారు.

## టేకాఫ్ అయిన కొద్దినిమిషాలకే వెనక్కి మళ్లిన విమానం

**లాస్‌ఏంజెల్స్, అక్టోబరు 21:** అమెరికాలో ఓ విమానంలో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. కాక్‌పిట్‌లోకి ఎవరో బలవంతంగా చొంబడేందుకు ప్రయత్నిస్తున్నారని పైలట్లు తీవ్రంగా ఆందోళన చెందారు. దీంతో టేకాఫ్ అయిన 40 నిమిషాలకే విమానాన్ని వెనక్కి మళ్లించి, బయలుదేరిన విమానాశ్రయంలోనే అత్య వసరంగా ల్యాండ్ చేశారు. అసలు విష యం తెలుసుకుని అంతా ఊపిరి పీల్చుకున్నారు. అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఫ్లైట్ 6469 సోమవారం ఒమాహా నుంచి లాస్ ఏంజెలెస్‌కు బయలుదేరింది. విమా నం గాల్లోకి లేచిన కాసేపటికే పైలట్లకు కాక్‌పిట్ నుంచి ఒక రకమైన స్టాటిక్ శబ్దం వినిపించింది. ఎవరో దుండగులు కాక్‌పిట్ డోర్‌ను బద్దలుకొట్టి లోపలికి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని వారు అపార్థం చేసుకున్నారు. వెంటనే అప్రమత్తమై, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు సమాచారం అందించింది.

22-10pg6exHMNWJQE.qxd:22-10pg6exHMNWJQE.qxd 1/1/02 5:51 AM Page 1



# కార్తీక మాసం పూజలకు శ్రీకాళహస్తీశ్వరాలయం ముస్తాబు


శ్రీకాళహస్తీశ్వరాలయంలో విద్యుత్ దీపాల కాంతి

శ్రీకాళహస్తి, అక్టోబరు 21 ప్రభాతవార్త: పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాహస్తీశ్వరాలయాన్ని కార్తీక మాసానికి ముస్తాబు చేసామని ఇఒ డి.బాపిరెడ్డి మంగళవారం వివరించారు. బుధవారం రాత్రి ఆలయంలో కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా కోట మండపం వద్ద ఆకాశ దీపాన్ని వెలిగించి శ్రీకారం చుడతామన్నారు. కార్తీక మాసం 'సోమవారాల్లో' అత్యధిక రద్దీ ఉంటుంది. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఇఒ వివరించారు. కార్తీక మాసం ఈ నెల 22నుంచి వచ్చే నెల 20 వరకు ఉంటుందని, ఈ నెల 27న మొదటి కార్తీక సోమవారం నిర్వహిస్తామని ఆ రోజు స్వామి అమ్మవార్లను అంబారి ఉత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాకారం లోపల చిన్న నంది ఉత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు ఆలయ అర్చకులు, పౌరోహితులు, వేదపండితులతో చర్చించిన మీదట ఖరారు చేసామన్నారు. ప్రతి రోజూ ఆలయంలోని కోట మండపం వద్ద బంగారు ఆకాశ నంది ఎదురుగా ఆకాశ దీపాన్ని వెలిగించబడుతుందన్నారు. ఈ నెల 29న నాగుల చవితి నిర్వహించబడుతుందన్నారు. వచ్చే నెల 2న 2వ కార్తీక సోమవారం అంబారి ఉత్సవం, చిన్ననంది సేవలను నిర్వహిస్తామన్నారు. 9న కార్తీక సోమవారం 3వ వారం నిర్వహించబడుతుందన్నారు.

## కేదార గౌరీ సామూహిక వ్రతానికి భక్తజనం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే పవిత్రమైన కేదార గౌరీ వ్రతానికి మంగళవారం మహిళా భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. ఉదయం నుంచి కుండ పోత వర్షం కురస్తున్నా మహిళా భక్తులు లెక్కచేయక తరలివచ్చారు. ఈ ఏడాది ఆలయాధికారులు ముందుజాగ్రత్తగా ఆలయానికి సమీపంలోని బ్రహ్మగుడి ఆవరణలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. పట్టణంలోని భక్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళా భక్తులు వచ్చారు. మొదటి పూజలు ఉదయం 7గంటలకే ప్రారంభించారు. ఆలయాధికారి డి.బాపిరెడ్డి దంపతులు దంపతులు హాజరయ్యారు. భక్తులు ఇబ్బంది పడకుండా గతానుభవం ఉన్న ఇఇ మురళీధర్‌రెడ్డి చక్కటి ప్రణాళికను రూపకల్పన చేసి ఆచరింపజేసారు. ఆలయ పౌరోహితులు, వేదపండితులు వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సామూహిక కేదార గౌరీ వ్రతాన్ని మహిళలు ఆచరించి ఆలయ ఆవరణలో భక్తి భావాన్ని పునీతం చేసారు. వ్రతానికి సంబంధించి ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వినిపించగా ఆలయ అభిషేక గురుకుల్ రాజేష్ గురుకుల్ పూజలు నిర్వహించగా ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్ పూజలు జరిపారు. ఏర్పాట్లును ఆలయ డెప్యూటి ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఎఇఒలు మోహన్ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుదర్శనం నాయుడు, వెంకటస్వామి తదితరులు పర్యవేక్షించారు.

## నేటి నుంచి కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చన

శ్రీకాళహస్తి, అక్టోబరు 21 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నేటి నుంచి (బుధవారం) స్వయంభుగా వెలసిన వాయులింగేశ్వరునికి కోటి బిల్వార్చన, దేవేరిజ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి కోటి కుంకుమార్చన, సాయంత్రం కార్తీక దీపం వెలిగించటం జరుగుతుందని ఆలయ ఇఒ తెలిపారు. నవంబర్ 5న స్వర్ణమ్మకు నదీ హారతులివ్వటానికి సూచించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నదీ హారతులను స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో అమలు చేస్తున్నామని చెప్పారు.

## కార్తీక మాసం దీపాల శోభ


ఇఒ డి.బాపిరెడ్డి

శ్రీకాళహస్తీశ్వరాలయానికి కార్తిక మాసంలో వచ్చే భక్తుల్లో దీపాలు వెలిగిస్తే మంచిదనే అభిప్రాయం ఉందని ఇందుకు అనుకూలంగా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయం లోపల పర్యావరణ పరిరక్షణలో భాగంగా దీపాలు వెలిగించటాన్ని నిషేధించామన్నారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లును చేపట్టా మన్నారు. గతంలో ఉన్న సంప్రదాయాన్ని కొనసాగిస్తామన్నారు. దీపాలు వెలిగించుకొనుటకు ఆలయానికి బిక్షాల గాలిగోపురం లోపల రంగుల గోపురం ముందు దీపాల వెలిగింపుకు ఏర్పాటు చేశామన్నారు. వర్షానికి కూడా రక్షణ కల్పించామన్నారు.

## 25న నాగుల చవితి

కాగా ఆలయంలో కార్తీక మాసంలో కార్యక్రమాల్ని వివరిస్తూ ఈ నెల 25న నాగుల చవితి నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీపావళి తరువాత ఐదవ రోజు వచ్చే నాగుల చవితి ఎంతో ముఖ్యమన్నారు. అందుకే నాగుల పుట్ట వద్ద ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. నాగుల చవితి నాడు రుద్రపాదాల వద్ద ఉన్న నాగశిలలకు ప్రత్యేకాభిషేకాలు నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని ఇఒ బాపిరెడ్డి ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.


ఢిల్లీ మంత్రికి స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఇఒ

## గణనాధుని సేవలో ఢిల్లీ మంత్రి

కాణిపాకం, అక్టోబరు 21 ప్రభాతవార్త: ఢిల్లీ రాష్ట్ర హోం, విద్యాశాఖ మంత్రి అశిష్‌సూద్ మంగళవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఇఒ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట ఎఇఒ రవీంద్రబాబు, సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మీనాయుడు హత్య కేసు విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు

**విచారణ వేగవంతం చేసి నిందితులకు శిక్ష పడేలా చేస్తాం**

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: ముఖ్యమంత్రి చంద్రబాబు**

**బాధిత కుటుంబాలకు పరిహారం ప్రకటన**



విజయవాడ, అక్టోబరు 21 పభాతవార్త ప్రతినిధి: కందుకూరులో ఇటీవల హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీ మ్రనాయుడు కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్షపడాలని స్పష్టం చేశారు. సచివాలయంలో హోం మంత్రి వంగలపూడి అనిత, మంత్రి నారాయణ, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మీ మ్ర నాయుడు హత్యను సీఎం తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన అత్యంత అమానుషమని, అమానవీయం అని వ్యాఖ్యానిం చారు. హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించాలని అన్నారు. కోర్టులో కేసు విచారణ కోసం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించాలని ఆదేశాలు ఇచ్చారు.

### రూ.5 లక్షల చొప్పున పరిహారం.. 2 ఎకరాల చొప్పున భూమి

లక్ష్మీ మ్రనాయుడు హత్యతో జీవనాధారం కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకు నేందుకు ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. వీరితో పాటు దాడిలో గాయపడిన వారికి కూడా ప్రభుత్వం సాయం ప్రకటించింది. లక్ష్మీ మ్రనాయుడు భార్యకు 2 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదు పరిహారం అందించాలని సీఎం ఆదేశించారు. లక్ష్మీ మ్రనాయుడి ఇద్దరు పిల్లలకు 2 ఎకరాల చొప్పున భూమి, రూ.5 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాటిజ్ చేయాలని చంద్రబాబు అధికారులను సూచించారు. అంతేకాకుండా ఇద్దరు పిల్లలను చదివించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఇక దాడిలో గాయపడ్డ పవన్, భార్గవ్‌కు కూడా పరిహారం అందించాలని అన్నారు. పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదుతో పాటు వైద్య ఖర్చులు భరిస్తుందని చెప్పారు. భార్గవ్‌కు రూ.3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ఆదేశించారు.

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షి ంచేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ తరహా వ్యవహారాల పట్ల ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంటుందని స్పష్టం చేశారు. శాంతి భద్రతల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.

## బాణా సంచా పేలుడు తయారీ కేంద్రం ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం

విజయవాడ, అక్టోబరు 21 పభాతవార్త ప్రతినిధి: అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో బాణా సంచా పేలుడు తయారీ కేంద్రం ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఈమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున పరిహారాన్ని ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు సురేశ్ కుమార్, ఆకే రవికృష్ణలు ఈ ఘటనపై విచారణ నివేదికను అందించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ పేలుడు ఘటనపై విచారణ నిర్వహించామని అధికారులు సీఎంకు వివరించారు. బాణా సంచా తయారీ కేంద్రంతో పాటు పేలుడు పదార్థాలను కూడా అక్కడే నిల్వ ఉంచారని అధికారులు తెలిపారు. ఒకే షెడ్డులో ఒకే చోట 14 మంది కార్మికులు వీటిని తయారు చేస్తున్న సమయంలో ఈ పేలుడు జరిగిందని నివేదికలో పేర్కొన్నారు. బాణా సంచా తయారీలో ఇనుప పరికరాలు వినియోగించటం వల్లే రాపిడికి మంటలు రేగి ఒక్కసారిగా పేలుడు జరిగిందని స్పష్టం చేశారు. ఈ తయారీ కేంద్రంలో ఏమాత్రం నిబంధనలు పాటించలేదని సీఎంకు వివరించారు.

### బాణాసంచా తయారీపై కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ

భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాణాసంచా తయారీ కేంద్రాలకు లైసెన్సు ఇచ్చే ముందు.. ఆ తర్వాత నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనేది అధికారులు నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు. తయారీ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని.. కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరగాలని పేర్కొన్నారు. అలాగే బాణా సంచా తయారీలో వినియోగించే పదార్థాల కొనుగోళ్లు, తయారీ వివరాలు ఆన్ లైన్‌లో ఉండేలా చూడాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పీడీ యాక్టు కేసులు పెట్టి కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. బాణా సంచా తయారీ కేంద్రాలన్నీ నిబంధనల ప్రకారమే ఉండేలా చూడాలని అందులో పనిచేసే వారికి వ్యక్తిగత బీమా తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు.

## డిఏ పై ఇచ్చిన జీవోలు సవరించాలి

విజయవాడ, అక్టోబరు 21 ప్రభాతవార్త: దీపావళి సందర్భంగా ఉద్యోగులకు డిఏ పెంపుదల చేస్తూ విడుదల చేసిన జీవోలను వెంటనే సవరణ చేయాలని టీచర్ల సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగుల తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, ప్రధాన కార్యదర్శి ఎం. అప్పలనాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిపిఎస్ ఉద్యోగులకు సంబంధించి కనీసం జీవో లలో ప్రస్తావించకపోవడం వల్ల కూడా సిపిఎస్ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. తక్షణమే జీవోలు సవరించి కొత్త జీవోలు విడుదల చేయాలని రెవెన్యూ ఉద్యోగ సంఘాల నేతలు కోరారు.



## ఘనంగా గణనాధుని గ్రామోత్సవం

కాణిపాకం, అక్టోబరు 21 ప్రభాతవార్త: దీపావళి పండుగ పర్వ దినంను పురస్కరించుకుని మంగళవారం గణనాధునికి ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు అర్చకులు ఉదయం వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అలంకరించి భక్తులకు దర్శనం కలి ్పంచారు. అలాగే అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూరు ్తలను వుంచి అలంకరించి ప్రత్యేక పల్లకిపై వుంచి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులు నారికేళ కర్పూర హారతులతో మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## దుర్గమ్మవారి ఆలయంలో 23న గాజుల ఉత్సవం



ఇంద్రకీలాద్రి, అక్టోబరు 21 ప్రభాతవార్త: శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఈనెల 23న గాజుల ఉత్సవం నిర్వహించడానికి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇఒ వికె శీనా నాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణలు కొబ్బరి కాయలు కొట్టి ఏర్పాట్లను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైదిక కమిటీ ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### వేడుకగా దీపావళి



దుర్గమ్మవారి ఆలయంలో సోమవారం దీపావళి వేడుకలు జరిగాయి ఇఒ చైర్మన్, పాలక మండలి, ఆలయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. విజయవాడకు చెందిన వేమూరి సురేష్ తమ కుటుంబంతో కలిసి రు.1,00,116ల విరాళాన్ని మంగళవారం అందించారు. మరోదాత విజయవాడకు చెందిన అనిల్ గోవిందరాజు కుటుంబంతో కలిసి రూ.1,00,116ల విరాళం అందించారు. దాతలకు దుర్గమ్మ వారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.

## అగ్నికి ఇల్లు బుగ్గి

**24 గ్రాముల బంగారం, రూ.50 వేలు నగదు ఆహుతి**





కోవూరు (నెల్లూరు), అక్టోబరు 21 ప్రభాతవార్త: దీపారాధన చేసి కుమార్తెను చూసేందుకు ఇంటికి తాళం వేసి ఓ మాతృమూర్తి బయలుదేరిన కాసేపటికే దీపం కారణంగా మంటలు వ్యాప్తి చెంది ఆ ఇల్లు పూర్తిగా దగ్ధమై రూ.50 వేలు నగదు, 24 గ్రాముల బంగారం పూర్తిగా అగ్నికి ఆహుతైన సంఘటన నెల్లూరు జిల్లా కోవూరు పంచాయతీ పరిధిలోని చీకిరేణి బావి వీధిలో మంగళవారం ఉదయం నెలకొంది. ఈ ప్రాంతానికి చెందిన వంగపాటి మాధవి కూలీ నాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్న ఒక్క కుమార్తెను వసతి గృహంలో పెట్టి చదివిస్తోంది. మంగళవారం ఉదయం పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకుని కుమార్తెను చూసేందుకు ఇంటికి తాళం వేసి బయలుదేరింది. ఈ నేపథ్యంలో ఇంట్లో నుంచి ఒక్కసారిగా మంటలు వ్యాప్తి చెందడంతో చుట్టుపక్కల వారు భయాందోళనకు గురయ్యారు. వారంతా తమ ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్‌ను యుద్ధప్రాతిపదికన వెలుపలికి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టారు. ఈ లోగా చుట్టుపక్కల వారు మాధవికి ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో ఆమె గుండెలు బాదుకుంటూ సంఘటనా స్థలానికి చేరుకుని లబోదిబోమని కన్నీరు పెట్టుకుంది. భర్త లేకపోయినా కూలీ నాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఈ సమయంలో నిప్పు అంటుకుని తమ ఇల్లు పూర్తిగా దగ్ధమైందని మాధవి కన్నీటిపర్యంతమయ్యారు.


కుప్పం మండలం వెంకటేష్‌పురం వద్ద ప్రవహిస్తున్న పాలారు నది

## పాలారు నది పరవళ్లు

కుప్పం, అక్టోబరు 21 ప్రభాతవార్త: ఎగువన ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలతో అక్కడి చెరువులు నిండి నీరు ప్రవహించడంతో దిగువన ఉన్న కుప్పం ప్రాంతంలోని పాలారు నదికి నీరు పుష్కలంగా చేరడంతో నది జలకళ సంతరించుకుంది. శాంతిపురంలోని చెక్‌డ్యామ్ నిండి నీరు పరవళ్లు తొక్కుతూ శివరాంపురం మీదుగా కుప్పం మండలంలోని వెంకటేష్‌పురం (పాలారు)కు చేరింది.అక్కడ నుంచి పెద్దవంక పాలారు చెక్‌డ్యామ్‌కు నీరు చేరాయి. ప్రస్తుతం ఈరెండు చెక్‌డ్యాములు నీటితో నిండి కనువిందు చేస్తున్నాయి. చెక్‌డ్యామ్‌ల్లో పూర్తి స్థాయిలో నీరుచేరడంతో సమీప ప్రాంతాల్లో పంటలు సాగుచేసే రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఏడాది వేసవిలో సైతం పంటలకు నీరు పుష్కలంగా ఉంటుందని తదా ్వరా పంటలసాగుకు ఈదఫా ఇబ్బంది లేదని పేర్కొంటున్నారు. కాగా కర్ణాటకలోని నందిహిల్స్‌లో మొదలయ్యే ఈ పాలారు నది కర్ణాటకలో ప్రవహించిన అనంతరం ఆంధ్రలో వి.కోట, కుప్పం నియోజకవర్గాల్లో సుమారు 38కి.మీ.ల మేర ప్రవహిస్తుంది. అత్యధిక భాగం తమిళనాడులో ప్రవహిస్తుంది. కుప్పం అనంతరం పాలారు నది తమిళనాడులోని వేలూరు, చెన్నై నగరాల మీదుగా ప్రవహించి చివరకు బంగాళాఖాతంలో కలుస్తుంది.

## సీమాంధ్ర మీదుగా ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 21 ప్రభాతవార్త: ప్రయాణీకుల సౌకర్యార్థం దక్షి ణ మధ్య రైల్వే సీమాంధ్ర మీదుగా ఈనెల 22న బుధవారం వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి హిసార్ వెళ్ళే నెంబర్ 07717 రైలు తిరుపతి నుంచి బుధవారం రాత్రి 11:45 గంటలకు బయలుదేరి శనివారం మధ్యాహ్నం 02:05 గంటలకు హిసార్ చేరుకుంటుంది. విశాఖ నుంచి తిరుపతి వెళ్ళే నెంబర్ 08547 రైలు సాయంత్రం 07:00 గంటలకు విశాఖ నుంచి బయలుదేరి గురువారం ఉదయం 09:15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. కడప నుంచి గుంతకల్లు వెళ్ళే నెంబర్ 07521 రైలు కడప నుంచి ఉదయం 07:45 గంటలకు బయలుదేరి గుంతకల్లుకు 11:10 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుంతకల్లు నుంచి కడపకు వెళ్ళే నెంబర్ 07522 రైలు మధ్యాహ్నం 01:30 గంటలకు గుంతకల్లు నుంచి బయలుదేరి సాయంత్రం 05:15 గంటలకు కడపకు చేరుకుంటుంది. యశ్వంతపూర్ నుంచి ముజఫర్ పూర్ వెళ్ళే నెంబర్ 06261 ఎక్స్ ప్రెస్ బుధవారం ఉదయం 07:00 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయలుదేరి శుక్రవారం మధ్యాహ్నం 12:00 గంటలకు ముజఫర్ పూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ముజఫర్ పూర్ నుంచి బెంగళూరు కంటోన్మెంట్ వెళ్ళే నెంబర్ 06262 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ముజఫర్ పూర్ నుంచి శుక్రవారం రాత్రి 11:45 గంటలకు బయలుదేరి, శుక్రవారం ఉదయం 06:30 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైలు సర్వీసులు యలహంక, ధర్మవరం, అనంతపురం, డోన్, మహబూబ్ నగర్, కాచిగూడ, కాజీపేట్, రామగుండంతోపాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ బీహార్ రాష్ట్రాలలోని ముఖ్యమైన అన్ని స్టేషన్లలో నిలుస్తోంది.



## షోలాపూర్- అనకాపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 21 ప్రభాతవార్త: ప్రయాణీకుల సౌకర్యార్థం రైల్వే శాఖ సీమాంధ్ర మీదుగా షోలాపూర్- అనకాపల్లి మధ్య ప్రత్యేక రైలు సర్వీసులు నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. షోలాపూర్ నుంచి అనకాపల్లి వెళ్ళే నెంబర్ 01477 రైలు ఈనెల 24 నుంచి నవంబర్ 28 వరకు శుక్రవారాల్లో షోలాపూర్ నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో అనకాపల్లి నుంచి షోలాపూర్ వెళ్ళే నెంబర్ 01478 రైలు ఈనెల 25 నుంచి నవంబర్ 29 వరకు శనివారాల్లో అనకాపల్లి నుంచి బయలుదేరుతుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలోని ముఖ్యమైన స్టేషన్‌లతో పాటు గుల్బర్గా, వాడి, యాద్గీర్, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, కదిరి, మదనపల్లె, పీలేరు, పాకాల, తిరుపతి, రేణిగుంట, శ్రీకాళహస్తి, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, యలమంచిలి స్టేషన్లలో నిలుస్తాయి.


జాతీయ సాంస్కృతిక ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఏపీ కార్టూనిస్టుల సంఘం అధ్యక్షుడు బాచి

## జాతీయ ఉత్సవాల్లో కార్టూనిస్టులకు ప్రాధాన్యత

విజయవాడ, అక్టోబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: బెజవాడలో ముప్పయ్యేళ్లుగా ఎన్నో మహాసభలు జరిగాయి కానీ గతంలో ఎప్పుడూ లేని విధంగా జాతీయ ఉత్సవాల్లో కార్టూనిస్టుల్ని గుర్తించి, వారికి ప్రాధాన్యతనివ్వడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్టుల సంఘం (ఆకాసం) రాష్ట్ర అధ్యక్షుడు అన్నం శ్రీధర బాచి(బాచి) అన్నారు. నవంబరు 22, 23 తేదీలలో కృష్ణాతీరాన విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరుగనున్న జాతీయ సాంస్కృతిక ఉత్సవాల కరపత్రాన్ని మంగళవారం ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ సన్నిధిలో ఆవిష్కరించారు. అనంతరం బాచి మాట్లాడుతూ కలయికలు కరువైపోతున్న నేటి తరుణంలో నాలుగు రంగాలకు చెందిన సామాజిక సేవామూర్తులు ఒక్కచోట కలవడం, ఆత్మీయ కరచాలనం చేయడం అరుదైన అద్భుత సంగమం అని అన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా కార్టూన్లపోటీ నిర్వహించడం, బహుమతులివ్వడం, ఆ కార్టూన్లన్నీ కలిపి ఒక ప్రత్యేక సంచికగా తేవడం తెలుగు కార్టూనిస్టులందరికీ ఎంతో ఆనందం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్టూనిస్టులు ఏవిఎమ్, పద్మ, మురళీధర్ పాల్గొన్నారు.

Tera page-8(21-10 -25).qxd:Tera page-8(21-10 -25).qxd 1/1/02 5:53 AM Page 1



# తెర




# దీపావళి స్పెషల్ పోస్టర్
## 'మన శంకర వరప్రసాద్ రావు గారు'

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం 2026 సంక్రాంతికి బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లో ఒకటి. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రాన్ని అర్చన గర్వంగా సమర్పిస్తున్నారు. దీపావళి సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. చిరంజీవి అద్భుతమైన యంగ్ లుక్‌లో కనిపిస్తున్నారు. లైట్ గ్రీన్ హూడ్ జాకెట్, వైట్ టీషర్ట్, మ్యాచింగ్ ట్రౌజర్స్‌లో స్టైలిష్‌గా అదరగొట్టారు. మెగాస్టార్ చిరంజీవి తన సిగ్నేచర్ స్మైల్‌తో బ్లాక్ మోంటెన్ బైసికిల్‌పై సవారీ చేస్తూ కనిపించడం ఆకట్టుకుంది. స్టైలిష్ గ్లాసెస్, ట్రిమ్ చేసిన గడ్డం ఆయన లుక్‌కు మరింత యూత్‌ఫుల్ ఫీల్ ఇచ్చాయి. పోస్టర్ మొత్తం ఎనర్జీ, ఫెస్టివ్ వైబ్స్‌తో నిండిపోయింది. చిరంజీవి పక్కనే ఇద్దరు స్కూల్ పిల్లలు కూడా తమ సైకిళ్లపై సవారీ చేస్తూ కనిపించటం పోస్టర్‌కి మరింత ఫ్యామిలీ ఫ్రెండ్లీ టచ్‌ను జోడించింది. ఫస్ట్ సింగిల్ 'మీసాల పిల్ల' ఇప్పటికే సూపర్ హిట్‌గా దూసుకెళ్తోంది. రికార్డ్ వ్యూస్ సాధించిన ఈ మెలోడియస్ సాంగ్ ప్రస్తుతం అన్ని మ్యూజిక్ ప్లాట్‌ఫార్మ్‌లో ట్రెండింగ్‌లోనే ఉంది. చిరంజీవి గ్రేస్, స్వాగ్‌ను అద్భుతంగా చూపించిన ఈ పాట విడుదలతో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా, తమ్మిరాజు ఎడిటర్‌గా, ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఎస్. కృష్ణ, జి. ఆదినారాయణ సహరచయితలు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా పనిచేస్తున్నారు. నటీనటులు: మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వీటీవీ గణేష్.



# ఓజీపై రూమర్స్‌కు చెక్ పెట్టిన సుజీత్



పవర్‌స్టార్‌పవన్‌కళ్యాణ్ నటించిన రీసెంట్ బ్లాక్‌బస్టర్ చిత్రం ఓజీ ఇటీవల రిలీజ్ అయి బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేసింది .దర్శకుడు సుజీత్ ఈ సినిమాను ప్యూర్ మాస్‌యాక్షన్ ఎంటర్ టైనర్‌గా రూపొందిం చిన తీరు ప్రేక్షక ులనుమెప్పి ంచింది. ఇకపవన్ కళ్యాణ్ నిఅభి మానులు ఎలా అయితే చూడా లని కోరుకున్నారో, సుజీత్ అలా చూపెట్టడంతో ఈ సినిమాకు అభిమానులు పట్టం కట్టారు. బాక్సాఫీస్ దగ్గర ర్యాంపేజ్ చూపెట్టిన ఓజీ, ఇప్పుడు ఓటీటీ స్ట్రీమింగ్‌కు రెడీ అవుతున్న ఈ సినిమాపై సోషల్ మీడియాలో పలు రూమర్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఈ చిత్రా నిర్మాత, డైరెక్టర్‌కుమధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయనే వార్తు సినీ సర్కిల్స్‌లో రుగా చక్కర్లు కొట్టాయి. అయితే, ఈ పుకార్లకు దర్శకుడు సుజీత్ తాజాగా చెక్ పెట్టాడు. ఆయన ఓఓపెన్‌లెటర్‌తో ఈరూమర్స్‌కు ఫుల్‌స్టాప్‌పెట్టాడు. ఓజీ చిత్రాన్ని రూపొందించేందుకు చిత్ర యూనిట్ అందరూ తీవ్రంగా కష్టపడ్డామని.. తనకు అండదండగా నిలిచిన నిర్మాతలకు తాను ఎప్పటికీ రుణపడి ఉంటానని.. సినిమాను పూర్తి చేసేందుకు పనిచేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్ అంటూ ఆయన లెటర్ రాశారు. దీంతో ఓజీ చుట్టూ వస్తున్న వార్తలకు ఫుల్ స్టాప్ పడింది .

# అట్లీ, చింగ్స్ దేశి చైనీస్ ధమాకేదార్ చిత్రం
## 'ఏజెంట్ చింగ్ దాడి'

రికార్డుబ్రేకర్ సినిమాలైన్‌జవాన్,బిగిల్, మెర్సల్‌తో ప్రసిద్ధి చెందిన బ్లాక్‌బస్టర్ దర్శకుడు అట్లీ, చింగ్స్ దేశి చైనీస్ యొక్క ధమాకేదార్ చిత్రం 'ఏజెంట్ చింగ్ దాడి'తోపేలుడుప్రకటనలలోతనమొదటి డెబ్యూని చేస్తున్నాడు. ఇదిఒకఅతి పెద్దప్రకటన క్యాంపెయిన్. చింగ్స్ మాస్కాట్, సెన్సేషనల్ రాణ్వీర్ సింగ్‌తో ఇప్పుడు సూపర్‌స్టార్లు శ్రీలీల, బాబీ డియోలు చేరారు. ఈ భారీ చిత్రం అట్లీ శైలిలో, ఎన్నడూ చూడని విజువల్ ఎఫెక్ట్స్, థ్రిల్లింగ్ యాక్షన్‌తో వస్తోంది. అద్భుతమైన క్రూ ఏకం అయి స్పెక్టాకిల్‌ను సృష్టించారు. దర్శకుడు అట్లీ మాట్లాడుతూ, నాకు ప్రేమే రహస్య పదార్థం. చింగ్స్ భారతదేశం ఇంతవరకు చూడనిది చూడాలని కోరుకుంది. అందుకే నేను నా మొదటి ప్రకటనకు అవును అని చెప్పాను. రాణ్వీర్ ఉన్మాదం, బాబీసర్ మ్యాజిక్, శ్రీలీల తాజాతనం మేము ఇదంతా చాలా హృదయపూర్వకంగా చేసాము. ఇప్పుడు ప్రేక్షకులు దానిని చూడాలి. కొత్తచింగ్స్ దేశి చైనీస్ ప్రకటన నిజంగానే ప్రకటన సినిమా మధ్య ఉన్న రేఖను తుడిచిపెట్టింది. ఇది 8నిమిషాల గూస్‌బంప్ అనుభవం, డ్రామా, కామెడీ, యాక్షన్, సంగీతం, మసాలాతో నిండినది. ఈ ప్రకటన శ్రీలీలతో గ్లామర్ కోట్‌ను పెంచి, లార్డ్ బాబీతో వేడిని పెంచింది! యానిమల్, దిబాడ్స్ ఆఫ్‌బాలీవుడ్‌లో బ్లాక్‌బస్టర్ కమ్‌బ్యాక్‌ల తర్వాత, బాబీ డీఓల్ తన స్వాగ్‌ను మళ్లీ చింగ్స్ యూనివర్స్‌కు తీసుకువచ్చాడు. టాటాకన్స్యూమర్



ప్రొడక్ట్స్ అధ్యక్షురాలుదీపికాభాన్ మాట్లాడు తూ, చింగ్స్‌లోప్రతి ప్రాజెక్ట్ ఒక బ్లాక్‌బస్టర్ అయిఉండాలని మేము ఎల్లప్పుడూ నమ్ముతునా ్నము. బోల్డ్, ఫ్లేవర్‌ఫుల్‌గా రాణ్వీర్‌చింగ్‌యాక్షన్‌లో తిరిగివచ్చాడు. ఉత్తేజం అందరిసమయంలో అత్యధికం .ఐదు చిత్రాల తర్వాత,అతనిఎనర్జీ ఇంకా ఇంటిపై కప్పును ఊపేస్తోంది. ఇదిమాఅతిపెద్ద, అతిబోల్డ్ దేశిచైనీ న్ ప్రాజెక్ట్. మసాలా, డ్రామా, ప్యూర్ ఎంటర్ టైన మెంట్‌తో పేలుతోంది. ఇదిఖచ్చితంగా అగ్‌లగాదే!ఈ చిత్రంలో శంకర్‌ఏషాన్‌లాయ్‌కంపోజ్‌చేసినఐకానిక్ ఆంథెమ్ మైనేమ్ ఇజ్‌రాణ్వీర్ చింగ్ సౌండ్‌ట్రాక్‌కూడా ఉంది. అరిజిత్‌సింగ్‌వాయిసెస్,లెజెండరీగుల్జార్ సాహెబ్ లిరిక్స్,ఇప్పుడుసాయి అభ్యంకర్ రీవర్షన్‌తో, ఇప్పటికే ప్రతిచోటాఎయిర్‌వేవ్స్‌లో తాకుతోంది. నిజమైన అర్థంలో,చింగ్స్ దేశి చైనీస్ యొక్క ఏజెంట్ చింగ్ దాడి అగ్‌లగాదే చేయడానికి సిద్ధంగా ఉంది.

# దీపావళి సందర్భంగా
## ప్రభాస్ హానుకాన్సెప్ట్ పోస్టర్ రిలీజ్



రెబెల్‌స్టార్ ప్రభాస్, క్రియేటివ్ డైరెక్టర్ హాను రాఘవపూడి, మైత్రి మూవీ మేకర్స్,టిసిరీస్ ప్రజెంట్స్ పాన్ ఇండియాప్రాజెక్ట్ ప్రభాస్ హాను కాన్సెప్ట్‌పోస్టర్‌దీపావళి సందర్భంగా రిలీజ్,డీక్రిప్షన్ అక్టోబర్ 22న ప్రారంభం వరుస బ్లాక్‌బస్టర్‌లైన సలార్,కల్కి 2898 ఎడిచిత్రాలతో ఫుల్‌స్వింగ్‌లో ఉన్న రెబెల్‌స్టార్ ప్రభాస్ ప్రస్తుతం క్రియేటివ్ డైరెక్టర్ హాను రాఘవపూడిదర్శకత్వంలో బిగ్గెస్ట్ పాన్‌ఇండియా వెంచర్‌లో నటిస్తున్నారు.

ప్రఖ్యాత పాన్ ఇండియా నిర్మాణసంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. టిసిరీన్‌గుల్షన్ కుమార్, భూషణ్‌కుమార్ సమర్పిస్తున్నారు. దీపావళి శుభ సందర్భంగా ఈచిత్రం కాన్సెప్ట్ పోస్టర్ విడుదలైంది. మ్యాసీవ్‌రైఫిల్స్ ఒకక్లస్టర్‌లో అమర్చబడి, కొన్ని యాంగిల్స్ నిటారుగా, కాల్పులు జరుపుతూ, యుద్ధవాతావరణాన్ని చూపించాయి.

ఒంటరి బెటాలియన్‌లాగా నిలబడిఉన్నప్రభాస్‌సిల్హౌట్ అదిరిపోయింది. అతను పద్మవ్యూహాన్ని జయించిన పార్థుడు"అని పోస్టర్ పై రాసి వుండటం మహాభారతంలోని అర్జునుడిని పొయెటిక్ గా ప్రజెంట్ చేస్తోంది. ఈ హైస్టేక్స్ వార్ డ్రామాలో ప్రభాస్‌తోపాటు అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద, భాను చందర్ లాంటి వెటరన్ యాక్టర్స్ పవర్ ఫుల్ పాత్రల్లో నటిస్తున్నారు. ప్రభాస్ సరసన ఇమాన్వి మహిళా కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రం ప్రభాస్, హాను రాఘవపూడి, మైత్రి మూవీ మేకర్స్ ఫస్ట్ కొలాబరేషన్. ఈ త్రయం పరిశ్రమ అంతటా మ్యసీవ్ బజ్‌ను సృష్టిస్తుంది. ఆసక్తిని మరింత పెంచుతూ చిత్రబృందం అనే లైన్‌తో ఓ పెద్ద అప్‌డేట్ రాబోతోందని ఎక్స్‌యిట్ చేసింది. అంటే, అక్టోబర్ 23న ప్రభాస్ పుట్టినరోజు కంటే ఒక రోజు ముందే ఒక సిగ్నిఫికెంట్ రివీల్ ఉండబోతోంది. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. సినిమాటోగ్రఫీని సుదీప్‌చటర్జీ నిర్వహిస్తుండగా, సంగీతాన్ని విశాల్ చంద్రశేఖర్ అందిస్తున్నారు. ప్రొడక్షన్‌డిజైన్‌అనిల్‌విలాస్ జాధవ్ చేపట్టగా, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్. నవీన్ ఎర్నేని, వై. రవి శంకర్ ఈ ప్రాజెక్ట్‌ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. అద్భుతమైన విజన్, అత్యుత్తమ టెక్నికల్ టీం, ప్రముఖ నిర్మాణ సంస్థల మద్దతు, ఇంతకుముందు ఎప్పుడూ చూడని అవతార్‌లో నటిస్తున్న స్టార్ హీరో ప్రభాస్,, ఇవన్నీ కలగలిపి సినిమా థియేటర్లలో బిగ్గెస్ట్ సినిమాటిక్ ఈవెంట్‌గా నిలవబోతోంది. తారాగణం: ప్రభాస్, ఇమాన్వి, మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్,జయప్రద, భానుచందర్ .సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: హాను రాఘవపూడి బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్.

# 'రోలుగుంట సూరి' ఫస్ట్ లుక్ ఆవిష్కరణ

నటకిరీటి రాజేంద్రప్రసాద్ చేతులమీదుగా విలేజ్ బ్యాక్ డ్రాప్‌లోరూపొందుతున్న రియలిస్టిక్ ఎమోషనల డ్రామా'రోలు గుంటసూరి'ఫస్ట్ లుక్‌పోస్టర్‌ను ప్రముఖ నటుడు నటకిరీటి రాజేంద్రప్రసాద్ ఘనంగా ఆవిష్కరి ంచారు. అనిల్ కుమార్ పల్లా దర్శకత్వంలో నాగార్జున పల్లా, ఆధ్యారెడ్డి, భావన..లిపిహీరో హీరోయిన్లుగా తపస్వీ ఆర్ట్‌క్రియేషన్స్ బ్యానర్‌పై సౌమ్య చాందిని పల్లా నిర్మిస్తున్నారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం రాజేంద్రప్రసాద్‌మాట్లాడుతూ ఇలాంటి సినిమాలు సైలెంట్‌గా వచ్చి పెద్ద సంచలనం సృష్టిస్తాయి. దర్శకుడు అనిల్ కుమార్ పల్లా హృదయాన్ని తాకే సబ్జెక్ట్‌ని చాలా అద్భుతంగా తెరపైకి తీసుకొస్తున్నారు. ఫస్ట్ లుక్ చాలా ఇంప్రెస్ చేసింది. సినిమా కూడా అలాగే అద్భుతంగా ఉండబోతోందనే నమ్మకం ఉంది, చిత్రయూనిట్‌కు అభినందనలు" అని అన్నారు. దర్శకుడు అనిల్ కుమార్‌పల్లా మాట్లాడుతూ,మా సినిమా ఫస్ట్ లుక్‌నుఆవిష్కరించిన నటకిరీటి రాజేంద్రప్రసాద్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆయన అభినందనలు మాకు మరింత నమ్మకం, ఉత్సాహం ఇచ్చాయి. అదేఉత్సాహంతోసినిమాను మరింతాఅద్భుతంగా చిత్రించి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేలా కృషి చేస్తున్నాం" అని తెలిపారు. నిర్మాత సౌమ్యచాందినిపల్లా మాట్లాడుతూ,'రోలుగుంటసూరి'ఒక రియలిస్టిక్ విలేజ్ డ్రామా. భావోద్వేగాలతో, జీవిత సత్యాలతో మిళితమైన ఈ కథ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. మా టీమ్‌లో ప్రతి ఒక్కరు అద్భుతంగా తమ ప్రతిభను చూపుతున్నారు. ఈ సినిమా తెలుగు సినీ చరిత్రలో నిలిచిపోయేలా అవుతుందనే నమ్మకం మాకు ఉంది,అని తెలిపారు. ఇలాంటి సినిమాలు గ్రామీణ జీవన శైలిని, భావోద్వేగాలను నిజ జీవితానికి దగ్గరగా చూపిస్తాయని యూనిట్ సభ్యులు తెలిపారు. రోలుగుంట సూరిప్రేక్షకుల హృదయాల్లో సుస్థిరమైన స్థానంసంపాదిస్తుందనేనమ్మకం వ్యక్తం




చేశారు.సాంకేతిక విభాగం: నటీనటులు: నాగార్జున పల్లా , ఆధ్యారెడ్డి, భావన నీలిపి, బ్రహ్మానందరెడ్డి, సత్యనారాయణ, ఆయుషా, జ్యోతి, మహర్షి రమణ, ముకుందం శ్రీనునిర్మాత: సౌమ్య చాందిని పల్లా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: ఊరికూటి తాతారావు, పల్లా సత్యనారాయణ, దర్శకుడు: అనిల్ కుమార్ పల్లా,సంగీతం: సుభాష్ ఆనంద్,బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్: సందీప్ చక్రవర్తి.ఎడిటింగ్: ఆవుల వెంకటేష్ కథ, డైలాగ్స్: మమ్మద్ సాయి ఫైట్స్: వాసు ఆర్ట్ డైరెక్టర్: రమేష్ కోడైరెక్టర్: సుభాష్ రెడ్డి పబ్లిసిటీ డిజైన్: ఇమేజ్ 7 అడ్వర్టైజింగ్‌పీఆర్వో: దయ్యాల అశోక్ ,కడలి రాంబాబు.

# 'కాగితం పడవలు' బ్యూటిఫుల్ గ్లింప్స్ రిలీజ్



ఎంజీఆర్ తుకారాం దర్శకత్వంలో తెరకెక్కుతున్న బ్యూటిఫుల్ లవ్ స్టోరీ కాగితం పడవలు. ఎస్‌ఎల్‌ఎన్ సినీ క్రియేషన్స్, ప్రణధి క్రియేషన్స్, నవ నారాయణ సినీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కీర్తన నరేష్ గి. ళి. ప్రసాద్ రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప నిర్మిస్తున్నారు. మేకర్స్ తాజాగా రిలీజ్ చేసిన గ్లింప్స్ హార్ట్ టచ్చింగ్ గా ఉంది. డైలాగ్స్ ప్రేమకథలోని డెప్త్ ని తెలియజేస్తున్నాయి. తీరంలో ఓ జంట ప్రేమగా మాట్లాడుకోవడం, విజువల్స్, నేపథ్య సంగీతం అన్నీ అద్భుతంగా వున్నాయి. గ్లింప్స్ చాలా క్యూరియాసిటీ పెంచింది. దర్శకుడు ఎంజీఆర్ తుకారాం లవ్లీ ఎమోషన్స్, హృదయాన్ని తాకే కథ, అందమైన విజువల్స్ తో ఈ చిత్రాన్ని మలిచినట్లు గ్లింప్స్ చూస్తే అర్థమౌతోంది. ఈ చిత్రానికి .నౌఫల్ రాజామ్యూజిక్ అందిస్తున్నారు. రుద్రసాయి జానా డీవోపీగా పని చేస్తున్నారు జెస్విన్ ప్రభు ఎడిటర్. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎం.హిమ బిందు. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. రచన దర్శకత్వం: ఎంజీఆర్ తుకారాంనిర్మాతలు: కీర్తన నరేష్, ,ప్రసాద్ రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప సంగీతం : తి.ళీ.నౌఫల్ రాజాడీవోపీ: రుద్రసాయిఎడిటర్: జెస్విన్ ప్రభు కాస్ట్యూమ్స్: కిరణ్‌ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎం.హిమ బిందుసాహిత్యం: రెహమాన్‌పీఆర్వో: తేజస్వి సజ్జా.

# చార్మింగ్ స్టార్ శర్వా,అభిలాష్ రెడ్డి
## 'బైకర్ రగ్డ్' ఫస్ట్‌లుక్



చార్మింగ్ స్టార్ శర్వా, అభిలాష్ రెడ్డి, గీజు క్రియేషన్స్ 'బైకర్' రగ్డ్ స్పోర్టీ ఫస్ట్ లుక్ రిలీజ్

చార్మింగ్ స్టార్ శర్వా తన 36వచిత్రంశర్వా36లో మోటార్ సైకిల్ రేసర్ పాత్రను పోషిస్తున్నారు. అభిలాష్‌రెడ్డి దర్శకత్వం లో గీజుక్రియేషన్స్ ప్రతిష్టాత్మకబ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ దాదాపు పూర్తయ్యే దశలోఉంది. దీపావళి సందర్భంగా నిర్మాతలు ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ సినిమాకి 'బైకర్' అనే పర్ఫెక్ట్ టైటిల్‌ను లాక్ చేశారు, ఇది సినిమా నేపథ్యాన్ని సూచిస్తుంది. శర్వా ఇంటెన్స్ బైకర్ డ్రెస్ లో స్పోర్ట్స్ బైక్‌పై కనిపించడం అదిరిపోయింది. తన లుక్ సినిమా యాక్షన్‌ప్యాక్డ్ పల్స్ ప్రజెంట్ చేస్తోంది. బోల్డ్ రెడ్ టైటిల్ లోగో ఆకట్టుకుంది. 1990, 2000ల బ్యాక్ డ్రాప్ లో ఈ చిత్రం, రేసింగ్ డ్రీమ్స్,ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామాగా ఉండబోతుంది. శర్వాసరసన మాళవిక నాయర్ కథానాయికగా నటిస్తుండగా, బ్రహ్మాజీ,అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జె యువరాజ్ సినిమాటోగ్రఫీని, జిబ్రాన్ సంగీతం సమకూరుస్తున్నారు, అనిల్ కుమార్ పి ఎడిటింగ్, రాజీవన్ ప్రొడక్షన్ డిజైనర్.ఎన్ సందీప్ ఎగ్జిక్యూటివ్‌నిర్మాతగా వ్యవహరిస్తుండగా, ఎఏస్నీర్‌సెల్వం ఆర్ట్‌డైరెక్టర్. బైకర్‌యాక్షన్,ఎమోషన్, నోస్టాల్జియాతోకూడిన గ్రిప్పింగ్ రైడ్‌గా ఉంటుంది. తారాగణం:చార్మింగ్‌స్టార్‌శర్వా, మాళవికనాయర్,బ్రహ్మాజీ,అతుల్‌కులకర్ణి ,సాంకేతిక బృందం:రచన, దర్శకత్వం: అభిలాష్ రెడ్డి,నిర్మాతలు: వంశీప్రమోద్‌సమర్పణ: విక్రమ్‌బ్యానర్: యువి క్రియేషన్స్,సంగీతం: జిబ్రాన్‌డిఓపి: జె యువరాజ్ ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్‌ఎడిటర్: అనిల్ కుమార్ పిఆర్ట్ డైరెక్టర్: ఎఏసీర్ సెల్వం, పీఆర్వో: వంశీశేఖర్,మార్కెటింగ్: ఫస్ట్ షో.

# ఆకట్టుకుంటున్న 'అనగనగ ఒక రోజు'

సంక్రాంతికి వినోదాల విందుని హామీ ఇస్తున్న ప్రోమోత్వరలో 'అనగనగా ఒక రాజు' మొదటి గీతం విడుదల తనదైన కామెడీ టైమింగ్ తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి, మరో ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా ఈ చిత్రం నుండి దీపావళి ప్రత్యేక ప్రోమో విడుదలైంది. నవ్వుల టపాసులను తలపిస్తున్న ఈ ప్రోమో, సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 2026 సంక్రాంతికి ప్రేక్షకులకు నవ్వులతో నిండిన అసలైన పండుగకు హామీ ఇచ్చేలా ఈ ప్రోమో ఉంది. నవీన్ యొక్క అద్భుతమైన హాస్య చతురత, అప్రయత్నమైన ఆకర్షణ ప్రతి ఫ్రేమ్ లో ప్రకాశించింది. తెరపై నవీన్ ఉత్సాహంగా కనిపించిన తీరు కట్టిపడేసింది. ఈ దీపావళి ప్రోమో వినోదాల విందులా ఉంది. నవీన్ పొలిశెట్టి శైలి హాస్యాన్ని ప్రేక్షకులు ఎందుకు అంతలా ఇష్టపడతారో ఈ ప్రోమో మరోసారి గుర్తుచేసింది. రెండు నిమిషాల ఇరవై ఎనిమిది సెకన్ల నిడివితో రూపొందిన ఈ దీపావళి ప్రోమో, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. అతి కొద్దిమంది మాత్రమే నిమిషంలో ఇంతటి వినోదాన్ని పంచగలరు. అభిమానులు దీనిని ఒక నవ్వుల అల్లరి, వినోదాల విందు, ..అసలైన పండుగ సినిమా.. అని పిలుస్తున్నారు. హాస్యం, తాజాదనంతో నిండి, ప్రేక్షకులను మెప్పించే కథలను ఎంచుకోవడంలో నవీన్ మరోసారి తన నైపుణ్యాన్ని నిరూపించుకున్నారు. ప్రేక్షకుల ఉత్సాహాన్ని మరింత పెంచుతూ.. ఈ భారీ అంచనాలున్న చిత్రం నుండి మొదటి గీతం త్వరలో విడుదల కానుంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య 'అనగనగా ఒక రాజు' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో మారి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. నవీన్ పొలిశెట్టితో కలిసి ఆమె




సరికొత్త వినోదాన్ని పంచనున్నారు. మిక్కీ జె మేయర్ సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రానికి, జె యువరాజ్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానున్న .అనగనగా ఒక రాజు.పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన దీపావళి ప్రోమో, ఆ అంచనాలను రెట్టింపు చేసింది. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లలో ఒకటిగా 'అనగనగ ఒక రాజు' చిత్రాన్ని నిలిపింది. సరదాల పండుగ మొదలవుతుంది. దీపావళి ప్రోమో ఆకట్టుకుంది. మొదటి గీతం రాబోతుంది. ..అనగనగా ఒక రాజు ఈ సంక్రాంతిని గుర్తుండిపోయేలా చేయడానికి సిద్ధమవుతోంది. చిత్రం: అనగనగా ఒక రాజు తారాగణం: నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి ఛాయాగ్రహణం: జె. యువరాజ్, సంగీతం: మిక్కి జె. మేయర్ దర్శకత్వం: మారి నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాణ సంస్థలు: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సమర్పణ: శ్రీకర స్టూడియోస్‌పీఆర్ఓ: లక్ష్మీవేణుగోపాల్ .

# రష్మికమందన్న,రవీంద్రపుల్లె
## డైరెక్టర్‌గా అరంగేట్రం చేస్తున్న చిత్రం 'మైసా'

రష్మిక మందన్న, రవీంద్ర పుల్లె, అన్‌ఫార్ములా ఫిల్మ్స్ పాన్ ఇండియా ఫిల్మ్ నేషనల్ క్రష్‌రష్మిక మందన్న రవీంద్ర పుల్లె డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్న మైసా అనే పవర్‌ఫుల్, ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తోరాబోతున్నారు. ఈచిత్రం ఇప్పటికే ఆసక్తికరమైన టైటిల్, అద్భుతమైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో బజ్‌ను సృష్టించింది. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ మైసాను భారీ బడ్జెట్‌తో పాన్‌ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దీపావళి సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. రష్మిక ఇంటెన్స్ లుక్‌లో కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. త్వరలో గ్లింప్స్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. మైసా గోండ్ తెగల బ్యాక్ డ్రాప్ లో హైఆక్టేన్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోంది. రష్మిక మందన్న ఇంతకుముందు ఎప్పుడూ చూడని ఇంటెన్స్ అవాతర్ లో కనిపిస్తుంది. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్‌మ్యూజిక్ అందిస్తున్నారు. సూర్య రెట్రోసినిమాకిపని చేసిన శ్రేయాస్‌పికృష్ణ డీవోపీగా పనిచేస్తున్నారు. యాక్షన్ నికల్కి2898 ఏ డీఫేమ్ ఆండి లాంగ్ డిజైన్ చేస్తున్నారు. తారాగణం: రష్మిక మందన్న సాంకేతిక నిబ్బంది: రచన, దర్శకత్వం: రవీంద్ర పుల్లె నిర్మాతలు:అన్‌ఫార్ములా ఫిల్మ్స్, మ్యూజిక్:జేక్స్ బిజోయ్‌డీవోపీ: శ్రేయాస్ పి కృష్ణస్టంట్స్: ఆండీ లాంగ్‌డిఓపి: వంశీశేఖర్ డిజిటల్:హాస్టాగ్ మీడియా





### ఆసియా యూత్ గేమ్స్‌లో..

# కనిష్కకు రజతం, ఖుషీ, అరవింద్ కాంస్యాలు

**న్యూఢిల్లీ:** ఆసియా యూత్ గేమ్స్-2025, భారత్ టీనేజర్లు కురాష్‌లో కనిష్క బిధురి రజతం, అరవింద్, ఖుషీ కాంస్య పతకాలు గెలుచుకున్నారు. దీంతో భారత్ పతకాల సంఖ్య మూడుకు చేరుకుంది. బహ్రెయిన్‌లో జరిగిన ఈ యూత్ గేమ్స్ లో పద్నాలుగేళ్ల కనిష్క బిధురి, అరవింద్, ఖుషీ అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. బాలికల 52 కిలోల విభాగంలో పోటీ పడుతున్న కనిష్క, ఫైనల్లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన కరిమోవా ముబినాబోను చేతిలో 0-3 తేడాతో ఓడిపోయి రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఆమె అంతకుముందు ఎగ్జిబిషన్ వరల్డ్ బహ్రెయిన్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్‌లో థాయిలాండ్‌కు చెందిన ఖుండీ వారట్చాయను యోన్‌బోష్ చేతిలో ఓడించింది. అలాగే యువ భారత ఆటగాడు ఆధిపత్య ఫామ్‌ను ప్రదర్శించాడు. సెమీఫైనల్లో జలాలోద్దీన్ సెటాయేష్‌పై ఖలోల్ 10-0 తేడాతో విజయం సాధించి టైటిల్ పోరులోకి దూసుకెళ్లాడు. బాలుర 83 కిలోల విభాగంలో క్వార్టర్ ఫైనల్స్ లో దవ్లాట్‌జోడాపై 10-0 తేడాతో విజయం సాధించి అరవింద్ కాంస్య పతకాన్ని సాధించాడు. సెమీఫైనల్లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన గోలిబోవ్ షోహ్జహోన్ చేతిలో 0-10 తేడాతో ఓడిపోయాడు. కానీ యూత్ గేమ్స్ ఫార్మాట్‌లో




కాంస్య పతక ప్లేఆఫ్‌లు లేనందున అతను ఇప్పటికీ పోడియం ఫినిషింగ్‌ను పొందాడు. అంతకు ముందు మహిళల 70 కిలోల విభాగంలో 15 ఏళ్ల ఖుషీ కాంస్య పతకంతో కురాష్‌లో భారత ఖాతా తెరిచింది, ఖండాంతర దశలో సాంప్రదాయ మార్షల్ ఆర్ట్‌లో భారత బృందానికి బలమైన ప్రదర్శన ఇచ్చింది.

## రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ గ్రీకోరోమన్ రెజ్లర్లు

# నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ -2025, అండర్ 23లో నలుగురు భారతీయ గ్రీకోరోమన్ రెజ్లర్లు ప్రారంభ రౌండ్‌లోనే నిష్క్రమించారు. సెర్బియాలోని నోవి సాడ్‌లో జరిగి ఈ ఛాంపియన్‌షిప్‌లో గ్రీకోరోమన్ విభాగంలో భారతదేశం యొక్క ప్రచారం నిరాశపరిచింది. పోటీలో ఉన్న నలుగురు భారతీయ రెజ్లర్లు వారి ప్రారంభ రౌండ్ పోటీల్లో ఓటమి చెందారు. గౌరవ్ (63 కిలోలు), అంకిత్ (77 కిలోలు), రోహిత్ బురా (87 కిలోలు), జోగిందర్ రథీ (130 కిలోలు)లతో కూడిన భారత జట్టు క్వాలిఫికేషన్, (రౌండ్ఆఫ్16) దశలను దాటలేకపోయింది. వారి ప్రత్యర్థులపై ఏకపక్ష పరాజయాలను చవిచూసింది. గౌరవ్ 63 కిలోల 1/8 రౌండ్‌లో కిర్గిజ్స్థాన్‌కు చెందిన కుట్టుబెక్ ఎ అబ్దురజాకోవ్‌తో తలపడ్డాడు. కానీ సాంకేతిక ఆధిపత్యం కారణంగా వెనుకబడ్డాడు. అలాగే 77 కిలోల విభాగంలో అంకిత్ సెర్బియాకు చెందిన జలన్ పెక్ చేతిలో ఓడిపోయాడు. మరో భారత్ రెజ్లర్ రోహిత్ బురా 87 కిలోల అర్హత రౌండ్‌లో అమెరికాకు చెందిన పేటన్ జె జాకబ్సన్‌తో 0-9 తేడాతో పరాజయం పాలయ్యాడు. హెవీవెయిట్ 130 కిలోల విభాగంలో జోగిందర్ రథీ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన డామిర్ఖోన్ రఖ్మాటోవ్ చేతిలో ఓడిపోయాడు. ఈ ముందస్తు నిష్క్రమణలతో, రెపిచేజ్ ద్వారా పోటీలోకి తిరిగి ప్రవేశించాలనే రెజ్లర్ల ఆశలు ఇప్పుడు వారి విజేతలు టోర్నమెంట్‌లో ఎంత దూరం ముందుకు వెళ్తారనే దానిపై ఆధారపడి ఉంటాయి.

# దక్షిణాఫ్రికా ఎదురీత

## 185 రన్స్ ఆధిక్యంలో పాకిస్థాన్

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో జరుగుతున్న రెండో టెస్ట్‌లో పర్యాటక దక్షిణాఫ్రికా ఎదురీదుతోంది. రెండో రోజు మంగళవారం ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్ లో దక్షిణాఫ్రికా 4 వికెట్లు నష్టానికి 185 పరుగులు చేయడంతో పాక్ స్కోరుకు ఇంకా 148 పరుగులు వెనుకబడి ఉంది. కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ )32), ర్యాన్ రికెల్టన్ (14), టోనీ డి జోర్జి (55), డైవాల్డ్ బ్రెవిస్ (0) ఔట్ కాగా, ట్రిస్టన్ స్టబ్స్ (68), కైల్ వెర్రిన్ (10) క్రీజ్‌లో ఉన్నారు. పాక్ బౌలర్లలో ఆసిఫ్



ఆఫ్రిది 2, షాహిన్ ఆఫ్రిది, సాజిద్ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు. అంతకు ముందు కేశవ్ మహారాజ్ (42.4-5-102-7) చెలరేగడంతో పాక్ తొలి ఇన్నింగ్స్ లో 333 పరుగులకు ఆలౌట్ అయింది. అబ్దుల్లా షఫిక్ (57), షాన్ మసూద్ (87), సౌద్ షకీల్ (66) అర్ధ సెంచరీలతో రాణించారు. సల్మాన్ అఘా (45) ఫర్వాలేదనిపించాడు. సైమన్ హార్మర్ 2, రబాడ ఒక వికెట్ తీశారు. ఇకపాక్‌ను ఓ మోస్తరు స్కోరుకు పరిమితం చేశాక తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా ఆదిలోనే ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ వికెట్ కోల్పోయింది.

ఆ తర్వాత కొద్ది సేపటికే మార్క్రమ్ కూడా ఔటయ్యాడు. ఈ దశలో స్టబ్స, జోర్జి ఇన్నింగ్స్ ను చక్కదిద్దే పనిలో వీరిద్దరూ 3వ వికెట్‌కు 113 పరుగులు జోడించారు. అయితే ఆట చివరి అర్ధ గంటలో దక్షిణాఫ్రికా తడబడబాటుకు లోనైంది. ఆసిఫ్ ఆఫ్రిది చెలరేగడంతో 4 రన్స్ వ్యవధిల సెట్ బ్యాటర్ జోర్జి, అప్పుడే నక్రీజులోకి వచ్చిన విధ్వంసకర ప్లేయర్ డెవాల్డ్ బ్రెవిస్ వికెట్లు కోల్పోయింది. స్టబ్స్, వెర్రిన్ మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడి రెండో రోజు ఆటను ముగించారు.

# భారత్‌కు డూ ఆర్ డై

## మహిళల వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్ లాస్ట్ ఛాన్స్



**న్యూఢిల్లీ:** ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025 సెమీఫైనల్ కోసం పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారింది. ఈ టోర్నమెంట్‌లో సెమీఫైనల్‌కు భారత్ చేరే మార్గాలు మూసుకుపోతున్నాయి. టోర్నమెంట్ తజాగా జరిగిన 20వ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ భారత్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించి, సెమీఫైనల్‌కు చేరుకుంది. సెమీఫైనల్‌కు అర్హత సాధించిన మూడవ జట్టుగా ఇంగ్లాండ్ నిలిచింది. శ్రీలంక, పాకిస్తాన్‌లను ఓడించిన తర్వాత, భారత్ ఇప్పుడు వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. విజయానికి దగ్గరగా వచ్చిన తర్వాత దక్షిణాఫ్రికాపై ఓటమి చెందింది. తదుపరి ఆస్ట్రేలియాపై 300 కంటే ఎక్కువ లక్ష్యాన్ని కాపాడుకోలేక పోయింది. తాజాగా భారత్ ఇంగ్లాండ్‌పై 4 పరుగుల తేడాతో పరాజయం చెందింది. ఈ ఓటమి భారతదేశం సెమీఫైనల్‌కు చేరుకునే మార్గాన్ని కష్టతరం చేసింది. ఇప్పటికే ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ తమ సెమీఫైనల్ బెర్తులను దక్కించుకున్నాయి. ఇక ఇప్పుడు, ఒకే ఒక స్థానం మిగిలి ఉంది. ఈ స్థానానికి భారత్, న్యూజిలాండ్ పోటీ పడుతున్నాయి. భారత్ తదుపరి మ్యాచ్ ఈ నెల 23న న్యూజిలాండ్‌తో జరుగుతుంది. ఆ తర్వాత అక్టోబర్ 26న బంగ్లాదేశ్‌తో వారి చివరి లీగ్ మ్యాచ్ జరుగుతుంది. ఈ రెండు మ్యాచ్‌లలో భారత్ గెలిస్తే, సులభంగా సెమీఫైనల్‌కు చేరుకుంటుంది. అయితే, భారత్ న్యూజిలాండ్ చేతిలో ఓడిపోతే, తదుపరి ఇంగ్లాండ్‌తో జరిగే మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఓటమి చెందాల్సి ఉంటుంది. తరువాత బంగ్లాదేశ్‌ను ఓడించినట్లయితే భారత్ సెమీఫైనల్‌కు చేరుకుంటుంది. భారత్ న్యూజిలాండ్‌ను ఓడించి బంగ్లాదేశ్ చేతిలో ఓడిపోతే, న్యూజిలాండ్ ఇంగ్లాండ్‌ను ఓడిస్తే, మెరుగైన నెట్ రన్ రేట్ ఉన్న జట్టు సెమీఫైనల్‌కు చేరుకుంటుంది. ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు పాయింట్లు మరియు +0.526 నెట్ రన్ రేట్‌తో భారత్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో నాల్గవ స్థానంలో ఉంది. న్యూజిలాండ్ కూడా నాలుగు పాయింట్లను కలిగి ఉంది. కానీ దాని నెట్ రన్ రేట్ 0.245. దీని వలన న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్ భారత్‌కు డూఆర్‌డై పోటీగా మారింది. గెలిచిన జట్టు సెమీఫైనల్‌కు చేరుకోవడం దాదాపు ఖాయం.

# నంబర్ 1 బ్యాటర్‌గా స్మృతి

## మహిళల వన్డే బౌలింగ్ టాప్‌లో ఇంగ్లండ్ స్పిన్నర్ సోఫీ

**న్యూఢిల్లీ:** మహిళల క్రికెట్ ప్రపంచ కప్‌లో స్థిరమైన ప్రదర్శనల తర్వాత, భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన ఐసీసీ మహిళల వన్డే బ్యాటర్ ర్యాంకింగ్స్ లో అగ్రస్థానంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది. ఐసీసీ మంగళవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్ లో ఇండోర్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ స్వల్ప తేడాతో ఓడిపోయి నప్పటికీ, స్మృతి అద్భుతమైన 88 పరుగులు చేసింది. ఈ ఫామ్ ఆమె నంబర్ 1 ర్యాంక్ వన్డే బ్యాట్స్ మన్‌గా తన ఆధిక్యాన్ని 83 పాయింట్లకు




పెంచుకోవడానికి సహాయపడింది. ఇక ఆస్ట్రేలియా కెప్టెన్ అలిస్సా హీలీ ఒక స్థానం ఎగబాకి 3వ స్థానానికి చేరుకోగా, దక్షిణాఫ్రికా ఫామ్‌లో ఉన్న ఓపెనర్ టాజ్మిన్ బ్రిట్స్ ఒక స్థానం ఎగబాకి 9వ స్థానానికి చేరుకుంది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 3 స్థానాలు ఎగబాకి 15, ఆస్ట్రేలియాకు చెందిన ఫోబ్ లిచ్‌ఫీల్డ్ ఐదు స్థానాలు ఎగబాకి 17, ఇంగ్లాండ్ అనుభవజ్ఞురాలు హీథర్ నైట్ 15 స్థానాలు ఎగబాకి 18వ స్థానానికి చేరుకున్నారు. అలాగే బౌలింగ్ ర్యాంకింగ్స్ లో, ఇంగ్లాండ్ స్పిన్నర్ సోఫీ ఎక్లెస్టోన్ వన్డే బౌలర్ల జాబితాలో ఆధిపత్యం కొనసాగుతోంది. ఐదు ప్రపంచ కప్ మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీసిన తర్వాత భారత్‌కు చెందిన దీప్తి శర్మ 3 స్థానాలు ఎగబాకి 3వ స్థానానికి, ఆస్ట్రేలియా స్పిన్నర్ అలానా కింగ్ 2 స్థానాలు ఎగబాకి ఏడో స్థానానికి చేరుకుంది. ఆల్ రౌండర్లలో ఆస్ట్రేలియా ప్లేయర్ యాష్ గార్డ్నర్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. శ్రీలంక కెప్టెన్ చమరి అటపత్తు ఒక స్థానం ఎగబాకి ఏడో స్థానానికి చేరుకుంది.

# దసరా, దీపావళికి రూ.6 లక్షల కోట్ల వ్యాపారం!




## దేశ రిటైల్ చరిత్రలోనే సరికొత్త రికార్డు: కైయిట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దసరా, దీపావళి పండగ సీజన్‌లో ఈ ఏడాది భారత రిటైల్ మార్కెట్ సరికొత్త రికార్డు సృష్టించింది. దేశవ్యాప్తంగా వస్తువులు, సేవల రూపంలో కలిపి ఏకంగా రూ.6 లక్షల కోట్లకు పైగా వ్యాపారం జరిగినట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. దేశ రిటైల్ చరిత్రలోనే ఒక పండగ సీజన్‌లో ఈ స్థాయిలో టర్నోవర్ నమోదు కావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) పరిశోధన విభాగమైన సీఏఐటీ రీసెర్చ్ అండ్ ట్రేడ్ డెవలప్‌మెంట్ సొసైటీ మంగళవారం ఈ వివరాలను విడుదల చేసింది. ఈ ఏడాది నవరాత్రుల నుంచి దీపావళి వరకు జరిగిన మొత్తం వ్యాపారం సుమారు రూ.6.05 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇందులో వస్తువుల అమ్మకాలు రూ.5.40 లక్షల కోట్లు కాగా, సేవలరంగంలో మరో రూ.65,000 కోట్ల వ్యాపారం జరిగింది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.4.25 లక్షల కోట్ల అమ్మకాలతో పోలిస్తే ఇది ఏకంగా 25 శాతం అధికం. పలు కీలక వస్తువులపై జీఎస్టీ రేట్లు తగ్గించడం ఈ భారీఅమ్మకాల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచింది. స్వీట్లు, గృహాలంకరణ వస్తువులు, రెడీమేడ్ దుస్తులు, పాదరక్షలు వంటి వాటిపై పన్నుల భారంతగ్గడంతో ధరలు అందుబాటులోకి వచ్చాయని, వినియోగదారుల నుంచి కొనుగోలు శక్తి పెరిగిందని సర్వేలో తేలింది. జీఎస్టీ తగ్గింపు వల్లే తమ అమ్మకాలు పెరిగాయని సర్వేలో పాల్గొన్న 72 శాతం మంది వ్యాపారులు అభిప్రాయపడ్డారు. పండగ సీజన్ సృష్టించిన ఈ జోష్‌తో లాజిస్టిక్స్, రవాణా, ప్యాకేజింగ్, డెలివరీ వంటి రంగాల్లో దేశవ్యాప్తంగా సుమారు 50లక్షల మందికి తాత్కాలిక ఉపాధి లభించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇక, మొత్తం అమ్మకాల్లో దాదాపు 85 శాతం వాటా రిటైల్ మార్కెట్ ద్వారానే జరగడం విశేషం. గ్రామీణ, ఒకమోస్తరు పట్టణ ప్రాంతాలనుంచి కూడా కొనుగోళ్ల మద్దతు లభించింది. మొత్తం అమ్మకాల్లో ఈ ప్రాంతాల వాటా 28 శాతంగా ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో 2025 దీపావళి ఒక మైలురాయిగా నిలిచిందని సీఏఐటీ వెల్లడించింది. సంప్రదాయం, సాంకేతికత, భారతీయ వాణిజ్యంపై నమ్మకానికి ఈ విజయం ప్రతీక అని వ్యాఖ్యానించింది.

# లాభాల్లోముగిసిన 'విక్రమ్ సంవత్ ట్రేడింగ్'

**ముంబయి,అక్టోబరు 21:** దీపావళి పర్వదినం, కొత్త హిందూ క్యాలెండర్ సంవత్సరం 'విక్రమ్ సంవత్ 2082' ప్రారంభాన్ని పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన ప్రత్యేక మూరత్ ట్రేడింగ్‌లో దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. ఇన్వెస్టర్లకు శుభం, సంపద కలుగుతాయన్న నమ్మకంతో ఏటా నిర్వహించే ఈ గంట ట్రేడింగ్‌లో సూచీలు స్వల్పంగా పుంజుకున్నాయి. దీంతో మార్కెట్లు వరుసగా ఐదో సెషన్‌లోనూ లాభాల బాట పట్టాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 62.97 పాయింట్లు లాభపడి 84,426.34 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఇ నిఫ్టీ 25.45 పాయింట్లు పెరిగి 25,868.60 వద్ద ముగిసింది. అయితే, బ్యాంక్ నిఫ్టీ మాత్రం దీనికి భిన్నంగా 26 పాయింట్లు స్వల్పంగా నష్టపోయి 58,007.20 వద్ద ముగిసింది. ఈ సెషన్‌లో బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, టాటా స్టీల్, పవర్ గ్రిడ్ షేర్లు ప్రధానంగా లాభపడగా, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ సుజుకీ,




ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టాలను చవిచూశాయి. రంగాల వారీగా చూస్తే ఐటీ, మెటల్, ఫార్మా, ఆటో, ఎనర్జీ షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. మరోవైపు బ్యాంకింగ్, పీఎస్‌యూ బ్యాంక్, రియల్టీ సూచీలు స్వల్పంగా క్షీణించాయి. మార్కెట్‌లో మిడ్‌క్యాప్ 100 సూచీ 0.11శాతం, స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.52 శాతం మేర లాభపడ్డాయి. మార్కెట్‌లో ట్రేడింగ్ పరిమాణం తక్కువగా ఉన్నప్పటికీ, సూచీలు కీలక మద్దతు స్థాయిలపైన నిలదొక్కు కోవడం ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపుతోందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. సాంకేతికంగా నిఫ్టీ 25,800 పైన ఉన్నంతవరకు మార్కెట్ బుల్లిష్‌గానే ఉంటుంది. 26,000-26,300 స్థాయిని దాటితే సరికొత్త జీవనకాల గరిష్ఠాలను చూసే అవకాశం ఉందని వారు అంచనా వేశారు. మధ్యాహ్నం 1:45 గంటల నుంచి 2:45 గంటల వరకు బీఎస్ఈ, ఎన్ఎస్ఈతో పాటు అన్ని ప్రధాన ఎక్స్ఛేంజీలలో ఈ ప్రత్యేక సెషన్ జరిగింది.

# మరోసారి పసిడిధరలు పైపైకి!

**ముంబయి, అక్టోబరు 21:** బంగారంధరలు మళ్లీ షాకిస్తున్నాయి. రెండురోజులు శాంతించినధరలు దీపావళి ముగియగానే తన పంథాను మళ్లీప్రారంభించింది. మళ్లీ జెట్ స్పీడ్‌తో ధరలు పెరుగుతున్నాయి. తులం బగారం మంగళవారం రూ.2080 పెరిగింది. వెండిమాత్రం కిలో వెండిపై రూ.2వేలవరకూ తగ్గింది. 24 క్యారెట్ల పదిగ్రాముల పసిడి ధర ఒక్కసారిగా 1,34,500 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాములధరపై రూ.1900 పెరిగి రూ.1,21,700 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారెట్ల పదిగ్రాములధరపై 1560పెరిగి రూ.99,580 వద్దట్రేడ్ అయింది. వెండిదరలు కూడా కిలో వెండి రూ.1,70లక్షల వద్దట్రేడ్అవుతోంది. చెన్నై,



హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.88 లక్షల వద్దట్రేడ్ అవుతుంటే ఢిల్లీ, ముంబయి, కోల్‌కత్తాల్లో రూ.1.70లక్షల వద్దట్రేడ్ అవుతోంది. సోమవారం 24 కేరట్లు రూ.1.31, 600 పలికితే మంగళవారం 1,34,500కి చేరింది. 22 క్యారెట్లు రూ.1.21 లక్షలుగా ఉంది. కిలోవెండి సోమవారం రూ.1, 67,300కిచేరితే మంగళవారం రూ.1,71, 200కిపెరిగింది. గతవారంలోనే 1.85 లక్షలవరకూ పెరిగిన వెండికొంతమేర తగ్గుతూ వచ్చింది. అంతర్జాతీయ విపణిలో ఔన్స్ బంగారం 4335 డాలర్లుగా ఉంది.ఔన్స్ వెండి 31 డాలర్లుగానే ఉంది. ఇదిలా ఉంటే 2027 నాటికి బంగారంధర తులం ఒక్కొంటికి రూ.2 లక్షలుదాటే అవకాశం ఉందని అంచనా. ఇదేతీరు కొనసాగితే 2030నాటికి పసిడిధర రూ.3 లక్ష లకు చేరుతుందని కూడా బులియన్ మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.

# 3నెలల కనిష్టానికి కీలకరంగాల ఉత్పత్తి!



**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** భారత్‌లోని కీలకంగా ఉన్న ఎనిమిది రంగాల్లో వృద్ధి మూడునెలల కనిష్టానికి నమోదయింది. సెప్టెంబరులో 3శాతం వృద్ధినిమాత్రమే నమోదుచేసింది.వాణిజ్యశాఖ సవరించిన అంచనా లను మంగళవారం విడుదల చేసింది. గతంలో సవరించిన వృద్ధి అంచ నాలు 6.5శాతంగా ప్రకటించిన మంత్రిత్వశాఖ వాస్తవ గణాంకాలు విడు దలచేసింది. బొగ్గు ఉత్పత్తిలో మైనస్ 1.2శాతం, ముడిచమురు మైనస్ 1.3 శాతం, రిఫైనరీ ఉత్పత్తులు మైనస్ 3.7శాతం, వరకూ క్షీణించాయి. ఇక సహజవాయు ఉత్పత్తి కూడా వరుసగా 15వనెలలో మైనస్ 3.8శాతం నమోదయింది. సెప్టెంబరులో ఎనిమిది కీలక రంగాలు అంటే ఐసిఐ ప్రకారం చూస్తే వృద్ధి 2.4శాతంగా ఉంది. మొదటి ఆరునెలల్లో అంటే ఏప్రిల్‌నుంచి సెప్టెంబరు వరకూ చూస్తే 2.9శాతంగా ఉంది. అంతకు ముందు ఏడాది 4.3శాతంగా నమోదయిన సంగతి తెలిసిందే. ఇతర మౌలికవనరుల రంగాల్లో ఎరువుల పరంగా 1.6శాతం, సిమెంట్ 5.3శాతం,విద్యుత్ 2.1శాతం చొప్పున నమోదయింది. సిమెంట్‌ఉత్పత్తి మాత్రం2024 అక్టోబరునుంచి మందగమనంగానే ఉంది.

# రూ.10 లక్షలు దాటిన డిపాజిట్లపైనా ఐటి నజర్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** ఆదాయపు పన్ను ఎగవేతలపై దృష్టిసారించే ఐటిశాఖ ఇపుడు సాధారణ పౌరుల డిపాజిట్ ఖాతాలపైనా నిఘా పెంచింది. నిర్దేశిత పరిమితి కంటే ఎక్కువ ఉన్న ఆదాయం గుర్తించి భారీవ్యత్యాసం ఉంటే




నోటీసులు జారీచేసి వివరణ కోరుతోంది. నగదు లావాదేవీల పరంగా ఒక ఏడాదిలో మీ అన్ని పొదుపు ఖాతాల్లో రూ.10 లక్షలకంటే ఎక్కువ నగదు జమచేస్తే బ్యాంకులు ఐటిశాఖ దృష్టికి తీసుకెళ తాయి. ఆసొమ్ము ఎక్కడినుంచి వచ్చిందో కూడా రుజువుచేయాల్సి వస్తోంది. అలాగే క్రెడిట్‌కార్డు వినియోగం రూ.10 లక్షలు దాటితే బ్యాంకులు క్రెడిట్‌కార్డు కంపెనీలు ఐటి దృష్టికి తెస్తాయి. అలాగే లక్ష రూపాయలకంటే ఎక్కువ చెల్లింపు నగదురూపంలో చేస్తే అదికూడా ఐటి నజర్ పడుతుంది. 30 లక్షలకంటే ఎక్కువ విలువైన స్థిరాస్థిని కొనుగోలుచేసినా, విక్రయించినా ఆ సమాచారం రిజిస్ట్రార్ ఆఫీసు ఐటి విభాగానికి పంపిస్తుంది. అలాగే కొంతకాలంగా నిష్క్రియగా ఉన్న బ్యాంకు ఖాతా తిరిగి యాక్టివ్ అయి మరిన్ని లావాదేవీలుచేస్తే ఐటి అధికారులకు అనుమానాలు పెరుగుతాయి. అధిక విలువలున్న విదేశీ కరెన్సీ లావాదేవీలు, ఐటిఆర్‌లో ప్రకటించిన సమాచారంలో వ్యత్యాసాలు, బ్యాంకు నివేదించిన వడ్డీ ఆదాయం తదితర పరిస్థితులుకూడా ఐటిశాఖ దృష్టిని ఆకర్షిస్తాయి.




# పనిఒత్తిడి, భారం వల్లే టిసిఎస్‌లో లేఆఫ్‌లు!

## కృత్రిమమేధ, ట్రేడ్ ట్యారిఫ్‌ల ప్రభావం

**హైదరాబాద్, అక్టోబరు 21:** ఐటిసేవల దిగ్గజం టిసిఎస్‌లో సెప్టెంబరు త్రైమాసికంలో 20 వేల మందికి ఉద్వాసన పలికింది. కంపెనీ గణాంకాలే ఇందుకు స్పష్టం అవుతున్నాయి. టిసిఎస్ చరిత్రలో ఇంత భారీ ఎత్తున హెడ్‌కౌంట్ తగ్గించిన చరిత్రలేదు. ఉద్యోగులు కంపెనీలు మారిపోతుండటంవల్లకొంత, స్వచ్ఛందంగా లేఆఫ్‌కు మ్మతించడం మరికొంతవల్ల ఉద్యోగులు 20 వేలమందివరకూ తగ్గినట్లు కంపెనీసైతం అంగీకరించింది. కంపెనీ వర్క్‌ఫోర్స్‌లో మొత్తం 19,755 మందిని తగ్గించింది. మద్య, సీనియర్‌స్థాయి ఉద్యోగుల్లోనే ఈ తగ్గింపు ఉంది. కంపెనీ కొత్త ఫోకస్ ఏరియాలకు అనుగుణంగా వీరి పరిజ్ఞానం మెరుగుపడకపోవడం వల్లనే ఇలా జరిగిందని తెలుస్తోంది. కంపెనీపరంగా వాదన ఏమిటంటే ఈ తగ్గింపు వ్యూహాత్మక కృత్రిమమేధ వర్క్‌ఫోర్స్ పరివర్తనం కిందకు వస్తుందని, ప్రతిభను పునఃసమీక్షించడం వంటివాటికిందకు వస్తుందని చెపుతోంది. భావితరం టెక్నాలజీపై అంటే ఎఐ, డేటా, సైబర్ సెక్యూరిటీలపై ఎక్కువ ఫోకస్ ఉందని వివరించింది. అయితే నాస్కెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనేట్ (నైట్స్) మాత్రం టిసిఎస్ కావాలనే ఉద్యోగులను తగ్గిస్తోందని, కొంతమంది స్వచ్ఛందంగా వెళ్లిపోయేటట్లు చేస్తుంటే మరికొందరిన బలవంతంగా వెళ్లిపోయేవిధంగా పనిఒత్తిడి పెంచుతోందని, దీనివల్లనే ఉద్యోగులు వెళ్లిపోతున్నట్లు ఆరోపించింది. ఈ ఏడాదిజులైలోనే తమ వర్క్‌ఫోర్స్‌లో 2శాతం లేఆఫ్‌లు ఉంటాయని టిసిఎస్‌ప్రకటించింది. అంటే 12 వేలమందికి తక్కువ కాకుండా ఉంటుంది. కృత్రిమమేధ ఆధారిత ఎఫెక్ట్‌వల్ల ఈ లేఆఫ్‌లు తప్పవని వివరించింది. సీనియర్‌లెవల్ ఉద్యోగులకు పనితీరు ఆధారంగా చెల్లింపు వ్యవస్థను తీసుకొచ్చింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

# అయ్యన్న ఇంట దీపావళి సంబరం

రాష్ట్ర ప్రజలకు స్పీకర్ దీపావళి శుభాకాంక్షలు




10లో

## ఏపీ సీఫుడ్ పరిశ్రమ నెట్ వర్కింగ్‌కు
# సహకారం అందించండి

ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపుదలకు కలిసి పనిచేయండి -సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా ప్రతినిధులతో మంత్రి లోకేష్ భేటీ



10లో

# ఏపీలో 'స్థానిక' ఎన్నికలకు కసరత్తు!

నాలుగు దశల్లో నిర్వహించాలనే యోచన -వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరిలో -సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు

(ప్రభాతవార్త- విశాఖపట్నం)

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు కసరత్తు ప్రారంభమైంది. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపాలిటీలు ఎన్నికలను నాలుగు దశలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ఓటర్ల చేరిక, తుది జాబితా ఖరారు అంశాలపై దృష్టి సారించింది. జాబితాలను చిత్తం చేసే పనిలో నిమగ్నం అయింది. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ నీలం స్వాహిని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అయితే డిసెంబర్ చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశమై, జనవరిలో నోటిఫికేషన్ జారీ చేసి అదే నెలలో ఫలితాలు ప్రకటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం యోచిస్తుంది. 18 ఏళ్లు నిండిన వారికి ఏడాదిలో నాలుగు సార్లు ఓటర్లుగా నమోదు చేసుకునే అవకాశం కల్పించేలా చట్ట సవరణ కోసం ప్రభుత్వానికి సూచించామని నీలం సాహ్ని తెలిపారు. కాగా.. స్థానిక సంస్థలు ఎందుకు సంబంధించిన కొత్త ఓటర్లకు మరోసారి అవకాశం ఇచ్చిన అవకాశం వున్నట్టు తెలుస్తుంది. ముందుగా గ్రామీణ ప్రాంతంలో జరిగే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ 10 వ పేజీలో

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయాలు

కలెక్టర్ విజయ్ కృష్ణన్



10లో

పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం -సమాజం సురక్షితంగా ఉందంటే పోలీసుల సేవా తత్పరత వలనే -విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి



# విశాఖ డీఆర్వో, ఆర్డీవో రచ్చతో ప్రకంపనలు!

రాష్ట్ర వ్యాప్తంగా చర్చ -ఇరువుర్ని బదిలీ చేసిన ప్రభుత్వం




(ప్రభాతవార్త-విశాఖపట్నం)

రెవెన్యూ శాఖను ఒక కుదుపు కుదిపేసిన విశాఖ 'పప్పు, ఉప్పు' రచ్చపై రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చ సాగుతోంది. విశాఖ డీఆర్వోపై ఫర్యాదు చేస్తూ ఆ జిల్లా కలెక్టర్‌కు ఆర్డీవో లేఖ రాయడంపై రెవెన్యూ వర్గాలే విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. రెవెన్యూ అనగానే ప్రోటోకాల్ మర్యాదలు చూసే కీలకమైన శాఖగా పేరుంది. ఆ శాఖ పరిధిలోని భూములు, ఇతరత్రా వ్యవహారాల సంగతి పక్కన పెడితే.. ఈ ప్రోటోకాల్ పేరుతో జరిగే 10 వ పేజీలో

# సీఎం చంద్రబాబు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన 'దొరైస్వామి'

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

దీపావళి పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని బ్రాండెక్స్ ఇండియా భాగస్వామి దొరైస్వామి స్వయంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. సీఎంకి శుభాకాంక్షలు తెలియజేయడం తనకు ఎంతో ఆనందం గౌరవంగా అనిపించిందని వివరించారు. ఈ సందర్భం ఒక మరిచిపోలేని అనుభూతిని కలిగించిందన్నారు. ఈ వెలుగుల పండుగలో ఆయనతో గడిపిన మధుర క్షణాలు మరపురాని జ్ఞాపకంగా నిలిచిపోతాయన్నారు.



# జనసేన సిద్ధాంతాలతో కూడిన పార్టీ

కూటమి ఆధ్వర్యంలో గూగుల్ -శవరాజకీయాలు చేసే పార్టీ వైసిపి -ఎవరు పనిచేస్తారు అనేది ప్రజలు గమనిస్తూ ఉంటారు -ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

విశాఖపట్నం, అక్టోబర్ 21
ప్రభాతవార్త

శవాలపై పుట్టిన పార్టీ వైసీపీ అని అందువల్లే ఆ పార్టీ శవ రాజకీయాలు చేస్తుందని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆరోపించారు. మంగళవారం పౌర గ్రంథాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ కులాలు మతాలు కలిపి ఉండే సిద్ధాంతాలతో 10 వ పేజీలో



# పండగ వేళ విషాదం

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి -అతివేగమే ప్రమాదానికి కారణం




(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

దీపావళి వేళ విశాఖలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పండగ పూట జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. సోమవారం అర్ధరాత్రి 12 మంది బ్యాచ్‌గా కూర్మన్నపాలెం నుండి బీచ్‌కు బైకులపై బయలుదేరారు. వీరిలో కొందరు త్రిపుల్ డ్రైవింగ్ చేయగా 10 వ పేజీలో


# చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జికి లైన్ క్లియర్

గంటా జోక్యంతో ఓకే చెప్పిన మెట్రో ఎండీ



10లో

# కాశీ మహా క్షేత్రంలో దర్శనమిస్తున్న బంగారపు అన్నపూర్ణ

10లో

అమ్మవారికి విశాఖకు చెందిన కామత్ సుబ్బరాజు రూ.ఐదు లక్షలు విలువైన బంగారపు గొలుసు అందజేత

# నర్సీపట్నంలో డివిజనల్ స్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభం

చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమే : టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్





10లో



## అంగరంగ వైభవంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ గాజువాక యూనిట్ దీపావళి వేడుకలు



గాజువాక అక్టోబర్ 20,ప్రభాతవార్త

ఐక్యతతో జర్నలిస్టులు తమ హక్కులను సాధించుకోవాలని యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ గాజువాక యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గాజువాక యూనిట్ అధ్యక్షుడు పితాని సూర్యప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. యూనియన్ సభ్యుడికి ఎంతగా మేలు చేయాలన్నదే తమ తపన అని అన్నారు. గాజువాకలో ఫెడరేషన్ ఇకపై జర్నలిస్టుల సంక్షేమంపై మరింతగా దృష్టి సారిస్తుందని వివరించారు. ప్రభుత్వపరంగా జర్నలిస్టులకు దక్కాల్సిన హక్కుల కోసం రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. అనంతరం జర్నలిస్ట్ లకు కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు డి.నారాయణరావు,సంఘం గౌరవ సలహాదారు సీనియర్ జర్నలిస్ట్ ఎం.కామేశ్వరరావు కార్యదర్శి ఎన్.నాయుడుబాబు ఆదివాసి జర్నలిస్టుల సంఘం రాష్ట్ర నాయకుడు ఓ ప్రసాదరావు,సంఘం గౌరవ సలహాదారు వార్త రాజు, ఉపాధ్యక్షులు ఎం.వి. గిరి, టి.రమణారావు, ట్రెజరర్ గౌడబ రాంబాబు, లీడర్ సన్యాసి రావు, కే.ఏ. దొర, సహాయ కార్యదర్శి జి.రాజు, సంఘం నాయకులు జి.ఆనంద్, నూకరాజు, బత్తిన రాజు, రాము, కనకరాజు, ఐ. కృష్ణమూర్తి, ఎన్ఎస్ఆర్ గుప్తా,పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అయ్యన్న ఇంట దీపావళి సంబరం

(ప్రభాతవార్త - విశాఖపట్నం)

ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు రాష్ట్ర ప్రజలందరికీ, అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. "ఈ దీపాల పండుగ ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలని, అందరూ సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిపై భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వివరించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రజలు, అన్ని పార్టీల రాజకీయ నాయకులు సహకరించాలని స్పీకర్ పిలుపునిచ్చారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడానికి అవసరమైన శక్తిని, యుక్తిని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## నర్సీపట్నంలో డివిజనల్ స్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభం

నర్సీపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాఠశాలల క్రీడాకారుల ఎంపిక పోటీలు నర్సీపట్నంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. నర్సీపట్నం ఏపీఆర్ఈఐఎస్ గ్రౌండ్స్‌లో ఈ డివిజనల్ స్థాయి క్రీడల ప్రారంభోత్సవం జరిగింది. మూడు రోజులు పాటు బాలుర, బాలికలకు అథ్లెటిక్స్ ఎంపికలు జరుగుతాయి. ?ఈ పోటీలను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ లాంఛనంగా ప్రారంభించారు. ఆయన బాలికల కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో పోటీలను ప్రారంభించి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా విజయ్ గారు మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అత్యంత ముఖ్యమని అన్నారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసానికి, ఐక్యా పెరగడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సైతం చదువుతో పాటు క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని గుర్తుచేశారు. క్రీడల వల్ల చదువు వెనుకబడుతుందనేది అపోహ మాత్రమేనని కొట్టిపారేశారు. పట్టుదల ఉంటే అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చనడానికి పారా- ఆర్చర్ షీతల్ దేవి ఒక గొప్ప ఉదాహరణ అని అన్నారు. కాళ్లు లేకపోయినా పాదాలతో విలువిద్యలో అద్భుతాలు సృష్టిస్తున్న ఆమెను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, విరాట్ కోహ్లీ వంటి గొప్ప క్రీడాకారులు సైతం వైఫల్యాలు ఎదురైనప్పుడు, అతి విశ్వాసం వీడి, తమ తప్పులను సమీక్షించుకొని తిరిగి రాణించారని గుర్తు చేశారు. విజయానికి స్థిరత్వం చాలా ముఖ్యమని స్వామి వివేకానంద చెప్పిన మాటలను ఉదహరించారు. తాను ఇటీవల గొలుగొండ మండలం గుండుపాల స్కూల్‌ను సందర్శించినప్పుడు, ఒక రెజ్లర్ బాలిక తన ప్రతిభను చూపిందని, ఆ అమ్మాయికి అవసరమైన క్రీడా పరికరాలను అందించి ప్రోత్సహిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో ముందుకు సాగితే దేశానికి గర్వకారణంగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ?ఈ ఎంపికలకు 12 మండలాల నుండి 160 మందికి పైగా బాలికలు హాజరయ్యారు. వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖో-ఖో, చెస్, యోగా, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. డివిజనల్ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు, పాత విశాఖపట్నం జిల్లా పరిధిలోని ఐదు డివిజన్ల క్రీడాకారులతో తలపడి, రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికవుతారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ చింతకాయల రాజేష్, ధనిమి రెడ్డి మధు, రాజుల నాయుడు, ఇతర నాయకులు, 4 మండలాల ఎంఈఓలు, ఏపీఆర్ఈఐఎస్ ప్రిన్సిపాల్, 12 మండలాల ఫిజికల్ డైరెక్టర్లు హాజరయ్యారు. కోఆర్డినేటర్ రుతల శ్రీనివాస్ నాయుడు, అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ అచ్చియమ్మ, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఏ. బుల్లబ్బాయి తదితరులు కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చూసుకున్నారు.

## చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జికి లైన్ క్లియర్

విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి మెట్రో ఆమోదం లభించింది. జీవీఎంసీ కౌన్సిల్‌లో రూ.3.23 కోట్ల నిధులు మంజూరు కాగా, ఇంజనీరింగ్ అధికారులు టెండర్లు కూడా పిలిచారు. చంద్రంపాలెం స్కూల్‌కు హైవే దాటి వెళ్లే ప్రయత్నంలో విద్యార్థులు సహా అనేకమంది పాదాచారులు ప్రమాదాల బారిన పడడంతో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవ తీసుకుని ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు చేయించారు. అయితే బ్రిడ్జి నిర్మాణం వల్ల అదే మార్గంలో ప్రతిపాదించిన మెట్రో రైల్ కు ఇబ్బంది తలెత్తుతుందని ఆ ప్రాజెక్టు అధికారులు మొదట్లో అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై గంటా శ్రీనివాసరావు మెట్రో ఎండీ రామకృష్ణారెడ్డికి సమస్య తీవ్రత వివరించారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి కంటే ఎత్తులో మెట్రో డిజైన్ చేయవచ్చని రామకృష్ణారెడ్డికి చెప్పడంతో అందుకు అనుగుణంగానే మెట్రో డిజైన్లు ఖరారు చేసినట్టు జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగానికి తెలియజేశారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోవడంతో విద్యార్థులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## కాశీ మహా క్షేత్రంలో దర్శనమిస్తున్న బంగారపు అన్నపూర్ణ

విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త





కాశీ మహా క్షేత్రంలోని కాశీ అన్నపూర్ణ ఆలయంలో దీపావళి సందర్భంగా బంగారపు అన్నపూర్ణ దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారుకు విశాఖకు చెందిన కామత్ సుబ్బారావు దంపతులు రూ. ఐదు లక్షల విలువైన బంగారపు గొలుసును సమర్పించారు. ఏడాదికి (అక్టోబర్ 18 నుంచి 22 వరకు) ఐదు రోజులు పాటు బంగారపు అన్నపూర్ణ, లక్ష్మీదేవి, భూదేవి విగ్రహాలు దర్శనం ఉంటోంది. ఐదు రోజులు పాటు భక్తులకు ధన ధాన్యాల వితరణ చేస్తారు. ఇందులో భాగంగా దీపావళి రోజున కామత్ సుబ్బారావు దంపతులు బంగారపు గొలుసును అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం దీపావళికి అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతుందని వివరించారు. అమ్మవారు ఆశీస్సులు తెలుగు రాష్ట్రాల ప్రజలకు అందివ్వాలని కోరారు. అమ్మవారిని రెండు రాష్ట్రాల ప్రజలు దర్శించుకోవాలని.. అందరికీ అమ్మవారికి ఆశీర్వాలను అందిస్తుందని ఆయన వివరించారు.

## పండగ వేళ విషాదం

9వ పేజీ తరువాయి ..

మరికొందరు మద్యం సేవించి ఉన్నట్లు తెలుస్తుంది. పాత గాజువాక జంక్షన్ కు చేరుకునేసరికి ఓ బైకు అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది.. ఈ ఘటనలో కుర్మన్నపాలెం ప్రాంతానికి చెందిన అజయ్ రాజు,మనోజ్ కుమార్ లు మృతి చెందగా మధు అనే మైనర్ కు గాయాలయ్యాయి.. సమాచారం అందుకున్న గాజువాక పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు . మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు..కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. దీపావళి పండుగ రోజున సంతోషంగా గడపాల్సిన ఆ కుటుంబాల్లో విషాదం నెలకొంది. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ప్రమాదాల నివారణకు యువత వేగం నియంత్రణపై జాగ్రత్త వహించాలని పోలీసులు సూచిస్తున్నారు.

## జనసేన సిద్ధాంతాలతో కూడిన పార్టీ

9వ పేజీ తరువాయి ..

కూడిన పార్టీ అని ఆయన చెప్పారు. ఎక్కడ అభివృద్ధి జరుగుతున్న చూసి ఓర్వలేరని , శవం కనబడితే రాబందుల్లా వాలిపోతారని ఆయన తెలిపారు. జక్కంపూడి రాజా కాపు కార్పొరేషన్ చైర్మన్ గా ఏమి చేశారని ప్రశ్నించారు. ఇప్పుడు కాపులు అని ముసలకన్నీరు కాలుస్తున్నారని అసలు ఆ పార్టీ కాపుల్ని ఎంతవరకు ఆదుకుంది అని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుకు పోలవరం ఎప్పుడు పూర్తి అవుతుంది అని అడిగితే అసలు వాటి కోసమే తెలియదని ఎప్పుడుకి పూర్తి చేయగలమో చెప్పలేమని చెప్పారని ఆయన ఆయన ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం హయాంలో రిషికొండ లో ఉన్న అన్ని కంపెనీలు పారిపోయాయని ఆయన తెలిపారు. వైసిపి హయాంలో ఒక్క కంపెనీ కూడా మనుగడ సాగించలేక పోయిందని వారి దోపిడీ తట్టుకోలేకపోయారని ఆయన చెప్పారు. దావోస్ వెళ్లాలంటే ఒకరు చలి అని అక్కడకు వెళ్లలేమని ఉండిపోయారని అసలు దావోస్ వెళ్తే ఎన్ని ఎలాంటి కోట్లు వేసుకోవాలి అని దృష్టి సాధించారని ఆయన ఎదవ చేశారు. వాట్ ఆర్ యు ప్రభుత్వంలో దావోస్ వెళ్తే ఏ కంపెనీ వస్తాది ఏ కంపెనీలను మనం ఆహ్వానించాలి అనే దానిపై చర్చిస్తామని తెలిపారు. వైసీపీ భాష వేరని వారి భాష తట్టుకోలేక ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు.

## ఏపీ సీఫుడ్ పరిశ్రమ నెట్ వర్కింగ్‌కు

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా (ఎస్ఐఎ) ప్రతినిధులు, ఆ సంస్థ సీఈవో వెరోనికా పాపకోస్టా, ఎస్ఐఏ ఎంగేజ్ మెంట్ మేనేజర్ జాస్మిన్ కెల్లేలతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సిడ్నీ సమీపాన పారమట్టాలో భేటీ అయ్యారు. సీ ఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా (ఎస్ఐఎ) సీఈవో వెరోనికా పాపకోస్టా మాట్లాడుతూ... 2017 నుండి ప్రారంభమైన (ఎస్ఐ ఎలో ఆస్ట్రేలియాలోని వైల్డ్ క్యాచ్, ఆక్వాకల్చర్, సీఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు చెందిన 30వేలకు పైగా వ్యాపారులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. తమ సంస్థ ప్రతి ఏటా ఆస్ట్రేలియా ఆర్థిక వ్యవస్థకు ఎయూడి 3.5 బిలియన్ విలువైన వాటాను అందిస్తోందని చెప్పారు. బయో సెక్యూరిటీ, ఎగుమతి పనితీరును మెరుగు పరచేందుకు ప్రభుత్వ, పరిశోధనా సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ సముద్ర ఉత్పత్తుల ఎగుమతిలో ఆంధ్రప్రదేశ్ భారత్‌లో అగ్రగామిగా ఉంది. దేశం మొత్తమ్మీద ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఏపీ 60శాతానికి పైగా వాటా కలిగి ఉంది, 2024-25లో డా.7.4 బిలియన్ డాలర్ల (రూ.66 వేలకోట్లు) విలువైన 16.98 మిలియన్ టన్నుల ఆక్వా ఉత్పత్తులు ఏపీ నుంచి విదేశాలకు ఎగుమతి అయ్యాయి. ఆస్ట్రేలియా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కొనుగోలుదారులతో ఆంధ్రప్రదేశ్ సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులను అనుసంధానించేందుకు ట్రేడ్ మిషన్లు, నెట్‌వర్కింగ్ కార్యక్రమాలను చేపట్టండి. భారత సముద్ర ఉత్పత్తుల మార్కెట్ విస్తరణ కోసం ఆంధ్రప్రదేశ్ ఆక్వా పరిశ్రమదారులు, ఆస్ట్రేలియా దిగుమతి దారుల మధ్య భాగస్వామ్యాలను సులభతరం చేయండి. ఆక్వా ఉత్పత్తుల నాణ్యత, నిల్వ కాలాన్ని పెంచేం దుకు ప్రాసెసింగ్, కోల్డ్ చైన్ మేనేజ్ మెంట్, ప్యాకేజింగ్ రంగాల్లో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాలను పరిచయం చేయండి. పర్యావరణ ప్రభావాన్ని తగ్గిస్తూ ఉత్పాదకతను పెంచేందుకు ఆంధ్రప్రదేశ్‌లో స్థిరమైన ఆక్వా కల్చర్, మత్స్య సంపద నిర్వహణకు ఏపీ ఆక్వా పరిశ్రమదారులతో కలిసి నైపుణ్యాన్ని పంచుకోండి. ఆంధ్రప్రదేశ్ సీఫుడ్ వంటకాలను ప్రోత్సహించి, కలినరీ టూరిజంను ఆకర్షించేందుకు సంయుక్త కార్యక్రమాలు చేపట్టండి. సముద్ర మట్టాల పెరుగుదల, తీవ్రమైన వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొనేలా ఆంధ్రప్రదేశ్ సీఫుడ్ పరిశ్రమలో నిరోధకశక్తిని పెంచే ప్రాజెక్టులపై కలిసి పనిచేయాలని మంత్రి లోకేష్ కోరారు.

## విశాఖ డీఆర్వో, ఆర్డీవో రచ్చతో ప్రకంపనలు!

9వ పేజీ తరువాయి ..

ఆ శాఖ పరిధిలోని కిందిస్థాయి కార్యాలయాల నుంచి జరిపే అనధికార వసూళ్లు తరచూ వివాదాలకు దారి తీస్తుంటాయి. దీనికి విశాఖ రెవెన్యూ శాఖలో చోటుచేసుకున్న తాజా పరిణామాలే నిదర్శనం. శ్రీకాకుళం నగరంలో ఉంటున్న తన కుటుంబానికి ఇక్కడి రెవెన్యూ అధికారుల ద్వారా కిరాణా సరుకులు సరఫరా చేయించుకుంటున్న డీఆర్వో భవానీశంకర్‌పై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో శ్రీలేఖ ఆ లేఖ కోరారు. ఇది కాస్త రచ్చ కావడంతో రాష్ట్ర ప్రభుత్వం డీఆర్వో, ఆర్డీవోలపై వేటు వేసింది. వారిని సాధారణ పరిపాలన శాఖ(జీఏడీ)కి సరెండర్ చేస్తూ వారి స్థానాల్లో కొత్త అధికారులను నియమించింది. ఈ చర్య ద్వారా ప్రభుత్వం పరువు కాపాడుకునే ప్రయత్నం చేసినా రెవెన్యూతో సహా అనేక ప్రభుత్వ శాఖల్లో ప్రోటోకాల్ వివాదాలు, అవినీతి ఆరోపణలకు పరోక్షంగా ప్రభుత్వం కూడా కారణమన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇక్కడున్న ఆర్డీవో శ్రీలేఖ వివాదస్పదమైన వాదన ఇప్పటిది కాదు.. ఆమె విధుల్లో చేరిన నాటి నుంచి కూడా ఏదో వివాదాల్లో చిక్కుకుంటూ వస్తోంది. సరుకులు సప్లై కోణంలో డీఆర్వో భవానీ ప్రసాద్‌పై ఫిర్యాదు చేసినప్పటికీ.. ఇరువురికి దాదాపు ఏడాదిగా వివాదం వుందనే వాదన లేకపోలేదు. ఇరువురు ఈగోకి వెళ్లే దాఖలాలు కూడా వున్నాయనే వాదన విశాఖ కలెక్టరేట్‌లో వినిపిస్తున్నాయి. ఎవరైతే నాకేంటి? అనే పంథాలో ఆర్డీవో శ్రీలేఖ వ్యవహరించేదనే వాదన బలంగా కలెక్టరేట్ నుంచి వినిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో.. ఆ ప్రభుత్వ మాటేమో కానీ.. చిత్తూరు జిల్లాలో విధులు నిర్వహించిన బదిలీ అయిన శ్రీలేఖ.. అక్కడున్న ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి వ్యతిరేకంగా.. అక్కడున్న పరిస్థితుల్లో భాగంగా ఆయనకు మచ్చెమటలు పట్టించిన నేపథ్యంలో.. ప్రస్తుతం ప్రభుత్వం సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దృష్టిలో పడడంతో రాష్ట్రంలో కీలకమైన జిల్లాగా పేరొందిన విశాఖలో ఆర్డీవో పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే.. విశాఖకు వచ్చాక.. పలు వివాదాల్లో శ్రీలేఖ కూరుకుపోయిందనే వాదన వుంది. పత్రికల పరంగా కూడా ఆమె వ్యతిరేక నిర్ణయాలను తీసుకుందనే ఆరోపణలున్నాయి. ఓ పత్రికపై తనద్కైన శైలిలో విజృంభించందనే వాదన వుంది. మరోపక్క.. గాజువాక అంశం పక్కన పెడితే... తనకు అడ్డుగా వున్నాడనే యోచనతో డీఆర్వో భవానీ ప్రసాద్ అంశంపై మీడియాకు లీక్‌లు ఇస్తూ.. అది కూడా ప్రతిపక్షానికి చెందిన మీడియాకు లీకులివ్వడంపై ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇదే అంశం నేపథ్యంలో ఇరువురు మధ్య నెలకొన్న వైరం ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నది అనే యోచనలో... ఇరువుర్ని కూడా ఇక్కడ నుంచి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

## ఏపీలో 'స్థానిక' ఎన్నికలకు కసరత్తు!

9వ పేజీ తరువాయి ..

ఎన్నికలపై ఎన్నికల సంఘం దృష్టి సారించింది. అనంతరం మున్సిపల్ ఎన్నికలపై పూర్తిస్థాయిలో దృష్టిని కేంద్రీకరించనుంది. ఎన్నికల నిర్వహణ అంశంపై ఆయా జిల్లా యంత్రాంగాలకు ఎన్నికల సంఘం సమాచారం అందించినట్లు తెలుస్తుంది.

## నగరంలో వ్యాపారస్తులు డస్ట్ బిన్‌లు ఉపయోగించాలి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం అక్టోబర్ 21, ప్రభాతవార్త



నగరంలో గల వ్యాపారస్తులు, వాణిజ్య సముదాయా లలో తమ దుకాణాల ముందుడస్ట్ బిన్లు తప్పనిసరిగా ఉపయోగించాలని, లేనియెడల వారి వ్యాపార లైసెన్సులు రద్దు చేయడంతో పాటు తగిన జరిమానాలు చర్యలు చేపట్టడం జరుగుతుందని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ 2 జోన్ లోని 11, 12, 13 వార్డుల పరిధిలోని ఆరిలోవ లోని బాలాజీ జంక్షన్, శాంతినగర్ కొండ ప్రాంతం, దుర్గా బజారులోని అన్నా క్యాంటీన్ పరిశీలన తదితర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా ఆరిలోవ , బాలాజీ నగర్ లో మాంసం దుకాణం, పూల వ్యాపారులు విక్రయిస్తున్న వీధి వ్యాపారులు వ్యర్థాలను రోడ్లపై వేయడంతో కమీషనర్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆ వ్యర్థాలను వారిచే స్వయంగా తొలగింప చేశారు. ఆరిలోవలోని టిఫిన్ సెంటర్ వద్ద డస్ట్ బిన్ లేకపోవడం గమనించి ఆ టిఫిన్ సెంటర్ యజమానికి 1000 రూపాయలు అపరాధ రుసుమును వసూలు చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్ను ఆదేశించారు. నగరంలో ప్రతి దుకాణం ముందు 3 డస్ట్ బిన్‌లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, సహాయ వైద్యాధికారి డాక్టర్ రవికుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూ శతాబ్ది క్రీడాసంబరాలకు శ్రీకారం

### 24న ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది కప్ ప్రారంభోత్సవ వేడుక

విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది కప్ క్రీడా సంబరాలకు శ్రీకారం చుడుతున్నారు. శతాబ్ది ఉత్సవాలలో భాగంగా విశ్వవిద్యాలయం క్రీడా విభాగం ఆధ్వర్యంలో యువతను భాగస్వాములను చేస్తూ, వారిలోని క్రీడా ప్రతిభను ప్రోత్సహించే వేదికను సిద్ధం చేసింది. విశ్వవిద్యాలయ చరిత్రలో గతంలో ఎన్నడూ జరగని విధంగా ఒక నూతన క్రీడా సంబరానికి ఏయూ సిద్ధమైంది. ఈ నెల 24వ తేదీ మ ధ్యాహ్నం 2 గంటలకు ఏయూ గోల్డెన్ జుబ్లీ మైదానం వేదికగా ఆంధ్రవిశ్వవిద్యాలయ శతాబ్ది క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆరంభం కానుంది. దీనికి సంబంధించిన పోస్టర్ను ఏయూ వైస్ చాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్ తన కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. యువత క్రీడా స్ఫూర్తిని చాటుతూ పోటీలలో భాగస్వాములు కావాలని కోరారు. క్రికెట్ టోర్నమెంట్ ఆరంభం నుంచి యువతలో ధీటైన పోటీని, ప్రతిభను ప్రతర్శించే వేదికగా నిలుస్తోంది. ప్రారంభోత్సవ కార్యక్ర మం మరిత ఉత్కంఠను, క్రీడాకారుల్లో ఆసక్తిని పెంచుతూ నిర్వహిస్తున్నారు.

## సింహాచలం ఈవో ఆకస్మిక బదిలీ

### డిప్యూటీ కమిషనర్ సుజాతకు అదనపు బాధ్యతలు

సింహాచలం అక్టోబర్ 21, ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వరహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం (సింహాచలం) పరిపాలనలో మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రస్తుత ఈవో బి త్రినాధరావు బదిలీ కావడంతో, డిప్యూటీ కమిషనర్ సుజాత కి సింహాచలం దేవస్థానం ఈవో అదనపు బాధ్యతలు అప్పగిస్తూ దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి హరిజవహర్ లాల్ ఉత్తర్వులు జారీ చేశారు

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం విశాఖపట్నం ఆర్కే బీచ్ వద్ద గల పోలీసు అమరవీరులు స్మృతి స్థూపం వద్ద పోలీసు అమరవీరులకు విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఘన నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ వారి త్యాగాలు నేటి తరానికి చిరస్మరణీయమని తెలిపారు. నేటి సమాజంలో పోలీసుల పాత్ర కీలకమని అన్నారు.మన దేశ భద్రత, ప్రజా శాంతి కోసం, ప్రాణ త్యాగం చేసిన అమరవీరులు స్మరించుకునే రోజు ఇది అన్నారు. 1959 అక్టోబర్ 21 తేదీ లడాఖ్ హాట్ స్ప్రింగ్స్ లో భారత పోలీస్ బలగాలు 10 మంది సిఆర్పిఎఫ్ సిబ్బంది ధైర్యవంతులు వీరమరణం పొందారని మనకు తెలుసు వారి త్యాగాన్ని స్మరించుకోవడానికి ప్రతి సంవత్సరం ఇదే రోజు పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని చేసుకుంటున్నామన్నారు. ఈరోజు మన సమాజం సురక్షితంగా ఉంది అంటే పోలీసులు యొక్క సేవ తత్పూర్తి వల్లే, మత విద్వేషాలు, అంతర్గత కలహాలు, తీవ్రవాదుల నుండి ముప్పు, నేరాలు, శాంతి భద్రతలు, ఎన్నికల్లో విధులు, ప్రకృతి వైపరీత్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, విఐపి, వివి పిపి భద్రత, ఎన్నో సంక్లిష్టమైన పోలీస్ విధులు ఇవి అన్ని, వీటిలో ఏ ఒక్కటీ నిర్లక్ష్యం చేయదగినవి కాదు. పోలీస్ నిత్యం అప్రమత్తంగా ఉండాల్సిందే, ఎప్పుడు ఏమి జరుగుతుందో అని ఆలోచించాల్సిందే, దీంతో వాళ్లు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు అని మనకు తెలుసు అన్నారు. డ్యూటీకి వచ్చింది మొదలు తిరిగి ఇంటికి వెళ్ళేంతవరకు విరామం లేకుండా పనిచేయాల్సిందే. తరతరాలుగా కొనసాగుతున్న వేలాదిమంది ధైర్యవంతులైన పోలీసుల త్యాగం చేసి ఉన్నారు. ఈ రోజు మనం అందుకే చక్కటి శాంతి భద్రతలు కూడిన శ్రేయస్కర సమాజం పొందడానికి మూల కారణం,పోలీసులు లేని సమాజాన్ని అందుకే మనం ఊహించలేం. 2025 సంవత్సరంలో దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేశారని మనకు సమాచారం. వారి కుటుంబాల త్యాగం, ఓర్పు, సేవాభావం మన అందరికీ ప్రేరణ. అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు దేవుడే ధైర్యం ప్రసాదించాలని మనసారా ప్రార్థిస్తున్నాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ బోలోపేతానికి సిబ్బంది సంక్షేమానికి విశేష ప్రాధాన్యత ఇస్తుంది. పోలీస్ స్టేషన్లో ఆధునీకరణ, సీసీటీవీ నెట్వర్క్ విస్తరణ, మహిళల రక్షణ కొరకు శక్తి యాప్, పెట్రోలింగ్ వాహనాలు, సైబర్ క్రైమ్ కంట్రోలింగ్ యూనిట్స్, డ్రగ్ ఫ్రీ స్టేట్ ఉద్యమం, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు వంటి విన్నూతనా పథకాలు రాష్ట్రంలో అమలు అవుతున్నాయి. సిబ్బంది సంక్షేమం కోసం హౌసింగ్ హెల్త్ స్కీములు, పోలీస్ హాస్టల్స్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్, స్పోర్ట్స్ అండ్ వెల్నెస్ కార్యక్రమాల అభివృద్ధి చర్యలు చేపట్టబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో సాంకేతిక ఆధారిత పోలీసింగ్ వైపు అడుగులేస్తుంది. స్మార్ట్ పోలీసింగ్, డిజిటల్ ఇన్వెస్టిగేషన్ సిస్టమ్, ఈ- ఆఫీస్, మానిటరింగ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నూతన చర్యలు చేపట్టబడ్డాయన్నారు. జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ , ప్రధాన జిల్లా సెషన్స్ న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు, ఐఆర్టిఎస్ డిఆర్ఎం లలిత్ బోహ్రా, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే, ?పల్లా శ్రీనివాసరావు, విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, డీసీపీలు మేరీ, కృష్ణ కాంత్ పటేల్, లతా మాధురి, జిల్లా నగర పోలీసు అధికారులు, సిబ్బంది, రిటైర్డ్ పోలీసు అధికారులు, పోలీసు కుటుంబ సభ్యులు, ఇతర ప్రముఖులు ఈ స్మృతి పరేడ్‌లో పాల్గొని అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.

## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

అనకాపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "పోలీసుల త్యాగాలు అపారమైనవి. ప్రజల రక్షణ కోసం, శాంతి భద్రతల కోసం వారు తమ ప్రాణాలను పణంగా పెట్టి, నిరంతరం సేవలందిస్తున్నారు. విధి నిర్వహణలో నిస్వార్థంగా కష్టపడుతున్న పోలీసు సిబ్బంది అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పోలీసు ఉద్యోగం కఠినమైనదైనా, సమర్పణతో కూడినదీ, ప్రజల భద్రత కోసం వారు చూపుతున్న అంకితభావం ప్రశంసనీయమని, అమరులైన పోలీసు సిబ్బందిని స్మరించుకోవడం మనందరి బాధ్యతని, వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి," అని అన్నారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ అక్టోబర్ 21, 1959న చైనా సరిహద్దు వద్ద దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన 10 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల స్ఫూర్తితో ఈ దినాన్ని పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 191 మంది పోలీసు సిబ్బంది, అందులో 5 మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు విధి నిర్వహణలో వీరమరణం పొందారు," అని తెలిపారు. "పోలీసు సేవ అనేది సవాళ్లతో కూడినది. ప్రతి పోలీసు అధికారి కొత్త పరిస్థితులను ఎదుర్కొనే ధైర్యం, నిబద్ధత కలిగి ఉండాలి. చట్ట పరిరక్షణతో పాటు ప్రజల సేవ, దేశ సేవ మన ధ్యేయం కావాలని అన్నారు. సైబర్ నేరాలు, డిజిటల్ క్రైమ్స్ వంటి నూతన సవాళ్లను ఎదుర్కొనేందుకు సాంకేతిక అవగాహన అవసరమని, ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పణకు వెనుకాడని వృత్తిగా పోలీసు సేవను గౌరవంగా భావించాలి," అని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదుగా 10 మంది పోలీసు అమరవీరుల కుటుంబాలకు రూ.10,000 చొప్పున నగదు చెక్కులు అందజేశారు. అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు, డీఎస్పీలు ఈ.శ్రీనివాసులు, ఎం.శ్రావణి, వి.విష్ణు స్వరూప్, పరిపాల నాధికారి సిహెచ్.తిలక్‌బాబు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బెండి వెంకటరావు, బాల సూర్యారావు, లక్ష్మి, రమేష్, పైడపు నాయుడు, వెంకటనారాయణ, అప్పల నాయుడు, ప్రేమ్‌కుమార్, రామకృష్ణ, మన్మధరావు, రమణ మూర్తి, సంజీవరావు అధికారులు, పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరులకు జిల్లా కలెక్టర్ నివాళి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పోలీసు అమరవీరులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ నివాళులర్పించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బీచ్ రోడ్లో ఉన్న స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. వారు చేసిన త్యాగాలను స్మరించుకొని గౌరవ వందనం సమర్పించారు. ఆయనతో పాటు కార్యక్రమంలో రాజకీయ, అధికార ప్రముఖులు భాగస్వామ్యమయ్యారు.

## వార్డుల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

### త్వరితగతిన సిద్ధం చేయాలని ఆదేశించిన గంటా



విశాఖపట్నం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

జీవీఎంసీ వార్డుల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. మంగళవారం ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో మధురవాడ, భీమిలి జోనల్ కమిషనర్లతో ఆయన సమావేశమయ్యారు. రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు, కళ్యాణ మండపాలు, హౌసింగ్ తదితర సమస్యల పరిష్కారానికి మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ, కమిషనర్ కేతన్ గార్గ్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఎండాడ మెయిన్ రోడ్డులో ఫుట్ పాత్ వ్యాపారులకు ప్రతిపాదించిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. రూ.2 కోట్లతో నిర్మించ తలపెట్టిన ఈట్ స్ట్రీట్ ను సాగర్ నగర్ పరిసరాల్లో ఏర్పాటు చేస్తే ఎక్కువమందికి అందుబాటులో ఉంటుందని అభిప్రాయపడ్డారు. చిల్లపేట చెరువు వద్ద రిటైనింగ్ వాల్ కు ఎక్కువ వ్యయమవుతుందని.. భీమిలి, తగరపువలస మెయిన్ రోడ్డు విస్తరణ ప్రతిపాదనల గురించి వివరిస్తూ ఇంజనీరింగ్ అధికారులు చెప్పారు. భీమిలి క్లాక్ టవర్ డిజైన్ ను సిద్ధం చేయాలన్నారు.

### ఓపెన్ స్పేస్ లలో ఆక్రమణలు తొలగించండి

సామాజిక అవసరాల కోసం వదిలిన ఓపెన్ స్పేస్ ల ఆక్రమణపై గంటా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవీఎంసీ వార్డుల్లోని 149 ఓపెన్ స్పేస్ లలో ఆక్రమణల తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. అలాగే 24 పార్కులను అభివృద్ధి చేయగా.. 25 పార్కులను ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉందని అధికారులు వివరించారు. దీనిపై గంటా స్పందిస్తూ.. గతంలో వైసీపీ నాయకుల అధీనంలో ఉన్న వైభవ్ నగర్ పార్కుల తాళాలు తీయించి అప్పుజెప్పామని, వాటిలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ఆరా తీశారు. స్థానిక అసోసియేషన్ లు బాధ్యత తీసుకున్నప్పుడే పార్కులు అభివృద్ధి చెందుతాయన్నారు. పార్కుల అభివృద్ధి కోసం 2, 4 వార్డులను ఎంపిక చేశామని అధికారులు తెలియజేశారు. జోనల్ కమిషనర్లు కనక మహాలక్ష్మి, అయ్యప్పనాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నేడు శాసన సభాపక్ష పిటిషన్ల కమిటీ పర్యటన

విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణరాజు అధ్యక్షతన శాసన సభాపక్ష పిటిషన్ల కమిటీ బుధవారం జిల్లాలో పర్యటించనుంది. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చేసిన ఫిర్యాదు, ఇతర ఫిర్యాదుల పరిశీలనలో భాగంగా జిల్లాకు వస్తున్న కమిటీ ఉదయం 11.00 గంటలకు జిల్లా అధికారులతో సమావేశం కానుంది. ఆహార భద్రతా విధానం, ఫుడ్ సేఫ్టీ, ఇతర అంశాలపై ఫుడ్ సేఫ్టీ, వైద్యారోగ్య శాఖ అధికారులతో కమిటీ సమీక్షించి, ఫిర్యాదులు స్వీకరించనుంది. కమిటీ అధ్యక్షుడు, డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణరాజు, సభ్యులు గంటా శ్రీనివాసరావు, గురజాల జగన్ మోహన్, కొణతాల రామకృష్ణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పల్లా శ్రీనివాసరావు, పి. విష్ణు కుమార్ రాజు విచ్చేస్తున్నారు. ఈ మేరకు తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## మాధవధార భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రారంభమైన కార్తీక మాస పూజలు



మాధవధార, అక్టోబర్ 21, ప్రభాతవార్త

మాధవధారలో గల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం సాయంత్రం నుంచి కార్తీక మాస పూజలను ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ ప్రారంభించారు. అర్చకులు ఆకాశ దీపం వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో 4 వారాలు కూడా ప్రత్యేక అభిషేకాలు, పూజలు, హెూమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 21 నుంచి నవంబర్ 20వ తేది వరకు ఆలయంలో కార్తీక మాస పూజలు నిర్వహించనున్నారు. ఈ పూజలకు తగ్గట్టుగా దేవస్థానం అధికారులు భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. కార్తీక మాసం కు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటుందని, ఈ నెలను అత్యంత పవిత్రమైనదిగా పరిగణిస్తారని, కార్తీక మాసంలో భజనలు,గంగా స్నానం, దానాలు, దీపారాధన, తులసి పూజలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని ఈ ఆచారాలను పాటించడం వల్ల జీవితంలో శాంతి, ఆనందం, శ్రేయస్సు లభిస్తాయని నమ్మకం ఉందని అర్చకులు శ్రీనివాస శర్మ తెలిపారు.

## ఆనందపురంలో ప్రపంచ అయోడిన్ దినోత్సవం

ఆనందపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



ఆనందపురం అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతలు నివారణ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ జర్ జి.శిరీష మాట్లాడుతు ఆరోగ్య రక్షణలో అయోడిన్ పాత్ర ఎంతో ముఖ్యమైనదని వివరించారు. అయోడిన్ లోపం వల్ల పిల్లల పెరుగుదల, అభివృద్ధిపై అనేక ప్రతికూల ప్రభావాలు కలుగుతాయని అయోడిన్ లోపం లేకుండా జాగ్రత్త పడాలని గర్భిణిలకు, బాలింతలకు, తల్లులకు, డ్వాక్రా మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో ఎం.శ్రీదేవి, పంచాయతీ సెక్రెటరీ రఘు బాబు, మహిళా పోలీస్ లక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు కాసులమ్మ, పద్మ, తల్లులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్య మృతి.. భర్తకు తీవ్ర గాయాలు



ఆనందపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని శొంట్యాం వద్ద సోమవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్య మృతిచెందగా భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. ఆనందపురం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా, వేపాడ మండలం, కృష్ణం నాయుడుపేట ప్రాంతానికి చెందిన భార్య భర్తలు అయిన పాలిక లక్ష్మణ్, పాలిక నూకరత్నం లు పువ్వులు వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇది ఇలా ఉండగా పువ్వులు కొనుగోలు నిమిత్తం వారు కృష్ణమ్మ నాయుడుపేట నుంచి సోమవారం తెల్లవారుజామున ద్విచక్ర వాహనంపై బయలుదేరి ఆనందపురం వస్తున్నారు. వారు ఆనందపురం మండలం లోని శొంట్యాం వద్దకు చేరుకునే సరికి ఎదురుగా వస్తున్న వ్యాన్ బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో భార్యా భర్తలు ఇద్దరు తుళ్లి రోడ్డుపై పడ్డారు. అందులో నూకరత్నానికి (24) తలపై బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. లక్ష్మణ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ మేరకు ఆనందపురం సిఐ వాసు నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఆనందపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



ఆనందపురం కేజీబీవీ పాఠశాలలో విశేష సేవలు అందించి, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులను మంగళవారం ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపల్ సత్య లావణ్య, ఆంగ్ల ఉపాధ్యాయరాలు బి.స్వాతి కేజీబివిలో తాత్కాలికంగా పని చేస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితం భావంతో పని చేయడం వలనే ప్రభుత్వ ఉద్యోగాలు వరించాయని చెప్పారు. వారు విద్యార్థుల పట్ల చూపిన ప్రేమ, అభిమానాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్ వి పాలెం సర్పంచ్ లొడగల రమణ, ఎస్ ఎం సి చైర్మన్ కోరుకొండ శివాజీ, ఓ ఎస్ జి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శివ దళాయి, వృక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాకర సురేష్, కోరాడ వైకుంఠం, అక్కిరెడ్డి దేముడుబాబు, మరుపిల్ల సాయిగ్నేశ్వర్, పోతిన సాయికుమార్ పాల్గొన్నారు.

## నగరంలో వ్యాపారస్తులు డస్ట్ బిన్‌లు ఉపయోగించాలి

### బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే చర్యలు తప్పవు -జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

ఆరిలోవ,అక్టోబర్ 21, ప్రభాతవార్త



నగరంలో గల వ్యాపారస్తులు, వాణిజ్య సముదాయా లలో తమ దుకాణాల ముందుడస్ట్ బిన్లు తప్పనిసరిగా ఉపయోగించాలని, లేనియెడల వారి వ్యాపార లైసెన్సులు రద్దు చేయడంతో పాటు తగిన జరిమానాలు చర్యలు చేపట్టడం జరుగుతుందని జీవిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ జోన్ 2 లోని 11, 12, 13 వార్డుల పరిధిలోని ఆరిలోవ లోని బాలాజీ జంక్షన్, శాంతినగర్ కొండ ప్రాంతం, దుర్గా బజారులోని అన్నా క్యాంటీన్ పరిశీలన తదితర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా ఆరిలోవ , బాలాజీ నగర్ లో మాంసం దుకాణం, పూల వ్యాపారులు విక్రయిస్తున్న వీధి వ్యాపారులు వ్యర్థాలను రోడ్డుపై వేయడంతో కమీషనర్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆ వ్యర్థాలను వారిచే స్వయంగా తొలగింప చేశారు. ఆరిలోవలోని టిఫిన్ సెంటర్ వద్ద డస్ట్ బిన్ లేకపోవడం గమనించి ఆ టిఫిన్ సెంటర్ యజమానికి 1000 రూపాయలు అపరాధ రుసుము విధించాలని శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. నగరంలో గల వ్యాపారస్తులు, వాణిజ్య సముదాయాలలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు తప్పనిసరిగా తమ దుకాణాల ముందు డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసుకోవాలని వ్యర్థాలను డస్ట్ బిన్లో వేసి రోజు జీవీఎంసీ వాహనాలకు అందించాలని, అలా కాకుండా బహిరంగ ప్రదేశాలలోను, రోడ్ల పైన, కాలువలలో ,ఫుట్పాతులపై వ్యర్థాలు వేస్తే వ్యాపారస్తులకు 1000 రూపాయలు, ఇతరులకు 500 రూపాయలు జరిమానా విధిస్తా తగిన చర్యలు శానిటరీ ఇన్స్పెక్టర్లు చేపట్టాలని కమిషనర్ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు.

### “అన్న క్యాంటీన్ కమిషనర్ పరిశీలన”

అనంతరం ఆరిలోవ దుర్గా బజార్ వద్ద అన్న క్యాంటీన్ పరిశీలించి వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. ఆహారం రుచికరముతో పాటు సూచిక బోర్డులో ఉన్న విధంగా అందిస్తున్నారా అని ఆహారం భుజిస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ వద్ద ఉన్న టోకెన్ సిస్టం ను పరిశీలించి అన్న క్యాంటీన్లో ఆహారంతో పాటు పరిశుభ్రత పాటించాలని మంచి రుచికరమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, సహాయ వైద్యాధికారి డాక్టర్ రవిశేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

## చెట్టుకొమ్మకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ఆరిలోవ, అక్టోబర్ 21, ప్రభాత వార్త



డైరీ ఫారం నుండి ఎండాడవైపు వెళ్లే ఎన్ హెచ్ – 5 లో రోడ్డు పక్కన ఉన్న చెట్టు కొమ్మకు ఒక వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు చేసుకున్నాడు. ఆరిలోవ సీఐ హెచ్. మల్లేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం.. విజయనగరం జిల్లా గుర్ల గ్రామానికి చెందిన కె దామోదర్ రావు (25) అనే వ్యక్తి ఈ మధ్యకాలంలో ఒక కేసు విషయంలో జైలు నుండి రెండు రోజుల క్రితం విడుదలయ్యాడు. మంగళవారం సాయంత్రం ఆ హైవే రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టు కొమ్మకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో అటువైపుగా వెళ్తున్న వాహనదారులు చెట్టుకి వేలాడుతున్న దామోదర్ రావు మృతదేహాన్ని చూసి భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఆరిలోవ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టం నిమిత్తం కెజి హెచ్ ఆస్పత్రికి తరలించారు. ఈ కేసు ఆరిలోవ సీఐ హెచ్.మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కార్తీక మాసానికి పద్మనాభం మండలంలో సిద్ధమైన శివాలయాలు



పద్మనాభం,అక్టోబరు 21,ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాలలో ఉన్న శివాలయాలు, భక్తులు కార్తీక మాస పూజలకు సిద్ధమయ్యాయి. బుధ వారం తెల్లవారు జామునుండి కార్తీక దీపాలను వెలిగించడానికి అవసరమైన పూజా సామాగ్రినిని భక్తులు ఏర్పాటు చేసుకున్నారు. అలాగే పద్మనాభం, కుర్రపల్లి, బి.తాళ్లవలస, విలాసఖానపాలెం, అనంత వరం, పొట్నూరు, రెడ్డిపల్లి, తునివలస, గందవరం గ్రామాలలో ఉన్న శివాలయాలు కార్తీక మాస పూజలకు అధికారులు, గ్రామ పెద్దలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.అలాగే ముఖ్యంగా కార్తీక సోమవారలలో రానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## సౌర్యం, స్మృతి బుక్ లెట్స్ ఆవిష్కరించిన విశాఖ నగర సీపీ శంఖ బ్రత బాగ్చి



(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

అపార సౌర పరాక్రమణలతో వీరోచితంగా పోరాడి, సమాజంలోని శాంతి భద్రతల పరి రక్షణ కోసం విధినిర్వహణలో అసువులు బాసిన “పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం” సందర్భంగా లి”రియల్ హీరోస్ కి మా వందనం’ పేరిట సౌర్యం, స్మృతి తెలుగు,ఆంగ్ల బుక్ లెట్స్ ను నగర పోలీస్ కమీషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరులైన పోలీసుల ధైర్య సాహసాలు, త్యాగాలు, వారి పరాక్రమ సౌర్యం అనితర సాధ్యమైనవని బాగ్చి అన్నారు. చైనా యుద్ధం నుంచీ నేటి అంతర్గత భద్రతకోసం సాయుధ సంఘర్షణలో ప్రతినిత్యం పోరాడి, చావు బ్రతుకులమధ్య పోరాటం సాగిస్తూనే ధర్మ సంరక్షణార్థం తమ ప్రాణాలను తృనప్రాయంగా అర్పించిన వారి సేవలకు స్మరిస్తూ నివాళులు అర్పించడమే ‘పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ’ మని లక్ష్యమని సిపీ బాగ్చి పేర్కొన్నారు.ఈనాటి యువతరానికి స్ఫూర్తిగా నిలుస్తూ అనేక స్వచ్ఛంద సామాజిక సేవా చైతన్య కార్యక్రమాలను తన ‘యూనివర్సల్ యూత్ వాకర్స్ బృందం’ తో నిర్వహిస్తూ ఈనాటి యువతరానికి స్ఫూర్తిగా నిలుస్తున్న వాకర్స్ ఇంటర్నేషనల్ యూత్ చైర్ పర్సన్ వంశీ చింతలపాటిని, యూత్ వాకర్స్ బృందం చేస్తున్న కృషిని పోలీస్ కమీషనర్ బాగ్చి కొనియాడారు. వంశీ చింతలపాటి మాట్లాడుతూ మహెూన్నతమైన వ్యవస్థ నిర్మానానికి బలమైన వ్యూహకర్తలైన పోలీసులు తమ వృత్తి ధర్మానికి కట్టుబడి తమ ప్రాణాలర్పించిన అమర వీరులకు నివాళిగా ఈ “ సౌర్యం, స్మృతి బుక్ లెట్స్ ను అంకితం చేస్తున్నామన్నారు. యూత్ సమన్వయకర్త లికిత్ బేత మాట్లాడుతూ ఈ బుక్ లెట్స్ ను ద్రోణ కన్సల్టీ అధినేత సురేష్ బేత రచించారన్నారు. కార్యక్రమంలో యూత్ వాకర్స్ కార్యదర్శి పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గెద్దపేట సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో 22 నుండి కార్తీక మహెూత్సవాలు

పద్మనాభం, అక్టోబరు 21, ప్రభాతవార్త



మండలంలో గెద్దపేట గ్రామంలో వేంచేసియున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ఈ నెల 22న ప్రారంభం కానున్న కార్తీక మహెూత్సవాలకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వచ్చే నెల 20 వరకు ప్రతిరోజు శివుడికి ప్రత్యేక పూజలు జరుగుతాయని అర్చకులు తెలిపారు. వచ్చేనెల ఒకటవ తేదీన తొలిఏకాదశి సందర్భంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ఐదువ తేదీన కార్తీక పౌర్ణమి సందర్భంగా మహాలింగార్చన, జ్వాలాతోరణం, అఖండ దీపారాధన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే ఆలయాన్ని విద్యుత్ కాంతులతో సిద్ధం చేసారు.

## ఘనంగా ప్రారంభమైన డివిజన్ స్థాయి క్రీడా పోటీలు



ఆనందపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం డివిజన్ స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఆర్ జే డి కె.విజయ్ భాస్కర్, ఏపీసీ చంద్రశేఖర్, స్థానిక సీఐ సి.హెచ్. వాసు నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అవకాశలను వినియోగించుకొని లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. మంగళవారం జరిగిన పోటీల్లో బాలికల విభాగంలో కబడ్డీ, చెస్, యోగా, ఖో– ఖో, వాలీబాల్, రన్నింగ్, షటిల్ తదితర క్రీడా పోటీలలో పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహమూర్తి, ప్రసాద్, బుజ్జి తదితరులు ఎంఈఓ గంగరాజు, పీడి అసోసియేషన్ ప్రతినిధులు లలిత్ కుమార్, రవి భీమిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి, ఎస్ఎంసి చైర్మన్ బంటుబిల్లి లక్ష్మి, ఎంపీటీసీ కొట్యాడ రమాదేవి, రెడ్డి బాబు, కొట్యాడ సత్యమూర్తి, చందక సూరిబాబు, భాస్కర్ రావు, ముత్యాల నాయుడు పాల్గొన్నారు.

## భాగస్వామ్య సదస్సుకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి

### ప్రాథమిక సమీక్షలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



వచ్చే నెల 14, 15వ తేదీల్లో విశాఖపట్టణం వేదికగా జరగనున్న భాగస్వామ్య సదస్సుకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. జేసీ కె.మయూర్ అశోక్, సీఐఐ ప్రతినిధులు, నిర్వాహకులు, జిల్లా అధికారులతో కలిసి మంగళవారం సాయంత్రం తన ఛాంబర్లో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన వివిధ అంశాలపై చర్చించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం కావున అందరూ అప్రమత్తంగా ఉండాలని, అప్పగించిన విధులను అత్యంత బాధ్యతగా నిర్వర్తించాలని నిర్దేశించారు. ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా సీఐఐ ప్రతినిధులతో సమన్వయం వహించుకోవాలని అధికారులకు సూచించారు. 13వ తేదీ సాయంత్రం నుంచి అన్ని రకాల కార్యకలాపాలు మొదలవుతాయని, 14, 15వ తేదీల్లో ప్రధాన ఈవెంట్లు జరుగుతాయని పేర్కొంటూ దానికి తగ్గట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రపంచ దేశాల నుంచి అతిథులు, రాజకీయ, అధికార ప్రముఖులు విచ్చేస్తున్న క్రమంలో వారు బస చేసేందుకు అనువైన హెూటల్ రూమ్లను అందుబాటులో ఉంచుకోవాలని, ముందు నుంచే బుకింగ్ చేసుకోవాలని పేర్కొన్నారు. అలాగే హెూం స్టే విధానంలో భాగంగా సంబంధిత నిర్వాహకులను గుర్తించాలని, వాటిల్లో కూడా అతిథులు బస చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా పర్యాటక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్ట్రక్చరల్ ఈవెంట్స్, ప్రధాన వేదికలను పూర్తిస్థాయిలో పరిశీలించి ధృవీకరణ పత్రాలు అందజేయాలని ఆర్ %డ% బి అధికారులకు సూచించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం వహించి భాగస్వామ్య సదస్సును విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ‘నగర పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచండి’

### అంతర్జాతీయ కార్యక్రమాలకు నగరాన్ని సుందరీకరించండి : విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం అక్టోబర్ 21, ప్రభాతవార్త



విశాఖ నగరంలో పారిశుద్ధ్య పనులను మెరుగుపరచాలని, విశాఖ నగర వేదికగా జరుగబోవు అంతర్జాతీయ కార్యక్రమాలకు నగరాన్ని సుందరకరించాలని, పారిశుద్ధ్య కార్మికుల విధులను వారి హాజరును పరిశీలించి నిర్ణీత కాలంలో వారి వేతనాలను చెల్లించాలని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ జోనల్ కమిషనర్లు, ప్రధాన వైద్యాధికారి, సహాయ వైద్యాధికారులతో సమీక్ష సమావేశం ప్రధాన కార్యాలయంలో గల తన చాంబర్లో నిర్వహించారు. ఈ సమావేశంలో మేయర్ మాట్లాడుతూ విశాఖ వేదికగా అంతర్జాతీయ కార్యక్రమాలు నగరంలో త్వరలో జరుగనున్నందున విశాఖ నగరాన్ని మరింత సుందరీకరిస్తూ, పారిశుద్ధ్య పనులను మెరుగుపరచాలని, అలాగే పారిశుద్ధ్య కార్మికుల జీతాలను నిర్ణీత కాలంలో చెల్లించేందుకు జోనల్ కమిషనర్లు, ప్రజారోగ్య అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ముఖ్యంగా బీచ్ రోడ్లో పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుపరచాలని ,అందుకు తగినంత కార్మికులను ఏర్పాటు చేయాలని, ఇటీవల తన పర్యటనలో బీచ్ తీర ప్రాంతంలో పారిశుద్ధ్య కార్మికులు తక్కువ మంది విధులు నిర్వహించడం గమనించానని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఎక్కువగా విధులకు గైర్హాజరైనట్లయితే అటువంటి వారిని గుర్తించి వారిపై చర్యలు చేపట్టాలని , అలాగే సుదీర్ఘకాలం నుండి విధులకు గైర్హాజరవుతున్న పారిశుద్ధ్య కార్మికుల జాబితాను సిద్ధం చేయాలని, మరణించిన, పదవీ విరమణ పొందిన పారిశుద్ధ్య కార్మికుల స్థానాలలో కొత్తవారిని తీసుకునేందుకు కావలసిన చర్యలను, ప్రణాళికలను సిద్ధం చేయాలని ప్రధాన వైద్యాధికారికి , జోనల్ కమిషనర్లకు మేయర్ ఆదేశించారు. అలాగే నగరంలో ఎక్కువ ఏ ఏ చోట్ల పారిశుద్ధ్య పనులు అవసరమో గుర్తించి అక్కడ పారిశుద్ధ్య పనుల మెరుగకు అవసరమగు వర్కర్లను సర్దుబాటు చేయాలని అన్నారు. ఇకపై వార్డుల్లో నిత్యం పర్యటిస్తానని పారిశుద్ధ్య పనితీరులో ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్లకు ,సహాయక వైద్యాధికారులకు మేయరు తెలిపారు. బీచ్ లో సందర్శకులు ,విహారయాత్రికులు ఎక్కువగా సందర్శిస్తున్నందున వారికి కల్పించవలసిన మౌలిక సదుపాయాలలో భాగంగా స్నానపు గదులను, పబ్లిక్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని ,ఇప్పుడు ఉన్న టాయిలెట్లకు అదనంగా ఆర్కే బీచ్ నుండి అప్పుగర్ వరకు అవసరమైన చోట టాయిలైట్లు, స్నానపు గదుల ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. బీచ్ లో కలుస్తున్న ప్రధాన కాలువల పరిశుభ్రతకు అవసరమగు చర్యలు చేపట్టాలని మేయర్ జోనల్ కమిషనర్లను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అందరు జోనల్ కమిషనర్లు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్, అందరు సహాయక వైద్యాధికారులు, శానిటరీ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొన్న మహిళ చికిత్స పొందుతూ మృతి



ఆరిలోవ, అక్టోబర్ 21, ప్రభాతవార్త

పెదగదిలి బీఆర్టిఎస్ రోడ్ లో ఈనెల 18వ తేదీన రోడ్డు దాటుతున్న మధురవాడ కు చెందిన బుద్దేపు రామ (41)ను ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ తీవ్ర గాయాల పాలైన విషయం తెలిసిందే. అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆమె మంగళవారం మృతి చెందినట్లు ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు తెలిపారు. ఈ కేసు ను శాంతిభద్రతల ఎస్సై శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 26 నుండి అస్సాంలో జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు



గాజువాక,అక్టోబర్ 21,ప్రభాతవార్త

గాజువాక పాతకర్నవానిపాలెం కిక్ భాక్సింగ్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు క్యాంపు కార్యాలయంలో సోమవారం జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. టైగర్ పవర్ కిక్ బాక్సింగ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంటా నూకరాజు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కేఎన్ఆర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు అక్టోబర్ నెల 26 వ తేదీ నుండి 30 వరకు అస్సాం రాష్ట్రం నార్త్ లకింపూర్ లో జరుగు తాయని తెలిపారు. ఈ పోటీల్లో దేశ వ్యాప్తంగా ఇరవై రాష్ట్రాల నుండి రెండు వేల మంది కిక్ బాక్సింగ్ క్రీడా కారులు పాల్గొంటారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం నుండి యాభై మంది క్రీడాకారులు ఎంపికైనట్లు తెలిపారు. వారందరికీ అభినందనలు తెలిపారు. వారంతా బుధవారం బయలుదేరి అస్సాం వెళుతున్నట్లు తెలిపారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలు ద్వారా ఆత్మ విశ్వాసంతో పాటు, మానసిక ఉల్లాసం లభిస్తుందని అన్నారు. కిక్ బాక్సింగ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రేమ్ కుమార్, కార్యదర్శి గోవింద్, డాక్టర్ జయశ్రీ,సీనియర్ కోచ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కులో స్వర్గీయ అమృతరావుకు ఘన నివాళి



గాజువాక,అక్టోబర్ 21,ప్రభాతవార

విశాఖ ఉక్కు కర్మాగారం కోసం 21రోజుల పాటు ఆమరణ దీక్ష చేసి విశాఖ ఉక్కు కర్మాగారం కోసం ప్రాణాలను త్యాగం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ,గుంటూరు మాజీ శాసనసభ్యులు స్వర్గీయ తమనంపల్లి అమృతరావు 105వ జయంతి వేడుకను స్టీల్ ప్లాంట్ అమృతరావు పార్కులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నిర్వహణ కమిటీ చైర్మన్ ఎవి రమణారావు వైస్ చైర్మన్ జెర్రిపోతుల మోహన్ కుమార్ నిర్వహణ లో జరిగిన ఈ జయంతి వేడుకలకు గాజువాక మాజీ ఎంఎల్ఏ చింతలపూడి వెంకటరామయ్య, వైఎంసిటీ చైర్మన్ వై వరలక్ష్మి ముఖ్య అతిథి గా విచ్చేసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఉక్కు పోరాటంలో చనిపోయిన 32మంది అమరులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా చింతలపూడి వెంకటరమణ మాట్లాడుతూ,స్టీల్ ప్లాంట్ కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఎన్నో ఉద్యమాలు చేసి కార్మికుల కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అవ్వకుండా ఉండడం కోసం మేమంతా ఎంత దూరమైనా పోరాడుతామని తెలియజేస్తున్నానన్నారు. స్టీల్ ప్లాంట్ కి నిధులు కేటాయించామని చెబుతూనే ప్లాంట్ అవసరాలకు కేటాయించకుండా భారం మోపుతున్నారని, వీఆర్ఎస్ పేరుతో ఉద్యోగులను సాగనంపుతు, మరో పక్క వేలాది మంది కాంట్రాక్టు కార్మికులను తొలగిస్తున్నారని ,ఇది చాలా అన్యాయమన్నారు. మన రాష్ట్రంతో పాటు పక్కరాష్ట్రాలలో వున్న ఇతర ఉక్కు కర్మాగారాల ప్రైవేటీకరణ ఆపి ,వాటి అభివృద్ధికి నిధులు కేటాయించుకున్నారని, కానీ మన రాష్ట్రంలో ఎన్ డి ఎ ప్రభుత్వం అధికారంలో వున్నా సరే ఇప్పటికీ ప్రైవేటీకరణ ఆపేసామనే స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించలేదని, ఓవైపు వివిధ విభాగాల ప్రైవేటీకరణతో పూర్తి స్థాయి ప్రైవేటీకరణకు ద్వారాలు తెరిచారని అన్నారు. ఉద్యమాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు తెలుగు వారిగా ఉద్యమాలతో ఉక్కు పాదం మోపుతామని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జె అయోధ్యరాం,పివి రమణ మూర్తి, శకునాల చంద్రశేఖర్, యు రామస్వామి,విల్లా రాంమోహన్ కుమార్, దేవులపల్లి సంపూర్ణం తదితదులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ గాజువాక యూనిట్ దీపావళి వేడుకలు





గాజువాక అక్టోబర్ 20,ప్రభాతవార్త

ఐక్యతతో జర్నలిస్టులు తమ హక్కులను సాధించుకోవాలని యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ గాజువాక యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గాజువాక యూనిట్ అధ్యక్షుడు పితాని సూర్యప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. యూనియన్ సభ్యుడికి ఎంతగా మేలు చేయాలన్నదే తమ తపన అని అన్నారు. గాజువాకలో ఫెడరేషన్ ఇకపై జర్నలిస్టుల సంక్షేమంపై మరింతగా దృష్టి సారిస్తుందని వివరించారు. ప్రభుత్వపరంగా జర్నలిస్టులకు దక్కాల్సిన హక్కుల కోసం రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. అనంతరం జర్నలిస్ట్ లకు కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు డి.నారాయణరావు,సంఘం గౌరవ సలహాదారు సీనియర్ జర్నలిస్ట్ ఎం. కామేశ్వరరావు కార్యదర్శి ఎన్.నాయుడు బాబు ఆదివాసి జర్నలిస్టుల సంఘం రాష్ట్ర నాయకుడు ఓ ప్రసాదరావు,సంఘం గౌరవ సలహాదారు వార్త రాజు, ఉపాధ్యక్షులు ఎం.వి.గిరి, టి.రమణా రావు, ట్రెజరర్ గొడబ రాంబాబు, లీడర్ సన్యాసిరావు, కే.ఏ.దొర, సహాయ కార్యదర్శి జి. రాజు, సంఘం నాయకులు జి.ఆనంద్, నూకరాజు, బత్తిన రాజు, రాము, కనకరాజు, ఐ. కృష్ణమూర్తి, ఎన్ఎస్ఆర్ గుప్తా,పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రాయుడు గారి తాలూకా సినిమా షూటింగ్ పూర్తి షెడ్యూల్

విశాఖపట్నం, అక్టోబర్ 21 ప్రభాతవార్త



ఉలిశెట్టి మూవీ బ్యానర్ లో రాయుడు గారి తాలూకా మూవీ షూటింగ్ శరవేగంగా పూర్తి అయ్యింది. ఈ సినిమాలో హీరో శ్రీనివాస్ ఉలిశెట్టి (ఎంత పని చేసావ్ చంటి సినిమా హీరో) హీరోయిన్‌గా సత్య ఈష చేశారు. హీరో, కథా రచయిత శ్రీనివాస్ ఉలిశెట్టి మాట్లాడుతూ ఈ కథ ప్రేక్షకుల నుంచి మంచి ప్రసంశలు అందుకుంటుందని, కథలో కొత్త మలుపులతో ప్రేక్షకులను అంచనాలకు అందని విధంగా ఉంటుందని చెప్పారు. డైరెక్టర్ మాట్లాడుతూ 32 రోజులలో షూటింగ్ పూర్తి అయ్యిందని చెప్పారు. ప్రొడ్యూసర్స్ ఉలిశెట్టి నిత్యాశ్రీ, పునర్విక వేదశ్రీ, కొర్రపాటి నవీన్, పి.జె.దేవి, కరణం పెరి నాయుడు వ్యవహరించారు. ఈ మూవీకి కథా స్క్రీన్ ప్లే శ్రీనివాస్ ఉలిశెట్టి, డైరెక్టర్ కొర్రపాటి నవీన్, కో. డైరెక్టర్ పి.యస్.యన్.రాజు, డి.ఓ.పి.గౌతం వైలాడ, మ్యూజిక్ నగేష్ గౌరీష్ ,డైలాగ్స్ గురుబిల్లి జగదీష్, ఎడిటింగ్, డి ఐయం.జె.సూర్య, లిరిక్స్ తుంబలి శివాజీ, గురుబిల్లి జగదీష్, ఏడి.టోనీ, కార్తీక్, సింగర్స్ జయ శ్రీ పళ్ళెం, సాయి సందీప్ పక్కి, వినాయక్, నగేశ్ గౌరీష్, మేకప్ సంజు బేబీ, కొరియోగ్రాఫర్ పాలవలస సురేందర్ (సంజు మాస్టర్) కాస్టింగ్ కంచి ఎలమంచిలి, ఆర్ట్ ఈశ్వర్, పబ్లిసిటీ కె.దత్తాత్రేయలు వ్యవహరించారు. ఈ చిత్రంలో నటీనటులు కరణం శ్రీ హరి, ఉలిశెట్టి నాగరాజు, రాజు, అమ్మరాజు, రవి శెట్టి, పొట్టి పైడి రాజు, ఫణిస్వామి, నాని, సృజన, స్రవంతి, రమాకాంత్, రత్నకాంత్, సలీం ఖాన్, నాగమణి, నిమేష్, అఖిల్, సన్ముఖ్, తదితరులు ఉన్నారు.

## ఆనంద దీపావళి జరుపుకుంటున్న వివేకానంద సంస్థ ఆశ్రమ వాసులు

విశాఖపట్నం, అక్టోబర్ 21 ప్రభాతవార్త



శ్రీ స్వామి వివేకానంద సంస్థ ఆశ్రమ వాసులు దీపావళి పండుగను ఆనందంగా, ఆనంద దీపావళిని జరుపుకున్నారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ప్రతి సంవత్సరం వివేకానంద సంస్థ అధ్యక్షులు అప్పారావు, ఆశ్రమ వాసులతో కలిసి దీపావళి పండుగను వారి మధ్య ఆనందంగా, సంతోషంగా జరుపుతారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ, ఆశ్రమ వాసులందరూ ఐకమత్యంగా, ఒకే కుటుంబం లాగా అందరూ కలిసి దీపావళిని జరుపుకుంటున్నారని, వారికి సంస్థ ఎప్పుడూ అండగా, రక్షగా ఉంటుందని తెలియజేశారు. ఈ దీపావళి సంబరాలలో వివేకానంద సీనియర్ సభ్యులు చోడి పిల్లి. అప్పారావు పాల్గొన్నారు.

Main tab page 12_Main tab page 12.qxd 10/22/2025 12:05 AM Page 1






## స్పోర్ట్స్ స్కూలు విద్యార్థి గొంతు కోసి పరారైన అగంతకుడు

**- తప్పిన ప్రాణాపాయం - ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి సుశాంత్**

**అరకులోయ, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

అరకులోయ స్పోర్ట్స్ స్కూల్ లో 9 వ తరగతి చదువుతున్న మైనర్ విద్యార్థి పై ఓ అగంతకుడు దాడి చేసి, గొంతు కోసి పరారయ్యాడు. ఈ సంఘటన లో మైనర్ విద్యార్థి ప్రాణాపాయం నుండి బయటపడి, ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు. దీనికి సంబంధించి స్పోర్ట్స్ స్కూలు ప్రిన్సిపల్ మూర్తి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్పోర్ట్స్ స్కూల్ లో చదువుతున్న నలుగురు విద్యార్థులు స్కూల్ నుండి బయటకు వచ్చేందుకు నిర్వాహకుల అనుమతి తీసుకుని సోమవారం సాయంత్రం బయటకు వెళ్ళాడు. పనులు ముగించుకొని, తిరిగి స్పోర్ట్స్ స్కూలుకు వస్తున్న సమయంలో మార్గమధ్యంలో ఓ అగంతకుడు విద్యార్థులను ఆపి, డబ్బులు అడిగాడు. దీనికి విద్యార్థులు నిరాకరించడంతో ఆగంతకుడు వారితో గొడవకు దిగి తన వద్ద ఉన్న బ్లేడ్ ను తీసి ఒక మైనర్ విద్యార్థి గొంతు కోసి అక్కడ నుండి పరారయ్యాడు. దీంతో గాయపడిన విద్యార్థి నిని స్నేహితులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా, విద్యార్థి ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు. ఈ సంఘటనపై పోలీసులు కు సమాచారం అందించారు. మైనర్ విద్యార్థి పై అగంతకుడు గొంతు కోసి పరారైన సంఘటన స్థానికంగా చర్చానీయాంసం అయ్యింది.

## జడ్పిటిసి వారా నూకరాజు భౌతికకాయానికి వైసీపీ నేతలు ఘన నివాళులు

**గూడెం కొత్త వీధి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండల వైసీపీ నేతలు రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం వైసిపి కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్ ,మండల వైసీపీ నాయకులు ,వార్డు సభ్యులు అరికట్ల ఆంజనేయులు(అంజి) కొయ్యూరు జడ్పిటిసి వారా నూకరాజు భౌతికకాయానికి ఘన నివాళి అర్పించారు. పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ,రేగం మచ్చలింగంతో కలిసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడ్పిటిసి వారా నూకరాజు హత్య హేయమైన చర్యగా అభివర్ణించారు. మరియు దోషులు ఎంతటి వారైనా పట్టుకొని శిక్షించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## హైడ్రో ప్రాజెక్ట్ భూతాన్ని తరిమికొడతాం

**- కార్పొరేట్ నరకాసుర హైడ్రో భూతాన్ని దహనం చేసిన ఆదివాసులు**

**- ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్**

**అరకులోయ, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం బడా కార్పొరేట్ నవయుగ, అధాని, శిరిడి సాయి ఎలక్ట్రికల్, మెగా కంపెనీలతో చేసుకున్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలు కు జారీ చేసిన జీవో నెంబర్ 51, 13 ,2 తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆదివాసీలు కార్పొరేట్ నరకాసుర హైడ్రో పవర్ ప్రాజెక్ట్ భూతం దిష్టిబొమ్మను మండలం లోని తాంగులుగూడ, ఒల్డీపనస గ్రామల్లో ఆదివాసీ గిరిజన సంఘం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జిల్లాలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం బడా కార్పొరేట్ నవయుగ ,అదానీ ,శిరిడి సాయి ఎలక్ట్రికల్ ,మెగా కంపెనీలతో ఒప్పందం చేసుకుందని , ఏకపక్షంగా ఆదివాసుల ఆమోదం లేకుండా జీవో నెంబర్ 51 ,13 ,2 జారీ చేసిందని, ఆదివాసులకు జల సమాధి చేసే హైడ్రోపోవర్ ప్రాజెక్టు నిర్మాణం రద్దు చేయాలని దీపావళి పండుగను పురస్కరించుకొని కార్పొరేట్ నరకాసుర హైడ్రోపోవర్ ప్రాజెక్టు భూతాన్ని దహనం చేయడం జరిగిందని చెప్పారు. ఆదివాసులు ముక్తకంఠంతో హైడ్రో పవర్ ప్రాజెక్టు ఒప్పందాలు,జారీ చేసిన జీఓలు రద్దు చేయాలని గత రెండు నెలల నుండి ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్ కంపెనీలకు అటవీ పర్యావరణ అనుమతులు ఆగమేఘాల మీద ఏక పక్షంగా ఇచ్చారని, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఆదివాసులకు మాయమాటలు చెప్పి మోసగించారన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సమగ్ర ప్రణాళిక కమిటీ పేరుతో ఆదివాసుల భూములు, అడవులు ను సర్వేలు చేస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలు జారీ చేసిన జీఓలు రద్దు చేయాలని ఈనెల 24న చలో కలెక్టరేట్ పాడేరు కార్యక్రమం కు ఆదివాసి ప్రజానీకం వేలాదిక తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు కిల్లో జగన్నాధం, కొర్రా మగ్గన్న, తాంగుల హరి, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ ఇరగాయ పంచాయితీ కన్వీనర్ బురిడీ నర్సింగరావు, రవికుమార్, రాజు మహిళలు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా, ఒకరి మృతి, ముగ్గురికి గాయాలు..!

**కొయ్యూరు అక్టోబర్ 21 ప్రభాతవార్త**



కట్టెలుకని అడవికి వెళ్లి, తిరుగు ప్రయాణంలో ఆటో బోల్తా పడి, ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొక ముగ్గురు తీవ్ర గాయాల పాలైన సంఘటన ఇది. మండలానికి దరిలోని కృష్ణదేవి పేటకు చెందిన రీముల శ్రీను(25), మారే అప్పారావు (50), వెలుసూరి బుజ్జయ్య (60), ములకాడ కొండబాబు (55) ఈ నలుగురు మంగళవారం ఉదయం ఆటోపై మండలంలోని వెలగల పాలెం దగ్గరలోని అటవీ ప్రాంతానికి కట్టెల కని వెళ్ళి, తిరిగి వస్తుండగా, బ్రేకులు ఫెయిలై ఆటో బోల్తా పడడంతో, వీరిలో రీముల శ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు, తీవ్రంగా గాయపడిన మారే అప్పారావును నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ కి తరలించగా, స్వల్ప గాయాలైన వెలుసూరి బుజ్జయ్య, ములకాడ కొండబాబు కృష్ణదేవిపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా ఈ విషయమై కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు.

## 10 గ్రామాలకు వెళ్లే బి. టి. రహదారి మధ్యలో కల్వర్టు కృంగిపోతుంది. పట్టించుకోరూ..

**రాజవొమ్మంగి, అక్టోబరు 21, ప్రభాతవార్త**



10 గిరిజన గ్రామాలను కలుపుతూ వెళ్లే బిటి రహదారి మధ్యలో కల్వర్టు కూలిపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గిరిజనులు అంటున్నారు. జడ్డంగి నుండి డి. భీమవరం వెళ్లే దారిలో జడ్డంగి దుర్గమ్మ ఆలయం వద్ద మడేరు ఎడమ పంట కాల్వపై ఉన్న కల్వర్టు పెద్ద గోతులుగా ఏర్పడి కల్వర్టు అంచెలంచెలుగా పడిపోతుంది. పూర్తిగా పడిపోతే రెండు మండలాలు మధ్య 10 గిరిజన గ్రామాల వారు నిత్యం రాకపోకలు సాగించే ఈ రహదారిపై ప్రయాణాలు ఆగి పోతాయి. జడ్డంగి, రేవటిపాలెం, చిన్నయ్యపాలెం, జమ్మిచావిడి, కొత్త వెలగలపాలెం, పాతవెలగలపాలెం, దోనెలపాలెం గొబ్బిలమడుగు, బోనంగి పాలెం, దొరమామిడి, డి. భీమవరం మీదుగా అడ్డతీగల వెళ్లే ఈబిటి రహదారిని 2016 సం. ఉపాధిహామీ నిధులతో ఏలేశ్వరం ఆర్ అండ్ బి అధికారులు పర్యవేక్షణ లో రోడ్డును వేశారు. అప్పటి నుండి ఈరోడ్డుకు కనీస మరమ్మత్తులను కూడా చేయలేదు. ఈ రహదారి ఏ శాఖ పరిధిలో ఉందో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడింది. కల్వర్టు కూలిపోతే వేరొక ఈహదారి కూడా లేదు.

# సమాజ భద్రత, రక్షణ కోసం ప్రాణాలర్పించేది పోలీసులే

**- అమరవీరుల సంస్మరణ సభలో కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దర్**

**- బాధిత కుటుంబాలకు చెక్కుల అందజేత పోలీస్ అమరులకు ఘన నివాళులు**





**పాడేరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

సమాజ భద్రత, రక్షణ కోసం ప్రాణాలర్పించేది పోలీసులే..ఎన్ని అవాంతరాలు ఎదురైన, పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా ప్రతీ ఏడాది అసాంఘిక శక్తులతో పోరాడుతూ అనేక మంది అసువులు బాస్తున్నారని పోలీసు అమరవీరుల సంస్మరణ దినంను/; ప్రతి సంవత్సరం అక్టోబరు 21న జరుపుకుంటున్నా మని అల్లూరు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు సిహెచ్ పాటశాల మైదానంలో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం 2025 జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా కల్లెక్టర్ ఎ.ఎస్. దినేష్ కమార్ పాల్గొనగా అతిథులుగా అల్లూరి జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ పీఓ. తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ శ్రీ సాహిత్ హాజరయ్యారు. అతిథులకు పోలీసు సిబ్బంది గౌరవ వందనము సమర్పించినారు. పోలీసు సిబ్బంది కవాతు కు కమెండర్ గాఏఆర్ఆర్ఐ,కే.అరవింద్ కిషోర్ నిర్వహించి అమర వీరులు కు సంస్మరణ దినం సందర్భంగా పేరేడు ను నిర్వహించినారు. ముఖ్య అతిథి, అతిథి, పోలీసు అధికారులు అమర వీరులు స్తూపాము వద్ద స్వేచ్ఛా స్వర్గాన్ని సమాజానికి అందించేది పోలీసులే. అంతటి నిస్వార్థమైన, అంకితభావంతో కూడిన సేవలందిస్తూ ప్రాణాలర్పించిన త్యాగధనులందరికీ నివాళులర్పించినారు. పోలీసులు తమ విధులలో భాగంగా ప్రజా సేవలో ధైర్య సహసాలతో అసాంఘిక శక్తులతో పోరాడుతూ అసువులు బాసిన పోలీస్ వీరులకు శ్రద్ధాంజలి ఘటించినారు. ముఖ్య అతిథి పాల్గొన్న జిల్లా కల్లెక్టర్ ఎ.ఎస్. దినేష్ కమార్, మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలు ఎదురైన, పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా ప్రతీ ఏడాది అసాంఘిక శక్తులతో పోరాడుతూ అనేక మంది అసువులు బాస్తున్నారన్ని... పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ప్రతి సంవత్సరం అక్టోబరు 21న జరుపుకుంటామని పునరుద్ఘాటించారు.. భారత్‌చైనా సరిహద్దుల్లోని గతములో ఆర్మీ వారి యొక్క గస్తీ లేని సమయంలో డీఎస్పీ కరణ్ సింగ్ ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్ దళాలు ఆక్సయ్ చిన్ (హాట్ స్ప్రింగ్స్) గస్తీ నిర్వహిస్తున్న సమయంలో శత్రువులు చేతులలో అమరులైన సిఆర్పిఎఫ్ దళాలకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీ నుండి వారం రోజులు పాటు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు, ఒక ఆర్మీ జవాన్ పై దాడిలో జరిగితే దేశ వ్యాప్తంగా అనేక రకాలైనటువంటి సానుభూతి లభిస్తుందని పోలీసు అధికారులు చేసిన త్యాగాలను గురించి ఎక్కువగా ప్రచారంలో లేకపోవడం వలన పోలీసు చేసేటటువంటి త్యాగాలను గురించి బాహ్య ప్రపంచానికి తెలియ చేయాలంటే ఇటువంటి కార్యక్రమాల ద్వారా తెలియ చేస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ ఈ రోజు మనమందరం ఇక్కడ సమావేశం కావడానికి కారణం, 1959వ సంవత్సరం, అక్టోబర్ నెల, 21వ తేదిన హిమాలయాల్లోని లడక్ దరి ఆక్సాయి చిన్ వద్ద 15 వేల నుండి 16 వేల అడుగుల ఎత్తులో సాధారణ విధులు నిర్వహిస్తున్న 10 మంది సి.ఆర్.ఫి.ఎఫ్ జవానులను భారత భూభాగం లోనికి నిబంధనలకు విరుద్ధముగా అక్రమముగా ప్రవేశించిన చైనా దళాలు వారిని బలిగొన్నాయని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. అమర వీరుల కుటుంబాలతో ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వపరంగా వారికి రావలసిన రాయితీలు యొక్క విషయాలను గురించి మరియు వారి యొక్క బాగోగులను గురించి ప్రతి ఒక్కరిని పేరుపేరునా విచారించి అమరవీరుల కుటుంబాలలో కారుణ్య నియమకలు ఎంతమందికి వచ్చాయి అన్న విషయాలపై అడిగి తెలుసుకుని ఏదైనా సమస్య ఉంటే వెంటనే కలిసి తెలియజేసిన యెడల సత్వరమే చర్యలు తీసుకుంటామని అమరవీరుల కుటుంబాలు వారికి ఎస్పీ భరోసాను కల్పించినారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ, డిఎస్పీ, ఏ అర్ ఎస్టి పీఎస్టి,పాడేరు సి ఐ దీనబంధు, ఎస్బిఐ సి ఐఅప్పలనాయుడు, పాడేరు, చింతపల్లి, ఇన్స్పెక్టర్ ఎస్.బి. పాడేరు, ఆర్.ఐ లు ,ఎస్ఐలు ఆర్ఎస్ఐ లు, ఏఆర్.ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు లేక ... డోలీ మోతలే దిక్కు...

**- ప్రాణాలు పోతున్న పట్టించుకొని అధికారులు..**

**- నేలపాడులో కాఫీ తోట పనికి వెళ్లి గిరిజన యువతి అశ్వస్తత.**

**- డోలి మోతలో ప్రాణాలు విడిచిన యువతి**

**గూడెం కొత్తవీధి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**







మండలంలోని రింతాడ పంచాయతీ సచివాలయం 2కి చెందిన నేలపాడు గ్రామంలో నివాసముంటున్న పాంగి చిన్నబ్బాయి సావిత్రిల కుమార్తె పాంగి సుమిత్ర 22 సంవత్సరాల యువతి మంగళవారం కాఫీ తోట పనికి వెళ్ళి ప్రమాదవశాత్తు వెళ్ళే మార్గం లో జారి పడి తీవ్ర అస్వస్థకు గురైన యువతిని గ్రామస్థులు హుటా హుటిన ఆసుపత్రి కి తరలించేందుకు రోడ్డు మార్గం లేక డోలి మోత కట్టితీసుకొని వెళుతుండగా మార్గ మధ్యలో సుమిత్ర మరణించింది.ఎన్నో ఏళ్లుగా రోడ్డు కోసం పలుమార్లు దరఖాస్తులు చేసిన పట్టించుకునే నాధుడు లేక, రోడ్డు లేక మా మారుమూల గ్రామాలలోని ప్రాణాలు పోతున్న చలించని అధికారులు పై తీవ్ర ఆవేదన చెందారు.రోడ్డు మార్గం ఉండుంటే మా పాప ప్రాణం దక్కేదని సుమిత్ర తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గ్రామనికి రోడ్డు సదుపాయం ఉంటే మా సుమిత్రను ప్రాణాలతో కాపాడుకొనేవాలమని కుటుంబ సభ్యులు,గ్రామస్థులు ఆవేదనతో కన్నీరు మున్నిరయ్యారు కనీసం ఇప్పుడైనా మా గ్రామానికి సరైనా రోడ్డు సదుపాయం కల్పించి మా గ్రామంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని ఆవేదన వ్యక్తం చేశారు.కనీస వైద్య సదుపాయానికి నోచుకోలేని పరిస్థితి మా నేలపాడు గ్రామనీకే చెందుతుందని ఎన్ని ప్రభుత్వాలు మారిన మా పరిస్థితి మారదని భవిష్యత్తులో మా పిల్లల జీవితాలు ప్రశ్నార్థకంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

## పోలీస్ అమరవీరులకు కలెక్టర్,ఎస్పీ,పీఓ పలువురు ఘన నివాళి

**పాడేరు,అక్టోబర్21, ప్రభాతవార్త**



పోలీస్ అమరవీరుల దినం సందర్భంగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు తలారిసింగి పాటశాల మైదానంలో జిల్లా పోలీసు యంత్రాంగం నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,ఎస్పీ అమిత్ బర్దర్,ఐటిడిఎ పీ ఓ తిరుమణి శ్రీ పూజ,సహాయ కలెక్టర్ సాహిత్,జిల్లా లో ఉన్న పోలీస్ అధికారులు పాల్గొని పోలీస్ అమరవీరుల వద్ద పుష్ప గుచ్ఛాన్ని ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు.నివాళులు అర్పిస్తూన్న వారిలో కలెక్టర్,ఎస్పీ,పీఓ,సహాయ కలెక్టర్,జిల్లాలో ఉన్న పలువురు డిఎస్పీలు,సి ఐ లు,ఎస్ ఐ లు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకొని చీర,దుప్పట్ల పంపిణీ కార్యక్రమం

**పాడేరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



పాడేరు గిరి కైలాస క్షేత్రంలో భగవత్ సేవకులకు పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకొని, చీర, దుప్పట్ల పంపిణీ కార్యక్రమం. శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆధ్యాత్మిక సేవకులకు, శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి ఆధ్యాత్మిక సేవకులకు పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకొని శ్రీ కాశి అన్నపూర్ణేశ్వరి వస్త్ర ప్రసాద కార్యక్రమం కింద చీరలు దుప్పట్లను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, శివరాత్రి శ్రీనివాస్ కుమార్, ఆలయ ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు సంయుక్త ప్రధాన కార్యదర్శి సిద్ధానాతి కొండలరావు, దాసరి నాగు, రవిశంకర్,మహేష్, గీతా రాయి ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులు పాల్గొన్నారు.

## వంజంగి, మాడగడ ఎకోటూరిజంపై కలెక్టర్‌తో నేడు చర్చ

**- జిల్లా అటవీ శాఖాధికారి పి వి సందీప్ రెడ్డి**

**పాడేరు,అక్టోబర్21, ప్రభాతవార్త**



వంజంగి, మాడగడ ఎకోటూరిజంపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో భేటీ, ప్రజల అభ్యంతరాలు మరియు అపోహలు పైన జిల్లా కలెక్టర్ వారి నేతృత్వంలో సమన్వయ సమావేశం జరుగుతుందని జిల్లా అటవీ శాఖాధికారి పి వి సందీప్ రెడ్డి అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని వంజంగి, మాడగడ గ్రామాల్లో ప్రతిపాదిత ఎకోటూరిజం ప్రాజెక్టులపై ప్రజల నుంచి అసహనం వ్యక్తమవుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లలో నేడుబుధవారం రెండు కీలక సమావేశాలు నిర్వహించనున్నట్లు ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధ్యక్షతన, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీపూజ, ఆర్డీఓ మరియు సంబంధిత జిల్లా మరియు మండల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అరకులోయలో ఘనంగా దీపావళి సంబరాలు

**అరకు రూరల్, అక్టోబర్; 21 ప్రభాతవార్త**

అరకులోయ మండలంలో సోమవారం రాత్రి దీపావళి పండగ అంగరంగ వైభవంగా జరిగింది. దీనిలో భాగంగా ఇల్లు దుకాణాలను దీపాలతో అలంకరించారు భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవి పూజ నిర్వహించారు. అనంతరం చిన్న పెద్ద అని తేడా లేకుండా కుటుంబ సభ్యులందరూ ఆనందంగా బాణాసంచ కాల్చుతూ దీపావళి సంబరాలను వైభవంగా జరుపుకున్నారు. అరకు లోయ ప్రధాన రహదారితోపాటు పురవీధుల్లో కూడా దీపావళి వేడుక ఘనంగా జరిగింది. తమ జీవితాలలో వెలుగులు నింపాలని చెడును దూరం చేయాలని ఈ సందర్భంగా అరకు ప్రజలు కోరుకున్నారు.



## పోలీసు అమరవీరుల వారోత్సవ ర్యాలీ

**రాజవొమ్మంగి, అక్టోబరు 21, ప్రభాత వార్త**

రాజవొమ్మంగి మండల కేంద్రంలో మంగళవారం పోలీసు అమరవీరుల ర్యాలీని సి. ఐ గౌరీశంకర్ ఆధ్వర్యంలో పోలీసులు నిర్వహించారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులు నివాళులను అర్పించారు. అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలతో ప్రధాన రహదారిపై ర్యాలీ సాగింది. అల్లూరి జంక్షన్ వద్ద మానవహారాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సి. ఐ. గౌరీశంకర్, రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్, జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బైక్‌కు గేదె అడ్డు రావడంతో ప్రమాదం.. కోమాలో వైద్యసేవలు

**రాజవొమ్మంగి, అక్టోబరు 21, ప్రభాతవార్త**



జడ్డంగి ఎస్. ఆర్. సి ప్రాంతంలో సోమవారం రాత్రి బైక్‌కు గేదె అడ్డు రావడంతో జరిగిన ప్రమాదం తలకు తీవ్ర గాయమైన సంజీవనగరం గ్రామానికి చెందిన మడకం సత్యనారాయణ(37) సం. అడ్డతీగల, రాజమండ్రి ఆసుపత్రిలో వైద్యసేవలు పొందినా పరిస్థితి విషమంగా ఉండటం కాకినాడ ఆసుపత్రి రిఫర్ చేశారు. కాకినాడలో కోమాలో వైద్యసేవలను పొందుతున్నాడు. జడ్డంగి పి. హెచ్. సి లో స్టాఫ్ నర్స్ సత్యవేణి ప్రాథమిక చికిత్స చేసి అడ్డతీగల రిఫర్ చేయగా ఐటిడిఏ అంబులెన్సు లో. తరలించారు. జడ్డంగిలో ప్రమాద స్థలాన్ని జడ్డంగి పోలీస్ స్టేషన్ హెచ్. సి శాస్త్రి పరిశీలించారు.

## రంపచోడవరం మత్స్యశాఖాధికారిగా అనిల్ కుమార్

**రాజవొమ్మంగి, అక్టోబరు 21, ప్రభాతవార్త**



రంపచోడవరం మత్స్యశాఖ అధికారిగా ఏ. అనిల్ కుమార్ విధుల్లోకి మంగళవారం చేరారు. అమలాపురం నుండి తాను డెప్యూటేషన్ పై వచ్చినట్లు అనిల్ కుమార్ తెలిపారు. నూతన అధికారిని మత్స్యశాఖ సచివాలయ సహాయకులు కలిసారు. చేయవల్సిన విధులు పట్ల అనిల్ కుమార్ దిశానిర్దేశం చేశారు. చింతూరు, రాజవొమ్మంగి మండల కేంద్రంలో మత్స్య శాఖ అధికారులు కొరత ఉంది. అడ్డతీగల మత్స్య శాఖ ఇన్ స్పెక్టర్ పోస్టు కూడా భర్తీ కావాల్సి ఉంది. ఈకార్యక్రమంలో సచివాలయం మత్స్య శాఖ సహాయకులు శివసాయి, సత్యనారాయణ, రామకృష్ణ, సత్యవతి, కుమారి పాల్గొన్నారు

## తొలగించిన హెల్త్ అసిస్టెంట్లను విధులలోనికి తీసుకోవాలి

**- 22 ఏళ్ల శ్రమను గుర్తించండి.. ఎ.పి. హెల్త్ అసిస్టెంట్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ బి. ఎలీషా రావు విజ్ఞప్తి**

**పాడేరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

గత డిసెంబర్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో 22 సంవత్సరాలనుండి పనిచేస్తున్న తొలగించిన 920 మంది మల్టీ పర్పస్ మేల్ హెల్త్ అసిస్టెంట్లను తిరిగి విధులలోనికి తీసుకోవాలని ఎ. పి. హెల్త్ అసిస్టెంట్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ బి. ఎలీషా రావు కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 28వ తేదిన సుప్రీం కోర్ట్ వాయిదాలో తమకు అనుకూలంగా అఫిడవిట్ వేసే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరబ్ గౌర్ లకు కోరామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2003 సంవత్సరంలో అర్హత పరీక్ష, రూల్ ఆఫ్ రిజర్వేషన్,డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా తమంతా ఉద్యోగాలలో చేరామని అయన చెప్పారు. అయితే 10వ తరగతి, హెల్త్ డిప్లొమా అర్హతతో ఉద్యోగ ప్రకటన ఇచ్చి, నియామక సమయంలో ఇంటర్మీడియట్ అర్హత తో తమను ఉద్యోగంలో చేర్చుకున్నారని ఎలీషా తెలిపారు. తరువాత పదవ తరగతి అర్హులకు అనుకూలంగా కోర్ట్ తీర్పు రావడంతో 2012 లో తొలగించారని, కానీ అప్పటి ప్రభుత్వం తమ సర్వీస్ ను దృష్టిలో పెట్టుకొని మానవతాదృకృధంతో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ కమిటీ సిఫార్సు మేరకు జి. ఒ.ఆర్. టి. నెం.1207, తేది 9.10.13 ద్వారా విధులలోనికి తీసుకుందని అయన తెలిపారు. అనంతరం కొంతమంది నిరుద్యోగ అర్హులు తమకంటే తక్కువ మార్కులు వున్నవారు ఉద్యోగం చేస్తున్నారని హై కోర్ట్ కు వెళ్లడంతో, తెలంగాణ హైకోర్ట్, రెండు రాష్ట్రాలలో 3 నెలలో అర్హులను గుర్తించి , మిగిలిన వారిని తొలగించాలని తుది తీర్పు ఇవ్వడం జరిగిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో 280 మంది ఉద్యోగులను ప్రభుత్వం కొనసాగిస్తుందని, కానీ మన రాష్ట్రంలో కేవలం 5 రోజులలో ఎటువంటి నోటీసులు లేకుండా వాట్సాప్ మెసేజెస్ ద్వారా తొలగించారని తెలిపారు. తాము సుప్రీం కోర్టును ఆశ్రయించగా జులై 29న జరిగిన వాదనలలో 22 సంవత్సరాల నుండి పనిచేస్తున్న ఉద్యోగులను ఎలా తొలగించారని, ప్రస్తుత ఖాళీలు, వీరిలో ఎంతమందిని తీసుకోవచ్చు వివరాలతో 6 వారాలలో అఫిడవిట్ సమర్పించాలని ప్రభుత్వానికి సూచించినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో 127 మంది ఉద్యోగాలు కోల్పోయారని, ఉద్యోగాలు కోల్పోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 10 నెలల కాలంలో 6గురు మరణించారని, తమంతా 50 ఏళ్ల పైబడి ఉండడంతో ఏ ఉద్యోగానికి అర్హులు కామని, తమ కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని, సుప్రీం కోర్టులో తమకు అనుకూలంగా అఫిడవిట్ వేసి, తిరిగి విధులలోనికి తీసుకొని ఆదుకోవాలని బి. ఎలీషా రావు కోరారు.



Main tab page 7_2_Main tab page 7_2.qxd 10/22/2025 12:04 AM Page 1






# భూలోకమాంబ సుబ్రహ్మణ్యేశ్వర స్వాముల దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ్ కుమార్

**ఎలమంచిలి, అక్టోబర్ 21, ప్రభాత వార్త**

పట్టణంలోని తులసి నగర్లో వేంచేసి ఉన్న భూలోకమాంబ పాత వీధిలో వేంచేసి ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వాముల ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలోనే ఎంతో ప్రాముఖ్యత గల భూలోకమాంబ సుబ్రహ్మణ్యేశ్వర స్వాముల పంచ రాత్రి మహోత్సవములు ఎంతో వైభవంగా జరుగుతాయని అన్నారు. నియోజవర్గ అభివృద్ధికి అమ్మవారు తోడు దీవెనలు ఇచ్చే ఎంతో అభివృద్ధి చెందే విధంగా దీవించాలని కోరుకున్నానని అన్నారు. అనంతరం స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి మాట్లాడుతూ ఆలయ ధర్మకర్త బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విశాఖ డైరీ చైర్మన్ ఉత్సవ కమిటీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఈ పంచ రాత్రి మహోత్సవంలో అత్యంత ఘనంగా నిర్వహించబడతాయని తెలిపారు. దీపావళి రోజు నుండి నాగుల చవితి రోజు వరకు విద్యుత్ దీపాలంకరణ ప్రతిరోజు సంస్కృత కార్యక్రమాలు ఆఖరి రోజు లక్షలాది ప్రజలు పాల్గొనే ఈ పంచ రాత్రి మహోత్సవాలకు ఎటువంటి ఆటంకములో కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడారి శ్రీధర్, ఉత్సవ కమిటీ సభ్యులు మల్ల కొండబాబు, కర్రీ జానకి రామ్, రాజు, రవి, కూటమి నాయకులు జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, పిఏసిఎస్ చైర్మన్ గోపీనాథ్, సభ్యులు పాల్గొన్నారు.



## వైకాపాకి జెడ్‌పిటిసి కాకర దేవి రాజీనామా.! టిడిపిలో చేరిక.?!


**నక్కపల్లి, ప్రభాతవార్త**



మనస్థాపానికి గురై ఎస్ రాయవరం మండల జడ్పిటిసి కాకర దేవి వైకాపా కి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం సాయంత్రం ప్రకటించారు. ఎస్. రాయవరం అడ్డు రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎంపీపీ బొల్లి శెట్టి గోవిందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి టిడిపిలో చేరిన తర్వాత తన వర్గానికి చెందిన వ్యక్తిని అనే భావనతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కార్యక్రమాలకు పిలవకుండా వ్యవహరించడమే కాకుండా బాధ్యతగల జడ్పిటిసి గా ఉన్నప్పటికీ ఏమాత్రం కూడా నియోజకవర్గ ఇన్చార్జి గాని, పార్టీ నాయకత్వం గానీ పట్టించుకోకుండా వ్యవహరించడం వలన మనస్థాపానికి గురై పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇదే కాకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పదవి కూడా రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. తన రాజీనామా పత్రాన్ని జిల్లా అధ్యక్షులు ,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కు పంపిస్తున్నారని తెలిపారు. టిడిపిలో చేరుతారా అని అడిగిన ప్రశ్నకు ఇంకా నిర్ణయించుకోలేదని చెప్పారు. ఏది ఏమైనప్పటికీ బొలిశెట్టి బాటలో కాకర దేవి అడుగులేస్తారని తెలిసింది.! బుధవారం అడ్డు రోడ్డు కేంద్రంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పార్టీలోకి ఆహ్వానిస్తారని తెలుస్తుంది. ఇప్పటికే ఎస్. రాయవరం మండలం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బొలిశెట్టి గోవిందు తో పెద్ద దెబ్బ తగిలిన విషయం జీర్ణించుకోలేని పరిస్థితుల్లో జడ్పిటిసి కాకర దేవి పార్టీకి రాజీనామా చేయడం పెద్ద ఎత్తున షాక్ తగిలినట్లు కనిపిస్తుంది.

## స్వామి వారి దర్శించుకున్న పప్పల చలపతిరావు

**ఎలమంచిలి ,అక్టోబర్ 21, ప్రభాతవార్త**



పట్టణంలో భూలోకమాంబ అమ్మవారు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పంచరాత్రుల మహోత్సవములు సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఇత్తం శెట్టి సన్యాసి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ఆడారి రమణబాబు, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బోద్ధపు శ్రీనివాసరావు, కరణం రవికుమార్, గుర్రాల రాము, భీముని సత్యనారాయణ, నూకరాజు, శివ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా నగర సంకీర్తన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



భగవాన్ శ్రీ శ్రీ శ్రీ సత్య సాయి బాబా వారి అవతార ప్రకటన రోజు సందర్భంగా సోమవారం ఉదయం 5.15 గంటలకు ఓం కారం, సుప్రభాతం, మహా నగర సంకీర్తన నిర్వహించారు. స్వామి యొక్క శతవర్ష 100వ. జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా మన సత్యసాయి భజన మండలి వారు మహానగర సంకీర్తన యజ్ఞంలో భాగంగా 66 వ రోజు కార్యక్రమాలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## పెద్ద తీనార్ల సముద్ర తీరానికి భారీ తిమింగలం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని పెద్ద తీనార్ల సముద్ర తీరానికి 100 అడుగుల పొడవుగలిగిన తిమింగలం కొట్టుకొచ్చింది. సముద్రంలో మిషన్ బోట్లు తగలడం కారణంగా ఒడ్డు కొట్టుకొచ్చినట్లు మత్స్యకారులు తెలిపారు. దీన్ని చూసేందుకు పెద్ద ఎత్తున గ్రామస్తులు తరలి వెళ్లారు.

## నేడు రాజయ్యపేటకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు.!

**నక్కపల్లి,ప్రభాతవార్త**



మండలం లోని రాజయ్యపేట మత్స్యకారులు బల్క్ డ్రగ్ పార్క్ కు వ్యతిరేకం గా 37 రోజులుగా చేస్తున్న నిరసన దీక్ష కు మద్దతు తెలుపుటకు అనకాపల్లి జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్ నాయకత్వం లో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నాయకులు శాసన మండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ, వైస్సార్సీపీ రిజనల్ కో ఆర్డినేటర్, మాజీ మంత్రి కూరసాల కన్నబాబు , మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలునాయుడు, కరణం ధర్మశ్రీ, బొడ్డేడప్రసాద్ , పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త ,మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, జిల్లాలో వున్నా పార్టీ సమన్వయ కర్తలు, పార్టీ సీనియర్ నాయకులు బుధవారం ఉదయం 10 గంటలకు రానున్నట్లు రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ ,మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి లు ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. నియోజకవర్గం లో వున్నా ప్రజా ప్రతినిధులు ,పార్టీ వివిధ పదవులలో నాయకులు తరలివచ్చి నాయకులకు స్వాగతం పలికిన అనంతరం వారితో కలిసి మత్స్యకారులకు సంఘీభావం తెలిపేందుకు తరలి రావాలని రామకృష్ణ, నర్సింహమూర్తులు పిలుపునిచ్చారు.

## ఘనంగా అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని కాగిత గ్రామంలో ఉన్న కనకదుర్గమ్మ ఆలయ 16 వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అమ్మవారి ఊరేగింపులు, వేడుకలు నిర్వహించి ఏకాహం తోపాటు భజనలు చేశారు. బుధవారం ఉదయం వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమానికి భక్తులు హాజరై ప్రసాదాలు స్వీకరించారు. ఈ మేరకు అన్న సుమారు అతని కార్యక్రమానికి ముందుకు వచ్చిన దేవవరపు దివాణం లను అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలకు
## కుర్చీలు వితరణ అందజేసిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు

**ఎలమంచిలి అక్టోబర్ 21 ప్రభాతవార్త**



పట్టణంలోని ఎంపీపీ ఎస్ సి పి పేట పాఠశాలకు రిటైర్డ్ ఉపాధ్యాయుడు పుల్లా వెంకటరావు ఆరు కుర్చీలు అందజేశారు. తాను ఈ పాఠశాలలోనే ఒకటి నుండి 5వ తరగతి వరకు విద్య అభ్యసించానని ఆ పాఠశాలకు తన వంతుగా కుర్చీలు అందజేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుంకర గీతామాధురి పాల్గొన్నారు

## నేడు ఏ బీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ఎలమంచిలి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

పట్టణంలోని నేడు బిజెపి కార్యాలయం పక్కన ఏ బి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో, రక్తదాన శిబిరం, క్యాన్సర్ పరీక్షలు , అన్ని రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున మున్సిపాలిటీ పరిధిలోనే కాకుండా చుట్టు ప్రక్కల గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## శానిటేషన్ పనులు పరిశీలన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని వేంపాడు గ్రామంలో మంగళవారం ఉదయం ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్తను ఏ విధంగా చెత్త సంపద కేంద్రానికి ఏ విధంగా తరలించాలి అనేది తెలియజేశారు. కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించిన ఆయన అభినందించారు. ప్రజలకు పూర్తిస్థాయిలో ఎక్కడా చెత్త వేయకుండా చెత్త సంపద కేంద్రానికి తరలించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు ఉన్నారు.

## విద్యార్థులకు వీరగాధలపై ఉపన్యాసపోటీలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్లో హెచ్.ఎమ్. ఎస్.జయశ్రీ ఆధ్వర్యం లో ఉపాధ్యాయులు వీరగాథ (5.వీ) లపై ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. మేజర్ సోమనాధ్ శర్మ,కెప్టెన్ కరమ్ సింగ్ ల జీవిత చరిత్రలను, విద్యార్థుల స్ఫూర్తిని జోడించి అనర్గళంగా ఉపన్యసించారు. చిన్నారులలో భయాన్ని పోగొట్టుకుని, ప్రభావవంతంగా మాట్లాడే సామర్థ్యాన్ని ఉపాధ్యాయులు పెంపొందిస్తున్నారు. ప్రసంగనైపుణ్యం, వేదికలపై ధైర్యంగా మాట్లాడే సామర్థం,ఆకట్టుకునేలా మాట్లాడడంతో పాటు దేశభక్తిని పెంపొందిం చేందుకు ఇవి దోహదపడతాయని, అందుకే ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ పోటీలను తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు. ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, ఎస్.ఫాల్గుణరావు, వి.పద్మావతి, శ్రీదేవి, నాగేశ్వరరావు, అమ్మాజీలు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లారా... మీ కోసం మేం ఉన్నాం

**అనకాపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



విద్యార్థుల కోసం, మీ కోసం మేం ఉన్నామనే కార్యక్రమం ప్రారంభించినట్లు ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త ఆడారి కుమార స్వామి అన్నారు. మాధవ సదన్ స్కూల్లో సరస్వతి దేవి15వ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మం, సంప్రదాయాలపై మక్కువ తో సొంత నిధులతో సరస్వతీదేవి విగ్రహాన్ని తాము ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నాటినుంచి ప్రతిఏటా వార్షికోత్సవం అత్యంత ఘనంగా నిర్వహిస్తూ, సరస్వతి దేవి విగ్రహానికి పూజా కార్యక్రమానికి ప్రముఖులను ఆహ్వానిస్తూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా తన జన్మదినాన్ని పురస్కరించుకుని గాంధీనగర్ బిసి హాస్టల్ లో చదువుకుంటున్న విద్యార్థులకు మీకోసం మేమున్నాం అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యార్థులకు అవసరమయ్యే పాకెట్ మనీ, వారికి కావలసిన పెన్నులు, చిన్న చిన్న వస్తువులు తమ తల్లి తండ్రిపై భారం పడకుండా అప్పటికప్పుడు వారి సమస్యను పరిష్కరించే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 82వ వార్డ్ కార్పొరేటర్ మందపాటి. జానకిరామరాజు, బి.సి హాస్టల్ వసతి గృహం హెచ్ డబ్ల్యు ఓ సత్యనారాయణ, వివిధ సంస్థల ప్రతినిధులు బొడ్డేడ నాగేశ్వరరావు, బొట్టా చిన్ని యాదవ్, ఆడారి శ్రీను, అల్లు త్రినాథ్, బొబ్బిలి సురేష్, బొడ్డేడ ఈశ్వర్, బొబ్బిలి గోవింద్, శేషు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గాపలకా రవి


**అనకాపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన పలకా రవి నియమితులయ్యారు. ఈ నియామక పత్రాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పలకారవి మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతను అప్పగించిన అధ్యక్షులు మాధవ్‌కి అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్‌కి, జిల్లా అధ్యక్షులు పరమేశ్వర రావుకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు బొడ్డేడ నాగేశ్వరావు, గొర్లి రామనాయుడు, సీనియర్ నాయకులు గంగుపాము నాగేశ్వరరావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాంతి పుణ్యంగా దీపావళి..

**గొలుగొండ అక్టోబర్ 22 ప్రభాతవార్త**



దీపావళి పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. సాంప్రదాయంగా కాంతి పుణ్యంగా దీపావళి అమావాస్యను పెద్దలు పిల్లలు మహిళలు ఉత్సాహంగా జరిపారు. ఆహ్లాదకరమైన ఆనంద ఉత్సవాలతో కుటుంబ సమేతంగా బంధుమిత్రుల ఆహ్వానంతో టపాసులు పేల్చారు. ప్రతి కుటుంబంలో వెలుగు రేఖలు నింపేలా లక్ష్మీదేవికి ఒత్తులు సమర్పించారు. పిండివంటలతో అమ్మవారికి వడ్డించారు. అనంతరం టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు.

## బల్క్ డ్రగ్స్ పార్క్ వెంటనే రద్దు చేయాలి: సిఐటియు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మత్స్యకారుల జీవన ఉపాధికి, పర్యావరణానికి నష్టం కలిగించే బల్క్ డ్రగ్ పార్క్ వెంటనే రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని చిన్నతీనార్ల ,దొండవాక గ్రామాలలో పర్యటించి మత్స్యకారులతో మాట్లాడి వాళ్ళతో కలిపి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం. రాజేష్,దొండవాక గ్రామస్తులు పి. లోకనాథం, కే. కొండబాబు, కే. కాసులమ్మ, కే. దేముడు, పి. తాతారావు, చిన్నతీనార్ల చొడిపల్లి జగ్గయ్యమ్మ, టి. ముసలమ్మ, కే. రాజు, ఈ. దుర్గమ్మ, ఎస్. రాములమ్మ, కే. అమ్మాజీ, ఎస్. రవణమ్మతదితరులు పాల్గొన్నారు.

## రావణాపల్లిలో వైసీపీ గ్రామ కమిటీ ఎన్నిక

**గొలుగొండ అక్టోబర్ 22, ప్రభాతవార్త**



రావణా పల్లి పంచాయతీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆదేశాలతో పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడిగా కొల్లు బైరాగి, గ్రామ మహిళా విభాగ అధ్యక్షురాలిగా రాజాన నౌకరత్నం, గ్రామ యూత్ అధ్యక్షుడిగా కొల్లు శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులుగా కొల్లు గంగునాయుడు, రైతు విభాగ అధ్యక్షుడిగా కొల్లు రాము సోషల్ మీడియా అధ్యక్షులుగా పండగల పెండియ్య, విద్యార్థి విభాగ అధ్యక్షులుగా సింగంపల్లి హేమంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికకు పరిశీలకుడుగా బైయలు పూడి నాని బాబు, వైసీపీ నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షుడు కొల్లు సత్యనారాయణ, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్టూడెంట్ హ్యాండ్ బుక్ పంపిణీ

**చోడవరం అక్టోబర్ 21, ప్రభాతవార్త**



చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం స్టూడెంట్ హ్యాండ్ బుక్ 202526 విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యా సంవత్సరమునకు కరికులం, కోకరికులం, ఎగ్రస్ట్రా కరికులం ఆక్టివిటీస్ గురించి ఈ పుస్తకంలో వివరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హ్యాండ్ బుక్కును పూర్తిగా చదివిన యెడల కళాశాలలో ఉండే పరిస్థితులన్నీ కూడా అవగాహన అవుతాయని, కళాశాలలో ఉన్న అధ్యాపకులు, ఇతర ఫెసిలిటీస్ ను ఉపయోగించుకొని ఉన్నత స్థానాల్లో ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఐవివి సత్యవతి, సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రత్న భారతి,డి మాల్యాద్రి, బి పిచ్చమ్మ, డాక్టర్ మలి బాబు, సిహెచ్ .సుధీర్, వి అప్పలనాయుడు, వెంకటేష్,డాక్టర్ సంధ్యశ్రీ డాక్టర్ జ్యోతి, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, డాక్టర్ సూర్యవతి, డాక్టర్ కృష్ణారావు, సరస్వతీ, రామలక్ష్మి, కోమల,కెమిస్ట్రీ సంతోష్, కంప్యూటర్స్ హేమ గణేష్, తదితర అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు అడ్డురోడ్డు జంక్షన్‌లో
## ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ పలువురు మంత్రులు రాక.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పాయకరావుపేట నియోజకవర్గంలోని అడ్డురోడ్డు జంక్షన్‌లో రేపు ఉదయం 10 గంటలకు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరగనుందని జయప్రదం చేయాలని నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. హోమ్ మంత్రి అనిత క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, అనకాపల్లి జిల్లా ఇంఛార్జ్ మంత్రి కొల్లి రవీంద్ర, జిల్లా ఎమ్మెల్యేలు జిల్లా పార్టీ అధ్యక్షులు తాతయ్య బాబు నాయుడు రానున్నారని చెప్పారు. అనకాపల్లి జిల్లాలోని టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విశిష్ట సేవలను కొనియాడిన వెంకటేష్ ఎన్టీఆర్ ఒక గొప్ప పరిపాలకుడు. ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందిందన్నారు. ఆయన ప్రధాని స్థాయికి ఎదిగిన నేత అని, అలాంటి మహానేత విగ్రహం మన నియోజకవర్గంలో ఆవిష్కరించబడటం గర్వకారణం అని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొప్పిశెట్టి వెంకటేష్,ముఖ్యనాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, రాష్ట్ర, జిల్లా, మండల పార్టీ నాయకులు దేవర సత్యనారాయణ,నాటక పరిశుద్ధ రాష్ట్ర డైరెక్టర్ విలియం కేరి, కురం దాసు నూకరాజు, వినోద్ రాజు, గుర్రం రామకృష్ణ, అమలకంటి అబద్ధం ,చించెలుపు పద్దు ,గింజల లక్ష్మణరావు, లింగం నాయుడు, బొలిశెట్టి గోవిందు, జనార్ధన్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, గోసల శ్రీకాంత్, వెలగ శ్రీనివాసరావు, కొప్పిశెట్టి బుజ్జి ,గోసల చినతాతరావు, మెరుగు నాగేశ్వరరావు ,వైబోయిన వెంకటరమణ ,చిక్కాల శీను, ఏళ్ల వరహాలు, దార్ల కృష్ణ, గరికన సింహాద్రి ,పెద్దిరెడ్డి శ్రీను తదితరులు ఉన్నారు

## మంత్రి కొల్లి రవీంద్రని కలవనున్న మత్స్యకారులు..
## ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్ రాయవరం మండలం అడ్డురోడ్డు జంక్షన్‌లో ప్రతిష్టాత్మంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బుధవారం ఉదయం అనకాపల్లి జిల్లా ఇంఛార్జ్ మంత్రి, కొల్లి రవీంద్ర రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో హాజరవుతున్న సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గం చెందిన మత్స్యకారులు ఘనంగా స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం పలు మత్స్యకారుల సమస్యలు హోంమంత్రి సమక్షంలో ఆయన దృష్టికి తీసుకెళ్లనట్లు జిల్లా బీసీ సెల్ నాయకులు గోసల తాతారావు, జిల్లా మత్స్యకారు నాయకులు వంకా రమణ తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యకారుల తరపున ఘన స్వాగతం పలకాలని తాతారావు, రమణ లతోపాటు పలువురు మత్స్యకారు నాయకులు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగానే మత్స్యకార నాయకులు, వెంకటనగరం సర్పంచ్ వంకా రమణ మాట్లాడుతూగత ప్రభుత్వం కాలంలో అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించినట్లు, దేశవ్యాప్తంగా 17 రాష్ట్రాలతో పోటీపడి బల్క్ డ్రగ్ పార్క్‌ను రాష్ట్రానికి తెచ్చారని గుర్తు చేశారు. అయితే, అదే సమయంలో వైసీపీ శ్రేణులు పాలాభిషేకాలు చేసి హర్షం వ్యక్తం చేసినా, ఇప్పుడు వారు రాజయ్యపేట దీక్షా శిబిరంలో ఉండి అమాయకులైన మత్స్యకారులను పక్కదారి పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. సముద్రం తీరం ఆనుకొని ఉన్న దీవిస్, అరవిందో లాంటి ఫార్మా కంపెనీ లతోపాటు పలు కంపెనీలు వైఎస్సార్, జగన్ హయాంలోనే వచ్చాయని వంకా రమణ వివరించారు. వైసీపీ ప్రభుత్వం మత్స్యకారులను మోసం చేసిందని. టిడిపి మాత్రం ఎప్పుడూ మత్స్యకారులకు అండగా నిలుస్తుందని తెలిపారు. చలో రాజయ్యపేట కార్యక్రమం చేపట్టడం కాదని ముందుగా ఈ ప్రాంతంలోని మత్స్యకారులకు క్షమాపణ చెప్పాలని రమణ అన్నారు. ఈ సందర్భంగా మైలిపల్లి అశోక్ మాట్లాడుతూరాజయ్యపేట మత్స్యకారులను వైసీపీ శ్రేణులు రెచ్చగొడుతున్నాయని విమర్శించారు. రాజయ్యపేట ప్రజలు ఆలోచించాలని సూచించారు. మత్స్యకార నాయకులు గోసల శ్రీకాంత్, మెరుగు నాగేశ్వరరావు, గరికన సింహాద్రి, పిక్కి రాంబాబు లతోపాటు పలు గ్రామాలకు చెందిన మత్స్యకార నాయకులు ఉన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 10/22/2025 12:05 AM Page 1



## నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ వద్ద వైసీపీ నేతలు నిరసన

**నర్సీపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**




రోలుగుంట మండలం భూతగాదాల్లో జరిగిన వివాదం సంఘటనల్లో కొయ్యూరు మండల జెడ్పీటీసీ వారా నూకరాజు హత్యకు నిరసనగా పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు, మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు నిరసన చేటప్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెడ్పీటీసీ మరణం చాల బాధాకరమన్నారు. ప్రభుత్వం శాంతి భద్రతలు లోపం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. గతంలో జడ్పీటీసీ వార నూకరాజు అనేక సార్లు తనపై ప్రాణహాని ఉందని తెలిసిన పోలీసులు పట్టించుకోలేదని, పోలీసులు వైఫల్యంతోనే జడ్పీటీసీ హత్యకు కారణమని చెప్పారు. హత్యకు గురైనా జడ్పీటీసీ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశ్వరు. నూకరాజు హత్యకు పోలీసులు బాధ్యత వహించి జిల్లా కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పంచాయతీరాజ్ విభాగం. రాష్ట్ర కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షుడు గాడి సత్యనారాయణ, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ మండల పార్టీ అధ్యక్షులు బిడిజన అప్పారావు, జీకేవీధి జెడ్పిటిసి కిముడు శివరత్నం, జీకేవీధి ఎంపీపీ బోయిన కుమారి, చింతపల్లి ఎంపీపీ కోరాబు అనుష దేవి, చింతపల్లి మండల జీకే వీధి మండల పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్, పాడేరు మండల పార్టీ అధ్యక్షులు సిధరి రాంబాబు, వివిధ మండలాల జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. జెడ్పీటీసీ వారా నూకరాజు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి గుడివాడ అమర్నాధ్ నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి వద్దకు పరామర్శించారు. ఒక జెడ్పీటీసీకే రక్షణ లేకుండా పోయిందని, ఇక రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇటువంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయని ఆరోపించారు. తక్షణమే హత్య చేసిన వారిని అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అమర్నాధ్ పాటు నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన టిడిపి నేతలు

**పాయకరావుపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త**




మండలంలోని రెండు గ్రామాలలో అనారోగ్య బారినపడి ఆస్పత్రిలో చికిత్స పొందిన రెండు వేర్వేరు బాదిత కుటుంబాలకు మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ శాఖ అధ్యక్షులు యాల్ల వరాలబాబు లు 62 వేల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరి ఆదేశ పత్రాలను అందజేశారు. రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ శాఖ అధ్యక్షులు యాల్ల వరాలబాబు చేతుల మీదుగా వెంకటనగరం, రాజానగరం గ్రామస్తులు నాయుడు బాబ్జి రూ.31,921, కోడా లోకేష్ కు రూ.30,100 ల ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరి ఆదేశ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట నగరం టిడిపి సీనియర్ నాయకులు వంకా శివ, యూనిట్ ఇంచార్జ్ వంక హరి, మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు, యూనిట్ ఇంచార్జ్ రాజాన ఆది, పారా గాలిబాబు, బాదిన గోపి, నాయుడు కొటయ్య, కొడా జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో విధిగా ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించాలి

**- పాల్తేరు పంచాయతీల అభివృద్ధి పనులను పర్యవేక్షించిన జడ్పీ సీఈఓ**

**పాయకరావుపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో విధిగా ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించాలని జిల్లా పరిషత్ సీఈవో పి. నారాయణమూర్తి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని పాల్తేరు గ్రామాన్ని మంగళవారం ఆకస్మికంగా సందర్శించిన ఆయన స్థానిక ఎంపీడీవో విజయలక్ష్మి సహ సిబ్బందితో కలిసి పాల్తేరు పంచాయతీలో అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ నారాయణమూర్తి ప్రధానంగా ఆ గ్రామంలో అమలు జరుగుతున్న పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి లైట్లు నిర్వహ ణతీరు తెన్నుల గురించి పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా ఆయ నఆ గ్రామంలో15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, చేపట్టిన పనులు సహా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. గ్రామ పంచాయతీలో ఇళ్ల వద్ద పేరుకుపోయిన చెత్తను క్రమం తప్పకుండా డంపింగ్ యార్డ్ కు తరలించాలని జడ్పీ సీఈవో నారాయణమూర్తి ఈ సందర్భంగా సచివాల సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మండల పరిషత్ పరిధిలోని పంచాయతీలలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరు తెన్నుల గురించి ఎంపీడీవో విజయలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలో జరుగుతు న్నఎంజి ఎన్ఆర్ఇజిఎస్ పనుల ప్రగతి, అంగన్వాడి కేంద్రాలకు పౌష్టికాహార పంపిణీ, పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ తదితర కీలక అంశాల గురించి జిల్లా పరిషత్ సీఈవో పి. నారాయణమూర్తి ఎంపీడీవో ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోసల కృష్ణ, ఎండిఓ, పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ సహా సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి కార్తీక మాస ఉత్సవాలు

**చోడవరం అక్టోబర్ 21, ప్రభాతవార్త**



ఎంతో ఘన చరిత్ర కలిగిన చోడవరం స్వయంభు గౌరీశ్వర స్వామి వారి సన్నిధిలో కార్తీక్ మాస ఉత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమవుతున్నాయి. నవంబర్ 20 వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు దేవాదాయ శాఖ, ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గౌరీ అన్నపూర్ణ అన్నదాన కమిటీ ప్రోత్సాహంతో ఈ కార్యక్రమాలు నెల రోజులు పాటు అంగరంగవైభవంగా ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు తెలిపారు. సందర్భంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం అర్చనలు అభిషేకాలు కుంకుమ పూజలు దీపారాధన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ఈ ఉత్సవాలను స్థానిక ఎమ్మెల్యే ప్రారంభిస్తారని, సాయంత్రం ఆలయంలో కూడా ఆకాశ దీపం ఎమ్మెల్యే ప్రారంభిస్తారని తెలిపారు. ఈ ఆలయానికి వంశపారంపర్య ధర్మకర్తగా పూసపాటి అశోక్ గజపతిరాజు వ్యవహరిస్తుండగా, ఉత్సవ కమిటీ చైర్మన్గా గూనూరు సురేష్ వ్యవహరిస్తున్నారు. కాబట్టి కార్తీక మాస ఉత్సవాలను జయప్రద చేసే విధంగా ప్రతి ఒక్కరు స్వామివారిని దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## డాక్టరేట్ అందుకున్న వ్యాయామ ఉపాధ్యాయుని షహనాజ్.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని చిన్న దొడ్డి గళ్ళు ఉన్నత పాఠశాల లో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న షహనాజ్ కు డాక్టరేట్ పురస్కారం లభించింది. సామాజిక సేవా కార్యకర్త గా గుర్తింపు పొందిన డాక్టర్ షహనాజ్ మొట్టమొదటి సారిగా హైస్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా చేరారు. డాక్టర్ షహనాజ్ సమాజంలో వివిధ రంగాలలో, వివిధ కార్యక్రమాలలో విశేషంగా సేవలందిస్తున్న సామాజిక సేవా కార్యకర్త షహనాజ్ ఉత్తమ సేవలను గుర్తించి, క్యాంప నియ నిప్స్, సి సి సి జాతీయ అవార్డు2025 గౌరవ డాక్టరేట్గా ఎంపిక చేసి సోమవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో షఫీర్ (ఫౌండర్), మైనార్టీ శాఖ మంత్రి ఎండి ఫరూక్, టి డి జనార్దన్, షాకీర్ చేతుల మీదుగా డాక్టర్ షహనాజ్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన డాక్టర్ షహనాజ్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. బాలాజీ, స్థానిక రవీంద్రనాథ్ ఠాగూర్ క్లబ్బు వ్యవస్థాపకుడు, ఆంగ్ల ఉపాధ్యాయుడు వై. వెంకటరమణ, ఉపాధ్యాయులు ఎన్. సాంబశివరావు, ఎం ప్రసాద్, శర్మ, తదితర ఉపాధ్యాయులు అభినందించారు.

## క్వారీ ప్రమాదంలో గాయపడి చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని ఆదుకోవాలి

**- ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామారావు**

**రాజవొమ్మంగి, అక్టోబరు 21, ప్రభాతవార్త**



రంపచోడవరం నియోజకవర్గంలో పర్మిషన్ లేకుండా నిర్వహిస్తున్న క్వారీలను తక్షణమే మూసివేయాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు జిల్లా కలెక్టర్ ను కోరారు. అడ్డతీగల మండలం, గొంటువానిపాలెం నల్లకొండ క్వారీ లో మృతి చెందిన సంఘటనపై కలెక్టర్ తో విచారణ జరిపించాలని, మృతుని కుటుంబానికి 50 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని రామారావు అన్నారు.

# పెచ్చు మీరిన భూతగాదా..!

**- జెడ్పీ మాజీ వైస్ చైర్మన్, జెడ్పీటీసీ వారా నూకరాజు దారుణ హత్యపై వైసీపీ నేతల దిగ్భ్రాంతి**

**ఆసుపత్రి వద్ద వైసీపీ శ్రేణులు ఆందోళన**






**కొయ్యూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్, ప్రస్తుత కొయ్యూరు జెడ్పిటిసి వారా నూకరాజు దారుణ హత్యకు గురయ్యారు. భూతగాదాలే జడ్పిటిసి నూకరాజు హత్యకు దారి తీసినట్టు తెలుస్తోంది. మండలంలోని చిట్టింపాడుకు చెందిన వార నూకరాజుకు, రోలుగుంట మండలం, చటర్జీ పురానికి చెందిన కొంతమంది ఆదివాసీలకు మధ్య ఎంకేపట్నం రెవిన్యూ గ్రామం పరిధిలోని సర్వేనెంబర్ 139 లోని గల పది ఎకరాల సాగు భూమికి సంబంధించి గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. ఆ భూమిని తాను కొనుగోలు చేశానంటూ, తన పేరిట పట్టాదారు పాసు పుస్తకాలు ఉన్నాయంటూ జెడ్పిటిసి వారా నూకరాజు వాదన కాగా, ఆ భూమిలో తాము ఏళ్ల తరబడి సాగులో ఉన్నామంటూ చటర్జీపురానికి చెందిన ఆదివాసీల వాదన. ఈ విషయమై ఇరు వర్గాలు ఒకరి తరువాత ఒకరు కోర్టులను ఆశ్రయించగా ప్రస్తుతం కోర్టులో వాదనలు నడుస్తున్నాయి. అయితే ఇటీవల పలుమార్లు జడ్పిటిసి వారా నూకరాజు వివాదాస్పద భూమిలోనికి వెళ్లడం, ఆదివాసీలు వాదనకు దిగడం జరుగుతూ వస్తోంది. ఇందులో భాగంగా ఒక దఫా ఇరు వర్గాల మధ్య కొట్లాట చోటుచేసుకుని, నూకరాజు తీవ్ర గాయాల పాలైన సంఘటన కూడా ఉంది. అయితే ఇటీవల మరలా వారా నూకరాజు ఆ భూమిలోనికి ప్రవేశించి ఆదివాసీలకు చెందిన గుడిసెలు దగ్ధం చేసి, అరటి తోటను ధ్వంసం చేసినట్టు ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో జెడ్పిటిసి నూకరాజు దీపావళి రోజు సోమవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఆ భూమిలోనికి ప్రవేశించడంతో కొంత మంది గుర్తు తెలియని ఆదివాసీలు ఒక్కసారిగా ఆగ్రహానికి గురై నూకరాజుపై కత్తులతో దాడి చేయడంతో నూకరాజు అక్కడికక్కడే మృతి చెందారు. దీనితో రోలుగుంట పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సోమవారం సాయంత్రం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే బాధిత కుటుంబీకులు, వైసీపీ నేతలు ఆసుపత్రి ఆవరణలో ఆందోళనకు దిగి ధర్నా చేయడంతో ఆసుపత్రి వద్ద గందరగోళం చోటుచేసుకుంది. రంగంలోకి దిగిన పోలీసులు బాధితులను సముదాయించి, పోస్టుమార్టం జరిపించగా, అటుపై మృతదేహాన్ని నూకరాజు కుటుంబీకులు స్వగ్రామమైన చిట్టింపాడు తరలించి అంత్యక్రియలు జరిపించారు. నూకరాజు మృతదేహాన్ని వైసిపి నేత రాష్ట్ర మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్, పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, మాజీ ఎమ్మెల్యేలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, పెట్ల ఉమా శంకర్ గణేష్, శెట్టి పాల్గుణ, ఎంపీపీ బడుగు రమేష్ బాబు, చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, వైసీపీ నేతలు కే శివప్రసాద్, జల్లి బాబులు, బొబ్బిలి లక్ష్మణ్, గాడి సత్యనారాయణ, బండి సుధాకర్, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ పలువురు నేతలు వైసిపి శ్రేణులు పరామర్శించి ఘన నివాళులు అర్పించారు. హత్యలతో సమస్యలు పరిష్కారం కావు: వైసీపీ నేతలు ఇదిలా ఉండగా హత్యలతో భూ సమస్యలు పరిష్కారం కావని, కోర్టుల ద్వారానే పరిష్కరించుకోవాలని వైసీపీ నేతలు మాజీ మంత్రి అమర్నాథ్, పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, ఎంపి గొడ్డేటి మాధవి, మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపీపీ బడుగు రమేష్ బాబు తదితరులు వేరువేరు ప్రకటనల ద్వారా అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలు లోపించాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ఇప్పటికైనా న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**గూడెం కొత్త వీధి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండలంలో ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూడెం కొత్త వీధి ప్రధాన రహదారిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అమరులైన పోలీసులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతోమంది పోలీసులు వివిధ కారణాలతో అమరులవుతున్నారని, వారి సంస్మరణ దినోత్సవం కింద అక్టోబర్ 21న ప్రతి ఏడాది పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గూడెం కొత్త వీధి పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు

## గిరిజన వికాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు,అమలు, చట్టాలపై అవగాహన

**గూడెం కొత్తవీధి,అక్టోబర్ 21, ప్రభాతవార్త**



మండలంలోని ప్రభుత్వ పథకాలు, చట్టాలపై అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ పథకాల అమలయ్యే తీరున ద్వినియోగంపై గిరిజనులు అవసరమైన ధృవీకరణ పత్రాలను తప్పనిసరిగా పొందాలని గూడెం కొత్తవీధి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.హెచ్.వి. రమణ బాబు సూచించారు. మంగళవారం జి.కే.వీధి ఎంపీడీఓ కార్యాలయంలో గిరిజన వికాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గిరిజనులకు మండల పరిషత్, వ్యవసాయ శాఖ, జాతీయ ఉపాధి హామీ శ్రామికుల పథకం, పెసా గ్రామసభలు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గిరిజన వికాస్ సంస్థ ప్రధాన కార్యదర్శి ఎన్.సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీఓ రమణ బాబు మాట్లాడుతూ గ్రామ పివిటిజి తెగలకు చెందిన గిరిజనులు ఆధార్ నమోదు, అప్డేట్ ప్రక్రియ పూర్తి చేసి, అన్ని ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందాలని సూచించారు. గ్రామ స్థాయిలో సచివాలయ సిబ్బంది, ఎంపీడీఓ సిబ్బంది సమన్వయంతో అవసరమైన సేవలను అందిస్తున్నారని తెలిపారు. గిరిజన వికాస్ సంస్థ ప్రధాన కార్యదర్శి ఎన్. సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజన యువత ప్రభుత్వ పథకాలు, చట్టాలపై అవగాహన పెంచుకొని ప్రతి గిరిజన కుటుంబం ఆర్థిక, సామాజికంగా ఎదగే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ ప్రతినిధి గిరిబాబు మాట్లాడుతూ"అన్నదాత సుఖీభవ" పథకం, మొక్కల పంపిణీ, పనిముట్ల అందజేత వంటి అంశాలను వివరించారు. ఎం.జి.ఎన్. ఆర్.ఇ.జి.ఎస్. చట్టం అమలు ప్రతినిధి రాంప్రసాద్ పథకం ఉద్దేశాలు, శ్రామికులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. మండల రెవెన్యూ తాసిల్దార్ అన్నాజి రావు వివిధ రకాల ప్రభుత్వ పథకాలు, పుట్టిన తేదీ ధృవపత్రం, ఆధార్ కార్డు, భూమి మ్యుటేషన్స్, ఎఫ్ఎంసి, మరణ ధృవపత్రం వంటి అంశాలపై వివరణాత్మకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గిరిజన వికాస్ సిబ్బంది రమ్య, యమునతో పాటు 42 గ్రామాల నుంచి సుమారు 80 మంది గిరిజన ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఆసుపత్రి పారిశుధ్య కార్మికులు సమ్మెబాట

**అరకులోయ, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేటి నుండి అరకలోయ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు సమ్మెబాట పట్టనున్నారు. దీనిలో భాగంగా కార్మికులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి, నేటి నుండి సమ్మెకు వెళ్తున్నట్టు స్పష్టం చేశారు. అంతకుముందు ఉన్నతాధికారుల ద్వారా కాంట్రాక్టర్ కు కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని , ప్రభుత్వ హాస్పటల్ శానిటేషన్ మరియు సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి రఘు ఈ సందర్భంగా తెలిపారు. 2024 సంవత్సరంలో వేతనాలు పెంచుతూ వచ్చిన జీవో ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు హాజరై మాట్లాడారు. పెంచిన జి ఓ ప్రకారం 2024 ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్తవారికి పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, జీతాలు కి ఎఫ్ ఆర్ ఎస్ లింకు పెట్టొద్దని తెలిపారు.

## 4న మావోల భారత్ బంద్ నేపథ్యంలో ఏజెన్సీలో ఎటువంటి ధర్నాలు, ర్యాలీలకు అనుమతులు లేవు

**-డ్రోన్లు ఎగురవేతకు పోలీస్ల అనుమతి తప్పని సరి - డీఎస్పీ షేక్ సహబాజ్ అహ్మద్**

**పాడేరు,అక్టోబర్21, ప్రభాతవార్త**



ఈ నెల 24న మావోయిస్టుల భారత్ బంధ్ నేపథ్యంలో భాగంగా పాడేరు ఏజెన్సీలో ఎటువంటి ధర్నాలు, ర్యాలీలు నిర్వహించడానికి అనుమతులు లేవని అలాంటివి ఉంటే వాయిదా వేసుకోవాలని పాడేరు డిఎస్పీ షేక్ సహబాజ్ అహ్మద్ సూచించారు. మంగళవారం సాయంత్రం తన కార్యాలయంలో నిర్వహించిన విలేఖ ర్లవేశంలో డిఎస్పీ మాట్లాడుతూ ఈనెల 24న మావోయిస్టులు నిర్వహిస్తున్న భారత్ బంద్ నేపథ్యంలో ప్రజా ప్రతినిధులు మారమూల గ్రామాలకు వెళ్లేందుకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోని వెళ్ళాలని అయన స్పష్టం చేసారు. పాడేరు మన్యంలో ఉన్న అన్ని మండలాల్లో ఉన్న సర్పంచులు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రస్తుత ఎమ్మెల్యేలు, ఎంపీలకు ముందస్తు గా ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలన్నారు. హైడ్రోపవర్ ప్రాజెక్టు వ్యతిరేకంగా ఈనెల 24న ఛలో ఐటీడీఏ కార్యక్రమం వాయిదా వేసుకోవాలన్నారు.

## చింతూరులో ఘనంగా పోలీసు అమరవీరులు దినోత్సవం

**చింతూరు అక్టోబర్ 21 ప్రభాతవార్త**



పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని చింతూరు డివిజన్ పోలీసులు ఘనంగా నిర్వహించారు. అమర పోలీస్ వీరులకు ఘన నివాళి అర్పించారు. చింతూరులో ర్యాలీ నిర్వహించి, మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతూరు సి ఐ గోపాల కృష్ణ, ఎస్ ఐ రమేష్, సి ఆర్ పి ఎఫ్ సిబ్బంది ఆధ్వర్యంలో పోలీస్ అమర వీరుల దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరించారు. అమర వీరులు అంటే ఎవరు? పోలీసులు లేని సమాజాన్ని మనం ఊహించుకోలేము, భూమికి సూర్యుడు ఎంత ముఖ్యమో ఈ సమాజానికి పోలీసులు అంతే ముఖ్యం అన్నారు. అమరులైన పోలీసుల త్యాగాలను కీర్తిస్తూ దేశవ్యాప్తంగా ఉన్నటువంటి అన్నీ రాష్ట్రాల పోలీస్ శాఖలు ప్రతీ యోడాది అక్టోబర్21వ తేదిని ఎంతో పవిత్ర దినంగా జర్పుకుంటారని, అక్టోబర్21 ప్రత్యేకత ఏమిటంటే ఇప్పుడంటే దేశ సరిహద్దు బాధ్యతలను తీబీనీ మరియు ఇండో టిబెటన్ పోలీసు అలాగే ఇతరత్రా బార్డర్ పోలీసులు నిర్వహిస్తున్నారని, కానీ 1959 అక్టోబర్21 సమయానికి ఈ బాధ్యతలను దిళిశినీ నిర్వహిస్తూ ఉండేదని, భారత సరిహద్దులో లడక్ మరియు సియాచిన్ ప్రాంతాలు చాలా గొప్పవి అని. అయితే పంజాబ్ కు చెందిన 21మంది దిళిశినీ జవాన్లు డియస్పి కరమ్ సింగ్ నేతృత్వంలో హట్ స్ప్రింగ్ రక్షణ విధుల్లో ఉన్నారని. సియాచిన్ లో వందలాది మంది చైనా సైనికులకు మరియు భారత సీఆర్పీఎఫ్ ఇరవై ఒక్కమందికి మధ్య 1959 అక్టోబర్21 జర్గిన బీకరపోరులో పదిమంది సిఆర్పియఫ్ జవాన్లు చనిపోయారని. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా అక్టోబర్21న పోలీసు అమరవీరుల దినోత్సవం జర్పుకోవడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. సమాజ రక్షణ, దేశ రక్షణలో పోలీస్ విభాగాలది చాలా ముఖ్య పాత్ర అని వివరించారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మైనర్ విద్యార్థినిని పరామర్శించిన ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాం

**అరకులోయ, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



గొంతు కోసిన సంఘటనలో గాయపడి అరకు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్థానిక స్పోర్ట్స్ స్కూల్ మైనర్ విద్యార్థి నిని మంగళవారం రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం పరామర్శించారు. స్పోర్ట్స్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి పై ఓ అగంతకుడు దాడి చేసి గొంతు కోసిన సంఘటన అరకులోయ లో చోటుచేసుకుంది. ఈ సంఘటనలో మైనర్ విద్యార్థి తృటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకుని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం ఆస్పత్రికి చేరుకుని మైనర్ విద్యార్థినిని పరామర్శించి ధైర్యం చెప్పారు. సంఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా పోలీసు శాఖ గట్టి చర్యలు చేపట్టాలన్నారు. పరామర్శ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రమేష్ , మాజీ ఎంపీటీసీ కుమార్ , మాజీ వార్డ్ సభ్యుడు జోజిరావు , ఉపాధ్యాయుడు కిలో మోహన్ పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ వాహనానికి ప్రమాదం

**- ఒకరు మృతి ఆరుగురికి గాయాలు**

**చింతూరు అక్టోబర్ 21 ప్రభాతవార్త**



చింతూరు మండలం చట్టి వద్ద జాతీయ రహదారి ఎన్ హెచ్ 30 పై మంగళవారం తెల్లవారుజామున బి ఎస్ ఎఫ్ జవాన్లకు సంభందించిన ఇన్నోవా వాహనం ప్రమాదానికి గురి య్యింది. ఈ ప్రమాదంలో గౌరవకుమార్ పండే అనే జవాన్ మృతి చెందాగా ఆరుగురికి గాయాలు అయ్యాయి. చింతూరు ఎస్ ఐ రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బిఎస్ఎఫ్కు చెందిన ఏడుగురు జవానులు ఖమ్మం నుండి బలిమెల, ఒరిస్సా కు ఇన్నోవా కారులో వెళ్తుండగా తెల్లవారుజా మున చింతూరు మండలం చట్టి జంక్షన్ కి దగ్గరలో గల కలవర్టును ప్రమాదవ శాత్తు కారు ఢీకొందని, ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా మిగిలిన వారు గాయాలు పాలైనారు వీరికి చింతూరు ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స నిర్వహించి, మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలించినట్టు తెలిపారు. ఈ సంఘటనపై చింతూరు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## కొయ్యూరు జెడ్పీటీసీ వారా నూకరాజు ఘన నివాళి

**పాడేరు,అక్టోబర్21, ప్రభాతవార్త**



కొయ్యూరు మండలం జిల్లా ప్రాదేశిక సభ్యులు వారా నూకరాజు అకస్మాత్తుగా స్వర్గస్తులలైనందున విశాఖ జిల్లా ప్రజా పరిషత్ సమావేశమందిరం నందు ముఖ్య కార్యనిర్వాహణాధికారి, ఉప ముఖ్య కార్యనిర్వాహణాధి కారి మరియు సిబ్బంది సంతాపం ప్రకటించినారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ స్వర్గీయ వారా నూకరాజు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేసి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ అందరూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ముఖ్య కార్యనిర్వాహణాధి కారి పి.నారాయణమూర్తి మాట్లాడుతూ, స్వర్గీయులు వారా నూకరాజు అత్యంత సౌమ్యులు, నిగర్వి మరియు నిబద్ధత కలిగిన ప్రజా సేవకులు అని అయన కొనియాడారు. జడ్పీటీసీ నూకరాజు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ సిబ్బంది, పరిపాలనాధికారులు, ఎ.పి.పి.ఆర్.యం.ఇ.ఎ. అధ్యక్షులు యస్. సత్తిబాబు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ పై విత్తనాల పంపిణీ

**చింతూరు అక్టోబర్ 21 ప్రభాతవార్త**

చింతూరు వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద మంగళవారం రైతులకు సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేశారు. మినుములు మినుములు 1500 ఎకరాలకు, పెసలు 250 ఎకరాలకు విత్తనాలను ప్రభుత్వం 90 శాతం సబ్సిడీపై అందిస్తుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ రత్న ప్రభ, వారి సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు మహమ్మద్ జహంగీర్, బొక్కిలి రాంబాబు, రియాజ్,జానీ, జనసేన నాయకులు, రైతులు పాల్గొన్నారు.

### కోటి సంతకాలు తో వైద్య కళాశాలలు కాపాడు కుందాం : వైకాపా అధ్యక్షుడు మీసాల

గరివిడి అక్టోబర్, 21ప్రభాత వార్త



ప్రభుత్వ కళాశాలలు ప్రైవేటు పరం కాకుండా కోటి సంతకాలు తో కాపాడు కుందామని గరివిడి మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు పిలుపునిచ్చారు. పేద విద్యార్థులకు వైద్య విద్య నందించేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెచ్చిన వైద్య కళాశాలలను కూటమి సర్కారు ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే కుట్రను తిప్పికొట్టేందుకు ప్రజలు కోటి సంతకాలుతో తమ వ్యతిరేకతను వ్యక్తీకరించాలని ఆయన కోరారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, వైఎస్సార్ సి పి జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు ల ఆదేశాలు మేరకు కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన కోటి సంతకాలు కార్యక్రమం మండలం లోని చుక్కవలసలో మంగళవారం వైకాపా నాయకులు ప్రారంభించారు. వైకాపా అధ్యక్షుడు మీసాల, ఇతర నాయకులు ప్రజలకు ప్రభుత్వ వైద్య కళాశాలలు వలన కలిగే ప్రయోజనాలు వివరించారు.చుక్కవలస తోపాటు కాపు శంబాం, కొండ శంబాం గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి కొనిసి కృష్ణం నాయుడు, మాజీ కాపు శంబాం, కోనూరు సొసైటీ అధ్యక్షులు లెంక శ్రీరాములు నాయుడు, యలకల అప్పలనాయుడు, కోనూరు సర్పంచ్ బూడి శ్రీరాములు నాయుడు వైకాపా నాయకులు బమ్మిడి కార్తీక్, గుడివాడ తమ్మినాయుడు, రాంబాబు పాల్గొన్నారు.

### దేశ అంతర్గత భద్రతకు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు

విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్






విజయనగరం, అక్టోబర్, 21ప్రభాతవార్త ప్రతినిధి

పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవంను జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలోగల 'స్మృతి వనం'లో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో అక్టోబరు 21న ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ మాట్లాడుతూ దేశంలో మావోయిజం తీవ్రంగా ఉన్న సమయంలో దేశ అంతర్గత భద్రత కోసం, మావోయిస్టుల తీవ్రవాద కార్యక్రమాలను అరికట్టేందుకు వారితో పోరాటం చేసి, ఎంతోమంది పోలీసు అధికారులు, సిబ్బంది తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. వివిధ విభాగాల్లో పని చేస్తున్న పోలీసులు, పారా మిలటరీ దళాలు శాంతిభద్రత పరిరక్షణలో భాగంగా మావోయిస్టులు, తీవ్రవాదులు, సంఘవిద్రోహ శక్తులతో వీరోచిత పోరాటం చేసిన కారణంగా తీవ్రవాద కార్యకలాపాలు తగ్గుముఖం పట్టి, నేడు మనమందరం స్వేచ్ఛగా, శాంతియుతంగా జీవించే అవకాశం కల్పించారన్నారు. ఈ పోరాటంలో ప్రాణాలను కోల్పోయిన పోలీసు కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామని, వారి కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఎంతో ధైర్య, సాహసాలతో మావోయిస్టుల చర్యలను ఎదుర్కొంటూ విధులు నిర్వహించి మావోయిస్టుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయి అమరులైన ముద్దాడ గాంధీ, చిట్టిపంతులు చిరంజీవి, షేక్ ఇస్మాయిల్, బి.శ్రీరాములు, ఎస్.సూర్యనారాయణ పోలీసులను వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తున్నామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత, జిల్లా కలెక్టరు రామ సుందర్ రెడ్డి, ఎమ్మెల్యే అధితి విజయలక్ష్మి, జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఇతర పోలీసు అధికారులు మమేకమై, వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని, వారికి పండ్లు, నగదును అందజేసి, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్న భరోసాను కల్పించారు. జిల్లా పోలీసు కార్యాలయం నుండి కలెక్టరు ఆఫీసు జంక్షన్ వరకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది పోలీసు అమరవీరుల సేవలను కీర్తిస్తూ, ర్యాలీ, మానవ హారం నిర్వహించి, నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు రామసుందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, విజయనగరం డిఎస్పీ ఇన్చార్జ్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, చీపురుపల్లి డిఎస్పీ రాఘవులు, డిటిసి డిఎస్పీ ఎం.వీరకుమార్, ఎఆర్ డిఎస్పీ ఈ.కోటి రెడ్డి, ఎ.ఓ.శ్రీనివాసరావు, పలువురు సిఐలు, ఆర్ఐలు, డిపిఒ పర్యవేక్షకులు టి.రామకృష్ణ, వెంకటలక్ష్మి, పోలీసు అసోసియేషను రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, పోలీసు అమర వీరుల కుటుంబ సభ్యులు, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.

### ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి : ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా.సాయిరాం

నెల్లిమర్ల, అక్టోబర్ 21, ప్రభాతవార్త



104 వాహనం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా.పిసివిపి సాయిరాం సూచించారు. కొండవెలగాడ పీహెచ్సీ పరిధిలోని పూతికపేట పేట గ్రామంలో ఉన్న 104 వాహనాన్ని ఆయన మంగళ వారం తనిఖీ చేశారు. వాహనంలోని వైద్య పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అని పరిశీలించి, ఏ రోజు ఎక్కడ మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.రోజుకు ఎంతమంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిస్తున్నారన్న విషయాలపై ఆరా తీశారు. అనంతరం వాహనంలోని మందులు, రికార్డులు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు.వాహనంలో పనిచేస్తున్న డి.ఇ.ఓ జగన్మోహన్, డ్రైవర్ ఎం.శ్రీనివాస్‌ను అడిగి విషయం తెలుసుకున్నారు. ప్రజలకు సేవలు అందించే విషయంలో 104 ఉద్యోగస్తులు మరింత మెరుగ్గా సేవలు అందించాలని డా.సాయిరాం సూచించారు. జగన్ మోహన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన చర్చిలపై చర్యలు తీసుకోవాలి

నెల్లిమర్ల, అక్టోబర్ 21 ప్రభాతవార్త



జిల్లాలో అనుమతులు లేకుండా నిర్మాణాల చేపడుతున్న చర్చిలపై చర్యలు తీసుకోవాలని హిందూ ధర్మ రక్షా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ వేణుగోపాలరావు, బిజెపి మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం నెల్లిమర్ల తహశీల్దార్ శ్రీకాంత్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరపంచాయతీతో పాటు, రూరల్ మండలంలోని గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా చర్చలు వెలుస్తున్నాయని చెప్పారు. ఫాస్టర్లు హిందూ దేవుళ్లను దుర్భాషలాడుతూ మత ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈనెల 14న నెల్లిమర్ల గ్రామదేవత పూడమ్మతల్లి చదురు గుడి, రామ మందిరం వద్ద హిందూ దేవుళ్లను ధూషించి మత మార్పిళ్లకు పాల్పడిన గోస్పెల్ ఆఫ్ కింగ్ డమ్ చర్చి ఫాస్టర్ ఇమ్మానియేల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. పూడమ్మతల్లిని సైతాన్ అంటూ సంభోదించి భక్తులు, యువత, హిందువుల మనోభావాలను దెబ్బతీశారని చెప్పారు. దైవతలు, హిందూ దేవాలయాల వద్ద దేవుళ్లను ధూషించి మాట్లాడడం ఐపిసి సెక్షన్ 153(ఎ) ప్రకారం నేరమని సదరు ఫాస్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదరు గోస్పెల్ ఆఫ్ కింగ్ డమ్ చర్చి ఇంటి నిర్మాణానికి అనుమతి తీసుకుని చర్చి నిర్మాణం చేపట్టారని చెప్పారు. జీఓ ఎంఎస్ నెంబరు 376 29-11.2012 ఏపి యాక్టు 13, 1994 ప్రకారం మైనారిటీ మత సంబంధ కట్టడాలకు కలెక్టర్ అనుమతి తప్పనిసరి అన్నారు. ఈ చర్చి నిర్మాణంపై సమగ్ర విచారణ చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో హిందూ ధర్మ రక్ష సమితి జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మోహనరావు, ఎన్.వి.కృష్ణారావు, లీగల్ సెల్ ప్రతినిధి పి. గణపతిరావు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు నడిపేన నారాయణమూర్తి తదితరులు ఉన్నారు.

### గరివిడిలో ఘనంగా చిల్డ్రన్స్ వన్ డే రిట్రీట్

గరివిడి అక్టోబర్,21 ప్రభాతవార్త



జీసస్ ఫెలోషిప్ ఆఫ్ బాప్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతృత్వంలో గరివిడి బాప్టిస్ట్ చర్చ్‌లో గరివిడి, గుర్ల, మెరకముడిదాం, చీపురుపల్లి, నెల్లిమర్ల మండలాల సండే స్కూల్ చిన్నారులతో ఘనంగా వన్ డే ట్రీట్ నిర్వహించారు. చిన్నారులు తమ గానాలాపనతో ఆహూతులను ఆకట్టుకున్నారు. అలాగే చిన్నారులు ప్రదర్శించిన నృత్య రూపకాలు సభికులను అలరించాయి. కార్యక్రమంలో విజేతలైన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమంలో భాగంగా ఫాస్టర్ జాషువ రాజు సైన్స్, క్రీస్తు అద్భుతాలు పై ఉపన్యసించారు. కార్యక్రమంలో చర్చ్ ఫాస్టర్ ఆర్.దాస్ బాబు, అధ్యక్షుడు స్టెల్లా రాయ్, కార్యదర్శి వై.ప్రసాద్, కిరణ్,గాంధీ,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యం ముఖ్యం :ఎంపీడీఓ ఉమామహేశ్వరి

కురుపాం, అక్టోబర్22 ప్రభాతవార్త



విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీఓ జె.ఉమామహేశ్వరి అన్నారు. మంగళవారం కురుపాం ఎంఆర్సిలో జిల్లా కాలెక్టర్ ఆదేశాలు మేరకు మేనేజ్మెంట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్‌లతో ప్రత్యక సమావేశమును అధ్యక్షతన నిర్వహించారు. మండలం విద్యాశేఖధికారి సత్యనారాయణసమక్షంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యంగా విద్యతో పాటు విద్యార్థులు ఆరోగ్యంపై ఉపాధ్యాయులు అందరు ప్రత్యక శ్రద్ధ వహించలని ఎంపీడీఓ అన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచవలెను అని, విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు కూడా ప్రతిరోజు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గిరిజన సంక్షేమ అధికారి చంద్రబాబు, ఆర్డ్ల ఎస్ ఇంజినీరింగ్ అధికారి వేణు, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### 23 నుంచి ఆధార్ ప్రత్యేక క్యాంపులు

గజపతినగరం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

ఈనెల 23 నుంచి 30 తేదీ వరకు మండలంలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బి.కళ్యాణి తెలిపారు.మండలంలోని గజపతినగరం -2, పురిటి పెంట బి 1, ఆర్.సి.ఎం స్కూల్ కేంద్రాల్లో ఈ క్యాంపుల నిర్వహణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### అయోడిన్ లోపం లేకుండా చూసుకోవాలి

నెల్లిమర్ల, అక్టోబర్ 21, ప్రభాతవార్త



ఐసిడిఎస్ విజయనగరం ప్రాజెక్టు, నెల్లిమర్ల సెక్టర్ పరిధిలోని కొండపేట అంగన్వాడి కేంద్రాల్లో సిడిపిఓ ప్రసన్న ఆదేశాల మేరకు గ్లోబల్ అయోడిన్ డెఫిషియన్సీ గురించి గర్భిణీలు బాలింతలు 7-3 పిల్లల తల్లులకు సూపర్ వైజర్ త్రినాధ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులను, బాలింతలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. అయోడిన్ లోపం వల్ల థైరాయిడ్ వస్తుందని, ఫలితంగా తరుచు జ్వరము, అలసట, ఊబకాయం వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పిల్లల్లో మెదడు అభివృద్ధి చెందే అవకాశం తక్కువ అని, అయోడిన్ లోపం రాకుండా అయోడిన్ ఉన్న గడ్డ ఉప్పు వాడాలని ఆమె సూచించారు. ఎంఎస్ కె.లక్ష్మి, ఏఎంఎం బాలకుమారి, అంగన్వాడీ బోధకులు సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

### ఏపీ స్కూల్ గేమ్స్ బొబ్బిలి డివిజన్ సెలక్షన్స్

బొబ్బిలి అక్టోబర్ 21 ప్రభాతవార్త



ఏపీ స్కూల్ గేమ్స్ డివిజన్ స్థాయి 17 14 అండర్ వాలీబాల్ పోటీలు సెలక్షన్లు నిర్వహించారు. మంగళ వారం బొబ్బిలి డివిజన్ అండ్ 14 17 వాలీబాల్ సెలక్షన్స్ ఏడు మండలాలకు చెందిన 180 నుంచి 200 మంది క్రీడాకారులు బాలబాలికలు పాల్గొన్నారు. అండర్ 14.17 బాలబాలికి ఎంపికలు నిర్వహించడం జరిగిందని డివిజనల్ ఇన్చార్జి పిడి నల్ల వెంకట నాయుడు తెలియజేశారు 40 మంది వ్యాయామ ఉపాధ్యాయులకు తమ పిల్లలతో పాటు విజయవంతంగా పోటీలకు ఎంపిక చేయడం జరిగింది ఇక్కడ ఎంపికైన జట్లు భోగాపురంలో డిస్ట్రిక్ట్ సెలక్షన్ జరుగుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో శివుని నాయుడు వెంకటరమణ. ఏబిసి నాయుడు మురళి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

### అనధికార లే అవుట్ పై చర్యలు సిద్ధం : ఎంపీడీవో సురేష్

చీపురుపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త



చీపురుపల్లి మండలం ననడిపల్లి గ్రామంలో సర్వే నెం 73,92,93,94 లలో అనధికారకంగా ఏర్పాటు చేసిన అక్రమ లేఅవుట్ల్ పైన శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి రంగం సిద్ధం చేశామని చీపురుపల్లి ఎంపీడీవో ఐ.సురేష్ మంగళ వారం విలేకరులకు తెలిపారు. ఇటీవల అక్రమ లేఔట్ పైన పత్రికల్లో వచ్చిన కథనాల మేరకు సంబంధిత ప్రాంతాన్ని సందర్శించి చర్యలకు సిఫార్సు చేసామన్నారు. సదరు అనధికృత యజమానిని సంప్రందించుటకు ప్రయత్నంచిగా వారు విశాఖపట్నంలో వున్నట్లు గుర్తించమన్నారు. పంచాయతీ రెవెన్యూ పరంగా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఏర్పాటుచేసిన సదరు లేఅవుట్లో ఇటువంటి కొనుగోలు అమ్మకాలు జరపకూడదని ఆయన వివరించారు. ఈ మేరకు లేఅవుట్కు నాలుగు పక్కల హెచ్చరిక బోర్డులను మంగళ వారం ఏర్పాటు చేశారు. అక్రమంగా ఏర్పాటుచేసిన లేఔట్‌లో ఎవరైనా స్థలాలు కొనుగోలు జరిపినట్లైతే వారికి ఇటువంటి అనుమతులు లభించమని ప్లాన్ ఎప్పుడూ కూడా మంజూరు చేయబడదని విద్యుత్ సౌకర్యాలు కొరకు సిఫార్సు చేయబడదని హెచ్చరించమన్నారు. సదరు అనధికార లేఔట్ వద్ద వ్రాయబడిన లేఔట్ వివరములలో సంప్రదించవలసిన మెయిల్ అడ్రస్ నకు నోటీసులు జారీ చేశామన్నారు. సదరు యజమానికి లేఔట్ అభివృద్ధి వెంటనే నిలుపుదల చేయమని, లేనిచో బిఎమ్ఆర్‌డిఏ చట్టములో నిబంధనలు ప్రాప్తికి చర్యలకు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అప్పల నాయుడు స్థానిక పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

### నిత్య అన్నదానానికి రూ.10 వేలు వితరణ..

చీపురుపల్లి అక్టోబర్ 21 ప్రభాతవార్త



చీపురుపల్లి చెందిన మానవీహిత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్యం నిర్వహిస్తున్న అమృత హస్తం అన్నదాన పథకానికి మంగళవారం నాడు మాజీ విప్పు గద్దె బాబురావు మనవడు వేలూరి అమోఘ వేల రూపాయల విరాళాన్ని సంస్థ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ అయిన గద్దె బాబురావు వారి సతీమణి వెంకట నరసమ్మ, కనకమహాలక్ష్మి అమ్మవారు చైర్మన్, గవిడి నాగరాజు, గుడివాడ రామ్మూర్తి నాయుడు, మీసాల కృష్ణమూర్తి, తంగుడు రామకృష్ణ, మరియు మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

### అన్న సమారాధన కార్యక్రమాలు మంచి సంప్రదాయం

నెల్లిమర్ల, అక్టోబర్ 21, ప్రభాతవార్త



పండుగలు, వేడుకల పేరిట అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించడం మంచి సంప్రదాయమని విజయనగరం జైత్ర కన్స్ట్రక్షన్స్ అధినేత, తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆల్తి శ్రీనివాసరావు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని తూర్పు మహారాజుపేట (కొండపేట) దుర్గాదేవి ఉత్సవాల ముగింపును పురస్కరించుకొని ఉత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని శ్రీనివాసరావు లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువకులు గ్రామ అభివృద్ధి, సామాజిక సేవ కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. అన్న సమారాధన కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని, ప్రజల్లో భక్తి భావం పెంచాలని అన్నారు. కొండపేటలో తొమ్మిది దశాబ్దాలుగా వినాయక ఉత్సవాలు, దుర్గాదేవి ఉత్సవాలు క్రమం తప్పకుండా అట్టహాసంగా నిర్వహించడం ప్రశంసనీయమని శ్రీనివాసరావు అన్నారు. శ్రీనివాస రావుతో పాటు, మాజీ ఎంపీటీసీ నడిపేన నారాయణరావు, ఏఎస్ఐ ఏ.సత్యనారాయణ (సతీష్), ఉత్సవ నిర్వహణ కమిటీ ప్రతినిధులు సారిపల్లి శంకరరావు (చంటి), ఆల్తి దివాకర్, కూటమి పార్టీల నాయకులు,పాల్గొన్నారు.

### అమరజీవి సీఐ గాంధీకి పోలీస్ సెల్యూట్ : టౌన్ సీఐ

సాలూరు అక్టోబర్ 21 ప్రభాతవార్త



పోలీస్ శాఖలో ఉండి వారి ప్రాణాలకు తెగించి డ్యూటీ చేసి అమరులైన జవానులకు మేంఇచ్చే గౌరవం ఈ సెల్యూట్ అని టౌన్ సిఐ అప్పలనాయుడు స్పష్టం చేశారు. మంగళవారం పోలీసువీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి విద్యార్థులతో మానవహారం నిర్వహించారు.పట్టణ ఓల్డ్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న అమరజీవి సీఐ ముద్దాడ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి గౌరవ వందనం చేసారు. సీఐ మాట్లాడుతు పోలీస్ డ్యూటీలో అసువులు బాసిన సీఐ గాంధీ ఇంకా కాని స్టేబుల్ చిరంజీవి ఎలా ప్రాణాలు కోల్పోయారో వివరించారు. 2001 నవంబర్ 28న కోర్టు పనిమీద గాంధీ చిరంజీవి ఉండగా సంఘవిద్రోహ శక్తులు కోర్టులోకి వచ్చి తుపాకీతో కాల్పులు జరిపి వారి ప్రాణాలను తీశారన్నారు. అందుకే ప్రాణాలకు తెగించి పోలీస్ డ్యూటీ చేసిన అమరజీవులకు ప్రతి ఏడాది సంస్మరణ దినోత్సవం జరుపు తామని సీఐ స్పష్టం చేశారు.టౌన్ ఎస్ఐ అనిల్ కుమార్,ఏఎస్ఐ శ్రీనివాసరావు ఇంకా జానీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### సమస్యలపై ఎమ్మెల్యే ప్రజా దర్బార్

బొబ్బిలి అక్టోబర్ 21 ప్రభాతవార్త



నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై ఆర్‌వివిఎస్ కే.రంగారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో నియోజకవర్గస్థాయి అధికారులు ఏఎంసీ కళాసిస్ సంఘం సభ్యులు మున్సిపల్ చైర్మన్ ఆర్.శరత్ బాబు ప్రజా ప్రతినిధులు నాయకులు సమస్యలు ఎక్కడున్నాయో ప్రతినిధుల ద్వారా తెలుసుకొని అధికారులతో మాట్లాడి పరిష్కార దిశగా ఆదేశించారు మున్సిపల్ చైర్మన్ కళాశాల సభ్యులు సమస్యలు విన్నవెంతగా సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గజపతినగరం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

గజపతినగరం సబ్ స్టేషన్ పరిధిలో గల చల్లపేట ఫీడర్ మీద చెట్లు కొమ్మల తొలగింపు, మరమ్మతులు పనుల నిమిత్తం ఈనెల 22వ తేదీ బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు గంగచోళ పెంట, పట్రువాడ, కొత్త బగ్గాము, పాత బగ్గాము, బంగారమ్మపేట, భూదేవిపేట, దావాలపేట, బూడి పేట, కొనిస, మెంటాడ, మర్రి వలస, సాలిపేట, చిట్టయ్య వలస గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు బొబ్బిలి ఆపరేషన్ డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ బి.రఘు సోమవారం తెలిపారు. ఈ గ్రామాల ప్రజలు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.

### విద్యుత్ శాఖ పనితీరుపై మండిపడుతున్న గ్రామస్తులు
### నెల రోజులుగా వెలగని వీధిలైట్లు

వేపాడ, అక్టోబరు 21, ప్రభాతవార్త



విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పనితీరుపై నీలకంఠరాజపురం గ్రామస్తులు మండిపడుతున్నారు. ఈ గ్రామంలో ఎస్టి, ఎస్సీ కాలనీలకు వెళ్లే లైన్లో సింగిల్ పేజ్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంతో మరిన్ని సమస్యలు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీలకంటరాజపురం సచివాలయంలో లైన్మెన్ ఉన్న సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహి స్తున్నందున తద్వారా ఈ సచివాలయం పరిధిలో మరిన్ని సమస్యలు పెరిగిపోయాయి. అలాగే వీధిలైట్లు నెల రోజులుగా వెలగకపోవడంతో ఈ ప్రాంతీయలంతా తీవ్ర అసౌక ర్యానికి గురవుతున్నారు. ప్రతిరోజు వర్షాలు పడుతున్నాయని, విషసర్పాలు రహదారుల వెంబడి తిరుగుతున్నాయని ఈ పరిస్థితుల్లో రాత్రిపూట రాకపోకలు సాగించడానికి ఏ క్షణ ములో ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనతో జీవనం సాగిస్తున్నామని స్థాని కులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్యుత్ సరఫరాలో కూడా రోజూ అంతరాయం కలుగుతోందని, వీధిలైట్లు వెలగక ఇబ్బందులు పడుతున్నామని విద్యుత్ శాఖ ఏఈ, లైన్ ఇన్స్పెక్టర్, లైన్ మెన్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. విద్యుత్ బిల్లులు చెల్లించడంలో ఏమాత్రం జాప్యం జరిగినా విద్యుత్ కనెక్షన్‌ను డిష్ కనెక్షన్ చేసే అధికారులు, సిబ్బంది, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారంతా నిలదీస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే వీధిలైట్లు వెలిగే విధంగా చూడాలని, నాణ్యమైన విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తక్షణమే సచివాలయానికి లైన్ మెన్‌ను నియమించాలని నీలకంటరాజపురం గ్రామస్తులు కోరుతున్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

### టిడిపి కార్యకర్తలందరూ కలిసి పని చేయాలి

దత్తిరాజేరు అక్టోబర్ 21 ప్రభాతవార్త



అపోహాలు అనుమానాలు పెట్టుకోకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి విజయాన్ని అందించాలని టిడిపి సీనియర్ నాయకుడు రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ తండ్రి కొండపల్లి కొండలరావు అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ అధ్యక్షతన కోమటిపల్లి కళ్యాణ మండపం వద్ద టిడిపి విస్తృతస్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ టిడిపి పరిశీలకులు. కర్రోతు శ్రీనివాసరావు టిడిపి సీనియర్ నాయకుడు కొండలరావు పాల్గొన్నారు ముందుగా పార్టీ పరిశీలకులు శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు మూడు నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి కావున పంచాయతీలో ఉన్న టిడిపి నాయకులు ముందుగా ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి 18 సంవత్సరాలు నిండిన వారందరికీ బిఎల్వోలు వద్దకు వెళ్లి ఓటును చేర్పించాలని కుటుంబ సభ్యులందరినీ ఒక్క దగ్గర ఉండేటట్లు చేర్పించాలని ఎన్ని వార్డులు గెలుస్తాముఅని ఓటర్ లిస్టులో ఉన్న పేర్లను తెలుసుకోవాలన్నారు. బూతు లేవుల్ అధికారులు, సచివాలయ కార్యాలయానికి తరచూ వెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఏ అధికారి మీ మాట వినక పోతే నా దృష్టికి తీసుకువస్తే నేను మంత్రి దృష్టిలో పెట్టి మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. క్లస్టర్ ఇన్చార్జీలు మిత్తిరెడ్డి ఈశ్వరరావు పెద్దింటి మోహన్ బోడసింగి సత్తిబాబు చెల్లూరి సత్యారావు వంగపండు కృష్ణ లక్ష్మీ మంగమ్మ పాల్గొన్నారు.

### కషాయాల ద్వారా చీడ పీడలు నివారించవచ్చు

పాచిపెంట, అక్టోబర్ 21 ప్రభాతవార్త



కషాయాలు ద్వారా చీడ పేడలు నివారించుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి కుళ్ళి తిరుపతిరావు అన్నారు. మండలంలో కన్నయ్య పలస గ్రామంలో రసం పీల్చు పురుగుల నివారణకు ఉపయోగపడే తూటి కాడ కషాయాన్ని తయారు చేశారు. ఆయన మాట్లాడుతూ 15 లీటర్ల ఆవు మూత్రంలో 10 కిలోల బాగా దంచిన తూటి కాడ ఆకులను మూడు పొంగులు వచ్చేవరకు మరిగించి చల్లార్చి వడగట్టిన తర్వాత ఎకరానికి ఏడు నుండి పది లీటర్లు కషాయం పిచికారి చేసుకోవడం ద్వారా వరి పంటలో దోమపోటును సమర్థవంతంగా నివారించవచ్చని అన్నారు.అలాగే అన్ని పంటలలో రసం పీల్చు పురుగులను నివారించుకోవచ్చని ఈ కషాయం కొంతవరకు పంటతెలిపారు పెరుగుదలకు పంట ఆరోగ్యంగా ఉండటానికి కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. తూటి కాడ కషాయం తయారీ అతి సులువైనదని ఎలాంటి ఖర్చు అవసరం లేదని ఆవు మూత్రం ఉపయోగించి తయారు చేస్తే ఆరు నెలల పాటు నిల్వ ఉంటుందని కాబట్టి ప్రకృతి సేద్యం చేసే రైతులు అందరూ ఈ కషాయాన్ని తయారు చేసుకుని నిలవ ఉంచుకోవాలని సూచించారు.

### 43 మందికి సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట, అక్టోబర్ 20, ప్రభాతవార్త



ఎస్ కోట నియోజకవర్గ పరిధిలో గల 5 మండలాలకు చెందిన 43 మంది నిస్సహాయ రోగులకు ఎల్ కోట మండల కేంద్రం లో గల టీడీపీ పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే కోల లలిత కుమారి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శికోళ్ల రాంప్రసాద్ ఆధ్వర్యంలో సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. మొత్తంగా 27 లక్షల 17 వేల 186 రూపాయలు అందజేశారు. ఎమ్మెల్యే కోలలు కుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఎస్.కోట నియోజకవర్గంలో 205 మందికి గాను రూ.1,78,00,000 చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని ప్రజల అవసరాలను గుర్తించి, నేరుగా సహాయం అందించడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని ఆమె వివరించారు. దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకటరత్నాజీ, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ రామకృష్ణ, పీఏసీఎస్ ఛైర్మన్ కోళ్ల శ్రీను, డైరెక్టర్ పోతు నాయుడు, గుంటపల్లి దేముడు నాయుడు, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్,మాజీ జేడ్పిటిసి కరెడ్ల ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, విశాఖ పార్లమెంట్ వెలమ సాధికార సమితి కన్వీనర్ లాలం అర్జున్‌రావు, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### గొట్టివలసలో మొక్కలు నాటే కార్యక్రమం..మొక్కలు నాటిన ఎంపీడీవో జి.పైడితల్లి

గరుగుబిల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త



పర్యావరణం పరిరక్షిం చేందుకు గాను ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా మండల పరిధిలోని గొట్టివలస గ్రామ సచివాలయం ఆవరణలో శనివారం ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంను చేపట్టారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షించేందుకుగాను గ్రామ పంచాయతీల పరిధిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడంతో పాటు నాటిన మొక్కలు పాడవ కుండా ఉండేలా తగు చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు.గ్రామ రెవెన్యూ అధికారి కె రాఘవరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మరిశర్ల భార్గవ్‌లు మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిర క్షణకు, భూమిపై కాలుష్యాన్ని తగ్గించడానికి, ప్రాణవాయువు శాతమును పెంచడానికి సంజీవినిలా పనిచేస్తుందని పేర్కొన్నారు. క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### వర్షానికి కూలిన పెంకుటిల్లు

దత్తిరాజేరు అక్టోబర్ 21 ప్రభాతవార్త



మండల పరిధిలో గల వి కృష్ణాపురం గ్రామంలో వైకుంతపు సత్యవతి పెంకుటిల్లు ఆదివారం కురిసిన వర్షానికి గోడలు నాని ఉండడంతో సోమవారం ఉదయాన్నే పెంకుటిల్లు పడిపోయిందని బాధితురాలు తెలిపింది ఇల్లు కూలిన సమయంలో ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు అన్నారు సంఘటన స్థలానికి గ్రామ వీఆర్వో సంఘటన స్థలాన్నీ పరిశీలించి జరిగిన నష్టాన్ని అధికారులు దృష్టికి తీసుకువెళ్తానని బాధత రాలకు హామీ ఇచ్చారు.

### డిఏజిఓలు 60,61 సవరించాలి...ఉద్యోగులపట్ల వివక్షతను విడనాడాలి : ఫ్యాప్టో

రామభద్రపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త



తేదీనప్రభుత్వం విడుదల చేసిన డిఏ ఉత్తర్వులు 60.61లలో ఉన్న వాయిదాల చెల్లింపులు, పింఛనుదారుల పట్ల చూపిన వివక్షత ను తొలగించి సవరణ ఉత్తర్వులు విడుదల చేయాలని ఫ్యాప్టో నాయకులు జెసి రాజు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోఫ్యాప్టో నాయకులు ఉపాధ్యాయులు డిఏజిఓలను సవరించాలని కోరుతూ నిరసన తెలియచేసారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నాలుగు కరువుబత్యాలు పెండింగులో ఉంచి ఇచ్చిన ఒక డిఏ బాకాయి చెల్లింపు కూడా తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శించడం సహేతుకం కాదన్నారు. ఫ్యాప్టో నాయకులు ప్రసన్న కుమార్, బొప్పే రవికుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులతో చర్చించే సందర్భంలో కనీసం ప్రస్తావనకు రాని అంశాలను డిఏజిఓలలో ప్రస్తావించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా డిఏ ద్వారా వచ్చే బకాయిలను పదవీవిరమణ ద్వారా చెల్లిస్తామనటం, ఉద్యోగి మరణిస్తే వారసులకు చెల్లిస్తామనటం సమంజసం కాదని తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నామన్నారు. నిరసనలో ఉపాధ్యాయులు వి అప్పారావు, కర్రి శ్రీను, రెడ్డి వేణు రామారావు, శాంతికుమారి, లక్ష్మీ వెంకట్రావు, పోలిపల్లి కృష్ణం నాయుడు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఐదు అంతస్తుల భవన నిర్మాణం

### ఈ నిర్మాణంలో చాలా అవకతవకలు జరిగినట్లు భోగట్టా




రాజాం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీలో పాలకొండ రోడ్డులో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఐదు అంతస్తుల వ్యాపార సముదాయం నిర్మాణాలు చేపట్టారు. కనీసం వుడా అనుమతులు కూడా లెక్కచేయకుండా ఈ నిర్మాణాలు చేపట్టారు. ఈ వ్యాపార సముదాయాల్లో అకస్మాత్తుగా ఏదైనా ప్రమాదం సంభవిస్తే కనీసం ఫైర్ ఇంజిన్ వాహనం కూడా వెళ్లలేని స్థితిలో నిర్మాణాలు చేపట్టారు. ఇంత పెద్ద వాణిజ్య సముదాయానికి సంబంధించి కనీసం వాహన పార్కింగ్ సదుపాయం కూడా ఏర్పాటు చేయలేదంటే ఎంత పెద్ద అవకతవకలు జరిగాయో అర్థమవుతుంది. అలాగే ఈ విషయంలో రాజకీయ నాయకులు, మున్సిపల్ అధికారులు హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యాపార సముదాయాల విషయంలో చాలా అవక తవకులు జరిగినట్లు కూడా స్థానికులు చెప్పుకుంటున్నారు. ఈ వ్యాపార సముదాయాల నిర్మాణ విషయంలో రాజాం మున్సిపల్ కమిషనర్ ఏ విధమైన చర్యలు చేపడతారో వేసి చూడాలి.

## మరువం...మీ త్యాగం -ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం



శ్రీకాకుళం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

ప్రజల రక్షణ విధుల్లో ప్రాణాలు సైతం పణంగా పెట్టి శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేసే కృషి అందరికీ స్ఫూర్తిదాయకమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించిన ఆయన అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది పరేడ్ కమాండర్ శంకర్ ప్రసాద్ నేతృత్వంలో నిర్వహించిన స్మృతి పరేడ్ ద్వారా అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ, అమరుల కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ప్రజల, ధన, మాన ప్రాణాలను కాపాడటంలో పోలీసులు చూపుతున్న చొరవ, గంజాయి, మాదక ద్రవ్యాల రవాణాను సవాల్‌గా తీసుకుని జిల్లాలో గొప్పగా పనిచేస్తున్న పోలీసులను ఆయన అభినందించారు. మహిళలపై అఘాయిత్యాలు, అపహరణలు, రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా సైబర్ క్రైంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, టెక్నాలజీ సాయంతో నిఘా వేస్తూ, నేరస్తులను పట్టుకోవాలని సూచించారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ పోలీసులు లేకుండా ప్రగతి లేదని, దేశ చరిత్రలో పోలీసు సంస్మరణ దినం విశిష్టమైనదని పేర్కొన్నారు.ప్రజల కోసం నిరంతర పోరాటం చేస్తున్న పోలీసు సేవలు అభినందనీయమన్నారు. ఎస్పీ కె.వి.మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రసంగంలో పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. విధి నిర్వహణే పరమావధిగా భావించే పోలీసులకు ఈ రోజు చాలా ముఖ్యమని ఆయన తెలిపారు. సరిగ్గా 1959 అక్టోబర్ 21న లడఖ్‌లో చైనా దళాలతో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు నివాళులర్పిస్తూనే, ప్రతి ఏటా ఈ రోజును పోలీస్ అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటామని ఆయన వివరించారు. పోలీసులందరూ ప్రజల్లో గౌరవం, అభిమానం పొందేలా విధులు నిర్వర్తించాలని, బాధిత కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని ఎస్పీ హామీ ఇచ్చారు. మంగళవారంతో మొదలైన సంస్మరణ కార్యక్రమాలు అక్టోబర్ 31 (జాతీయ ఐక్యత దినం) వరకు కొనసాగుతాయని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు శాఖ రూపొందించిన అమర వీరుల గ్రంథంలో దేశ రక్షణలో ప్రాణ త్యాగం చేసిన 191 అమర వీరుల పేర్లను పుస్తకాన్ని వ్యవసాయశాఖా మాత్యులు ఎస్పీకి అందజేశారు. అదనపు ఎస్పీ కె.వి.రమణ పుస్తకంలో పేర్లు చదివి వినిపించారు.అనంతరం అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారులు మరియు అమర వీరుల కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారు కుటుంబ సభ్యులకు జ్ఞాపికలను మంత్రి వర్యులు ప్రధానం చేశారు. ఓపెన్ హౌస్‌ను ప్రారంభించిన అతిథులు జిల్లా పోలీసుల ఆయుధ సంపత్తిని తిలకించారు. చివరగా శాంతికి చిహ్నం అయిన పావురాలను, బెలూన్స్ గాలిలోకి విడిచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శాసన సభ్యులు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, ఎన్.ఈశ్వరరావులతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, అదనపు ఎస్పీ కె.వి. రమణ, డీఎస్పీలు వివేకానంద, లక్ష్మణరావు, శేషాద్రి, ఆర్డీవో సాయి ప్రత్యూష అమర వీరుల కుటుంబ సభ్యులు, సీఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## జీడి పరిశ్రమ అభివృద్ధిపై అవగాహన సదస్సు



శ్రీకాకుళం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

కాశీబుగ్గ-పలాసలో మంగళవారం జీడి పరిశ్రమ అభివృద్ధి కొరకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో పలాస శాసనసభ్యులు గౌతు శిరీష పాల్గొన్నారు. పలాస తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త వెంకన్న చౌదరి, జీడి పారిశ్రామిక వేత్తలు, బ్యాంకర్లు, లేబర్ యూనియన్, ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సమన్వయకర్త వెంకన్న చౌదరి మాట్లాడుతూ జీడీ రైతులు దిగుబడి పెంచి లాభదాయకంగా చేసే జీడి పరిశ్రమలను మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. అలాగే ఎమ్మెల్యే గౌతు శిరీష హాజరైన పారిశ్రామిక వేత్తలు, జీడీ రైతులు, ఇతర ప్రజాప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అభివృద్ధికి మీరు సహకరించినట్టయితే పలాస నియోజకవర్గంను మరిన్ని కొత్త ప్రాజెక్టులు తీసుకురావడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

## విజ్ఞాన్ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ప్రారంభించిన ఎంఈఓలు



కంచిలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

స్థానిక శ్రీవిజ్ఞాన్ పాఠశాలలో కంచిలి ఎంఈఓ-1 సప్పటి శివరాం ప్రసాద్, ఎంఈఓ-2 విట్టిబాబులు సైన్స్ ల్యాబ్‌ను మంగళవారం ప్రారంభించారు. విద్యార్థులు అధ్యాపకుల ఆధునాతన విషయాలు ఈ సైన్స్ ల్యాబ్ ద్వారా తెలుసుకుంటారని, విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలు నేర్చుకుంటారని, ఈ ల్యాబ్ ఏర్పాటు చేసిన పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ సైన్స్ ల్యాబ్‌లో మైక్రోస్కోప్,హ్యూమన్ బాడీ సిస్టమ్, హ్యూమన్ స్కెలిటన్ సిస్టమ్ స్పెసిమెన్స్ వంటి సుమారు 90 రకాల సైన్స్ పరికరాల గురించి ఎంఈఓలు విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆదినారాయణ మరియు ప్రిన్సిపాల్ ఉమా మేడమ్, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించిన ఎంఈఓలకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.

## శుభ్రతపై అందరూ బాధ్యతగా వ్యవహరించాలి



కవిటి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త)

మండలంలోని ప్రతి పంచాయతీ పరిశుభ్రత పరంగా ఆదర్శంగా నిలవాలని ఎంపీడీవో త్రినాథ్ సూచించారు. ఓడీఎఫ్ పంచాయతీలు, శానిటేషన్, ప్రభుత్వ పథకాలు అర్హత గల వారికి అందించడంలోనూ పంచాయతీ కార్యదర్శులు పూర్తిస్థాయిలో బాధ్యత వహించాలన్నారు. సచివాలయం సిబ్బంది పరస్పర సమన్వయంతో పని చేస్తేనే నిర్దేశిత లక్ష్యాలు సాధ్యమవుతాయని ఎంపీడీవో పేర్కొన్నారు. ప్రజలకు శుభ్రమైన వాతావరణం అందించడంలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పలు శాఖల అధికారులతో సమన్వయ సమావేశం

సరుబుజ్జిలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



మండలంలో గల ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల స్థాయిలో గల అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఎంపీడీవో ఎం.పావని ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో వార్షిక ప్రణాళిక వెలుగు సిబ్బంది ద్వారా తయారు చేయడం జరిగింది. ఆ యొక్క వార్షిక ప్రణాళికకు మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు, కార్యదర్శులు, వెలుగు సిబ్బందితో చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో బి.రామారావు, వెలుగు సంఘం అధ్యక్షులు పేడాద మనెమ్మ, వెలుగు ఏపిఎం గోవిందరాజులు, పశు వైద్యాధికారి శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ అధికారి, ఉద్యానవనశాఖ అధికారిణి, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సొంతవాళ్ళ మధ్య దీపావళి జరుపుకోవడం ఆనందంగా ఉంది -రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళిని కార్యకర్తలు, ప్రజల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం నిమ్మాడ తన స్వగృహంలో కుటుంబసభ్యులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఘనంగా దీపావళి జరుపుకున్నారు. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి దీపావళియని, నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయని ఆయన తెలిపారు.

**లబ్ధిదారులకు రూ.6,77,460 పంపిణీ:**

వైద్యఖర్చులతో ఆర్థిక అవస్థలు పడుతున్న ప్రజానీకానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నహస్తంలా నిలుస్తోందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలలో లక్షలు ఖర్చుచేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. బంకుపల్లి వెంకటరమణ, సంతబొమ్మాళి, రూ.1,52,202లు, పిట్ట జ్యోతి, లక్కివలస, సంతబొమ్మాళి మండలం, రూ,2,0000, బి.గుణవతి, కోటబొమ్మాళి మండలం తిలారు, రూ.35,786, బి.బోడమ్మ, కోటబొమ్మాళి మండలం తిలారు, రూ.41,200, ఇప్పలి చిన్నారావు, కోటబొమ్మాళి మండలం తిలారు, రూ.51,310, చిగురువలస సతీష్, కోటబొమ్మాళి మండలం పట్టుపురం రూ,85,300, రామపాత్రుని జగదీష్ కుమార్ రెడ్డి, కోటబొమ్మాళి మండలం, కొత్తపేట రూ.1,11,662 లబ్ధిదారులకు చెక్కులు మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థులతో దీపావళి సంబరాలు చేసుకున్న ఎంపీ కలిశెట్టి



రణస్థలం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థులతో కలిసి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు దీపావళి జరుపుకున్నారు. ఆయనకు స్వతహాగా పిల్లలతో గడపడం, వారి ఆనందాన్ని చూసి మురిసిపోవడం, పిల్లలకి కావాల్సినవన్నీ చేసి పెట్టడం, వాళ్లు అడిగినవి తీసుకురావడం అలవాటు. అందులో భాగంగానే ఎంపీ ప్రతి ఏడాది దీపావళి రోజున తన బిడ్డ నిఖిల నాయుడుతో కలిసి రణస్థలంలో గల ప్రభుత్వ బాలికల వసతి గృహానికి వెళ్లి వారికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు తినిపించి, బాణాసంచా కాల్చి విద్యార్థులతో కలిపి దీపావళి సంబరాలు చేసుకొని వారి మనసుల్లో ఆనందాన్ని నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దీపావళి రోజున ఎక్కడున్నా గాని సమయాన్ని కేటాయించి బాలికల గృహంలో విద్యార్థులతో పాటు దీపావళి సంబరాలు చేసుకొని వారితో కాసేపు గడపడం విద్యార్థులతో పాటు నాకు చాలా సంతోషాన్ని ఇస్తుంది. ముఖ్యంగా దీపావళి అనేది చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగను విద్యార్థులతో జరుపుకొని అందరూ వారి వారి జీవితాల్లో ఉన్న చీకటిని, చెడును ప్రారదోలి విద్యార్థి దశ నుండే నిబద్ధత, అంకితభావంతో గొప్ప జీవితాలు నిర్మించుకునే విధంగా పునాదులు వేయాలని,అందరి జీవితాలు దీపావళి కాంతులులాగే వెలుగుమయం కావాలని అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## వసతి గృహాల్లో వారంలో ఆరు రోజులు పరిశుభ్రత నిర్వహణ



సీతంపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలు చదువుతున్న విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండాలనే ఉద్దేశంతో వారంలో ఆరు రోజులు పాటు పరిశుభ్రత నిర్వహణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూపర్ స్వప్నల్ జగన్నాథ్ మంగళవారం తెలిపారు. సోమవారం వ్యక్తిగత పరిశుభ్రత, మంగళవారం నీటి ట్యాంకులు ఆర్వో ప్లాంట్ల నిర్వహణ, బుధవారం బావులు, డ్రైనేజ్‌లో మట్టి తొలగించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. గురువారం మరుగుదొడ్ల పరిశుభ్రత, శుక్రవారం కలుపు మొక్కలు తొలగింపు, శనివారం ఆహార వ్యర్థాలను సురక్షితం పర్యావరణ పరిరక్షణ వాటి నిర్వహణపై కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

## హెడ్ కానిస్టేబుల్‌పై దౌర్జన్యం చేసిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు



కొత్తూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త

విధి నిర్వహణలో ఉన్న పోలీస్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరావుపై దౌర్జన్యం చేసిన కేసులో ముగ్గురిపై కేసు నమోదు వైనం మండలంలో చోటు చేసుకుంది. స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింతాడ ప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం దీపావళి రోజున (సోమవారం) మాతల గ్రామంలో గల శ్రీసాయి సూర్యరంగా ఎంటర్‌ప్రైజెస్ ఫైర్ క్రాకర్స్ షాపులో మాతల కాలనీకి చెందిన ఇరంజల మురళి, ముప్పిడి శంకర్, తోట రామ, కృష్ణ గొడవ చేయాలనే ఉద్దేశంతో షాపులోపలికి అక్రమంగా ప్రవేశించి షాపు వారితో గొడవపడి షాపులో పని చేస్తున్న జ్యోతిరంజన్ పట్నాయక్ అనే వ్యక్తిపై చేతులతో దాడి చేశారు. ఘటన జరిగిన నేపథ్యంలో షాపులో ఉన్న జ్యోతిరంజన్ పట్నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ఇదలా ఉండగా గొడవ జరుగుతుందని పోలీస్‌స్టేషన్‌కు 112 కాల్ రాగా కొత్తూరు హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరావు మరియు రవి హోంగార్డును సీఐ ఘటనా స్థలం వద్దకు పంపించగా సదర హెడ్ కానిస్టేబుల్‌పై మాతలకు చెందిన ముగ్గురు వ్యక్తులు దౌర్జన్యం చేసారని సీఐ ప్రసాద్ తెలిపారు. దౌర్జన్యం చేసిన ఆ ముగ్గురుపై విధుల్లో ఉన్న ప్రభుత్వ అధికారిపై దౌర్జన్యం చేసినందుకు మరొక కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. రెండు కేసుల దర్యాప్తులో భాగంగా మంగళవారం సంఘటనా స్థలానికి వెళ్లినట్లు తెలిపారు. అనంతరం ముగ్గురు ఆసాముల్ని దర్యాప్తు చేసి అనంతరం కోర్టు రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## కంబర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు త్రినాధ నాయుడు మృతి



వీరఘట్టం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

మండలంలోని కంబర ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న గోల త్రినాధ నాయుడు మంగళవారం తెల్లవారుజామున విశాఖపట్నంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఎంతో సౌమ్యుడిగా పేరుపొందుతూ ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన మాస్టారు లేరన్న విషయం తెలుసుకొని బంధువులు, స్నేహితులు, తోటి ఉపాధ్యాయులు తన సొంత గ్రామం కంబరకు వెళ్లి నివాళులు అర్పించారు. ఈయనకు భార్య తులసితో పాటు కుమారుడు కీర్తిసాగర్, కుమార్తె మైత్రిలు ఉన్నారు. ఈయన మృతి పట్ల మండల విద్యాశాఖ అధికారులు డి.గౌరు నాయుడు, ఆర్.ఆనందరావులు, ఎంఆర్సి సిబ్బంది తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## రైతులందరూ ఈ-క్రాఫ్ నమోదు చేసుకోవాలి : ఏవో మోహనరావు



ఆమదాలవలస, అక్టోబర్ 21 (ప్రభాతవార్త)

రైతులందరూ ఈ-క్రాఫ్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు తెలిపారు. మంగళవారం లక్ష్మోడిపేట, కత్యాచారుల పేట, టీ.జొన్నవలస, దూసి, చీమలవలస గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ ఈ-క్రాఫ్ నమోదు క్లస్టర్ పరిధిలో తక్కువగా ఉన్నందున త్వరగా పూర్తి చేయాలని వ్యవసాయ సహాయకులకు ఆదేశించారు. రైతులందరూ రైతు సేవా కేంద్రాల వద్ద ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి తమ యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ-క్రాఫ్ నమోదు ఈ నెల 25వ తేదీలోపు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ-క్రాఫ్ నమోదు చేసుకుంటే ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు పథకాలు రైతులకు వర్తిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## స్టేట్‌బ్యాంక్‌లో రూ.10లక్షల బీమా పరిహారం పంపిణీ



ఇచ్ఛాపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం వీకేపేట స్టేట్‌బ్యాంక్ బ్రాంచ్‌లో 10లక్షల రూపాయల బీమా పరిహారాన్ని చీఫ్ మేనేజర్ నీలకంఠ సాహు అందజేశారు. మండపల్లికి చెందిన ఇసురు రాఘవరెడ్డి పెద్దకుమారుడు ఇసురు ఉదయ్ ఈ ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడు స్టేట్‌బ్యాంక్ ఖాతా కలిగి ఎస్‌బిఐ జనరల్ ఇన్సురెన్స్ కింద 500 రూపాయలు వ్యక్తిగత ప్రమాదబీమా ప్రీమియం చెల్లించి ఉన్నాడు. దీంతో అతనికి 10లక్షల రూపాయల బీమా మంజూరైంది. ఈ మొత్తాన్ని నామినిగా ఉన్న తమ్ముడు ఇసురు చందుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ నాగరాజు, ఎస్‌బిఐ జనరల్ సీఎఫ్ఎం వెంకటగిరిబాబు, బీడీఎం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## పంటలకు తెగుల బారి నుంచి రక్షణకు బ్రహ్మాస్త్రం కషాయం



కంచిలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

కంచిలి మండలం, గోకర్ణపురం యూనిట్ ఇన్చార్జి శీర కామరాజు ఆద్వర్యంలో, గోకర్ణపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి రైతులు పండిస్తున్న వరి, కాయగూర పంటలకు తెగులు బారి నుండి రక్షించుటకు బ్రహ్మాస్త్రం కషాయం తయారుచేశారు. వేపాకులు, సీతాఫలం ఆకులు, జామి ఆకులు, అత్త కోడళ్ళు ఆకులు, కాము ఆకులు రెండు కేజీలు చొప్పున తీసుకొని విడి విడిగా బాగా రుబ్బి వాటిని ఒక మట్టి కుండలో వేసి, దానిలో 10 లీటర్ల నీటిని వేసి 5 పొంగులు వచ్చే వరకు బాగా మరిగించాలి. అలా మరిగించిన కషాయంను 24 గంటలు నీడలో చల్లార్చి, సాయంత్రం వేళలో 100 లీటర్ల నీరు తీసుకొని 3 లీటర్ల కషాయం, 3 లీటర్ల ఆవు మూత్రం కలిపి పిచికారి చేయాలి. ఈ సందర్భంగా యూనిట్ ఇన్చార్జి సీర కామరాజు మాట్లాడుతూ కషాయం వాడడం వలన పంటలో ఉన్న రసం పీల్చే పురుగులు, చిన్న చిన్న గొంగళి పురుగులు, పంటలకు హాని చేసే పురుగులను నివారించవచ్చని, రైతులకు ఎటువంటి ఖర్చు లేకుండా ఈ కషాయంను తయారు చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతు మద్దు తిరుపతిరావు మాస్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం చాల మంది రైతులు ప్రకృతి వ్యవసాయం పైన ఆసక్తి చూపుతున్నారు. కావున ప్రతి గ్రామంలో రైతులకు దీనిపైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వ్యవసాయ సిబ్బంది సూచనలు పాటించి పంటల సాగులో రైతులు సొంతంగా తయారు చేసుకున్న కషాయంలను ఉపయోగిస్తే పంటలకు పురుగులు, తెగులు ఉధృతి నుండి నియంత్రణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుహాసిని, శిరీష, రేవతి, తేజవతి, నారాయణరావు పాల్గొన్నారు.

## రైతులు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వండి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం పార్టీ కల్పిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఇటీవల టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి, నందిగాం, మండలాల పరిధిలో మూడు పీఏసీఎస్‌లకు చైర్మన్లు, సభ్యులను ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో సోమవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో చైర్మన్లు, సభ్యులు మంత్రి వర్యులకు మర్యాదపూర్వకంగా కలిసారు. చైర్మన్లుగా, సభ్యుల నియామకానికి కృషిచేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సకాలంలో రుణాలు, విత్తనాలు అందేలా కృషి చేయాలని సూచించారు. రైతుల కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు రైతుకు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, చైర్మన్లు, సభ్యులను అభినందించారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, ఆర్డీవో కృష్ణమూర్తి, నూతనంగా నియమితులైన చైర్మన్లు వెలమల విజయలక్ష్మి, సభ్యులు ఉన్నారు. అంతకు ముందు స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏఏసీఎస్ చైర్మన్ వెలమల విజయలక్ష్మి, సభ్యులు సాసుమంతు ఆనంద్, సకాలభక్తుల రాంకుమార్‌లకు మండల టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పూజారి శైలజ, కింజరాపు హరివరప్రసాద్, తర్ర రామక్రిష్ణ, నాళ్ళ ఆదినారాయణ (చిన్ని), చల్ల సింహాచలం (సవిల్ కాంట్రాక్టర్), చింతల సింహాచలం, కర్రి అప్పారావు, కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి, బాడాన రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ ఖాతాదారుల ఆందోళన



ఇచ్ఛాపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం సబ్‌పోస్టాఫీసు ఎదుట పోస్టల్ బాధిత ఖాతాదారులు ఆందోళన చేపట్టారు. ఉదయం సిబ్బంది గేట్లు తెరిచి కార్యాలయంలోకి వెళ్లనీయకుండా గేటుకు అడ్డుగా శిబిరం వేసి నిరసన బాట చేపట్టారు. 33 మంది ఖాతాదారుల డిపాజిట్లు గల్లంతై 3 నెలలు గడుస్తున్నా ఇంత వరకు పోస్టల్ శాఖ పట్టించుకోక పోవడంతో బాధితులంతా ధర్నా చేపట్టారు. సబ్‌పోస్ట్ మాస్టర్ గుజ్జు షన్ముఖరావు, సిబ్బంది సంతోష్‌లు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. సోంపేట సబ్‌డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ నక్క శ్రీకాంత్ పోస్టాఫీసుకు చేరుకుని బాధితులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా వినకపోవడంతో పోస్టల్ సూపరింటెండెంట్ జి.హరిబాబుతో ఫోనులో మాట్లాడినప్పటికీ శాంతించలేదు. లిఖితపూర్వకంగా హామీ ఇవ్వాలని కోరడంతో రీజనల్ ఆఫీస్ పోస్టల్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజుతో ఫోనులో సంభాషించగా వాయిస్ రికార్డును వినిపించారు. ఉన్నతాధికారులు విదేశీ పర్యటన శిక్షణలో ఉండడంతో వచ్చిన వెంటనే 15 రోజుల్లోగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. వీలైనంత త్వరగా ఇద్దరు ఖాతాదారుల మొత్తాన్ని చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నట్లు హామీ ఇచ్చారు. దీంతో మధ్యాహ్నం 12 గంటల వరకు సిబ్బంది బయటే ఉండిపోయారు. జనసేన నాయకులు దాసరి రాజు బాధితులకు అండగా నిలిచారు.

## కుల వివక్షపై త్రిసభ్య కమిటీ విచారణ



కంచిలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

కంచిలి మండలం ముండ్ల పంచాయతీ జిల్లుండ గ్రామంలో కుల వివక్షపై త్రిసభ్య కమిటీ విచారణ చేపట్టారు. జల్లుండ గ్రామానికి చెందిన కొంతమంది అగ్రకులస్తులు దళితులు అంగన్వాడీలో చిన్నారులకు వేరేగా ఉంచడం, దేవాలయాల లోపలకి రానీయకుండా ఉంచడం, బావుల వద్దకు రాణించకపోవడం వంటిపై వివక్ష చూపించినట్లు కంచిలి పోలీస్ స్టేషన్లో దళితులు ఫిర్యాదు చేశారు. దీనిపై తహసిల్దార్ కార్యాలయంలో బైండోవర్ నమోదు చేసి బుధవారం త్రిసభ్య కమిటీ తహసిల్దార్ ఎన్.రమేష్ కుమార్, ఎంపీడీవో వి.తిరుమలరావు, ఎస్సై పి.పారినాయుడు దళిత కులస్తులతో కలిసి గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి విచారించి దళితులపై వివక్ష చూపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి



వీరఘట్టం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

వీరఘట్టం మండలంలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ ఈఈ జి.రవికుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని గంగంపేట, శాంతిగూడ, గడగమ్మ గ్రామాలలో నిర్మిస్తున్న ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పిఎం జన్ మన్), ప్రధానమంత్రి ఆవాస్ యోజనగ్రామీణ్ (పిఎంఏవై గ్రామీణ్) గృహాల నిర్మాణ పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన సామాగ్రినంత ముందుగానే సమకూర్చుకొని పనులు వేగవంతం చేసి డిసెంబర్ నెల నాటికి గృహప్రవేశాలు అయ్యే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. స్థానిక గృహ నిర్మాణ శాఖ సిబ్బంది కూడా తరచూ పర్యవేక్షణలు జరిపి సాంకేతిక సలహాలు ఇస్తూ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేవిధంగా కృషి చేయాలని ఆదేశించారు. ఈయనతో పాటు స్థానిక అసిస్టెంట్ ఇంజనీర్ వి.వినోద్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వి.ఉమామహేశ్వరరావులు కూడా ఉన్నారు.

## ఎమ్మెల్యే ఎన్ఈఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన కొవ్వాడ నిర్వసితులు



రణస్థలం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

కొవ్వాడ అణువిద్యుత్ కేంద్రం నిర్వాసితులు కొంతమందికి గత దశాబ్ద కాలంగా పరిహారం అందలేదు. ఈ విషయమై ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు కృషితో జిల్లా కలెక్టర్ 16 మంది లబ్ధిదారులకు వారి యొక్క ఖాతాలలో పరిహారం వేయడం జరిగింది. అందుకుగాను మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను ఈశ్వరరావును కలిసి తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువ కప్పి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంక శ్యామలరావు, మైలపల్లి పోలీస్, మైలపల్లి రాముడు, కొమర లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.